28-02Pg1exHMNWJQE:Layout 1 2/28/23 12:11 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
28-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 28, పేజీలు : 10+6 వెల : 6.50

అగ్నిపథ్‌ను సమర్థించిన ఢిల్లీ హైకోర్టు

సుపరిపాలనతోనే లక్ష్యసాధన: ప్రధాని

# పకడ్బందీగా ఆరోగ్యశ్రీ అమలు

## ● జాప్యం చేస్తే బాధ్యులపై చర్యలు ● కొత్తగా అందుబాటులోకి 3,255 వైద్య సేవలు ● మార్చి నాటికి రాష్ట్రమంతా ఫ్యామిలీ డాక్టర్ విధానం: సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసే దిశలో ఎపి ప్రభుత్వం పూర్తిస్థాయి కార్యచరణ చేపట్టింది. ఈ పథకం పరిధిలో బోన్ మ్యారో, క్యాన్సర్‌తో సహా ఇతర సంక్లిష్ట వ్యాధులకు అపరిమిత వైద్యసేవలు అందిస్తుంది. ప్రభుత్వం తాజాగా ఈ పథకం పరిధిలో పలు కొత్త వైద్యసేవలను తీసుకుని వచ్చింది.ఆరోగ్యశ్రీ పరిధిలో నెట్‌వర్కు ఆస్పత్రుల్లో బిల్లులను చెల్లింపు జాప్యం లేకుండా చర్యలు తీసుకుంది.గతంలో మాదిరిగా ఆరోగ్యశ్రీ పరిధిలో నెట్‌వర్కు ఆస్పత్రులకు వచ్చిన రోగులకు తక్షణ అప్రూవల్ ఇస్తోంది.

ఈపరిధిలో అప్రూవల్‌లో జాప్యం జరిగితే అందుకు బాధ్యులపై చర్యలు చేపడుతుంది.ఆరోగ్య శ్రీ పరిధి సేవలపై సిఎం జగన్ ఎప్పటి కప్పుడు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ,ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో సిఎం జగన్ ఇంట్రాక్ట్ అవుతున్నారు.అధికారులకు ఆయన ఈ విషయంలో కీలకాదేశాలు చేస్తూ వైద్యం, ఆరోగ్య విషయంలో ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్యసేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు.

సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య, వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నాన్నారు. అనుభవం.సమర్ధత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు. ఒక ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశి ≫2



## సిబిఐ కస్టడీకి సిసోడియా

### పలు నాటకీయ పరిణామాల మధ్య 5 రోజుల కస్టడీకి ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు

### భారీ భద్రతమధ్య సిబిఐ కార్యలయానికి తరలింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆదివారం నాడు అరెస్టయిన ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడి యాకు ఐదు రోజుల పాటు సిబిఐ కస్టడీకి ఇస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. అంతకు ముందు సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సిబిఐ ప్రధాన కార్యాలయంతో పాటు రౌస్ అవెన్యూ కోర్టు వద్ద అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ అంతటా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేయడంతో ఆందోళనకు దిగిన ఆప్ కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడంతో పలు ప్రాంతాలలో ఉద్రిక్తత నెలకొంది.

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను కస్టడీకి తీసుకోవడంలో సిబిఐ సఫలమయ్యింది. ఆదివారం రాత్రి ఎనిమిదిన్నర గంటల సుధీర్ఘ విచారణ అనంతరం సిసోడియాను సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే. దీని తరువాత సోమవారం మధ్యాహ్నం సిసోడియాను సిబిఐ అధికారులు భారీ భద్రత మధ్య సిబిఐ ప్రధాన కార్యాలయంనుంచి రౌస్ అవెన్యూ కోర్టుకు తరలించారు. సిసోడియాను కోర్టుకు తరలించే సమయంలో ఆప్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కోర్టు వద్దకు తరలిరాగా అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆప్ కార్యకర్తలను చెదరగొట్టేందుకు పోలీసులు పలుమార్లు లాఠీలకుపనిచెప్పారు. కాగా సిసోడియాను ≫2

# 'స్థానికం'లో వైఎస్సార్సీ హవా

## 5 చోట్ల ఏకగ్రీవం

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీ హవా కన్పించింది. రాష్ట్రంలో మొత్తం 14 ఎంఎల్‌సిలకు స్థానిక సంస్థలు, పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సీలు ఎన్నికలు మార్చి 13న జరుగుతున్నాయి.అయితే నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసే నాటికి 9స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎన్నికల్లో అధికార వైకాంగ్రెస్ పార్టీ అయిదింటిని ఏకగ్రీవంగా గెలుచుకుంది. మరో నాలుగు స్థానాలకు,3 పట్టభద్రుల,రెండు టీచరు నియోజకవర్గాల స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.మార్చి 13న ఈ ఎన్నికలు జరుగుతాయి.16వ తేదిన కౌంటింగ్ జరుగుతుంది.పశ్చిమగోదావరిలో 2 స్థానాలు,శ్రీకాకుళం, కర్నూలులో ఒక్కో స్థానానికి ఎన్నికలు జరుగుతాయి. ప్రకాశం-నెల్లూరు, చిత్తూరు -కడప-అనంతపురం-కర్నూలు ఎంఎల్‌సి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రకాశం-నెల్లూరు- చిత్తూరు, కడప-అనంతపురం-కర్నూలు, శ్రీకాకుళం-విజయనగరం- విశాఖపట్టణం స్థానాలకు పట్టభద్రుల ఎన్నికలు జరుగుతాయి

**ఈనెల 23న ఎంఎల్‌ఏల కోటా నుంచి ఎంఎలసీ ఎన్నికలు జరుగుతాయి**

టిడిపి నేతతో సహా ఎంఎల్ఏ కోటా నుంచి ఎన్నికైన ఏడు ఎంఎల్‌సి స్థానాలకు ఈ నెల23న ఎన్నికలు జరుగుతాయి. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 6న వెలువడుతుంది.23న ఉదయం పోలింగ్, మధ్యాహ్నం ఓట్లు లెక్కింపు జరుగుతుంది. సంఖ్యాబలం నుంచి ఏడు ఎంఎల్‌సీ స్థానాలు వైఎస్సార్సీకే దక్కుతాయి, టిడిపి అభ్యర్దులను పోటీకి నిలపకుంటే అన్ని స్థానాలను వైఎస్సార్సీ ఏకగ్రీవంగా గెలుచుకునే అవకాశం ఉంది.

# తాటాకు బుట్టల్లో వెంకన్న లడ్డూలు



### మరో కొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్న టిటిడి

### ఎంతవరకు ఫలిస్తుందంటూ భక్తుల సందేహాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతటి పవిత్రంగా భావించే "లడ్డూ"ప్రసాదాలకు తాటాకు బుట్టలు వినియోగించే యోచనలో తిరుమల తిరుపతి దేవస్థానం నిమగ్నమవుతోంది. ఇందుకోసం అవసరమైన తాటాకుబుట్టలను ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త విజయరామ్ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోనున్నారు. దీనివల్ల ప్రకృతికి మేలు చేయడంతో బాటు పలువురు చేతివృత్తుల వారికి ఉపాధి కల్పించినట్లవుతుందని భావిస్తున్నారు. ఈ విషయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో ≫5

# ఆటోను ఢీకొన్న జనరేటర్

## ఇద్దరు మృతి



ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

**తెనాలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామ శివారు గరువుపాలెం వద్ద సోమవారం ఉదయం ఆటోను జనరేటర్ ఢీకొన్న దుర్ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.మరో 9 మందికి గాయాలు అయ్యాయి.

ఒక ప్రవేట్ పార్టీ ముగించుకుని తెనాలికి జనరేటర్‌ను తాడుతో ఆటోకు కట్టుకుని తీసుకెళుతుండగా తాడు తెగిపోవటంతో వెనుక ఉన్న జనరేటర్ వేగంగా వచ్చి దండుపాలెం నుండి వస్తున్న ఆటోను ఢీకొట్టింది.

మృతి చెందిన ఇద్దరుతో పాటుగా మరి కొంతమందిని గుంటూరు ప్రభుత్వ మరియు డివివి ఆసుపత్రికి తరలించారు.

చేబ్రోలు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



చెరువులో గాలిస్తున్న దృశ్యం

# తోడేరులో పడవబోల్తా

## ఆరుగురు మృతి

### మంత్రి కాకాణి స్వగ్రామంలో విషాదఛాయలు

**పొదలకూరు(నెల్లూరు) ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం తోడేరు గ్రామంలోని రత్నగిరి చెరువులో జరిగిన పడవ ప్రమాదంలో ఆరుగురు యువకులు గల్లంతై మృతి చెందారు. సరదాగా స్నేహితులతో గడపుదామని ఒకే గ్రామానికి చెందిన 10 మంది యువకులు చెరువులోకి వెళ్లి ఆరుగురు మృత్యువాత పడ్డారు. తోడేరు గ్రామానికి చెందిన ఆ యువకులు ఆదివారం సాయంత్రం రత్నగిరి చెరువు వద్ద చేపలకు మేత అందించే పడవలో పదిమంది యువకులు షికారుగా చెరువు మధ్యకు చేరారు. పడవ అదుపు తప్పడంతో యువకులు చెరువులో మునిగిపోయారు. చిమ్మచీకటిలో చెరువు ఊబిలో కూరుకొని పోయి గుర్రపుడెక్క మొక్కలలో ఇరుక్కుపోయి ఆరుగురు అక్కడిక్కడే మృతి చెందారు. నలుగురు మాత్రం ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. ప్రాణాపాయం నుండి బయటపడ్డారు.ఈ విషాధ సంఘటన తోడేరు గ్రామంలో చోటుచేసుకుంది. చెరువులో మునిగి ఆరుగురు యువకులు గల్లంతైన వార్త గ్రామంతా వ్యాపించడంతో గ్రామ ≫2



# ఫాక్స్ లింక్ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం

## సుమారు 50 కోట్ల ఆస్తి దగ్ధం

### తప్పిన ప్రాణ నష్టం

**రేణిగుంట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** రేణిగుంట విమానాశ్రయం వద్ద ఉన్న రేణిగుంట ఐటీ హబ్ నందలి ఫాక్స్ లింక్ కంపెనీలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం వల్ల కంపెనీకి సుమారు 50 కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు అంటున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందంటున్నారు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు... మధ్యాహ్నం 12 గంటలకు కంపెనీలో అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్ని కీలలు వేగంగా వ్యాపించి దట్టమైన పొగలు ఆకాశంలో కారు మేఘాల్లా వ్యాపించాయి. అంతకంతకు అగ్ని కీలలు కంపెనీఅంతా అలుముకున్నాయి. ఆ సమయంలో సుమారు 450 మంది విధుల్లో ఉన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే అందరూ భయంతో బయటకు పరుగులు తీశారు. కంపెనీలో విద్యుత్ పరికరాలన్నీ అగ్నికాహుతయ్యాయి. ఏసీ ఇన్నర్‌యూనిట్లు, ఔటర్ యూనిట్లు మంటల్లో మాడి మసయ్యాయి. కంపెనీ హెచ్‌వోడీలు అప్రమత్తమై ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పది మంది ఉద్యోగులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వారికి సేద తీర్చి స్వస్థత ≫2

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 23న

## ఎపిలో 7, తెలంగాణలో 3 సీట్లకు పోలింగ్

2లో





సోమవారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌ను సన్మానిస్తున్న చిరంజీవి, నాగార్జున

# రాజధానిపై 'సుప్రీం'లో మార్చి 28న విచారణ

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిపై ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను భారత అత్యున్నత న్యాయస్థానం( సుప్రీంకోర్టు) మరో పర్యాయం వాయిదా వేసింది.రాజధానికి సంబంధించి దాఖలైన పిటిషన్లు త్వరగా విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును అభ్యర్ధించింది. త్వరగా ఈ విషయంలో వాదనలు ముగించాలని జస్టిస్ కేఎం జోసెఫ్,జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం ముందు ఏపీ ప్రభుత్వం తరపున న్యాయవాదులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇందుకు స్పందించిన భారత అత్యున్నత న్యాయస్థానం ఆ పిటిషన్లపై మార్చి 28న విచారణ చేపడతామని స్పష్టం చేసింది.దీనిపై గత వారమే విచారణ జరగాల్సి ఉంది.రాజ్యాంగ ధర్మాసనం బుధ,గురువారాల్లో మిస్‌లేనియస్ పిటిషన్లపై విచారణ నిలుపుద చేసింది.దీంతో విచారణ ఆ సమయంలో జరుగలేదు.నేడు కేసు విచారణ జరిగింది.కేసుకు సంబంధించిన ఎపి ప్రభుత్వం తరపు న్యాయవాదుల అభ్యర్ధనలకు సు ప్రీంకోర్టు స్పందించింది,విచారణను వచ్చే నెల 28న చేపడుతుంది.ఏపీ రాజధానిగా అమరావతే ఉండాలంటూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం భారత అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది.ఈ దిశలో అమరావతి తీర్పుకు అనుకూలరీతిలోను,ఇతరంశాలపైన భారత అత్యున్నత న్యాయస్థానంలో వ్యాజ్యాలు పడ్డాయి, వాటన్నింటిని పరిగణనలోకి తీసుకుని భారత అత్యున్నత న్యాయస్థానం ఈ కేసు విచారణ జరుపుతుంది.

# ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం పేద విద్యార్థులకు సీట్లు

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉచిత,నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద ప్రైవేటు స్కూళ్ళలో 25శాతం మేరకు పేద విద్యార్థుల సీట్లు పొందడానికివీలుగా ఎపి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఈ ఉత్తర్వులను జారీ చేసారు.ప్రైవైటు పాఠశాలల్లోని 25శాతం కోటా ప్రవేశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సివుంటుంది.పాఠశాల విద్యాశాఖ వైబ్‌సైట్‌లోని పోర్టల్ ద్వారా దరఖాస్తును సమర్పించాలి.ఇంటి నుంచి కిలో మీటరు దూరంలోని ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలకు మొదటి ప్రాధాన్యం ఇస్తారు. తరువాత మూడు కిలో మీటర్ల దూరంలోని వాటిని పరిగణనలోకి తీసుకుంటారు. అనాధలు,హెచ్ఐవీ బాధితులు,దివ్యాంగులకు 5శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 4శాతం,ఏడాదికి గ్రామాల్లో రూ.1,20లక్షలు, పట్టణాల్లో రూ.1,44లక్షలలోపు ఆదాయం ఉన్న ఆర్థిక బలహీనవర్గాలకు 6శాతం సీట్లును కేటాయిస్తారు. ఆయా రిజర్వేషనుల్లో విద్యార్థులు లేకపోతే వాటిని ఇతరులకు కేటాయిస్తారు. గిరిజన ప్రాంతాల్లో మొదట ఎస్టీ పిల్లలకు ప్రాధాన్యం ఇస్తారు.సీట్లు కేటాయించిన వారం రోజుల్లో పిల్లలు పాఠశాలల్లో చేరింది,లేనిది యాజమాన్యం నిర్ధారించకపోతే దాన్ని వివాదస్పద సీటుగాపరిగణిస్తారు. పాఠశాలకు వ్యతిరేకంగా ఏదైనావివాదాన్ని జిల్లాకమిటీ గుర్తిస్తే సుమోటోగా విచారణ చేపట్టే అధికారం ఉంటుంది. ఈ ఉత్తర్వులను అనుసరించి రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాలకు వందశాతం అమ్మఒడి పథకం కింద సాయం అందుతుంది.అందువలన అమ్మఒడి మొత్తం నుంచే ప్రైవేటు పాఠశాలల్లో చేరేందుకు ఫీజులు చెల్లించాల్సి ఉంది.ఈ ప్రైవేశ పరీక్షలకు సంబంధిం నోటిఫికేషన్ మార్చి4న జారీ చేస్తారు.అన్ని ప్రైవేటు పాఠశాలల రిజిస్ట్రేషన్ మార్చి 6 నుంచి18 వరకు జరుగుతుంది.

# పకడ్బందీగా ఆరోగ్యశ్రీ అమలు

≫ స్తానన్నారు. వాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు పనిచేయాలన్నారు. శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడాని అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు. ఆస్పత్రుల్లో నాడు,నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు.రూ.16000కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ పైలెట్‌ప్రాజెక్ట్‌గా అమలు చేస్తున్నామన్నారు.వచ్చే మార్చి నాటికి రాష్ట్రమంతటా విస్తరిస్తామన్నారు.విలేజీ క్లినిక్‌లో మందులకు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలకుగాను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు.ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నట్లు సిఎం జగన్మోహన రెడ్డి వెల్లడించారు. అయిదు కళాశాలలు కొత్త విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.రాష్ట్రంలో విలేజీ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు.ఈ క్లినిక్కులకు అవసరమైన నిధులన్నింటిని వెంటనే విడుదల చేయాలన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇబ్బందులు ఎదరుయితే ప్రభుత్వం దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గతంలో ఎవ్వరికైనా చేయి విరిగితే భయం ఉండేదన్నారు.ఇప్పుడా భయంలేదన్నారు. జగనన్న మాతో ఉన్నాడు, ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరాలో సాయం అందుతుందనే నమ్మకం ప్రజల్లో ఎర్పడిందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. కుష్టురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.బోదకాలు,పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్నీ మార్పిడి, తలసేమియా,డయాలసిస్ రోగులు, హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.భారత్‌సహ ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న కాన్సర్ మరణాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.మన రాష్ట్రంలోను క్యాన్సర్ మరణాలు అధికంగా వున్నాయన్నారు. ఒక్క 2020లోనే 34వేలమంది క్యాన్సర్ మరణాలు సంభవించాయన్నారు.

అధికారుల నివేదికను అనుసరించి ప్రాథమిక దశలో ఈ వ్యాధిని గుర్తించనందువలనే మరణాలు జరుగుతున్నాయన్నారు.విలేజీ క్లినిక్ నుంచి క్యాన్సర్‌ను గుర్తించే చర్యలు చేపడతామన్నారు. విశాఖ,తిరుపతి,గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పెట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నాంకొత్తగా 809 వైద్యచికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చామన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటువంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు.ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం,విశ్వాసం కలిగిందన్నారు.

మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య చిక్సితలు మే 2019 ఆరోగ్యశ్రీ కింద వైద్యచిక్సిత సంఖ్య 1059గా ఉంది.జనవరి 2020లొ 2059కి పెంచుతూ సీఎం జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.వైద్యం ఖర్చు రూ.1000లకు మించితే ఆ బిల్లులను ఆరోగ్యశ్రీ పరిధిలో చెల్లింపుకు నిర్ణయించారు.జూలై2020లో 2200లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా 54 క్యాన్సర్ చికిత్స ప్రోసీజర్లును చేర్చారు.నవంబర్ 2020లో 2436కి వైద్యసేవలు పెంచారు. బోన్ మ్యారోతో పాటు 235 ప్రోసీజర్లు చేర్చారు.మే-జూన్ 2021లో 2446కు ఆరోగ్యశ్రీ చికిత్సలకు పెంచారు. వీటిల్లో 10 కోవిడ్ ప్రోసీజర్లు చేర్చారు.2022లో 3255కు పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు.తాజాగా 809 వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. కొత్త ప్రోసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో కొన్ని నెట్ వర్కు ఆస్పత్రుల్లో రోగి అప్రూవల్ లభించే లోపటనే నెట్‌వర్కు ఆస్పత్రులు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారనే అభియోగాల నేపథ్యంలో సీఎం జగన్ తీవ్రంగానే స్పందించారు.అప్రూవల్ జాప్యాన్ని చెల్లించేది లేదని వెల్లడించారు.



విలేకరులతో మాట్లాడుతున్న సిఇఒ గౌతమి

# భారీ అగ్ని ప్రమాదం

≫చేకూర్చారు. ఒకరు స్పృహ కోల్పోవడంతో దగ్గరలోని కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతానికి పరిస్థితి నిలకడగా ఉందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల నుంచి దాదాపు పది ఫైర్ ఇంజన్లు, ఎయిర్‌పోర్టు ఫైర్ ఇంజన్‌తో కలిపి మంటలను గంటల తరబడి ప్రయత్నించి అదుపు చేశాయి. రేణిగుంట డీఎస్పీ రామచంద్ర, ఏర్పేడు సీఐ శ్రీహరి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చారు. ఉద్యోగులు, కంపెనీ ప్రతినిధుల ద్వారా ప్రమాదం జరిగిన తీరు తెలుసుకున్నారు. ప్రాణ నష్టం, ఎవరికైనా గాయాలు అయ్యాయా... తదితర విషయాలు అడిగారు. యాజమాన్య ప్రతినిధులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ గౌతమి కంపెనీని సందర్శించారు. ప్రమాదం జరగడానికి కారణాలపై ఆరా తీశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడం అదృష్టమన్నారు. ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారన్నారు. మంటలను అదపు చేయడానికి ఇతర జిల్లాల నుంచి అగ్నిమాపక యంత్రాలను పిలిపిస్తున్నామన్నారు. జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య మాట్లాడుతూ తిరుపతి జిల్లా నుంచే కాకుండా అన్నమయ్య, చిత్తూరు జిల్లాల నుంచి అగ్నిమాపక యంత్రాలను రప్పించి మంటలను అదుపు చేస్తామన్నారు. విద్యుత్ షార్ట్ ప్రమాదం జరిగిందని యాజమాన్యం తెలుపుతున్నదని, విచారణ చేసి ప్రమాదం ఎలా జరిగిందో నిర్ధారిస్తామన్నారు.

# సిసోడియా

≫మరింత విచారించేందుకు ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని సిబిఐ తరపు న్యాయవాది రౌస్ అవెన్యూ కోర్టును కోరగా ఇందుకు సిసోడియా తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే సిసోడియాను సిబిఐ పలుమార్లు విచారించినందున కొత్తగా మరోదఫా విచారణ చేయాల్సిన అవసరం లేదని సిసోడియా తరపు న్యాయవాది వాదించారు. సిసోడియా ఇంట్లో, కార్యాలయంలో సోదాలు చేసిన సిబిఐకి ఏమీ దొరకలేదని అయినా ఇంకా ఆయన వెంటపడి వేధించడం సరికాదని న్యాయవాది వాదించారు. సిసోడియా అరెస్టు అక్రమమని ఆయనకు వెంటనే బెయిలు మంజూరు చేయాలని కోర్టును కోరారు. అయితే ఈ వాదనలతో సిబిఐ తరపు న్యాయవాది విబేధించారు. లిక్కర్ స్కాంలో సిసోడియా మొదటి ముద్దాయిగా వున్నారని, ఈ కేసులో అన్ని విషయాలు ఆయనకు తెలిసే జరిగాయని కోర్టుకు తెలిపారు. ఈకేసులో సి సోడియాను అనేకమార్లు విచారించినా ఆయన సరైన సమాధానాలు చెప్పకుండా దాటవేత ధోరణిని అవలంభించారని న్యాయవాది తెలిపారు. రెండు నెలల వ్యవధిలో సిసోడియా 18 సెల్‌ఫోన్లు మార్చడంతో పాటు మూడు సింకార్డులు వాడారని ఇదంతా సాక్ష్యాధారాలతో తేలిందని సిబిఐతరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలోనే సిసోడియాను అరె స్టు చేయాల్సి వచ్చిందని, దీనిపై మరిన్ని వివరాలు వెలికి తీసేందుకు ఆయన్ను ఐదు రోజుల పాటు సిబిఐ కస్టడీకి ఇవ్వాలని న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. ఇరువర్గాల వాదనలువిన్న తరువాత దీనిపై తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు కొద్దిసేపు రిజర్వ్ చేసింది, ఆ తరువాత సిసోడియాను ఐదు రోజుల సిబిఐ కస్టడీకిఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయంలో సిసోడియా తరపున వాదించిన న్యాయవాది అభ్యంతరాలను కోర్టు తోసిపుచ్చింది. కాగా రౌస్‌అవెన్యూ కోర్టుఆదేశాలమేరకు సిసోడియా మార్చి నాలుగవ తేదీ వరకు సిబిఐ కస్టడీలో వుండాల్సి వుంటుంది.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 23న

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి27:** ఆంధ్రప్రదేశ్,తెలంగాణల రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోలాహలం నెలకొని ఉంది. స్థానిక సంస్థలు,పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మార్చి 13న జరుగనున్న విషయం తెలిసిందే.

ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నగారా కూడా మోగింది. ప్రస్తుతం ఎపిలో ఏడుగురు ఎమ్మెల్సీలు, తెలంగాణలో ముగ్గురు ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది.

ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. తెలంగాణలో ఎలిమినేటి కృష్ణారెడ్డి, నవీన్‌రావు, గంగాధర్‌గౌడ్‌ల పదవీ విరమణ చేయను న్నారు. అలాగే ఏపీలో నారా లోకేశ్,భగీరథరెడ్డి, పోతుల సునీత, బచ్చుల అర్జునుడు, డొక్కా మాణిక్య వరప్రసాద్, పెనుమత్స సూర్యనారాయణ పదవీ కాలం ముగియనుంది. ఖాళీ అవుతున్న ఈ 10 స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

**ముఖ్యమైన తేదీలు....**

మార్చి 6న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 13 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మార్చి 14న నామినేషన్లు పరిశీలిస్తారు. మార్చి 23న పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజున ఓట్ల లెక్కింపు ఉంటుంది.

**హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మిర్జా రహమత్ బేగ్ ఏకగ్రీవ ఎన్నిక**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నియోజక వర్గం నుంచి మజ్లీస్ అభ్యర్థిగా మీర్జా రహ్మత్ బేగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నామినేషన్ల ఉపసంహారణ గడువు సోమవారం మధ్యాహ్నం ముగియడంతో ఎమ్మెల్సీగా బేగ్ ఎన్నికైనట్లుగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇదే స్థానానికి మహమ్మద్ రహీంఖాన్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అయితే ఆయన నామినేషన్ పరిశీలించిన అధికారులు చెల్లదంటూ తిరస్కరించారు. దీంతో ఎన్నికల బరిలో ఎంఐఎం అభ్యర్థి రహ్మత్ బేగ్ మాత్రమేమిగిలారు. ఈ నేపథ్యంలోనే రహ్మత్ బేగ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రియాంకఅల ప్రకటించారు. గెలుపు ధృవీకరణపత్రాన్ని మిర్జా రహమత్ బేగ్‌కు ఆర్వో అందించారు. కాగా, హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజక వర్గఎమ్మెల్సీ సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ పదవీకాలం మే1న ముగియనుంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాదన టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి సోమవారంనాడు నామినేషన్ల ఉపసంహారణ గడువు ముగిసింది. ఏఅభ్యర్థి కూడా నామినేషన్‌ను విత్ డ్రా చేసుకోకపోవడంతో మొత్తం 21మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లుగా అధికారులు ప్రకటించారు. మార్చి 13న ఉదయం 8 నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరగనుంది.

# కోర్టులో మాజీ మంత్రి నారాయణకు చుక్కెదురు

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** టెన్త్ పెపర్ లీకేజీ కేసులో టిడిపి నేత, మాజీ మంత్రి పి.నారాయణకు భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు)లో ఎదురు దెబ్బతగిలింది.ఆయన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది.ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుఇచ్చిన తీర్పును భారత అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది.పదవ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో తనకు బెయిల్ మంజూరు చేస్తూ మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ సెషన్స్ కోర్టులో పోలీసులు దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌కు ఎలాంటి విచారణ అర్హత లేదంటూ నారాయణ విద్యాసంస్థల అధినేత,రాష్ట్ర మాజీ మంత్రి పొంగూరు నారాయణ చేసిన వాదనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది.సెషన్స్ కోర్టు ముందు పోలీసులు రివిజన్ పిటిషన్ దాఖలు చేయడం సరైనదని హైకోర్టుపేర్కొంది.ఆ పిటిషన్‌కు విచారణ అర్హతఉందని హైకోర్టు స్పష్టం చేసింది. నారాయణకు మేజిస్ట్రేట్ ఇచ్చిన బెయిల్ రద్దు చేస్తూ సెషన్‌కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది.

# తోడేరులో పడవబోల్తా

≫ స్తులు అంతాచెరువు వద్దకు చేరుకున్నారు. ఈవిషయం అధికారులకు తెలియడంతో తక్షణ చర్యలు చేపట్టారు. గల్లంతైన యువకులు చల్లా ప్రశాంత్,మన్నూర్ కళ్యాణ్,బట్టారఘు,పాటి సురేంద్ర,యత్తల బాలాజి,అల్లి శ్రీనాద్.. ఈ యువకులలో ఒకరు సాఫ్ట్‌ఎర్ ఉద్యోగం,మరోకరు ఆటో, ఇంకొకకరు అటెండర్‌గా పనిచేస్తున్నారు.మరో ముగ్గరు చదువుకున్న విద్యార్థులు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్వగ్రామం తోడేరు గ్రామం కావడంతో తక్షణమే సమాచారం తెలుసుకున్న మంత్రి కేరళలో రాష్ట్ర అధికారిక పర్యటనలో ఉన్నప్పటికి హుటాహుటిన స్వగ్రామానికి తెల్లవారు జాముకల్లా చేరారు. జిల్లా యంత్రాంగాన్ని అ ప్రమత్తం చేశారు.దీంతో జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్‌పి విజయరావు, జడ్పిసిఇఒ చిరంజీవి ,ఆర్‌డిఒ రెవిన్యూ అదికారుల సైతం ఘటనా స్థలానికి చేరారు.మంత్రి ఆదేశాలతో కృష్ణపట్నం పోర్టు నుండి ప్రత్యేక రెస్క్యూ టీంను బోటులను యంత్ర సామగ్రిని తోడేరుకు తెప్పించారు. చెరువంతా గాలించారు. ఉదయం 7.30 నుండి ఒక్కోక్క మృతదేహాన్ని వెతికి రెస్క్యూటీం బయటకు తీసుకొని వచ్చారు.ఒక వైపు గజ ఈతగాళ్లు వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువును నలుమూలలా సోదిస్తు ఆదివారం రాత్రి సోమవారం పొద్దుపోయేవరకు కూడా గాలింపు చర్యలు చేపట్టారు. ఇది ఇలా ఉంటే వెలుగులోకి వచ్చిన మృతదేహాలు వద్ద కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. వేకువజామునే మంత్రి కాకాణి గ్రామానికి చేరి చెరువు చెంతనే తిష్ట వేశారు.దీంతో జిల్లా యంత్రాంగం తోడేరు గ్రామంలోనే రత్నగిరి చెరువు వద్ద చేరుకున్నారు. మృతి చెందిన యువకులు ఒకే గ్రామానికి చెంది వుండడంతో గ్రామం అంతా శోకసముద్రంలో మునిగి పోయింది. 30 ఏళ్ల దాటని యువకులు కావడం చేత మృతదేహం వద్ద తల్లిదండ్రులు నూరేళ్ల జీవితం అప్పుడే దేవుడు తీసుకొని వెళ్లాడా అంటు గుండెలు పగిలేలా రోదించారు.

## వారం - వర్జ్యం

**28-2-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం

నవమి ఉ.06-22; రోహిణి ఉ.10-07

వర్జ్యం సా.04-06 ల 05-48

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ప్రముఖులను సందర్శిస్తారు.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ధన లాభం.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**కన్య:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**తుల:** విద్యార్థులకు శుభ యోగం. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు శుభ యోగం. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ప్రయాణ సూచనలున్నాయి. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**కుంభం:** దేశాంతర ప్రయాణ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** వ్యాపారులకు, వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:27/02/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 979929
2nd Prize Rs.7000/- 27624
3rd Prize Rs.3500/-
00622 05116 06570 44461 46640
47392 62793 84269 96324 98505
4th Prize Rs.200/-
0876 1331 1656 3960 4630 5056 5899
6008 6296 8331
5th Prize Rs.100/-
0715 1873 2872 3186 3372 3645 5427
6003 7521 8773
6th Prize Rs.50/-
0053 1842 2873 4093 5772 7113 9007
0060 2044 2969 4191 5846 7526 9095
0745 2117 2980 4239 5973 7603 9386
0832 2118 3381 4299 6055 7655 9496
0900 2177 3392 4350 6063 7679 9587
0957 2223 3449 4579 6135 7775 9619
1013 2242 3519 4580 6206 7781 9686
1340 2245 3531 4617 6467 7869 9691
1383 2341 3639 4992 6502 7919 9759
1462 2449 3759 5075 6549 8026 9849
1524 2591 3782 5437 6694 8064
1559 2614 3815 5454 6806 8251
1564 2628 3854 5643 6825 8473
1723 2629 3876 5735 6971 8603
1800 2720 4024 5767 7001 8629

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 236274
2nd Prize Rs.7000/- 70902
3rd Prize Rs.3500/-
04211 10062 19727 50428 63705
72753 84361 85420 86987 98046
4th Prize Rs.200/-
0102 0896 1447 2543 4673 5048 7505
9173 9597 9873
5th Prize Rs.100/-
0045 1705 3701 3899 4559 8071 8676
9001 9013 9777
6th Prize Rs.50/-
0345 1829 3086 4281 5273 7047 8798
0400 1886 3109 4298 5417 7227 8924
0620 1948 3133 4314 5546 7238 9132
0736 2030 3347 4434 5563 7358 9135
0751 2267 3384 4504 5721 7583 9204
0752 2426 3483 4582 5808 7661 9270
1085 2568 3557 4584 5879 7796 9348
1111 2616 3822 4611 6104 7853 9498
1120 2645 3842 4746 6303 8168 9772
1154 2676 3873 4916 6312 8215 9866
1178 2744 3954 4979 6440 8261
1220 2762 3982 5021 6660 8384
1236 2970 4046 5187 6810 8546
1412 3033 4232 5204 6847 8559
1743 3037 4253 5264 6893 8610

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:27/02/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 426839
2nd Prize Rs.7000/- 04043
3rd Prize Rs.3500/-
12032 28057 32788 39836 64534
69309 80719 81247 95037 97958
4th Prize Rs.200/-
0484 0495 1495 2176 3254 3513 3729
4257 7482 7785
5th Prize Rs.100/-
0786 1434 2893 4219 6246 6778 7066
7619 7904 9575
6th Prize Rs.50/-
0093 1830 4159 5689 7000 8017 9181
0109 2001 4242 5722 7007 8088 9329
0242 2335 4451 5749 7131 8207 9363
0421 2340 4511 5938 7325 8234 9368
0482 2524 4551 5999 7408 8287 9517
0510 2842 4580 6021 7567 8316 9541
0535 3180 4680 6027 7609 8351 9576
0654 3331 4794 6217 7614 8387 9724
0670 3338 4836 6358 7635 8405 9768
0812 3399 4888 6380 7651 8802 9983
1009 3651 5172 6455 7656 8839
1049 3669 5260 6595 7697 8879
1257 3884 5582 6623 7701 8915
1666 3914 5634 6693 7787 9022
1681 4079 5685 6981 7836 9092

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 364185
2nd Prize Rs.7000/- 11698
3rd Prize Rs.3500/-
10147 18506 29032 29164 35898
52933 65753 80652 82349 83951
4th Prize Rs.200/-
1120 2931 3506 4725 5356 6067 6550
8591 9259 9997
5th Prize Rs.100/-
2590 2731 3052 3970 4318 6456 6462
7556 7563 8533
6th Prize Rs.50/-
0134 1330 2368 4157 5522 7701 9007
0223 1353 2494 4245 5538 8014 9122
0321 1492 2654 4374 5666 8104 9504
0401 1669 3053 4432 6097 8278 9637
0490 1797 3073 4531 6669 8316 9775
0546 1811 3163 4585 6680 8364 9782
0551 1859 3279 4755 6846 8398 9812
0806 1900 3420 4881 7070 8425 9825
0809 1990 3595 4983 7120 8431 9983
0921 2004 3796 5219 7186 8523 9985
0944 2006 3798 5275 7244 8542
1011 2045 3835 5318 7330 8629
1129 2111 4028 5323 7334 8793
1233 2128 4056 5442 7656 8802
1314 2295 4086 5498 7685 8956

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:27/02/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 551467
2nd Prize Rs.7000/- 98231
3rd Prize Rs.3500/-
11931 15273 24543 30336 31925
52137 66983 68443 79132 93640
4th Prize Rs.200/-
0025 3242 3980 5700 6496 6844 7091
8312 8518 8907
5th Prize Rs.100/-
3205 3772 3775 4676 5021 8108 8294
8367 9161 9227
6th Prize Rs.50/-
0079 1272 2721 4363 6023 6946 8552
0117 1316 2730 4443 6135 6962 8779
0356 1328 2987 4597 6146 6995 8976
0423 1428 3127 4662 6188 7017 8992
0433 1446 3200 4669 6241 7133 9035
0647 1618 3291 4806 6252 7161 9084
0668 1634 3478 5183 6347 7187 9202
0735 1916 3510 5235 6363 7235 9480
0787 1998 3515 5251 6372 7255 9579
0866 2079 3572 5425 6641 7264 9938
0934 2112 3682 5462 6654 7433
0954 2185 3799 5541 6675 7451
1188 2194 3944 5629 6911 7562
1205 2518 4190 5707 6924 8299
1246 2528 4250 5715 6927 8372

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 624941
2nd Prize Rs.7000/- 21613
3rd Prize Rs.3500/-
00310 01166 16363 18604 61387
66888 77673 77744 83815 86222
4th Prize Rs.200/-
0807 2015 5043 6365 6546 7575 7770
8393 8482 9654
5th Prize Rs.100/-
2284 2615 3091 3372 4222 4652 6244
7054 7221 8266
6th Prize Rs.50/-
0087 1379 3371 4401 5625 7418 8738
0327 1731 3382 4468 5661 7627 8756
0427 1761 3518 4835 5730 7654 9254
0491 2019 3656 4920 5898 7764 9458
0512 2185 3727 4938 6122 7765 9554
0563 2288 3841 4976 6163 7903 9592
0567 2560 3869 5182 6306 7907 9604
0583 2569 3944 5215 6483 8155 9615
0650 2664 4113 5286 6889 8194 9865
0727 2691 4119 5350 6916 8349 9884
0740 2781 4149 5416 7030 8353
0793 2929 4179 5513 7176 8370
0947 2978 4193 5521 7217 8501
1238 3148 4196 5534 7360 8603
1242 3228 4389 5544 7402 8633

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:27/02/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 345111
2nd Prize Rs.7000/- 58463
3rd Prize Rs.3500/-
30778 33632 45404 45523 72657
78849 82305 94029 94698 98877
4th Prize Rs.200/-
1026 1732 2355 4249 4541 4812 6215
6682 7084 7576
5th Prize Rs.100/-
0235 3100 3431 4949 5700 6336 6438
7632 9772 9918
6th Prize Rs.50/-
0018 1657 3206 4610 5875 7227 9138
0189 1766 3282 4706 6140 7324 9163
0531 1825 3353 4728 6177 7341 9259
0550 1940 3379 4744 6218 7445 9416
0861 2093 3443 4865 6220 7537 9422
1043 2153 3584 4996 6271 7751 9426
1077 2403 3848 5011 6475 7911 9516
1130 2511 3967 5065 6523 8070 9798
1211 2526 4083 5142 6584 8086 9860
1225 2566 4117 5169 6643 8414 9967
1228 2802 4170 5283 6721 8427
1299 2947 4371 5308 6818 8839
1339 3007 4445 5395 6896 8895
1502 3103 4522 5429 6922 9033
1528 3204 4545 5628 6991 9041

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 335518
2nd Prize Rs.7000/- 69305
3rd Prize Rs.3500/-
00478 01714 35010 40521 40906
43282 49062 60485 80636 88383
4th Prize Rs.200/-
0904 1831 4514 4609 6044 6338 6494
7124 7236 9161
5th Prize Rs.100/-
0757 1926 2727 2869 3751 4050 5748
6287 7293 8671
6th Prize Rs.50/-
0034 1578 3045 4006 5629 7850 9238
0112 1634 3082 4108 5926 8004 9261
0300 1736 3229 4235 5935 8050 9346
0416 1881 3338 4288 5992 8080 9432
0460 1909 3438 4357 6042 8090 9532
0540 2283 3599 4405 6051 8176 9550
0547 2300 3622 4548 6066 8182 9599
0723 2372 3660 4620 6135 8433 9797
0816 2488 3713 4866 6404 8483 9893
0900 2608 3733 4874 6831 8522 9953
0928 2713 3770 5050 6939 8580
1101 2718 3846 5061 7316 8754
1208 2919 3866 5064 7353 8889
1371 2929 3953 5318 7575 8965
1383 3034 3977 5328 7727 9076

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:27/02/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 843848
2nd Prize Rs.7000/- 22850
3rd Prize Rs.3500/-
12308 34975 38855 61771 79634
84766 87920 88912 94245 98458
4th Prize Rs.200/-
0576 1951 1975 2977 4321 5060 5421
5601 6071 8692
5th Prize Rs.100/-
1137 1949 2919 3878 3983 4703 5246
7571 8784 9331
6th Prize Rs.50/-
0211 2037 3845 5212 5950 7767 9291
0267 2122 3853 5261 6303 7787 9583
0579 2238 3905 5318 6468 8030 9608
0658 2410 3928 5412 6511 8135 9739
0760 2600 4063 5457 6868 8287 9752
0835 2657 4150 5586 6876 8326 9754
0881 2763 4204 5593 6883 8379 9783
0986 2774 4313 5615 6900 8396 9785
1127 2813 4475 5671 6985 8443 9791
1777 2980 4561 5821 7038 8469 9992
1780 3068 4825 5840 7164 8699
1782 3191 4848 5874 7387 9011
1790 3239 4876 5880 7419 9109
1909 3791 4907 5906 7432 9123
2008 3838 4971 5932 7765 9143

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 738295
2nd Prize Rs.7000/- 57287
3rd Prize Rs.3500/-
08847 17327 28827 40197 72918
78418 81853 88906 92131 99581
4th Prize Rs.200/-
0152 0602 1478 1584 2405 4378 4662
6147 7881 8518
5th Prize Rs.100/-
1457 2804 3389 3954 4400 4661 8389
8471 8939 8984
6th Prize Rs.50/-
0088 1432 3014 4621 6320 7232 8510
0122 1537 3104 4622 6463 7260 8537
0198 1720 3146 4813 6495 7299 8793
0280 1816 3150 4921 6526 7329 9082
0563 1867 3351 4974 6738 7377 9399
0637 1869 3373 4993 6742 7426 9636
0647 1997 3457 5008 6770 7701 9655
0890 2115 3567 5430 6787 7756 9829
0982 2188 3819 5551 6995 7888 9946
1113 2362 3903 5743 7013 8095 9963
1138 2480 3909 5783 7048 8228
1159 2587 4165 5971 7055 8262
1290 2617 4221 5995 7074 8404
1394 2703 4251 6114 7083 8412
1407 2990 4280 6168 7119 8501

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:27/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 831510
2nd Prize Rs.7000/- 64955
3rd Prize Rs.3500/-
18144 29419 31310 42329 53611
64123 75798 86343 97232 97760
4th Prize Rs.200/-
0038 1712 2658 2844 3223 4026 4466
5994 6554 9820
5th Prize Rs.100/-
1751 4442 4995 5920 7295 7547 7955
9033 9285 9661
6th Prize Rs.50/-
0126 1032 2884 4383 5437 7168 9474
0142 1129 3025 4427 5460 7189 9578
0170 1168 3052 4449 5516 7306 9609
0222 1347 3074 4518 5787 7386 9657
0243 1394 3195 4612 5834 7752 9701
0248 1639 3619 4700 5835 7964 9866
0374 1705 3736 4754 5926 8110 9903
0436 2256 3750 4868 6154 8400 9963
0471 2283 3926 4874 6243 8917 9992
0577 2303 3936 4884 6472 9089 9995
0726 2341 4162 4982 6651 9146
0799 2644 4166 5103 6799 9162
0905 2666 4302 5136 6954 9207
1017 2678 4374 5409 6966 9351
1029 2742 4379 5423 7011 9413

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 952185
2nd Prize Rs.7000/- 74206
3rd Prize Rs.3500/-
17133 28675 39281 39808 41483
52724 63640 74511 85625 96502
4th Prize Rs.200/-
0071 0259 1479 1944 2856 3534 4610
4708 6844 7825
5th Prize Rs.100/-
0084 0746 1399 1403 1787 3912 3989
7027 8607 9199
6th Prize Rs.50/-
0061 2355 3706 5193 6878 8425 9169
0081 2437 3811 5608 6897 8439 9206
0340 2594 3997 5651 7084 8542 9214
0390 2597 4162 5652 7160 8610 9313
0411 2613 4258 6057 7239 8613 9328
0607 2684 4288 6077 7267 8682 9438
0628 2910 4373 6202 7340 8694 9535
1417 2915 4423 6209 7538 9006 9596
1425 2990 4439 6229 7568 9041 9621
1518 2999 4479 6330 7604 9045 9852
1538 3220 4599 6392 7636 9084
1586 3233 4723 6628 7736 9087
1588 3345 4797 6718 7802 9089
1676 3432 4940 6742 8084 9106
1706 3644 5118 6790 8404 9166

# 13 నెలల చిన్నారికి గుండె మార్పిడి

**• తిరుపతి పద్మావతి హృదయాలయంలో ఆపరేషన్ • చెన్నైనుండి గుండెను గ్రీన్‌ఛానల్ లేకుండా తరలించిన వైద్యులు**



**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో 13నెలల పాపకు గుండె మార్పిడి శస్త్రచికిత్స చేసి వైద్యులు ప్రాణం పోశారు. చెన్నై నుంచి తిరుపతి గుండెను ఎలాంటి గ్రీన్‌ఛానల్ కూడా లేకుండా పక్కా ప్రణాళికతో తీసుకువచ్చారు. పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో నెలరోజుల్లో రెండవ గుండెమార్పిడి శస్త్రచికిత్సను ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించడం పట్ల టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,జెఇఒ సదాభార్గవి అభినందనలు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో మీడియాప్రతినిధులకు గుండె మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం పట్ల వైద్యుల పనితీరును ప్రశంసించారు.

గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన 13నెలల పాపకు గుండె తీవ్రంగా దెబ్బతింది. తల్లిదండ్రులు ఆపాపను విజయవాడలోని ఓప్రైవేట్ ఆస్పత్రిలో చూపించారు. పాపకు గుండె మార్చాలని, తిరుపతిలో టిటిడికి చెందిన పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం గురించి వివరించారు. మూడునెలల క్రిందట పాపను తీసుకుని తల్లిదండ్రులు తిరుపతి పద్మావతిలో అడ్మిషన్ చేశారు. చిన్నారికి సరిపోయే గుండెకోసం వైద్యులు జీవన్‌ధాన్‌లో రిజిష్టర్ చేశారు. మందులతో పాప ఆరోగ్యం కాపాడుతూ వచ్చారు. చెన్నైలోని ఎంజిఎం ఆస్పత్రిలో రెండేళ్ల బాబుకు బ్రెయిన్‌డెడ్ అయ్యిందని,గుండె దానం చేస్తారనే విషయం ఆదివారం పద్మావతి చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధరెడ్డికి తెలిసింది. ఎపి జీవన్‌ధాన్ సంస్థ,చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ గణపతి బృందాన్ని సమన్వయం చేసుకున్నారు. ఆదివారం ఉదయం 10గంటలకు మాచర్లలోని పాప తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో రాత్రి 10గంటలకు ఆస్పత్రికి చేరుకున్నారు. రాత్రి 10.30గంటలకు పాపకు అవసరమైన వైద్యపరీక్షలు చేసి గుండె మార్పిడి చేయవచ్చని నిర్ధారించుకున్నారు. టిటిడి సహకారంతో అంబులెన్స్, వైద్యబృందం చెన్నైకి చేరుకుని నిమిషం కూడా ఆలస్యం చేయకుండా తెల్లవారుజామున 3గంటలకు తిరుపతికి చేరుకున్నారు. ఉదయం 9.30గంటలకు గుండెమార్పిడి శస్త్రచికిత్స విజయవంతం చేశారు. 30లక్షలు రూపాయలు విలువచేసే ఈ గుండె మార్పిడి శస్త్రచికిత్స టిటిడి ప్రాణదానం, రాష్ట్రప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకాలక్రింద పూర్తి ఉచితంగా చేశామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

గుండె మార్పిడి శస్త్రచికిత్సలకు అనుమతి లభించిన నెలరోజుల్లోనే రెండు శస్త్రచికిత్సలు చేయడంతో తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రి వైద్యనిపుణులు దేశంలోనే రికార్డు సృష్టించారని తెలిపారు. ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధరెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రి ప్రారంభించిన 15నెలల్లోనే 1150 మంది చిన్నారులకు గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ, ప్రధానమంత్రి ఆరోగ్యబీమా కార్డు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఇటువంటి ఆస్పత్రి రాష్ట్రంలోనే తిరుపతి పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రి ఒక్కటేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్డ్‌ఆస్పత్రి ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, వైద్యనిపుణులు డాక్టర్ గణపతి,డాక్టర్ సౌమ్య పాల్గొన్నారు.

**జార్ఖండ్ బాబుకు శస్త్రచికిత్స:**

జార్ఖండ్ రాష్ట్రం రాంచీకి చెందిన లుక్సార్‌పర్వీన్ మూడునెలల కుమారుడికి వైద్యబృందం విజయవంతంగా గుండె శస్త్రచికిత్స నిర్వహించారు. తమిళనాడు వేలూరు సిఎంసికి వెళ్లిన పర్వీన్ దంపతులకు అక్కడి వైద్యులు పద్మావతి గురించి చెప్పడంతో తిరుపతికి చేరుకుని అడ్మిట్ చేశారు. వైద్యులు పరీక్షించి 15రోజుల క్రిందట శస్త్రచికిత్స నిర్వహించారు. తన బాబు ప్రాణాలు కాపాడిన టిటిడికి, వైద్యనిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు




## 4నుంచి అనంతవరం వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న గుంటూరుజిల్లా తుళ్లూరు మండలం అనంతవరంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 4నుండి 8వతేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. మార్చి 4వతేదీ శనివారం సాయంత్రం 6గంటలకు అంకురార్పణ నిర్వహించనున్నారు. మార్చి 5వతేదీ ఆదివారం ఉదయం 7.45గంటలకు మీన లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. రాత్రి 7గంటల నుండి 9వరకు అశ్వవాహనసేవ నిర్వహిస్తారు. మార్చి 6న రాత్రి 7గంటల నుండి 9వరకు స్వామి అమ్మవార్లకు శాంతి కల్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. మార్చి 7న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు వసంతోత్సవం, చక్రస్నానం, పూర్ణాహుతి, రాత్రి 7గంటల నుంచి గరుడవాహనం, ధ్వజావరోహణం ఉంటాయి. మార్చి 8న సాయంత్రం 5గంటల నుండి రాత్రి 9వరకు పుష్పయాగం కన్నులపండువగా జరగనుంది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజూ ఉదయం స్వామి, అమ్మవార్లఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహిస్తారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాలక మండలి చైర్మన్, సభ్యులు, ఇఒ, ఆలయ సిబ్బంది

## దుర్గఘాట్ నుంచి కొండపైకి రెండు ఉచిత బస్సులు

### 30కోట్లతో మహామండప దక్షిణాన జి+2 అన్నదాన భవన నిర్మాణం

### భక్తుల సౌకర్యార్థం వేసవికి చలువ పందిళ్లు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం నూతన పాలక మండలి ఏర్పాటైన తదుపరి పాలక మండలి చైర్మన్,సభ్యులు, ఆలయ ఇఒలు మొదటి మీడియా సమావేశం నిర్వహించడమైనది. ఈ ప్రెస్ మీట్‌లో పాలక మండలి ప్రతిపాదించిన అజెండా ప్రకారం రాబోవు వేసవి కాలములో భక్తుల సౌకర్యార్థము ఘాట్ రోడ్డు నుండి కొండపైన క్యూలైన్ వరకు, అమ్మవారి గర్భాలయము చుట్టూ మహామండపం అంతస్తు మరియు కొండపైన ఇతర ప్రదేశాల్లో రూ.14,50,000/లులో చలువపందిళ్ల ఏర్పాటుకు ఆమోదించడమైనది. కొండ దిగువన శివాలయం మెట్ల మార్గం నుండి కనకదుర్గానగర్ వరకు వివిధ ప్రదేశాల్లో రూ.11,00,000/-లతో చలువ పందిళ్లు, కొండపైన నడక మార్గములో రూ.5,40,000/-లతో కూల్ పేయింట్లు, భవానీ దీక్ష విరమణ ఉత్సవాల్లో తాత్కాలిక ఏర్పాట్ల ఖర్చు తగ్గించుటకు రూ.13కోట్లతో కనకదుర్గా నగర్ నుండి మహారాజ మండపం వరకు ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ నిర్మాణము, బ్యారేజికి తూర్పున రూ.3,00,000/-లుతో కృష్ణవేణి అమ్మవారి మండపం, రూ.24,00,000/-లుతో కొండ దిగువన దుర్గాఘాట్‌లో డ్రస్సింగ్ రూమ్, క్లోక్ రూమ్, చెప్పుల స్టాండు, తదితరాలు ఏర్పాటు వంటి తీర్మానాలు ఈ అజెండాలో చేయడమైనది. అలాగే భక్తుల సౌకర్యార్థము కొండపైన, దిగువన ఉచిత చెప్పుల స్టాండు ఏర్పాటు చేయుట, హారతులకు వచ్చే భక్తులకు టికెట్టుపై అంతరాలయ దర్శనం లేదా లడ్డు ప్రసాదం ఇచ్చుటకు, దుర్గా ఘాట్ నుండి కొండపైకి, కొండపై నుండి దుర్గాఘాట్‌కు భక్తుల సౌకర్యార్థం దేవాలయ 8 బస్సుల్లో రెండు (2) ఉచిత బస్సు వసతి, దర్శనానికి ఆటంకము కలుగకుండా దర్శనానంతరం ప్రతి భక్తునికి 'చటారి' ఇచ్చే ఏర్పాటుతో పాటు ప్రతి భక్తునికి కుంకుమ ప్రసాదం ఇచ్చే విధంగా అజెండాలో తీర్మానించడమైనది. అలాగే ఆలయంలో దేవతా మూర్తులకు వినియోగించిన పూల నిర్మాల్యముతో దూప్‌స్టిక్స్, అగరుబత్తి తయారు చేసి విక్రయించు వ్యాపార లైసెన్స్‌కు ఈ నెల 9న నిర్వహించిన టెండర్ కమ్ బహిరంగ వేలంపాటలో హెచ్చు రేటు కోట్ చేసిన వారి పేర పాటలను 2023 ఏప్రిల్ 1 నుండి 31 మార్చి 2025వరకు ధర్మకర్తల మండలి పరిశీలించి ఖరారు చేయుట, ఒక సంవత్సర కాలపరిమితికి మెయిన్ స్టోర్, ప్రసాదాల తయారీ విభాగం అన్నదాన విభాగం ఖాళీ సంచులు, ఖాళీ డబ్బాలు తీసుకొనివెళ్లడానికి లైసెన్స్ ధర్మకర్తల మండలి పరిశీలించి ఖరారు చేయడం జరుగుతుందని ఈ అజెండాలో తీర్మానించడమైనది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

## వివేకా హత్య కేసులో కేంద్రం జోక్యం ఉండదు

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటడిగే హక్కు మాకే ఉంది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మాజీ మంత్రి,ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిన్నాన్న స్వర్గీయ వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో కేంద్రం జోక్యం చేసుకోదని, ఇందులో దోషులైన వారినెవరినీ కాపాడే ప్రయత్నం చేయదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు స్పష్టం చేశారు.సోమవారం స్థానిక కేశవాయనిగుంటలోని బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేకా హత్య కేసును సిబిఐ దర్యాప్తు చేసి అందులో అనుమానితులను విచారించింది. కేసు కూడా చివరి దశకు వచ్చింది.ఇందులో కడప వైసిపి ఎంపి అవినాష్‌రెడ్డి,ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిలు సూత్రధారులుగా సిబిఐ అనుమానిస్తోంది. అయితే ఈ కేసుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం జోక్యం చేసుకోదని,చట్టం తన పని తాను చేసుకుని వెళుతుందన్నారు.రాష్ట్రంలోని వనరులను అధికార,ప్రతిపక్ష పార్టీలు 60:40 పద్దతిలో దోచుకుంటూ పంచుకుంటున్నారని ఆరోపించారు. గతంలో టిడిపి ప్రభుత్వం చేసిన విధంగానే నేడు వైఎస్సార్సీ ప్రభుత్వం అవినీతి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. తిరుపతి నగరంలో నివాస ప్రాంతాల్లో రోడ్లు, కాలు వలు తొవ్వేసి అభివృద్ధి పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా తమ పార్టీ తరపున దయాకర్‌రెడ్డికి బి-ఫారం ఇచ్చింది.తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థు లకు జనసేన మద్దతు ఉందన్నారు.అప్పర్ భద్ర కట్టడం వలన రాయలసీమకు ఎలాంటి నీటి ఇబ్బందులు రావని, సీమకు వచ్చే నీటి వాటాను ఖచ్చితంగా వచ్చేలా చేస్తామని స్పష్టం చేశారు. లక్షల కోట్ల రూ॥లతో రోడ్లు వేసిన ఘనత బిజెపిదేనని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి మొత్తం కేంద్రం నిధులతోనేనని, ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు తమకు మాత్రమే ఉందన్నారు.

## తిరుపతి ప్రజలకు 22ఎ జిఒ మరో షాక్

### చట్టంతో ఆగిన ఆస్తుల క్రయవిక్రయ రిజిస్ట్రేషన్‌లు



**తిరుపతి,ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో నివాసముంటున్న ప్రజలకు తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్రదేవాదాయ శాఖ తీసుకున్న నిర్ణయంతో, 22ఎ (1)(సి) జిఒ అమలుతో ఆస్తుల క్రయ విక్రయాలు జరగకుండా రిజిస్ట్రేషన్‌లు ఆగిపోయాయి. దశాబ్దాల తరబడి తిరుపతి నగరం పరిసరాల్లో భూములు కొనుగోలుచేసి, పెద్దపెద్ద భవంతులు నిర్మించుకుని నివాసముంటున్న వారికి ఈజిఒ మరో షాక్‌కు గురిచేస్తోంది. తరతరాలుగా తిరుపతిలో ప్రజలు అనుభవిస్తున్న ఆస్తులకు సంబంధించి క్రయవిక్రయాలు జరగకుండా రిజిస్ట్రేషన్‌లు ఆగిపోవడంతో నగరప్రజలకు కంటిపై కునుకులేకుండా చేస్తోంది. ఈ జిఒ 22ఎ విషయం అమలుపై వారంరోజుల క్రిందట టిటిడి అధికారులు జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు నివేదికలు ఇవ్వడంతో ఆ భూముల్లో స్థలాలు కొన్నవాళ్ళు, భవనాలుకట్టుకుని నివాసముంటున్న వారిపరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని 'వార్త' దినపత్రిక ప్రచురించింది. తాజాగా ఈ జిఒపై తిరుపతి నగరంలోని తాళ్లపాకఅన్నమాచార్యులవారి, టిటిడికి సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్‌లను నిలుపుదలచేశారు. తిరుపతి కపిలతీర్థం రోడ్డులోని సుమారు 75 ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చారు. దీంతో రెండువేల కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయి. ఇప్పటికే ఈ భూములకు సంబంధించి అనేక సంవత్సరాలుగా క్రయవిక్రయాలతో చేతులు మారాయి. అనేకమంది తమకున్న ఇండ్లను, స్థలాలను,అపార్టుమెంట్‌లను వివిధ బ్యాంకులలో, ప్రైవేట్ ఫైనాన్స్‌లలో అదుమానం పెట్టి బిడ్డల ఉన్నత చదువులకు, ఆడబిడ్డల పెళ్లిళ్లకు బ్యాంకు రుణాలు పొందారు. ఇప్పుడు 22ఎ కారణంగా బ్యాంకులు రుణాలు చెల్లించమని ఒత్తిడి పెంచినట్లు బాధితులు వాపోతున్నారు.

**సిఎం దృష్టికి తీసుకెళ్లాలి: నవీన్‌కుమార్‌రెడ్డి**

తిరుపతిలో ఎన్నికల ముందు ఓట్ల కోసం రాజకీయపార్టీలు ఉద్దేశ్యపూర్వకంగా రిజిస్ట్రేషన్లు నిలిపివేసి, ప్రజలను భయబ్రాంతులకు గురిచేయడం, తిరిగి వారే ఉపసంహరించుకుని తమ ప్రభుత్వం హయాంలో నగర ప్రజలకు మేలుచేశామని ప్రగల్భాలు, ఓటు రాజకీయాలు చేయడం పరిపాటిగా మారిందని రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో 781 జిఒ తీసుకువచ్చినపుడు తిరుపతి నగరప్రజలు తిరగబడటంతో ఉపసంహరించుకున్నారని అన్నారు.

తిరుపతిలో కొరమేనుగుంట, ఆటోనగర్, బైరాగిపట్టెడ, కేశవాయనగుంట, రైల్వేకాలనీ, పెద్దకాపువీధి,ఆర్టీసి బస్టాండు, చింతలచేను, కైకాలచెరువు, డిబిఆర్ ఆస్పత్రి మార్గం, హీరో హోండా షోరూమ్ వెనుక ప్రాంతం, ఉపాధ్యాయనగర్, ఎంకెనాయుడు కాలనీ లాంటివి అనేకం 22ఎ లో చేరాయ న్నారు. స్థానిక అధికార పార్టీ నాయకులు, మంత్రులు సిఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించకుంటే ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## విద్యార్థుల యూనిఫాంలో మార్పులు

### రాష్ట్ర విద్యామంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చిన ఘనతె ఎపి ప్రభుత్వాదని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేసారు.పేద విద్యార్దులకు కార్పోరేట్ విద్యార్థులకు మించి సదుపాయాలు కల్పించడంతో పాటుగా అత్యాధునిక విజ్ఞానాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పోరేట్ విద్యార్థులకు దీటుగా మరింత హుందాగా ఉండటానికి వీలుగా ఏకరీతి దుస్తులు (యూనిఫామ్)లో మార్పులు చేస్తున్నట్లు తెలిపారు.

సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా పేద విద్యార్థులకు మంచి విద్యతో పాటుగా వారిలో ఉత్సాహాన్ని పెంచే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి విద్యాకానుకను విద్యార్థులకు అందిస్తామన్నారు. బడి తెరిచిన తొలిరోజునే విద్యార్థుల చేతిలో ఈ కానుక ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాలలో సోమవారం రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను బొత్సా సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య,వైద్యరంగాలకు సిఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.వారికి పూర్వ ప్రాథమిక విద్యా స్థాయి నుంచే ఆంగ్ల మాధ్యమం అమలులోకి తీసుకుని రావడమే కాకుండా, అంతే స్థాయిలో తెలుగుకు ప్రాధాన్యత కల్పించారన్నారు. విద్యార్దుల యూనిఫామ్‌లో త్వరలో మార్పులు వస్తాయన్నారు.

పాఠశాలల్లో డిజిలైటేజెషన్ చేసామన్నారు. ప్రతి తరగతి గదిలో స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేస్తామన్నారు. 8వ తరగతిలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామన్నారు. అవి ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయనే ఫీడ్‌బ్యాక్ ఉందన్నారు. ఢిల్లీ కంటే ఎక్కువగా విద్యారంగంలో సౌకర్యాలు అందిస్తామన్నారు.రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిషేధిస్తున్నామన్నారు. దీనిపై పాఠశాలల నుంచే అవగాహన కల్పిస్తున్నామన్నారు.విద్యార్థులకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు తెలపాలన్నారు.

## సిసోడియా తరహాలోనే కవిత జైలుకు

### తెలంగాణ ఖజానా దోచుకున్న కెసిఆర్: వివేక్ వెంకటస్వామి

**తిరుమల, ఫిబ్రవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీశ్‌సిసోడియా తరహాలోనే ఎమ్మెల్సీ కవితకూడా జైలుకు వెళ్ళడం ఖాయమని బిజెపి జాతీయ కార్యవర్గసభ్యుడు, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణా రాష్ట్ర ఖజానాను దోచుకుని కెసిఆర్ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. తనపై వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకే బిఆర్ఎస్ పార్టీని స్థాపించారని విమర్శించారు. తెలంగాణాలో దోచుకున్న అవినీతి డబ్బులతోనే బిఆర్ఎస్ పేరుతో దేశమంతా తిరుగుతున్నారని మండిపడ్డారు.

## జాబ్ మేళాలో 77 మంది విద్యార్థులకు ఉపాధి

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి

**విజయవాడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** పాలిటెక్నికల్ విద్యార్దులకు తక్షణ ఉపాధి చూపా లన్న లక్ష్యం మేరకు సాంకేతిక విద్యాశాఖ నిర్వ హిస్తున్న జాబ్‌మేళాలు మంచిఫలితాలను ఇస్తున్నా యని ఆ శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గత మూడు రోజులుగా విజయవాడ నగరంలో ఐలాపురం కన్వెషన్ సెంటర్‌లో మేథా సర్వో డ్రైవ్స్ ద్వారా నిర్వహిస్తున్న జాబ్ మేళా ముగిసింది.ఈ సందర్భంగా సోమవారం సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగాల మేళాలో 48 మంది సర్వీస్ ఇంజనీర్ ట్రైనీలుగా,29 మంది విద్యార్దులు అప్రెంటీస్‌లుగా ఎంపికయ్యారన్నారు. రాత పరీక్షలో అర్హత సాధించిన బాలికలకు త్వరలో హైదారాబాద్‌లో ఇంటర్వూలు నిర్వహించనున్నారని తెలిపారు.మొత్తం 218 మంది విద్యార్దులు మేళాకు హాజరుకాగా, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ విభాగాల్లో డిప్లొమా ఉత్తీర్ణ సాధించిన విద్యార్దులు ఉపాధి పొందగలిగారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు డిప్లమో విద్యార్దులకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చేలా సాంకేతిక విద్యాశాఖ అన్ని చర్యలు తీసుకుం టుందన్నారు.వందే భారత్ రైలు ప్రాజెక్టును మేధా సర్వో డ్రైవ్స్ చేపడుతుండగా, మరి కొందరు పాలిటెక్నిక్ విద్యార్దులు అవశ్యకత సంస్థకు ఉందన్నారు. ఈ నేపథ్యంలో విశాఖలో మరో విడత జాబ్‌మేళాను నిర్వహించాలని సాంకేతిక విద్యాశాఖ ప్రతిపాదించిందన్నారు. ఇందుకు మైధా సర్వో డ్రైవ్స్ సంస్థ అంగీకరించిందన్నారు.

## ధాన్యం కొనుగోలు సొమ్ములు రైతులకు చెల్లింపులు

### జిల్లా సివిల్ సప్లైస్ డియం గణేష్‌కుమార్

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** అల్లూరి జిల్లాలో గల 22 మండలాల్లో 12 మండలాల్లో ఈఏడాది 50 రైతు బరోసా కేంద్రాలు ద్వారా 27,101 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్ కుమార్ అన్నారు. రూ.50 కోట్ల 50 లక్షలు రైతు లకు చెల్లింపులు జరిగాయని ఆయన సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. ధాన్యాన్ని 50 రైతు బరోసా కేంద్రాలు ద్వారా 5,450 మంది రైతుల నుండి కొనుగోలు చేసామన్నారు. ధాన్యానికి రూ.55 కోట్ల చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకూ రూ.50 కోట్ల 50 లక్షలు సొమ్ములను రైతులు ఖాతాలో వేయడం జరిగిందన్నారు. గత ఏడాది 26 వేల 200 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొను గోలు చేయగా, ఈఏడాది 28 వేల 200 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు లక్ష్యానికి ఇంకా వెయ్యి క్వింటాళ్ళ దాన్యాన్ని విలీన మండలంలో కొనాల్సి ఉందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లలో 11 మండ లాలు, కొయ్యూరు మండలాల్లో ధాన్యాన్ని కొను గోలు చేసినట్లు వెల్లడించారు. ఇంకా వారం రోజులు పాటు విలీన మండలాల్లో ధాన్యం కొననున్నట్లు గణేష్‌కుమార్ తెలిపారు.

**e-Tender offer for salvage of Fire Affected Electrical Cables, MS Scrap, Tanks and SS Scrap @ Visakhapatnam**

Online eTender is available on **www.prosal.in** for material of **M/s. ALIVIRA ANIMAL HEALTH LTD.** from interested buyers for disposal of Fire Affected Electrical Cables, MS Scrap, Tanks and SS Scrap on "AS IS WHERE IS BASIS" belonging to M/s. Alivira Animal Health Ltd, Plot No. 104 to 109 & 112, 113, JN Pharma City, Ramky Pharma SEZ, Parwada, Visakhapatnam, Andhra Pradesh – 531019.

Buyers would be able to bid (multiple times) during **last 60 minutes** on last day of eTender. Refer terms & conditions mentioned on **www.prosal.in**

Salvage can be inspected from **28th Feb to 08th March 2023** between 10 AM to 4 PM with prior appointment with **Mr. Sanyasirao. Mobile: 9849277664**

**eTender bidding will be enabled from 02:00 to 03:00 pm for Electrical Cables, 03:15 to 04:15 pm for MS Scrap & Tanks & 4:30 pm to 5:30 pm for SS Scrap (All for 60 minutes only) on 09th March 2023.**

Address where DD to be sent: 402, Centre Point, J B Nagar, Andheri Kurla Road, Andheri (East), Mumbai 400 059 Ph. (022) 40503000 (Rohan Ramugade)

## శివయ్య దర్శనం కోసం కిట లాడుతున్న ఆలయం

### రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాయి. వెంటనే శని, ఆది, సోమవారాలొచ్చాయి. ఒక్కసారిగా ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. రెండు నెలల పాటు విరామం లేకుండా పనిచేసిన ఇంజనీరింగ్ అధికారులు ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించటంలో కృషి చేసిన ఆలయ సిబ్బంది సెద తీరక ముందే వేసవి కాలం భక్తులు అన్నట్లు సోమవారం ఆలయంలో రద్దీ చోటు చేసుకుంది. సుమారు 30వేల మంది సోమవారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులుతీసారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనంజనం అన్నట్లు మారింది. సోమవారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమేజనం. సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజుగా భక్తులు భావిస్తారు. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోనిశాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**అడుగుపెట్టినప్పటి నుంచి దోపిడియే...**

శ్రీకాళహస్తిలో అడుగడుగునా ట్రాఫిక్ ఆంక్షల పేరుతో పోలీసులు హంగామా సృష్టిస్తున్నారు. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపుదుకాణం దారులు విచ్చల విడిగా దోపిడి చేస్తున్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది.

బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు.దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది.లేకుంటే ఇంకా భక్తులు దోపిడికి గురౌతూ దేవస్థానం అభాసుపాలయ్యే ప్రమాదంఉంది. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు.దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్లాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.

వార్త

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.

- సెనెకా

# బతుకు నిలిపే చదువు కావాలి!

విద్యార్థి దశలోనే అర్థాంతరంగాతనువు చాలిస్తున్న విద్యాకుసుమాలను చూసి దేశంనివ్వెరపోతున్నది.ఉజ్వల భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఈ దివ్వెలు అర్థాంతరంగా ఆరిపోతున్నాయి.కన్నవారి కలలనుచిదిమేస్తున్నాయి.వేధింపులు, చదువులతో నెలకొంటున్న మానసిక ఒత్తిడి, ఆత్మనూన్యత తదితరవి విద్యార్థుల ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయి.సంఘటనలు జరిగినప్పుడు ప్రాణాలు పోయినప్పుడు, తప్పదనుకున్న సందర్భాల్లో ఏదో ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం,దర్యాప్తులకు ఆదేశించడం,బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించిఇలాంటి సంఘటనలు మళ్లీపునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సర్వసాధారణమైపోయింది. రానురాను విద్యార్థుల ఆత్మహత్యలు దేశంలో పెరిగిపోతుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది.1995-2019మధ్య లక్షాడెబ్బైరెండువేల మందికిపైగా వివిధకారణాలతో బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగంవెల్లడించింది.దేశంలో ప్రతిగంటకు సగటున ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆ విభాగం వెల్లడించింది.ఐదురోజులు మృత్యువుతో పోరాడి ఆదివారం రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మెడికో విద్యార్థి ప్రీతి కన్నుమూసింది. తనను వేధింపులకు గురిచేస్తున్నారని ఆమెఫిర్యాదు చేసిన తర్వాత సంబంధిత ఉన్నతాధికారులు ఆమెతో మాట్లాడి మేముఉన్నాం, నిన్నెవరూ వేధింపులకు గురిచేయకుండా చూస్తాం అని నాలుగు ధైర్యం కలిగించే మాటలుచెప్పి ఉంటేప్రాణం తీసుకునేంతవరకు పోయి ఉండకపోవచ్చుననే వాదనను కొట్టివేయలేం. ఈ సంఘటన మరువకముందే నిజామాబాద్‌లో మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఉరి వేసుకోగా, విజయవాడలో చదువుతున్న ఖమ్మంకు చెందినమరో మెడికోవిద్యార్థి పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు.ఎందుకోఏమోకానీ మెడికోలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లుచెప్తున్నారు. అసలు మెడికల్ సీటు సంపాదించడమే ఎంతోవ్యయప్రయాసలు చేయాల్సి వస్తుంది.సీటువచ్చిన తర్వాత కూడా అటు మెడిసిన్‌లో కానీ,ఆ తర్వాత పిజిలో కానీ వారు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీకావు. ఎందరో మధ్యలోనే వైద్యవిద్య కోర్సును వదిలి వెళ్లిపోతున్నారు. గతఐదేళ్లలో దాదాపు 1166 మంది మధ్యలోనే వైద్యవిద్యను వదిలేసివెళ్లినట్లు జాతీయ వైద్యకమిషన్ ఇటీవలనే వెల్లడించింది.అంతేకాదు దేశంలోని 512 మెడికల్ కాలేజీల్లో గతఐదేళ్లల్లో 199మంది వైద్యవిద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆ కమిషన్ స్పష్టంచేసింది. ఆత్మహత్యల్లో అరవైశాతంపైగా ఒత్తిడికి సంబంధించినవి ఉంటున్నాయని అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ఇక దేశవ్యాప్తంగా పరీక్షల ఒత్తిడికారణాలు,ప్రేమ వ్యవహారాలు, కుటుంబ సమస్యలు, అనారోగ్యం లాంటివాటితో రోజురోజుకు విద్యార్థుల బలవన్మరణాలు పెరిగిపోతున్నాయి.ఉభయ తెలుగురాష్ట్రాల్లో 2019లో ఆంధ్రప్రదేశ్‌లో 319మంది విద్యార్థులు తెలంగాణలో 426మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు తాజాగా జాతీయ మానవహక్కుల సంఘం (ఎన్‌సిహెచ్ఆర్‌సి) నివేదిక స్పష్టంచేస్తుంది. ఆత్మహత్యల నివారణకు తీసుకుంటున్నచర్యలు ఏమిటోతెలపాలంటూఇటీవల ఉభయ తెలుగురాష్ట్రాల ప్రధానకార్యదర్శులను ఎన్‌సిహెచ్ఆర్‌సి ఆదేశించింది. విద్యార్థుల ఆత్మహత్యలు దేశప్రధాని నరేంద్రమోడీని సైతం కదిలించాయి.పరీక్షలఒత్తిడిని ఎలా తట్టుకోవాలో తెలియచేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకాన్ని ప్రధాని స్వయంగా రాశారు.విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎలాజయించాలనే విషయాన్ని ఆపుస్తకంలో విశ్లేషించారు. మార్కులకన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై విద్యార్థులు దృష్టిసారించాలని సూచించారు.మన విద్యా విధానంలో చేసుకున్న,చేసుకుంటున్న మార్పులు విద్యార్థులపై ఒత్తిడిని పెంచుతున్నాయనేది కాదనలేని వాస్తవం. విషయ పరిజ్ఞానంకంటే మార్కుల లక్ష్యమేసాధనగా విద్యాబోధన సాగుతుండడం ఈ పరిణామాలకు దారిస్తున్నది.ప్రాచీన భారతీయ విద్యావిధానంలో కళలకు చక్కటిస్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షావిధానాన్ని అవలంబించేవారు. నలంద, తక్షశిల,విశ్వవిద్యాలయాల పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాలనుంచి కూడా విద్యార్థులు వచ్చేవారు. మౌఖికవిధానంలో పరీక్షలుండేవి. ఆనాడు తరగతుల్లో తక్కువగా బోధించేవారు.ప్రయోగాత్మకవిద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు.దురదృష్టవశాత్తు ఇప్పటి విద్యలో అధికమార్కులతో ఉత్తీర్ణులు కావడమే ప్రధానమైపోయింది.ఫలితంగా విద్యార్థులు తరగతి,హాస్టల్ గదుల్లో బందీలుగా మారిపోతున్నారు.మరొకపక్క విద్యార్థులను ప్రేరేపించి ఆకట్టుకునే రీతిలో బోధన చేయగలిగిన అధ్యాపకులు క్రమేపీ తగ్గిపోతున్నారు.పాఠ్యాంశాలు ఆచరణాత్మకంగా లేకుంటే ఫలితాలు ఎలాఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ఎలా అధిగమించాలో విద్యార్థిదశలోనే వారికి అందించగలిగితే భవిష్యత్తుమీదవారికి భరోసాకలుగుతుంది.అలాంటి చదువులున్నప్పుడే విద్యార్థులకు ఒత్తిడినుంచి ఉపశమనం కలుగుతుంది. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానం రూపకల్పన దిశగా మేధావులు ఆలోచించాల్సిన తరుణమిది.వేధింపులు, ర్యాగింగ్‌లాంటి దుశ్చర్యల నుంచికూడా మన చట్టాలు కాపాడలేకపోతున్నాయి.చట్టం చేయడం కంటే అమలే ఎంతో కీలకం. వేధింపులతోనో, మరోరకంగానో మరణాలకు కారకులైన నేరస్తులను ఒక నెలరోజుల్లో శిక్షించేవిధంగా న్యాయవ్యవస్థను సంస్కరించాలి. దుర్ఘటన మరువురాకముందే శిక్షపడే వ్యవస్థ ఉంటే కొంతలోకొంత చట్టంపట్ల భయం ఏర్పడుతుంది. లేదంటే ఈ దుర్ఘటనలను చట్టాలు ఏమాత్రం ఆపలేవు.

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది.



ఆర్నాల్డ్ హెచ్.గ్లాసో


# ప్రజాస్వామ్యాన్ని పరిహాసిస్తున్న రాజకీయాలు!

**రాజకీయాలు పాలనప్రజల కేంద్రంగా జరగాలికానీ దేశంలోరాష్ట్రాలలో రాజకీయపార్టీలు అధికారం ఎలాగైనా సంపాదించాలనే రాజకీయ వ్యూహాలతో ముందుకెళుతున్నాయి అనేదివాస్తవం.రాజకీయాలు, నాయకులు మారాలి. నీతివంతమైన పాలనరావాలి అని ప్రజలు మాట్లాడుకోవడం ద్వారానో ఎదురుచూడటం ద్వారానో మార్పురాదు. కాబట్టి ప్రజలు కోరుకునే మార్పుకోసం ప్రజలు చైతన్యంతో వివేకంతో వ్యవహరించినప్పుడే నాయకులు పార్టీలు అధికారంకోసం కాకుండా ప్రజలకోసం పనిచేసే రోజులు వస్తాయి.75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజలు ఓడి పార్టీలు గెలిచిన రాజకీయాలను చూస్తున్నాం. కానీ ప్రజల కోసం పనిచేసే పార్టీలు నాయకులు వచ్చినప్పుడే పేదవాడికి సహాయం,న్యాయం దొరికి సామాజిక న్యాయంతో కూడిన నవభారత నిర్మాణం జరిగేరోజు కోసం ఎదురుచూద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

మన రాజకీయాలు మేడిపండు మన దారిద్ర్యం రాచపుండు అని ప్రముఖ కవి ఆరుద్ర చెప్పినట్లే భారతదేశ రాజకీయాలు కనిపిస్తున్నాయి. రాజకీయాలలో రోజురోజుకీ విలువలు పతనమవుతున్నట్లుగానే స్పష్టంగా కనిపిస్తుంది. రాజకీయ పార్టీలు ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, దేశం కోసం కాకుండా అధికారం కోసం, పదవుల కోసం పనిచేస్తున్నట్లుగానే కనిపిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని దాని విలువలను ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలే కాపాడాలి. కానీ కంచే చేను మేసిన చందంగా ప్రజలను ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పార్టీలు, ప్రభుత్వాలు తమ అధికార దాహం కోసం తమ వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేస్తూ ఆయా వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే కాదు ప్రజాస్వామ్య వ్యవస్థకి తద్వారా ప్రజలకి నష్టం కలిగిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో సిద్ధాంతాల ప్రాతిపదికగా ఎన్నికలవేళ మాత్రమే రాజకీయాలు చేసిన పార్టీలు ప్రస్తుతం దేశంలోని రాజకీయ పార్టీలు అధికారం కోసం దానిని లాగైనా నిలుపుకోవడం కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడటంతో రాజకీయాలు అధికారం, పదవులు చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నట్లుగానే కనిపిస్తుంది. రాజకీయాలలో డబ్బు, కులం, మతం ప్రవేశంతో రాజకీయాల ప్రధాన లక్ష్యాలు దెబ్బతిన్నట్లుగానే కనిపిస్తుంది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కి జరిగిన ఎన్నికల అనంతర మేయర్ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలలో జరిగిన పరిణామాలు జుగుప్సాకరంగా కనిపించాయి. మూడు కార్పొరేషన్లుగా ఉన్న ఢిల్లీ ఒకే కార్పొరేషన్‌గా (ఎంసిడి) మారిన తరువాత జరిగిన ఎన్నికలలో 15 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ ఏలుబడిలో ఉన్న కార్పొరేషన్‌లో ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా జయకేతనం ఎగరవేసింది. మొత్తం 247 కార్పొరేషన్ డివిజన్‌లు ఉన్న ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో 134 డివిజన్‌లలో ఆమ్ ఆద్మీ పార్టీ 104 డివిజన్‌లలో భారతీయ జనతాపార్టీ 9 డివిజన్‌లలో కాంగ్రెస్ పార్టీలు గెలుపొందాయి. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి కావలసిన మెజార్టీని ఆమ్ ఆద్మీ పార్టీ సాధించినా నామినేటెడ్ సభ్యులు ఎక్స్ అఫిషియో సభ్యుల బలంతో ఎలాగైనా మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని భారతీయ జనతాపార్టీ ప్రయత్నించడంతో అసలు వివాదం మొదలైంది. అనేక పర్యాయాలు మేయర్ ఎన్నిక వాయిదా పడిన దరిమిలా ఆప్ సుప్రీంకోర్టుకి వెళ్లటం, నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనరాదనే తీర్పుతో ఎట్టకేలకి ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన షెల్లీ ఒబెరాయ్ మేయర్‌గా ఎన్నికైనారు. కానీ స్టాండింగ్ కమిటీల ఎన్నికల సమయంలో కూడా ఆమ్‌ఆద్మీ పార్టీ బిజెపి పార్టీలకు చెందిన కార్పొరేటర్ల మధ్య జరిగిన ఘర్షణ ప్రజాస్వామ్య విలువలను దిగజార్చే విధంగానే ఉన్నాయి. 15 సంవత్సరాలుగా ఢిల్లీ కార్పొరేషన్‌లో అధికారంలో ఉన్న భారతీయ జనతా



పార్టీ,మూడు పర్యాయాలు ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీలు ఢిల్లీ ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య మురికి వాడలలో ఉన్న సమస్యలకి పరిష్కారంచూపలేని పార్టీలు భవిష్యత్తులో ఇదే విధమైన ఘర్షణాత్మకమైన వైఖరితో ప్రజలకు ఏవిధంగా మేలు చేస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెండు పార్టీలు ఢిల్లీ మేయర్ పీఠాన్ని చేజిక్కించుకోడానికి వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదే. ఢిల్లీ కార్పొరేషన్ మేయర్ పీఠం కోసం మెజార్టీ లేకపోయినా భారతీయ జనతాపార్టీ వ్యవహరించిన తీరు గతంలో చండీఘర్ కార్పొరేషన్‌కి జరిగిన ఎన్నికలలో కూడా ఆమ్ ఆద్మీ పార్టీకి మెజార్టీ వచ్చినా మేయర్ పీఠాన్ని బిజెపి చేజిక్కించుకున్న తీరు కర్ణాటక, మధ్యప్రదేశ్‌లో, గోవా మహారాష్ట్రలలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తీరు చూస్తుంటే దేశం కోసం ధర్మం కోసం అని చెబుతున్న భారతీయజనతాపార్టీ కూడా నిబంధనలను అడ్డం పెట్టుకుని రాజకీయ అధికారం కోసం అడ్డదారులు తొక్కుతుందనే అభిప్రాయం కలగకమానదు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టికల్ 356ని ఉపయోగించి రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన పెట్టిన విధంగానే ఇప్పుడు భారతీయ జనతాపార్టీ కూడా గవర్నర్లను అడ్డం పెట్టుకుని ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్న తీరు ఆహ్వానించదగిన పరిణామం కాదు. లోక్‌పాల్ బిల్లు కోసం రాజకీయాలలో అవినీతి నిర్మూలన కోసం పాలనలో పారదర్శకత కోసం అన్నాహజారేతో కలిసి పోరాడిన కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ పెట్టి ఢిల్లీ, పంజాబ్‌లలో అధికారంలోకి వచ్చిన తరువాత ఆప్ ప్రభుత్వాలపై మంత్రులపై, ఎమ్మెల్యేలపై వస్తున్న అవినీతి ఆరోపణలు స్వయంగా ఆప్‌లో కీలక నేతలైన కేజ్రీవాల్ మనిష్ సిసోడియాలపై ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ప్రమేయం ఉందనే ఆరోపణలు రావడంతోపాటు మనీష్ సిసోడియా అరెస్టుతో ఆప్ కూడా ఆతాను ముక్కే అని ప్రజలు విశ్వసించే అవకాశం లేకపోలేదు. గతంలో కాంగ్రెస్ అవలంబించిన తిరోగమన రాజకీయాలని అటుఇటుగా ఇప్పుడు భారతీయజనతాపార్టీ అనుసరిస్తుందనే చెప్పాలి. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు అధికార పార్టీలు ప్రతిపక్ష పార్టీలు అనే తరతమ బేధం లేకుండా అధికారంకోసం సిద్ధాంతాలను ప్రజలను పక్కనపెట్టి చేస్తున్న రాజకీయాలు జుగుప్సాకరంగా మారుతున్నాయనే భావన ఏర్పడింది. సెల్ కంపెనీల ఏర్పాటు అకౌంటింగ్‌లో మోసాలద్వారా భారతదేశానికి చెందిన కార్పొరేట్‌వ్యాపార దిగ్గజం అదాని ప్రపంచ కుబేరుల జాబితాలో మూడవ స్థానానికి చేరడానికి ప్రభుత్వ పెద్దలు సహకరించారని హిండన్‌బర్గ్ లాంటి సంస్థలు చేసిన ఆరోపణలకి బాధ్యతగా దేశ ప్రధాని కనీసం సమాధానం చెప్పడానికి కూడా ఇష్టపడడం లేదంటే రాజకీయాలు ప్రభుత్వాలు, పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండనవసరం లేదు అనే భావనతో ఉన్నారనే అభిప్రాయం కలగక మానదు. రాజకీయాలు పాలన ప్రజల కేంద్రంగా జరగాలి కానీ దేశంలో రాష్ట్రాలలో రాజకీయ పార్టీలు అధికారం ఎలాగైనా సంపాదించాలనే రాజకీయ వ్యూహాలతో ముందుకెళుతున్నాయి అనేది వాస్తవం. రాజకీయాలు, నాయకులు మారాలి. నీతివంతమైన పాలన రావాలి అని ప్రజలు మాట్లాడుకోవడం ద్వారానో ఎదురుచూడటం ద్వారానో మార్పు రాదు. కాబట్టి ప్రజలు కోరుకునే మార్పు కోసం ప్రజలు చైతన్యంతో వివేకంతో వ్యవహరించినప్పుడే నాయకులు పార్టీలు అధికారం కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే రోజులు వస్తాయి. 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజలు ఓడి పార్టీలు గెలిచిన రాజకీయాలను చూస్తున్నాం. కానీ ప్రజల కోసం పనిచేసే పార్టీలు నాయకులు వచ్చినప్పుడే పేదవాడికి సహాయం,న్యాయం దొరికి సామాజిక న్యాయంతో కూడిన నవభారత నిర్మాణం జరిగేరోజు కోసం ఎదురుచూద్దాం.●

# యుద్ధం ఆపే శక్తి భారత్‌కే ఉంది!


కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి యేడాది పూర్తి అయిన తరుణంలో ముగింపునకు మార్గం ఏదీ కనపడలేదు. అసలు ఎవరిది పై చేయి అనేది కూడా స్పష్టం కావడం లేదు. ఉక్రెయిన్ ఎంత దెబ్బ తినిందో, రష్యా కూడా సుమారుగానే దెబ్బ తినింది. పట్టుదల, పట్టింపులు రెండు దేశాలు విడనాడటం లేదు. సై అంటే సై అనే ధోరణిలో ఉన్నాయి. ఈ దిశలో యుద్ధం ఆపాలనే శాంతి సంస్థ ఐక్యరాజ్యసమితి ఏ నిర్ణయం తీసుకోవడం లేదు. అగ్రరాజ్యం అమెరికా, ఉక్రెయిన్ పక్షం ఉన్నట్లు మొన్న బైడెన్ పర్యటనతో పూర్తిగా అర్థమయింది. దీనితో ఉక్రెయిన్‌కు కొత్త ఊపువచ్చినట్లు అయింది. భారత్ ఎప్పుడూ శాంతి కోరుకుంటుంది. అయితే ఏ దేశ అంతరంగిక వ్యవహారాలలో తలదూర్చదు అనే విషయం అందరికి తెలిసిందే. ఇక్కడ భారత్ సంధించిన ప్రశ్న ఏంటంటే రెండు దేశాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం ఎవరి దగ్గర ఉంది అనే ప్రశ్నకు ఏ దేశం కూడా స్పష్టమైన సమాధానంఇవ్వడం లేదు. ఉక్రెయిన్ శాంతి ముసాయిదాకు భారత్ దూరంగా ఉంది.ఎందుకనిప్రశ్నిస్తే రష్యాతో ఏళ్ల తరబడి ఉన్న స్నేహమే తప్పా ఇంకేమి లేదు. భారత్ అటు రష్యాకు కానీ,ఇటు ఉక్రెయిన్‌కు కానీ నచ్చజెప్పే స్థితిలో లేదు. అయితే భారత్‌ది శాంతిపక్షమే తప్పా ఏ దేశాలకు కొమ్ముకాయదు. రష్యాతో మాకు స్నేహమే తప్పా వైరుధ్యం లేదు అనే మిషతో భారత్ ఉంది. జనరల్ అసెంబ్లీలో ఉక్రెయిన్ ప్రవేశపెట్టిన శాంతి ప్రణాళికకు భారత్ సహకరించలేదు. శాంతి ప్రణాళికపై జరిగిన ఓటింగ్‌లో భారత్‌తో సహా ముప్పై రెండు దేశాలు దూరంగా ఉన్నాయి. ఉక్రెయిన్‌కు అనుకూలంగా మెజారిటీ ఓట్లు వచ్చినా భారత్ సహకరిస్తేనే యుద్ధం ఆగుతుంది. యుద్ధం ఆపే శక్తి భారత్‌కు మాత్రమే ఉంది. రష్యాకు, భారత్ కాస్త తీవ్రంగా, సుతిమెత్తగా చెబితే యుద్ధం ఆగుతుంది. శాంతి చర్చలు ఫలిస్తాయి.అయితే రష్యాకు చెప్పే స్థితిలో భారత్ లేదు. రెండు దేశాలమధ్య స్నేహసూత్రం బలంగాఉంది. అటుమాస్కో, కీవ్ రెండింటికి సమదూరం భారత్ పాటిస్తూ స్వతంత్ర వైఖరి అనుసరిస్తోంది. అందుకే అమెరికా కూడా భారత్‌ను ఏమి ప్రశ్నించలేని స్థితి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కి భారత్‌లో పర్యటిస్తే యుద్ధం ముగింపుకు ఓ ప్రణాళిక ఏర్పడవచ్చు. అదే దిశలో రష్యా అధినేత పుతిన్ కూడా భారత్‌కు వస్తే యుద్ధ నివారణకు మార్గం ఏర్పడుతుంది. ఇక్కడ భారత్ తెలివిగా వ్యవహరించితే రెండుదేశాలను ఒప్పించవచ్చు. అలా ఒప్పించేశక్తి భారత్‌కే ఉంది. భారత్‌ది ఎప్పటికీ శాంతి పక్షమే అని రెండు దేశాలు తెలుసుకుని, భారత్ నెరిపే శాంతిదౌత్యం రెండు దేశాలు అంగీకరించాలి. ఒకవేళ ఆయా దేశాధినేతలు భారత్‌కు రాకపోవడానికి సుముఖత చూపకపోతే మధ్యేమార్గంగా మరో దేశాన్ని ఎన్నుకోవాలి. యుద్ధం ఆగిపోవాలని టర్కీ,ఫ్రాన్స్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి నెరవేరలేదు. టర్కీ ముందుకు వచ్చినా ఆ దేశంలో వచ్చిన తీవ్ర భూకంపాల సమస్యలతో సతమతమవుతోంది. ఇక ఫ్రాన్స్ దేశం ముందుకు వచ్చి భారత్‌ను ఆహ్వానిస్తే యుద్ధం ఆగిపోవడానికి వీలు ఉంటుంది. అయితే భారత్ చేసే శాంతి విధానాలు రష్యా, ఉక్రెయిన్ దేశాలు ఎంతవరకు ఆమోదిస్తారనే విషయం తెలపడం లేదు. ఈ విషయంలో రష్యాకు, భారత్ నచ్చచెప్పినా, ఉక్రెయిన్ శాంతి మార్గం అనుసరించాలి. రష్యా కూడా భారత్ శాంతి ఫార్ములాను ఆమోదించాలి. మొత్తానికి రెండు దేశాలమధ్య వైరుధ్యాలు, దాడులు పోయి శాంతి నెలకొనాలి అంటే అది భారత్‌కే సాధ్యం. కనుక భారత్ శాంతి విధానాలు రష్యా, ఉక్రెయిన్ దేశాలు ఆమోదించాలి. అప్పుడే యుద్ధం సమాప్తం కాగలదు. ●

# పరిశోధన, అభివృద్ధికి ఏదీ ప్రాధాన్యం?

ఐ.ప్రసాదరావు

సి.వి.రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న తేదీ ఫిబ్రవరి 28నే. 1987నుంచి మనదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాం. అనాదిగా భారత విద్యావ్యవస్థలో జ్ఞాన సముపార్జనతోపాటు అనేక ఆవిష్కరణలకు నాంది పలికారు. ఆర్యభట్టు,వరహామిహిరుడు, భాస్కరాచార్యులు,సుశ్రుతుడు గణిత, ఖగోళ, వైద్యశాస్త్రాల్లో అనేక కొత్త విషయాలు ఆవిష్కరణచేసి, దేశవిదేశాల్లో మనదేశ గొప్పతనాన్ని ఇతర దేశాలకు ప్రచురింపచేశారు. తదుపరి సమాజంలో ఉన్న అసమానతలపై, మూఢనమ్మకాలపై రాజారామ్ మోహన్ రాయ్,జ్యోతిరావుపూలే, కందుకూరి వీరేశలింగంపంతులు, గురజాడ అప్పారావు, అంబేద్కర్ వంటి వారు తమతమ రచనలు, క్రియలుద్వారా ప్రపంచానికి నూతన సందేశం ఇచ్చారు. గత శతాబ్దంలో సి.వి.రామన్, జగదీష్ చంద్రబోస్, శ్రీనివాస రామానుజన్, యల్లాప్రగడ సుబ్బారావు, మదర్ థెరిసా, అమర్త్యసేన్, అబ్దుల్ కలామ్, కైలాస సత్యార్థి వంటి వారు వివిధ రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి దేశానికి ఖ్యాతి తెచ్చారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం మనదేశంలో ఉన్న నిరక్షరాస్యత, అంధ విశ్వాసాలను నిర్మూలించడానికి విద్యతోపాటు 'సైంటిఫిక్ టెంపర్' కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సాక్షాత్తు రాజ్యాంగంలో నిర్దేశించారు. ఆ లక్ష్యాన్ని సాధించడానికి వివిధ విశ్వవిద్యాయాలు స్థాపించారు. ముఖ్యంగా శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ద్వారా నూతన ఆవిష్కరణలు చేయాలి అనే భావనతో అంతర్జాతీయ స్థాయిలో మనదేశంలో పౌరులు విజ్ఞాన సముపార్జన చేయాలనే ఉద్దేశంతో ఐఐటీలు,ఐఐఎం,వైద్యకళాశాలలు ఎయిమ్స్, అంతరిక్ష పరిశోధనా సంస్థలు, లేబరేటరీలు, గ్రంథాలయాలు, అణుశక్తి కేంద్రాలు ఏర్పాటుచేశారు. వాటిఅభివృద్ధికి, పరిశోధనలకు తగిన నిధులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అందుచేతనే స్వాతంత్ర్యం వచ్చిన మూడు దశాబ్దాల కాలంలోనే అనేక ఇనుము ఉక్కు కర్మాగారాలు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యుత్ కేంద్రాలు, వైద్యపరీక్షలు, ఆస్పత్రులు,అంతరిక్ష పరిశోధనా సంస్థలు ఏర్పాటు చేసుకోగలిగాం. ముఖ్యంగా ఇందిరాగాంధీ హయాంలోనే అణుపరీక్షలు నిర్వహించాం. స్వదేశీ పరిజ్ఞానంతో నేడు అంతరిక్షంలోకి వివిధ శాటిలైట్స్‌ను పంపగలుతున్నాం. వందేభారత్‌రైళ్లు కూడా స్వదేశీ పరిజ్ఞానంతో నడుస్తున్నాయి. ఇతర దేశాల ఉపగ్రహాలను కూడా విజయవంతంగా రోదసీలోకి పంపగలుగుతున్నాం. దీనికంతటికి కారణం ప్రభుత్వాలు, పాలకులు విద్య, వైద్యానికి ఎక్కువ నిధులకు ప్రాధాన్యత ఇచ్చుటయే. అదేవిధంగా పరిశోధనలకు, అభివృద్ధికి (ఆర్ అండ్‌డి) ఎక్కువగా నిధులు మంజూరు చేయడం జరిగింది. నేషనల్ సైన్స్ కాంగ్రెస్ సదస్సుల ద్వారా అనేక విషయాలు చర్చలు జరిపి, విజ్ఞానాన్ని సమాజానికి అందించేవారు. ముఖ్యంగా పి.ఎమ్ భార్గవ్ చేసిన కృషి మరువలేనిది.సాధారణంగా మానవ మనుగడ, అభివృద్ధి ఈ సమాజంలోని అసమానతలను ఎదుర్కొనుటద్వారా, ఏమిటి? ఎందుకు? ఎలా? అని ప్రశ్నించుకొనుట ద్వారా ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడుట ద్వారా సాధ్యమవుతుంది అనిగ్రహించాలి. అదే సమయంలో దేశాధినేతలు రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ, విద్యావైద్యరంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. విశ్వవిద్యాలయాల్లో నూతన కోర్సులు,సబ్జెక్టులు ప్రవేశపెట్టారు. విజ్ఞానవంతులను, అనుభవం నైపుణ్యాలు ఉన్నవారిని యూనివర్సిటీ ఛాన్సలర్‌గా నియమించేవారు. స్వయం ప్రతిపత్తిగా విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు,యుజిసి. యన్.సి.ఈ.ఆర్.టి, సంస్థలు పనిచేసే విధానం ఉండేది. అందుచేతనే ఆ



సమయంలో అనేకమంది మేధావులు డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు దేశంలో ఉద్భవించారు. ప్రజలకు దేశానికి సేవ చేసి, పేరుప్రఖ్యాతులు పతకాలు సాధించారు.అయితే ఇటీవల కాలంలో ముఖ్యంగా 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం విద్యావ్యవస్థలో శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రమోట్ చేయడానికి బదులు, కాషాయికరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పాఠ్యాంశాల్లో మతపరమైన అంశాలు, దేశభక్తి పేరుతో వాస్తు, సంస్కృతం వంటి అంశాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు. యూనివర్సిటీల్లో చదువుకున్న విద్యార్థుల్లో కూడా మత, భాషా, ఆహార పదార్థాలకు,సంబంధించిన వివిధ ఘర్షణలు చోటుచేసుకునేవిధంగా ప్రభుత్వాలు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు కనపడుతుంది.అధికార పార్టీ నాయకులకు పార్టీ సిద్ధాంత అనుచరులకు యూనివర్సిటీల్లో పెద్ద పీటవేస్తూ మతపరమైన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చే విద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుంది. భారత రాజ్యాంగం ఆశయాలైన ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్య వ్యవస్థకు తక్కువ ప్రాధాన్యత కలిగించే రీతిలో పాఠ్యాంశాలు తయారు చేస్తున్నారు. ఈ ఆధునిక కాలంలో ప్రపంచ దేశాలన్నీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతుంటే దీనికి భిన్నంగా మనదేశంలో యన్.ఇ.పి-2020 ద్వారా భారత సమాజాన్ని తిరోగమనంవైపు పయనించేటట్లు చేయడం బాధాకరం. అన్నిటికంటే ముఖ్యంగా విద్యను కమర్షలైజేషన్, కమ్యూలైజేషన్, కార్పొరేటీకరణ చేస్తూ, ఇంకా అసమానతలను పెంచేవిద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుంది. రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత తక్కువగా ఇస్తున్నారు. బడ్జెట్లో నిధులు కేటాయింపులు అరకొరగా ఉండుట గమనార్హం. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం లేదు. నూతన పరిశోధనలకు కనీసం రిసెర్చ్ పేపర్స్ సమర్పించే వారి సంఖ్య కూడా అతి తక్కువగా ఉండుట గమనార్హం. పేటెంట్ రైట్స్ కోసం తాపత్రయం పడేవారి సంఖ్య తక్కువగా ఉంటుంది. అందుచేతనే 'నోబెల్ బహుమతి' గ్రహీతలు మనదేశం నుంచి ఇటీవల కాలంలో ఉండుటలేదు. ఇకనైనా పాలకులు గ్రహించాలి. కొద్దిపాటి సహాయం ప్రభుత్వాలు అందిస్తే ఎంత అద్భుతమైన ఆవిష్కరణలు జరుగుతాయో. తాజాగా కరోనా వైరస్ టీకాలు భారత బయోటెక్ కంపెనీ 'కోవాక్సిన్' తయారు చేయడం ద్వారా తేటతెల్లమయింది. అంతేగాని కరోనా వైరస్ వచ్చిన సమయంలో గంగలో మునగండి,గోమూత్రం తాగండి వంటివి ప్రచారం చేయడం ద్వారా ఎంత నష్టం వాటిల్లిందో మనం అందరం ప్రత్యక్షంగా చూశాం. ఇటువంటి మూఢనమ్మకాలను ప్రచారం చేయడం పాలకులకు, ప్రజాప్రతినిధులకు తగని పని. పాలకులు ప్రభుత్వాలు పౌరులను వివేచనా పౌరులుగా తీర్చిదిద్దాలి. మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలపై సైన్స్ ఆధారంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఎదుర్కొనే విధంగా ప్రోత్సహించాలి. యూనివర్సిటీల్లో ఆధునిక కాలంలో దేశ ప్రజలకు అదే సమయంలో అంతర్జాతీయస్థాయిలో భారతీయులు విజ్ఞానంతో జీవించేవిధంగా నూతన కోర్సులు సబ్జెక్టులు ప్రవేశపెట్టాలి. రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత ఎక్కువగా ఇవ్వాలి.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు డబ్బులు సంపాదించే చదువులకే ప్రాధాన్యత ఇచ్చే స్థితినుంచి బయటపడాలి. సమాజానికి, దేశానికి ఉపయోగపడే వ్యక్తులుగా, రిసెర్చ్ చదువులను ప్రోత్సహించాలి. మత మూఢవిశ్వాసాలను, ఆచారాలను విడిచిపెట్టడం నేర్పాలి. అందరూ సమానమే అనే భావన అందరిలో రావాలి. కుల,మత, జాతి లింగబేధం లేకుండా అందరూ కలిసిఉండే తత్వాన్ని ప్రోత్సహించాలి. దీనికి కారణమయ్యే విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలి. చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, నైపుణ్యాలుండే విద్య అందించాలి. సృజనాత్మక ఆలోచనలు చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు అవసరమయ్యే ఆవిష్కరణలు చేయడానికి వీలుగా నేటి విద్యార్థులకు రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్, టెక్నాలజీ విద్యకు, సామాజిక శాస్త్రాలకు, వైద్యవిద్యకు అధికప్రాధాన్యత ఇవ్వాలి. విద్య,వైద్య రంగాలకు ఏప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తారో, ఆ దేశాలు అన్ని ప్రపంచంలో అన్నింటా ముందంజలో ఉంటాయి అని నేటి పాలకులు గ్రహించుటయే ఈ జాతీయ సైన్స్ దినోత్సవం పరమార్థం. ప్రపంచ మానవ శ్రేయస్సు కోసమే సైన్స్' అనే థీమ్‌తో ఈ సంవత్సరం మనదేశంలో జరుపుకుంటున్న జాతీయ సైన్స్ దినోత్సవం ఆశయం నెరవేరుతుంది. ●

# ప్రజావాక్కు



### సానుకూల వాతావరణం ఉందా?

పత్రికలు రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా వ్యతిరేక వార్తలు రాస్తున్నాయని, ఎన్నికల కోడ్ వలనే ప్రోత్సాహకాలు చెల్లించలేకపోయాయని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పడంలో నిజం లేదు. రాయితీ బకాయిలు చెల్లించవద్దని ఎన్నికల కోడ్ చెప్పలేదు.అసలు ప్రభుత్వం వద్ద చెల్లించడానికి నిధులు లేవు. ఇంకా చెప్పాలంటే రాష్ట్రంలో విద్యుత్ పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికం. రోడ్ల పరిస్థితి దయనీయం. విమాన సేవలు రోజు రోజుకు తగ్గిపోతున్నాయి.గత నాలుగుసంవత్సరాలుగా రాష్ట్రానికి రావాల్సినపరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్న వాస్తవం మంత్రి కాదనగలరా?ఇంకా చెప్పాలంటేరాష్ట్రానికి రాజధానిఅంటూ లేకుండాపోయింది. ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికినెలనెలా అప్పులుతెస్తున్నారు.ఇంకాపత్రికలు ప్రత్యేకంగా రాయవలసిందిఏముంది.పెట్టుబడులుఎలా వస్తాయి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కాలం చెల్లిన బస్సులతో ప్రాణాలకు ముప్పు!

రాష్ట్రప్రజారవాణా బస్సులు సరైన మరమ్మత్తులకు నోచుకోక తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ముఖ్యంగా సంవత్సరాల తరబడి తిరుగుతున్న ఈబస్సులను నిబంధనల ప్రకారం అసలు వినియోగించకూడదు. అయినా మనపాలకులు పట్టించుకోరు. మరోవైపు పూర్తిగా అధ్వాన్నమైన రహదారులు. వీటి దయనీయ పరిస్థితి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఈ నేపథ్యంలో ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని మరీ ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి సమస్యలుగడపగడపకు వచ్చితెలుసుకోవాల్సినపనిలేదు. ప్రజాప్రతినిధులు వెంటనే కాలం చెల్లిన బస్సులను ప్రజారవాణాకు ఉపయోగించకుండా ప్రభుత్వాన్ని గట్టిగా కోరాలి.

- భారతీదేవి, ఏలూరు

### అప్పల రాజు వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘనే!

రాష్ట్ర శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రమంత్రి అప్పల రాజు శాసన మండలి రద్దు తీర్మానానికి కట్టుబడి ఉన్నామని కేంద్రం ఆమోదించడమే ఆలస్యం అని ప్రకటించారు. వాస్తవానికి మండలి రద్దు తీర్మానాన్ని నవంబర్ 2021లోనే ఉపసంహరించుకొని అప్పుడూ కేంద్రంపై నెపం నెట్టారు. మంత్రి మండలి, శాసనసభ, గవర్నర్ ఆమోదం పొందిన రద్దు ఉపసంహారణ తీర్మానాన్ని మరుగుపరచి ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్న మంత్రి అప్పల రాజు కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారు. ఆయనపై రాష్ట్ర గవర్నర్, ఎన్నికల సంఘం

### సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్నఅనేక రోడ్డు ప్రమాదాలకుకారణం అధికంగాసెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమానా విధించకపోవడం. అలాగే రోడ్ల మీద నడిచే పాదచారులు కూడా సెల్ మాట్లాడుతూ కూడా ప్రమాదాలకు గురి అవుతూ ఉన్నారు. కారు ప్రయాణం చేసే వారు గంటల తరబడి ఫోన్ మాటాడుతూ మృత్యువాతపడిన సంఘటనలు కోకొల్లలు. ఆర్టీసీ బస్ డ్రైవర్లుకూడా అధికంగా ఫోన్ మాట్లాడుతూ బస్‌లను తోలుతూ ఉన్నారు.అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, భూపాలపల్లిజిల్లా

### సంఘాలా లేక కిరాయి బ్రోకర్లా?

ఇటీవలికాలంలో సమాజంలో వివిధ సంఘాల నేతల వైపరీత్య ధోరణి చాలా జుగుప్సాకరంగా మారింది.అది కులసంఘమైనా, ఉద్యోగ సంఘమైనా, జర్నలిస్టుల సంఘమైనా మరేదైనా! ఈ పెద్దలంతా ఓ రహస్య ఎజెండాతో నిత్యం మీడియా ముందుకు వస్తూ సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. మా కులం వారికి ఎమ్మెల్సీ సీటు ఇస్తానని మోసం చేశారంటూ ధ్వజమెత్తుతారు. నిజానికి ఇప్పటికే ఆయా కులాలకు చెందిన ప్రతినిధులు వారి వారి కులాల్లోని పేదలకు సహాయపడింది శూన్యం. ఈ ఘరానా పెద్దలుతమ మనుగడ కోసమే ఈకులం కార్డును వాడుతున్నారని వేరే చెప్పనవసరం లేదు. ఉద్యోగ సంఘాలదీ అదే తీరు. తమ హక్కుల సాధనకు ప్రభుత్వం సలహాదారుని కలవడమేమిటి? అంటే ఉద్యోగులకే తెలియని లాలూచి నడుస్తుందని స్పష్టం అవుతుంది.

-గరిమెళ్ల కృష్ణ, ముస్తాబాద్

### ప్రమాదకర వృత్తుల్లో బాలకార్మికులు

మనదేశంలో బాలలను ప్రమాదకర వృత్తుల్లో పనిచేయించడాన్ని నిషేధిస్తూ 1986లో భారత ప్రభుత్వం ఒక చట్టం తీసుకొచ్చింది.దాని ప్రకారం 18 ప్రమాదకర వృత్తులను, 65 ప్రమాదకర ప్రక్రియలను గుర్తించారు. అందులో మందుగుండు సామగ్రి తయారీ, గాజులు, అద్దాల తయారీ వంటి పరిశ్రమలు ఉన్నాయి.కానీ ఇప్పటికీ శివకాశీ టపాసుల తయారీలో బాలలు పెద్ద సంఖ్యలోనే పాల్గొంటున్నారనే పరిశీలన ఉంది. చట్టాలు చేసినా, చిత్తశుద్ధి లేకపోతే పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది.

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## అనకాపల్లి అమ్మవారిని దర్శించుకున్న వై.వి.సుబ్బారెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా అనకాపల్లి లోని నూకాలమ్మ అమ్మవారిని సోమవారం వైసీపీ జిల్లా కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డితోపాటు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో శ్రీ అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించి అనంతరం శ్రీ అమ్మ వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్నాథ్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**ఎన్నికలపై వచ్చు ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి**

**ఎన్నికల పరిశీలకులు సిద్ధార్థ జైన్**





13లో

# వైసీపీ విజయానికి కార్యకర్తలు కంకణబద్ధులు కావాలి

**-దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి- ప్రభుత్వ పథకాలు గురించి ఇంటింటి ప్రచారం జరగాలి - ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించే బాధ్యత మీదే - పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి**





అనకాపల్లి జిల్లా అనకాపల్లి, మాడుగుల నియోజక వర్గాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్టీ కార్యక్రమాల గురించి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు గురించి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఇన్‌చార్జి, టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి... కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులైన గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి ఎంపీ సత్యవతి, జిల్లా అధ్యక్షులు కరణం ధర్మశ్రీ, సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు, దాడి రత్నాకర్, స్థానిక నాయకులు పాల్గొన్న దృశ్యం (ప్రభాతవార్త, విశాఖపట్నం)






విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ఘనమైన మెజార్టీతో విజయం ఇందుకు కార్యకర్తలు కంకణబద్ధులు కావాలని ఉమ్మడి విశాఖ జిల్లాలో రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా అనకాపల్లి నియోజవర్గంలో పార్టీ కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు గృహ సారథులతో స్థానిక పెంటకోట కళ్యాణ మండపంలో మిగతా 13లో

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష





7లో

## గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవల్లో దేశంలోనే ఏపీ టాప్

**ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 24గంటలూ వైద్య ఆరోగ్య సేవలందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేశంకోనే ముందుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా సోమవారం పలు అంశాలను వెల్లడించారు. పీహెచ్‌సీల 24గంటల వైద్య సేవల్లో దేశంలో సగటు 45.1శాతం ఉంటే ఆంధ్రప్రదేశ్ 100శాతం ఉందని ఈ విషయాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పార్లమెంటుకు వెల్లడించిందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యరంగంలో చేపట్టిన ఆసుపత్రులు ఆధునీకరణ కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు వైఎస్సార్‌సీపీ విలేజ్ క్లినిక్స్ అర్బన్ సెంటర్ల ఏర్పాటు వంటి మిగతా 13లో

# ఈ సమ్మిట్‌తో విశాఖకు బంగారు భవిష్యత్

**: ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ వెల్లడి**



విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మార్చి 3, 4 తేదీల్లో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ జరుగుతుంది. విశాఖ వేదికగా సమ్మిట్ వలన విశాఖకు బంగారు భవిష్యత్తు ఉందని ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. పెట్టుబడుదారుల భయ భ్రాంతులకు గురయ్యే విధంగా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయని రాజకీయ లబ్ధి కోసం టిడిపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వంలో ఇన్వెస్టర్స్ సమ్మిట్ పేరుతో ప్రజలను మోసం చేశారు. విశాఖపట్నం అభివృద్ధి జరిగితే రాష్ట్రం అంతా అభివృద్ధి జరిగిన చంద్రబాబు విశాఖను అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. త్వరలోనే విశాఖ నుంచే సీఎం పరిపాలన చేయనున్నారు. డాక్టర్ వైఎస్ఆర్ నవోదయ పథకం ద్వారా ప్రత్యకంగా ఎంఎస్ఎం ఈ రుణాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అని అన్నారు. ప్రముఖ పరిశ్రమల రాకతో స్థానికంగా ఉద్యోగ కల్పన ఘనంగా పెరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో ఎంఎస్ఎమ్ఈలు అభివృద్ధి పథంలో పురోగమిస్తోంది. గత ప్రభుత్వం ఎంఎస్ఎమ్ఈలను పట్టించుకోకపోవడం వల్ల నిర్వీర్యం అయ్యాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం మూడేళ్లలో ఎంఎస్ ఎంఈ యూనిట్ల సంఖ్య 60శాతం పెరగడంతో పాటు ఉద్యోగ కల్పంలో 38శాతం పెరుగుదల నమోదు కావడం శుభపరిణామం, ఎంఎస్ఎం ఈ ఈస్టార్ట్ వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం వంటి పలు పథకాల ద్వారా ప్రభుత్వం రాయితీలు ప్రోత్సాహకాలు అందించి పురోగతి వైపు నడిపిస్తుంది. మహిళా పారిశ్రామికవేత్తల ద్వారా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా వంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. కోవిడ్ పరిస్థితి అనంతరం రాష్ట్రంలో పారి శ్రామిక రంగం అత్యధికంగా అభివృద్ధి సాధించనప్పటికి ప్రతిపక్షాలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉంది. విశాఖ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో శ్రమిస్తున్నారని విశాఖను అత్యంత ప్రాధాన్యత ప్రాంతంగా తీసుకుని అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలు విశాఖ అభివృద్ధికి అడ్డుతగలడం మానుకోవాలని హితవు పలికారు.





**టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో లంకవానిపాలెం సర్పంచ్ వి.దొరబాబు**

## తండ్రి ఆశయాలు గుండె నిండా నింపుకున్న సీఎం జగన్

**డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**





7లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన సీతంరాజుకు మైనారిటీ పట్టభద్రులు మద్దతు తెలపాలి

**రాష్ట్ర మైనారిటీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫారుఖి**






విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఆల్ మాస్కక ప్రెసిడెంట్ అహ్మదుల్లా ఖాన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వైసీపీ రాష్ట్ర మైనారిటీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫారుఖీ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు రాష్ట్ర మైనారిటి పట్టబద్రులు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలి పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర బర్కత్ అలీ, మైనారిటీ నాయకులు ఇబ్రహీం మాగ్బుల్ నిజాం బాషా మదిన పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థి గెలుపునకు విజయ సారథులుగా పనిచేయాలని పిలుపునిచ్చిన అవంతి





7లో

## ఆత్మహత్యకు యత్నించిన ఇద్దరిని రక్షించిన విశాఖ పోలీసులు

**- ప్రేమ విఫలమై ఒకరు... లోన్ యాప్ బారిన పడి మరొకరు**

**- సిబ్బందిని అభినందించిన సీపీ శ్రీకాంత్**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)




ప్రేమ విఫలంతో ఒకరు... లోన్ యాప్ బారిన పడి మరొకరు ఆత్మహత్మకు ప్రయత్నించగా విశాఖ నగర పోలీసులు వారిని రక్షించారు. పోలీసుల సమాచారం మేరకు ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఓ యువతి తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి ప్రేమ విఫలం అవ్వడంతో జీవితంపై విరక్తితో బీచ్ వద్ద ఆత్మహత్య చేసుకుంటున్నట్టు తెలిసింది. దీంతో ఆమె తల్లిదండ్రులు బీచ్ అంతా వెతికి చివరకు సహాయం కోసం ఆర్కే బీచ్ వద్ద గల ఔట్ పోస్టనకు వచ్చి అక్కడ విధులలో ఉన్న మహిళా కానిస్టేబుల్‌కు విషయం తెలిపారు. తక్షణమే స్పందించిన ఆమె కంట్రోల్ రూమ్‌నకు ఫోన్ ద్వారా విషయం తెలిపింది. సదరు ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న యువతి ఫోన్ నెంబరు ఇవ్వడంతో టెక్ సెల్ సహాయంతో ఫోన్ నెంబర్‌ను ట్రేస్ చేసి యువతి ఆంధ్ర యూనివర్సిటీ పరిసర ప్రాంతాలలో ఉన్నట్టు గుర్తించారు. అనంతరం ఆమెను మిగతా 13లో

# సైకో వీరంగం

**- జీవిఎంసి కార్యాలయం వద్ద పార్కింగ్ చేసిన వాహనాల అద్దాల ధ్వంసం**

**- రాళ్లతో కనపడిన కారు అద్దాలను పగలగొట్టిన వైనం - జీవిఎంసి కార్యాలయం వద్ద ఘటన**



7లో

## సీఎం జగన్ హయాంలో ఉపాధ్యాయులకు అన్యాయం

**- మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు**

వార్త 12లో



## దార్లపూడిలోని బాలిక గురుకుల పాఠశాలను హాస్టల్ భవనంలోనికి మార్చండి

నక్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఎస్‌రాయవరం మండలం లింగరాజుపాలెం లోని మహాత్మాజ్యోతిరావు పూలే బాలికగురుకుల పాఠశాలను దార్లపూడికి మార్చాలని తెలిపారు. ముఖ్యకారణం మరుగుదొడ్లుపలుమార్లు మార్చినా అదేపరిస్థితి వస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆటలు ఆడుకునేందుకు ఆటస్థలం కూడా లేదన్నారు. నేలపై చదువుకోవలసిన పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు. గదులు సరిపోకపోవడంతో ఒకరిపై మరొకరు పడుకునే పరిస్థితి ఉందన్నారు. దీనివల్ల పిల్లలకు చర్మవ్యాదులు వస్తున్నట్లు తెలిపారు. నీటిసరఫరాలేకపోవడంతో పక్కనున్న పశువుల ఆసుపత్రినుంచి సరఫరా చేస్తున్నారని ఏ అధికారులు వచ్చినా పట్టించుకోవడంలేదని తెలిపారు. తాగునీటి సదుపాయాలు లేవన్నారు. 250 మంది విద్యార్థులకు సరిపోయే హాస్టల్ సదుపాయంలేదని అందుచేత ఎస్‌రాయవరం మండలం దార్లపూడిలో హాస్టల్‌భవనంలో మంచి సదుపాయాలు ఉన్నాయని దీంతో దార్లపూడికి మార్చాల్సిందిగా జిల్లాకలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నట్టు ఎపి వ్యవసాయసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంసత్యనారాయణ, ఎరుకురెడ్డి నాగేశ్వరరావు తెలియజేశారు.

## సచివాలయం ఉద్యోగులపై దాడులు ఆపాలి



నక్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సచివాలయం ఉద్యోగులపై దాడులు ఆపాలని ఖండిస్తూ సోమవారం నక్కపల్లి గ్రామ వార్డు సచివాలయంతరుపున నక్కపల్లి సచివాలయం అధ్యక్షుడు కంబాలరాజు ఆధ్వర్యంలో చోడవరం మండలం అడ్డురు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌పై రాజకీయ నాయకులు జరిపిన దాడులకు నిరసనగా సోమవారంనక్కపల్లి మండలం సచివాలయం ఉద్యోగులంతా నల్లబాడ్జీలు ధరించి విదులకు హాజరయ్యారు. సచివాలయంలో ప్రజలకు సేవలు అందిస్తున్న ఉద్యోగులపై దాడులు చేయడం పట్ల వ్యతిరేకిస్తున్నట్టుతెలిపారు. దాడులపై పూర్తి విచారణ చేసి దాడులు చేసిన వ్యక్తిపై చర్య తీసుకుని మరలా ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని విజ్నప్తిచేస్తున్నటు చెప్పారు. గ్రామ వార్డు సచివాలయంఉద్యోగులకు పూర్తి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు వీరు తెలియజేశారు.

## ఉరివేసుకుని యువకుడు మృతి

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం నామవరం గ్రామ శివారుప్రాంతం పంటకాలువ పక్కన ఉన్న చెట్టుకు ఉరిపోసుకుని ఒక యువకుడు మృతి చెందినట్టు పాయకరావుపేట పోలీసులు సోమవారంతెలియజేశారు. మృతదేహం కుళ్లిపోయి దుర్వాసన వ్యాపిస్తూ గుర్తుపట్టలేని విధంగా ఉందనిమృతుని ఫ్యాంటు పరిశీలించగా ఆధార్‌కార్డు ఉందన్నారు. మృతదేహం గుర్తుపట్టలేనివిధంగాఉండటం వల్ల పూర్తివివరాలు తెలియాల్సి ఉన్నట్లు ఎస్ఐ జోగారావు తెలిపారు. మృతుడునలుపురంగు పుల్‌ఫ్యాంట్ ధరించి ఉన్నాడని 25 నుంచి 35 సంవత్సరాలు వయస్సు ఉండవచ్చుననిఅంచనాగా తెలిపారు. మృతదేహం ఎడమచేతి జబ్బపై ఏసుప్రభువు శిలువమార్కు ఉండి గుర్తుపట్టేందుకు వీలుకాని ఇంగ్లీషు అక్షరాలు ఉన్నాయన్నారు. మృతదేహం తదుపరిదర్యాప్తు కోసం నక్కపల్లి మార్చురీనందు భద్రపరచినట్టు పోలీసులు తెలియజేశారు

## 65వ వార్డులో అక్రమ నిర్మాణాలు తొలగించాలంటూ జెడ్సీకి వినతి

గాజువాక, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త.



జీవీఎంసీ 65వ వార్డులో అక్రమ నిర్మాణాలు తొలగించి ఆక్రమణదారులకి సహకరిస్తున్న టౌన్‌ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్, సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలపై చర్యలు తీసుకోవలంటూ సోమవారం గాజువాక జెడ్సీ సింహాచలంకు స్థానిక సమాచార హక్కు పరిరక్షణ సమితి కన్వీనర్ కృష్ణకుమార్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 2ఏళ్లగానేకమైన అక్రమ నిర్మాణాలు జరిగాయని, సుమారు వందలలో నిర్మాణాలు జరిగి జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ నిబంధనలు పాటిం,కుండా నిర్మాణాలు చేసారని అంతే కాకుండా జీవీఎంసీ ఫీజుల రూపంలో రావల్సిన కోట్ల రుపాయలు దళారుల పాలు అవుతున్నాయని 65వ వార్డులో ఉన్న 5సచివాలయాలతో పాటు యాతపాలెం సచివాలయంలో ఉన్న అశోక్‌నగర్ పరిధిలో ఉన్న అక్రమనిర్మాణాల వలన స్థానిక నాయకుడు సుమారు కోటిన్నర నుండి రెండు కోట్ల రుపాయలు దండుకున్నారన్నారు. ఒక స్లాబ్ అయితే లక్ష రుపాయలు, రెండు స్లాబ్‌లు అయితే లక్షన్నర రుపాయలు అంతకు మించి ఎన్ని స్లాబ్‌లు అయినా స్లాబ్‌కి 50వేల రుపాయలు ఇవ్వల్సిందేనని అంతే కాకుండా రేకుల షెడ్ అయినా 50వేలు ఇవ్వవల్సిందేనని ఎవరైనా నిర్మాణం చేసుకుంటున్నామని నాయకుడు దగ్గరకు వెళ్తే టోటల్ ప్యాకెజీ మాట్లాడుకొని ఎలాంటి నిర్మాణం అనుమతులు లేకుండా టౌన్‌ప్లానింగ్ అధికారుల నుండి సచివాలయం వరుకు మేనేజ్ చేసి చకచకా నిర్మాణాలు నాయకుడే అనుమతులు ఇచ్చేస్తారని వినతిలో పేర్కొన్నారు. అలా కాకుండా జీవీఎంసీకి ఫీజులు రూపంలో డబ్బులు కట్టినా ఆ నాయకుడిని కలిసి ముడుపులు చెల్లించాల్సిందేనని అలా వెళ్లకపోతే వెంటనే సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీ వెళ్లి పనులు ఆపేయమని చెప్పి ఆ నాయకుడిని కలవమని నిర్మాణదారుడికి ఆదేశాలు కూడా జారీ చేస్తారని తెలిపారు. 65వ వార్డు పై సమగ్ర విచారణ జరిపి ఇందుకు సహకరిస్తున్న అధికారులు పై, సచివాలయ సెక్రెటరీల పై ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించి వారిపై శాశ్వతమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## అక్కిరెడ్డిపాలెం పాఠశాలకు స్మార్ట్ బోర్డును బహుకరించిన ప్రాత ఇండియా

గాజువాక, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త.



జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రాత ఇండియా 2.5ల క్షల విలువ చేసే స్మార్ట్ బోర్డును వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా లతీష్ మాట్లాడుతూ పిల్లలకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో డిజిటల్ ఎడ్యుకేషన్ పై ప్రాత ఇండియా చేస్తున్న కృషిని వారి సేవా దృక్పదాన్ని అభినందించారు. వారికి అందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి విద్య కై ఆగ్రశేణి వేస్తూ అమ్మఒడి, నాడు నేడు లాంటి అనేక పథకాలు చేపట్టారని తెలిపారు. కార్యక్రమంలో ఎండీ లక్ష్మీముక్కాపల్లి, ప్రధానోపాధ్యాయులు కాంతమ్మ, పీఈటీ ఇస్మాయిల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## భెల్ థ్రిఫ్ట్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

గాజువాక, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



భెల్ థ్రిఫ్ట్ క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్ధులతో సోమవారం నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. ఎం.వెంకటరాజు కార్యదర్శిగా, కె.రాములునాయుడు ప్రెసిడెంట్‌గా, కె.ధర్మారావు వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నిక చేయడం జరిగిందని ఎన్నికల అధికారి సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నుకోబడిన కార్యవర్గం హెచ్‌పీవీపీ కార్మికులకు అందుబాటులో ఉంటూ సంస్థకి సొసైటీకి మంచి పేరు తీసుకురావాలని కార్మికుల మన్ననలు పొందాలని యునైటెడ్ ఫ్రంట్ తరుపున అభినందనలు తెలిపారు.

## లింగంపేట నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో వేలం పాట

గొలుగొండ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

లింగంపేట శ్రీ కూకాలమ్మ అమ్మవారి ఆలయంలో కొత్తఅమావాస్య పండగకు వేలం పాట ఏర్పటు చేస్తున్నట్లు ఇఒ బివివిఎస్ఎస్ మురళీకృష్ణ తెలిపారు. కొత్త అమావాస్యపండగ మహోత్సవం సందర్భంగా గుడివద్ద భక్తుల సమర్పించే తలనీలాలు,కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకోనేందుకు వేలాం మార్చి 4వతేదిన ఉదయం 10గంటలకు గుడివద్ద నిర్వహిస్తున్నామని అన్నారు. మార్చి 21నుండి 30వతేది వరకు పాతపాక్కు కాలంగా పరిగణించి బదుతుందని ఆసక్తిగల వారు ముందస్తు ధరావత్తు 25వేలు చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు. రెవెన్యూ కార్యదర్శి నుండి లక్ష రూపాయలు సాల్వెన్సుతో పాటలో పాల్గొన్నారు. అన్ని నిబంధనలు దేవాదయ ధర్మాదయశాఖ వారి ఆదేశాలకు లోబడి ఉంటాయని అన్నారు. పాటలో పాల్గొనే వారిలో హెచ్చుపాట దారుడికి పాటను అప్పగించడం జరుగుతుందన్నారు. పాలను కొనసాగించడం,నిబంధనలు వేయడం సంబంధి అధికారి వారి ఆదేశాలు అనుసారం ఉంటుందని పూర్తి వివరాలకు కొత్తకోటలో ఉన్న తమ కార్యాలయంను గాని దిగువ తెలిపిన ఫోన్ నెంబర్91103527800,6302252041కు సంప్రదించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు సొమ్ములు రూ.50.50 కోట్లు రైతులకు చెల్లింపులు

### జిల్లా సివిల్ సప్లయిస్ డిఎం గణేష్‌కుమార్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో గల 22 మండలాల్లో 12 మండలాల్లో ఈఏడాది 50 రైతు బరోసా కేంద్రాలు ద్వారా 27,101 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్ అన్నారు. రూ.50 కోట్ల 50 లక్షలు రైతులకు చెల్లింపులు జరిగాయని ఆయన సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. ధాన్యాన్ని 50 రైతు బరోసా కేంద్రాలు ద్వారా 5,450 మంది రైతుల నుండి కొనుగోలు చేసామన్నారు. ధాన్యానికి రూ.55 కోట్ల చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకూ రూ.50 కోట్ల 50 లక్షలు సొమ్ములను రైతులు ఖాతాలో వేయడం జరిగిందన్నారు. గత ఏడాది 26 వేల 200 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఈఏడాది 28 వేల 200 మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు లక్ష్యానికి ఇంకా వెయ్యి క్వింటాళ్ళ దాన్యాన్ని విలీన మండలంలో కొనాల్సి ఉందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లలో 11 మండలాలు, కొయ్యూరు మండలాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఇంకా వారం రోజులు పాటు విలీన మండలాల్లో ధాన్యం కొననున్నట్లు గణేష్‌కుమార్ తెలిపారు. దేవీపట్నం, రాజవొమ్మంగి, చింతూరు మండలాల్లో ఒక్కో మండలంలో 5వేల మెట్రిక్ టన్నులు, గంగవరం మండలంలో 3,500 మెట్రిక్ టన్నులు, ఇంకా మిగతా మండలాల్లో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వివరాలను గణేష్‌కుమార్ వెల్లడించారు.

## గిరిజన మత్స్యకార సొసైటీలకు 90 శాతం సబ్సిడీని ఇస్తే జీవనోపాదులు మెరుగుదల







రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల రంపచోడవరం, చింతూరు డివిజన్లలో గిరిజన మత్యకార సొసైటీలకు 90 శాతం సబ్సిడీని ఇవ్వాలని గిరిజనులు కోరుతున్నారు. రోజువారీ పనులు చేసుకుంటూ అధనపు ఆదాయంగా చేపలు పెంపకం దోహదపడు తుందని గిరిజనులు అంటున్నారు. గతంలో చేపలవలలు, ద్విచక్ర వాహనాలు, సైకిల్‌లు, చేపపిల్లలను సబ్సిడీపై ఇచ్చి ప్రోత్సా హించడం జరిగేది. రాజవొమ్మంగి మండలంలో 5సొసైటీలు, అడ్డతీగల మండలంలో రెండు, గంగవరం మండలంలో 2సొ సైటీలు, రంపచోడవరం మండలంలో నాలుగు సొసైటీలు, చింతూ రులో రెండు సొసైటీలు కొనసాగుతున్నా యన్నారు. దేవీపట్నం, కూనవరం మండలాలు గోదావరి చెంతనే ఉండటం వలన సొసైటీలు లేవని రెండు డివిజన్ల మత్యశాఖాధికారి రమేష్ అన్నారు. ఈఏడాది 550 చెర్వులకు చెందిన 360 మంది రైతులకు 8 లక్షలు చేపపిల్లలను ఒక పిల్ల 10 పైసలు వంతున తీసుకుని ఇచ్చామన్నారు. 6 రిజర్వాయర్లలో 4 లక్షల 65 వేలు కట్ల, రాగండి రకాల చేపపిల్లలను వదిలామన్నారు. 11 మండలాల్లో 12 సచివాలయ మత్యశాఖ సహాయకులు పనిచేస్తున్నారని రమేష్ అన్నారు. పిష్ ఆంధ్రకు అర్జీదారులు అంతంత మాత్రమే. 60 శాతం సబ్సిడీని ఇస్తున్నా ముందుగా షాపు పెట్టాల్సి ఉంది. షాపుకు రూ.80 వేలు పెట్టుబడి పెట్టి ముందుగా కట్టాలి. దీనికంటే వేరొక ప్రాంతం నుండి బైక్‌పై తెచ్చుకుని అమ్ముకోవడం వలన జీవనోపాధి కల్గుతుందని పలువురు గిరిజనులు అంటున్నారు. ఒక ఎకరం విస్తీర్ణంలో గల చెర్వులో 2వేల చేపపిల్లలను సెప్టెంబరు నెలలో వేసి రోజులో కేవలం మేతకు కొంత సమయం కేటాయిస్తే మార్చి నెలకు 500 కిలోలు చేపలు దిగుబడికి వచ్చే అవకాశం ఉంది. చేపలు అమ్మకం వలన రూ.50 వేలు ఆధాయంలో రూ.20 వేలు ఖర్చులు పోతే రూ.30 వేలు ఆధాయం వస్తుంది. తక్కువలో నెలకు రూ.4వేలు ఆధాయం సమకూరుతుంది. గిరిజనులు జీవనోపాధులు మెరుగుదల అనేక విధాలుగా ప్రోత్సాహిస్తున్నారని చేపపిల్లలు పెంపకానికి తోడ్పాటును అందించాలని గిరిజనులు కోరుతున్నారు.

## 10 ఎకరాల్లో జీడిమామిడి తోట దగ్ధం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామానికి చెందిన దొంగర శ్రీనివాస్ వారి కుటుంబీకులకు చెందిన 10 ఎకరాల జీడిమామిడి తోట సోమవారం కాలిపోయి నట్లు తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇలా మంటలు పెట్టారని శ్రీనివాస్ ఆరోపిస్తున్నారు. జీడిమామిడి పూత దశలో ఇలా జరగటం కక్షపూరితంగా చేసారని అంటున్నారు. రెవిన్యూ, పోలీసు అధికారులు పిర్యాదు చేయనున్నట్లు శ్రీనివాస్ అన్నారు.

## కూలిపోయిన కల్వర్టు నిర్మాణం చేపట్టాలి



చోడవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

చోడవరం నుంచి వెంకన్నపాలెం వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు లో రెండు కల్వర్టులు కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు కానీ స్థానిక ఎమ్మెల్యే గాని పట్టించుకునే పరిస్థితి లేక రోజూ ప్రమాదాలకు గురవుతున్నారు. కనీసం కల్వర్టులకు ఇరువైపులా రక్షణ గోడలు కూడా పూర్తిగా శిథిలమైపోయి ప్రతినిత్యం వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతూ కల్వర్టులో పడతా వున్నా అధికారులకు స్పందన లేకపోవడం చాలా దుర్మార్గమైన చర్య ప్రమాదానికి గురవుతున్న వారికి అధికారులే బాధ్యత వహించాలని సీపీఐ డిమాండ్ చేస్తోంది. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి కల్వర్టు నిర్మించాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బీ కార్యాలయం ముట్టడి చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు హెచ్చరించారు. చోడవరం నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ ఆర్‌అండ్‌బీ కార్యాలయం ఎప్పుడూ తాళం వేసి వుండటం చాలా బాధాకరమైన విషయమని స్థానికి ఎమ్మెల్యే చర్యలు చేపట్టి అధికారులను కార్యాలయంలో వుండేటట్టు చర్యలు చేపట్టాలని చోడవరం సీపీఐ మండల కార్యదర్శి నేమలవారి అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి శంకరరావు, దొడ్డి జగదీష్, ఉగ్గిన శివ, వాసుమంతు, సబ్బవరపు గణేష్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో చోడవరం విద్యార్థుల ప్రతిభ



చోడవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఈ నెల 26న వరంగల్‌లో జరిగిన జాతీయ స్థాయి గ్రాండ్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. 1వ ట్రోఫీ చోడవరం ఉషోదయ డిగ్రీ కళాశాలకు చెందిన వెంకటేష్ గెలుచు కున్నారు. అంతేకాకుండా ఆ పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినిమా హీరో సుమన్ తల్వార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నాడు. చోడవరం శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలకు చెందిన సంతోషి 2వ ట్రోఫీ గెలుచుకున్నారు. వీరి ప్రతిభ వల్ల కోచ్ అంకుశం కృష్ణ మరియు కొంతమంది ఇన్స్‌క్టర్లు మెచ్చుకున్నారు.

## 'నాటు' సారా స్థావరాలపై పోలీసుల 'వేటు'

### 1200 లీ.పులుపు, సామాగ్రి ధ్వంసం-20 లీ.సారాతో ఇద్దరు అరెస్టు

కొయ్యూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ఆపరేషన్ పరివర్తనలో భాగంగా జిల్లాఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలమేరకు నాటుసారాను సం పూర్ణంగా నిర్మూలించాలన్న ధ్యేయంతో సారా క్రయవిక్రయాలపై పోలీసులు మెరుపుదాడులు నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా మండలంలోని సోమవారం ఎం.మా కవరం శివారులో నాటుసారా స్థావరాలపై కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు నేతృత్వంలో ఎపిఎస్పీసిబ్బంది, మహిళాపోలీసులు మెరుపుదాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1200 లీటర్ల నాటుసారా పులుపును, అలాగే తయారీ సామాగ్రి ధ్వంసంచేసారు. అంతేగాకుండా 20 లీటర్ల నాటుసారాతో ఇద్దరువ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారిపై కేసునమోదుచేసినట్టు పోలీసులు వివరించారు. ఈ సంధర్భంగా కొయ్యూరు సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ నాటుసారా తయారుచేసినా, క్రయవిక్రయాలకు పాల్పడినా ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని, జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘాట్‌లో ఆటో బోల్తా- ఒకరికి గాయాలు



కొయ్యూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

సోమవారం మండలంలోని దొడ్డవరం ఘాట్‌రోడ్డులో జరిగిన ఒక రోడ్డుప్రమాదంలో ఆటో బోల్తాపడి ఒకరు గాయాలపాలయ్యారు. ముకుడుపల్లి గ్రామంనుండి సాగిన చంద్రరావు, మరొక ఇద్దరు వ్యక్తులు ఆటోపై కొయ్యూరు వస్తుండగా దొడ్డవరం ఘాట్‌రోడ్డులో బ్రేక్ ఫెయిల్ అవడంతో ఆటోబోల్తాపడింది. ఈ ప్రమాదంలో చంద్రరావు గాయాలపాలవడంతో రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తరలించి చికిత్స అందించారు. ఈ సమయంలో ఎంపిపి బడుగురమేష్‌బాబు పిహెచ్‌సికివెళ్లి క్షతగాత్రుడ్ని పరామర్శించారు. అటుపై క్షతగాత్రుడ్ని మరింత ఉన్నతచికిత్స నిమిత్తం నరీస్పట్నం ఏరియా ఆసుపత్రికి 108 వాహనంపై తరలించారు.

## 4న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

### గైర్హాజరు అధికారులపై చర్యలు : ఎంపిపి బడుగు రమేష్

కొయ్యూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మార్చి 4న మండలపరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు కొయ్యూరు ఎంపిపి బడుగురమేష్‌బాబు తెలిపారు. ఈమేరకు తగుచర్యలు చేపట్టాల్సిందిగా ఎంపిడిఓ మేరీరోజ్‌కు సూచించినట్టు ఎంపిపి రమేష్ వివరించారు. ఈ సమావేశానికి మండలంలోని అందరు ప్రజాప్రతిని ధులతో పాటు అన్నిశాఖల అధికారులు విధిగా పాల్గొనాలని కోరారు. గత సర్వసభ్యసమావేశాలకు కుంటిసాకులతో కొంతమంది అధికారులు గైర్హాజరవడం పరిపాటైపోయిందని, ఈ దఫా సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోకతప్పదని ఎంపిపి రమేష్‌బాబు హెచ్చరించారు.

## సెల్ టవర్ల నిర్మాణానికి స్థలాలు వెంటనే అప్పగించాలి

### పివిటిజి ఓటర్ల నమోదుపై దృష్టిసారించాలి-వీడియో కాన్ఫిరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆదేశం

చింతూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



జిల్లాలో సెల్ టవర్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలు వెంటనే అప్పగించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ విడియోకాన్ఫిరెన్స్‌లో అధికారులను ఆదేశించారు. సోమవారం చింతూరు ఐటిడిఎ నుండి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు, సబ్‌కలెక్టర్లు, తాశీల్దార్లతో విడియో కాన్ఫిరెన్స్ నిర్వహించిన ఆయన ఆయా సంస్థలకు అప్పగించాల్సిన స్థలాలకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే పంపించి మంజూరి చేయాలని, వ్యక్తిగత భాద్యత తీసుకోని త్వరితగతిన అందజేయాలని ఆదేశించారు. ఎయిర్‌టెల్ ప్రతిపాదనలు మంగళవారం సాయంత్రానికి చేరాలని లేకుంటె చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. పివిటిజి ఓట్ల నమోదుపై ప్రత్యేక దృష్టిసారించాలని, జిల్లాలో 18.074 మందిని నమోదు చేయాల్సి ఉండగా కేవలం ఆరువేల లోపు మాత్రమే నమోదు చేశారని, 15వ తేది వరకు పూర్తి చేయాలని , పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని, ఆదేశించారు. ఎంయల్‌సి ఎన్నికలకు సంబంధించి మొదటి దశ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లాలో మంగళవారం నిర్వహిస్తున్నందున శిక్షణకు ఎంపికైన అధికారులందరు తప్పని సరిగా హాజరుకావాలని ఆదేశించారు. రిజర్వు, మ్యూటేషన్ల వేగవంతం చేయాలని, వివిధ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని, మ్యూటేషన్లకు సంబంధించి నోటిఫికేషన్ జారిచేసిన 15 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. డి.పట్టా భూములకు అనేక విజ్ఞప్తులు వస్తున్నాయని, వాటిని పరిష్కరించి డిఫామ్ పట్టాలు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలోని ఐదుగురు నోడల్ అధికారులు ప్రతి రోజు సమీక్ష చేస్తూ ప్రక్రియ వేగవంతం చేయాలని . దీనిపై సంయుక్త కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించి సర్క్యులర్ జారిచేయాలని, రైసు కార్డులు, ఫింక్షన్లపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌లో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు రోణంకి గోపాలకృష్ణ, సూరజ్ గనోరియా, సబ్‌కలెక్టర్లు వి.అభిషేక్, శుభం బన్సాల్, తాశీల్దార్లు పాల్గోన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పివో



చింతూరు ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

చింతూరు డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని చింతూరు ఐటిడిఎ ఇన్‌చార్జి పివో సూరజ్ గనోరియా ప్రారంభించారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ఆ రక్తం వేరేవారి ప్రాణాలు కాపాడుతుందని, దానివల్ల రక్తదానం చేసినవారు ప్రాణదానం చేసినవారు అవుతారని ఆయన అన్నారు. పాడేరు బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో నిర్వహించిన ఈ క్యాంప్‌లో మొత్తం 50 మందిక రక్తం యొక్క గ్రూపులు నిర్ధారణ చేయగా ,15 మంది వద్ద నుంచి మాత్రమే రక్త సేకరణ చేశారు. ఈ కార్యక్రమములో పాడేరు రెడ్‌క్రాస్ సోసైటి ఉపాధ్యక్షులు యస్.గంగరాజు, చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డి, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం, జి.హారతి, జి.వెంకట్రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### రక్తదాన శిబిరాలు ఏర్పాటుకు ప్రచారం లేక ఆదరణ కరువు

రక్తదాన శిభిరాలు నిర్వహించి దాతల దగ్గర నుండి రక్తాన్ని సేకరించి బ్లడ్ బ్యాంకుల్లో వాటిని భద్రపర్చి అత్యవసర చికిత్సల సమయంలో వాటిని ఉపయోగిస్తుంటారు. అయితె రక్తం సేకరించటానికి ఏర్పాటు చేసే శిభిరాలకు ఆశించిన స్ధాయిలో ప్రచారం లేక ఆధరణ సన్నగిల్లుతుంది. ప్రతి కుటుంబంలోనో, బంధువులు ,స్నేహితుల కుటుంబాల్లోనో ఏవరో ఒకరికి ఎప్పుడో ఒకసారి రక్తం అత్యవసరం అయిన సందర్భాలు దాదాపు అందరికి సుపరిచితమే. అంటె రక్తం యొక్క ఆవశ్యకత వర్ణించలేనిది. కాని దాతలు ముందుకు రావటానికి కూడా క్యాంపుల వివరాలు తెలియని పరిస్దితి. గతంలో చింతూరు వంటి ప్రాంతంలో పోలీసుశాఖ చేపట్టిన రక్తదాన విభిరంలో సుమారు 150 యూనిట్ల రక్తాన్ని సేకరించిన దాఖలాలు ఉన్నాయి. సో రక్తం యొక్క ఆవశ్యకతను గుర్తించి దాతలు ముందుకు రావాలి. క్యాంపుల నిర్వాహకులు ప్రచారాన్ని ముందుగా చేపట్టి ఆశించిన ఫలితం రాబట్టాలని కోరుతూ

## తాణాంలో పరదేశిమాంబ అమ్మవారి పండుగకు ఏర్పాట్లు

### - 3రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించడానికి సర్పంచ్ కన్నూరు దేవి ఆధ్వర్యంలో ఏర్పాట్లు

పరవాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



అంగరంగ వైభవంగా భారీ సెట్టింగ్సు, విచిత్ర వేషదారణలు, సంప్రదాయ రీతిలో ప్రతి ఏడాదిలాగే ఈ ఎడాది తమ గ్రామ దేవత పరదేశిమాంబ అమ్మవారి పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తాణాం సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ తెలిపారు. సోమవారం పరదేశిమాంబ అమ్మవారి పండుగ గోడపత్రికను గ్రామ పెద్దలతో కలసి సర్పంచ్ దేవి ఆవిష్కరించారు. ఈసందర్భంగా సర్పంచ్ దేవి మాట్లాడుతు తమ గ్రామంలో మార్చి5 వతేది ఆదివారం నుండి 7వ తేది మంగళవారం వరకు పరదేశిమాంబ అమ్మవారి ప ండుగను గ్రామంలో ప్రజలందరి సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఇప్పటికే అమ్మవారి పండగ కార్యక్రమాలు ప్రారంభమైయ్యాయని తెలిపారు. అమ్మవారి పండుగ సందర్బంగా గ్రామంలో మూడురోజుల పాటు పలు స ంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసామని అన్నారు. గ్రామంలో అన్ని వీధులు వివిధ విద్యుత్ దీపకాంతులతో సుందరంగా తీర్చిదిద్దనున్నామని అన్నారు. గ్రామంలో పలువురు ధాతల సహాయ సహకారాలతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహణ, పండుగ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అమ్మవారి పండుగ గోడ పత్రిక ఆవిష్కరణలో సర్పంచ్ దేవితో పాటు గ్రామ పెద్దలు కన్నూరు వెంకటరమణ, మాజి సర్పంచ్ పైల రామారావు, ఉత్సవ కమిటి ఛైర్‌మేన్ పైల కృష్ణారావు, వార్డు మెంబర్లు వర్రి వసంతరావు, పైల జానకీరావు, పైల దేముడుబాబు, గొరుపూటి సన్యాసిరావు, పోజటివ్ యూత్ సభ్యులు, పైల ముణి, పైల దేముడునాయుడు, గొరుపూటి ముత్యాలు నాయుడు, సిహెచ్ పరశరాములు, జి ఎర్రినాయుడు, కూండ్రపు రవి తదితరులు పాల్గొన్నారు.

## టిఎఆర్ఎల్ టీచింగ్ ఎట్ ది గ్రేట్ లెవెల్ అమలుతీరును పరిశీలించేందుకు జిల్లా పరిశీలకులు శంకర్

నక్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలోగల వివిధ ప్రాధమిక ప్రాధమికోన్నత పాఠశాలల్లో 3,4,5 తరగతులు ఫ్రోగ్రాం టిఎఆర్ఎల్ టీచింగ్ ఎట్‌దిగ్రేట్ లెవెల్ అమలు తీరును పరిశీలించేందుకు జిల్లాపరిశీలకులు శంకర్ నక్కపల్లి ప్రాధమిక పాఠశాల అలాగే ఉపమాక ప్రాధమికోన్నతపాఠశాలల్లోపరిశీలించారు. కరోనా సమయంలో 1వ తరగతి తరగతిలో చేరి చదువునేర్చుకోవడంలోనష్టపోయిన విద్యార్థులకు సరళపదాలు గుణింతపదాలు చదవడం వ్రాయడం రానివిద్యార్థులకు గణితంలో చతుర్విద ప్రక్రియలు చేయలేని విద్యార్థులకు గుణింతలచార్టు అంకెల సంఖ్యల చార్టులు మొదలగు టిఎల్ఎం వారి కనీసస్థాయి పెంచేం దుకు ఈ పథకం ముఖ్యఉద్దేశ్యంగా బోదించడం జరుగుతుందని తెలిపారు. ప్రారంభ పరీక్షలో వచ్చిన మార్కులు ఆధారంగా విద్యార్థులను గ్రూపులుగా విభజించి వారికి భోదించడం జరుగుతోంది. విద్యార్థులు దారాళంగా చదవడం చతుర్విదపరీక్షలు చేయడం కొరకు అనేక కృత్యాల ద్వారా ప్రత్యేకశ్రద్ధతీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అమలు తీరును పరిశీలించడానికి జిల్లాపరిశీలకులు శంకర్ పై పాఠశాలలను పరిశీలించి విద్యార్థుల సామర్ధ్యాన్ని గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించారు. ఆయనకూడా విద్యార్థులకు అనేకకృత్యాలు బోదించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి డివిడిప్రసాద్ ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించడంటూ ఇంటింటి ప్రచారం



గాజువాక, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మార్చి 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవిని గెలిపించడంటూ విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం 63వ వార్డులో ఇంటింటికి వెళ్లి సోమవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్ధి విద్యావంతుల వైపు పోరాడగలరా అనేది చూసుకొని మొదటి ప్రాధాన్యత ఓటును చిరంజీవికి వేయాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఇసుక...

### పట్టించుకోని అధికారులు - ఇబ్బందులు పడుతున్న గృహ నిర్మాణం దారులు



యలమంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పట్టణ పరిధిలో గృహ నిర్మాణాలకి అవసరమయ్యే నిర్మాణ సామగ్రిని సప్లై చేసే వారు తమ ఇష్టానుసారంగా తమకు నచ్చిన రీతిలో ఇసుక పిక్క ఇటుక విక్రయిస్తున్నారు. ఈ బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారికి అధికారులు అనుమతులు ఉన్నాయా లేవా ఒక ప్రక్కన రాష్ట్ర ప్రభుత్వం రీచ్లు ఏర్పాటు చేసి ఇసుకను ఎవరైతే భవన నిర్మాణం చేస్తున్నారో వారికి నేరుగా అందించే కార్యక్రమాన్ని చేపట్టింది దానివలన వారికి అధిక ధర కాకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక లభ్యమయ్యేది కానీ యలమంచిలి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు గృహ నిర్మాణదారులు ప్రధానంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గృహ నిర్మాణం దారులు నిర్మాణం సామాగ్రి కోసం ప్రధానంగా ఇందులో ఇసుక కోసం ఈ బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారు నేరుగా వారిని సంప్రదించి మీకు ప్రభుత్వం ఇసుక రీచ్ ద్వారా అయితే చాలా సమయం పడుతుందని, అంతేకాకుండా తామే నేరుగా ఇసుకను అందిస్తామని దాని వల్ల సమయం ఆదా అవుతుందని చెప్పి వారి దగ్గర నుండి అధిక మొత్తంలో నగదును వసూళ్ళు చేస్తున్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఈ బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఈవిషయంలో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణంలోనే కాకుండా యలమంచిలి శివారు ప్రాంతాల్లో కూడా పోటా పోటీగా భవన నిర్మాణ సామగ్రిని సప్లై చేసే వ్యాపారాన్ని నిర్వహిస్తూ అధిక మొత్తంలో లాభాలు గడిస్తున్నారు. కానీ దీని వలన అటు భవన నిర్మాణ యజమానులు ఎంతో నష్టపోతున్నారు. ప్రభుత్వం ఓ ప్రక్కనుండి ఇసుకను ప్రభుత్వం ఇసుక రీచ్లను ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారానే సప్లై చేస్తామని ప్రకటనలు చేస్తున్నప్పటికీ వాస్తవానికి విరుద్ధంగా ఇక్కడ మాత్రం బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారి చేతుల్లోనే ఇసుక రవాణా జరుగుతుంది. దీనిపై అధికారులు మాత్రం ఎవరికీ సంబంధం లేకుండా ఉన్నట్లు ఉంటున్నారు. దీనిపై అధికారులు సంప్రదించగా వారు బిల్లులు తెచ్చుకుంటున్నారని, బిల్లుల ద్వారానే సప్లై చేస్తున్నారని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణదారులకు యజమానులకు బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారి నుండి రక్షించాలని కోరుతున్నారు. ఈ బిల్డింగ్ మెటీరియల్ సప్లై చేసే వారికి కనీసం అనుమతులు కూడా లేవు వీరికి ఇసుక సప్లై చేసే అధికారం ఎక్కడా లేదు వీరి వీరి ప్రదేశాల్లో ఇసుకనుగా ఏర్పాటు చేసుకుని అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## వైసిపి అభ్యర్థి గెలుపుకి విజయసారథులుగా పని చేయాలని పిలుపునిచ్చిన అవంతి

భీమునిపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా సీతంరాజు సుధాకర్ గెలుపుకోసం భీమిలి నియోజకవర్గం ఆనందపురం, పద్మనాభం, భీమిలి మూడు మండలాల నాయకులతో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. విశాఖకి పరిపాలనా రాజధాని వస్తున్న తరుణంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలో అభ్యర్థి గెలుపు చాలా కీలకం కనుక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి త్వరలో వైజాగ్ నుంచి పాలన ప్రారంభించిన ఆయన వారానికి రెండు రోజులు ఇక్కడే ఉంటారన్నారు. కనుక ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అభివృద్ధికి దోహద పడుతుంది కనుక అభ్యర్థి గెలుపునకు ప్రతీ ఒక్కరు చిత్తశుద్ధితో శ్రమించాలని వారు చేస్తారు.. వీరు చేస్తారులే అనుకోకుండా అందరూ సమైక్యతో ప్రచారం చేపట్టాలని మాట్లాడుతూ ప్రచారంకి తగిన సూచనలు సలహాలు నాయకులకు అందించారు. మూడు మండలాల ఎంపిపిలు, జెడ్పిటీసీలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు సర్పంచ్లు ఆయా పదవుల్లో ఉన్న వారు పాల్గొన్నారు.

## దోమల వ్యాప్తిని అరికట్టాలని వినతి



పీఎం పాలెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మధురవాడలో అల్లూరి సీతారామరాజు కాలనీలో వాటర్ట్యాంక్, పార్క్ స్థలాల్లో కొంత మంది స్థానికులు ఆవులు, గేదెలు కడుతుండడం వల్ల ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా తయారయ్యి దోమలు విపరీతంగా పెరిగి వివిధ వ్యాధులకు కారణమవుతున్నాయని కాబట్టి పార్కుకు పెన్సింగ్ లేక ప్రహరీని నిర్మించినట్లయితే కొంత దోమలు తగ్గుతాయని అలాగే మధురవాడ స్క్రాబ్ షాపులు ఎక్కువగా ఉండడం వల్ల ఆ చుట్టు ప్రక్కల దోమలు, విషపూరితమైన పురుగులు పెరుగుతున్నాయని వెంటనే వీటిపై దృష్టిసారించాలని జోన్-2 కమిషనర్కి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్, బెల్లపు పాపారావు, జగన్మోహన్రావు, పోలిశెట్టి నాగేశ్వరరావు, టి.మోహన్రావు, టి.ఆషాస్వరూప్, ఆశాజ్యోతి, డా.బివిఎన్ రావు, ఎన్.బాబ్జి, బైపల్లి సతీష్, శ్రీనివాస్రెడ్డి, కావ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోర్సుల్లో శిక్షణ

నర్సీపట్నం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ ఐటిఐలో నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి ఉద్యోగ, శిక్షణ అవకాశాల కోసం వివిధ కోర్సుల్లో ఉచితంగా స్వల్పకాలిక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ పి.పరమేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల వారు ఆధార్ కార్డు, 10వ తరగతి లేదా తత్స మాన స్కూల్ పాస్ సర్టిఫికేట్స్ జెరాక్స్తో సంప్రదించాలన్నారు. కేపిటల్ గూడ్స్, ఫిట్టర్ ఫేబ్రికేషన్, అసిస్టెంట్ ఎలక్ట్రియన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు 9441651126 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## తాగునీటి కుళాయిల ఏర్పాటుతో రోడ్లన్నీ ధ్వంసం



నర్సీపట్నం ఫిబ్రవరి 27ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామ పంచాయితీలో గ్రామ ప్రజలకు ఇంటింటికి తాగునీటి కుళాయిలు పేరుతో రోడ్లన్నీ ధ్వంసం చేస్తూ అధ్వాన్నంగా తయారు చేశారని రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు అన్నారు. సోమవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కాంట్రాక్టులు సీసీ రోడ్లు ఇరు పక్కల తవ్వేసి వదిలేశారన్నారు. ప్రజలనడిచి వెళ్లేందుకు, వాహనాలు తిరిగేందుకు అవస్థలు పడుతూ పగలు రాత్రులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ విషయాన్ని పంచాయితీ అధికారులు దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ప్రయోజనం శూన్యమన్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి కుళాయిలను సరిచేసి వీధి రోడ్లను బాగు చేయాలని కోరారు.

## స్పందన సమస్యలపై సత్వర పరిష్కారం చూపాలి : నర్సీపట్నం ఆర్డీవో జయరాం



నర్సీపట్నం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్పందన సమస్యలపై సత్వర పరిష్కారం చూపాలని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రజలు చెప్పిన సమస్యలను సావధానంగా విన్న ఆయన వాటిని తక్షణ పరిష్కారం నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్పందన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను సూచించారు. వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావును గెలిపించండి

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

అరకులోయ,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి చిరంజీవిరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం ఆ పార్టీ అరకు నియోజక వర్గ ఇన్చార్జి, మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విస్తృత ప్రచారం నిర్వహించారు. దీనిలో భాగంగా పలు పాఠశాలలు కళాశాలలను సందర్శించి టిడిపి బలపరిచిన అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చిరంజీవి రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న టిడిపి బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును మొదటి ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. రాష్ట్రం లో జగన్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి కనీసం పట్టించుకునే స్థితిలో లేదన్నారు. పట్టభద్రులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకు అండగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ అందరికీ అండగా ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తే, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు భద్రత కల్పిస్తామని, ప్రతి ఒక్క పట్టభద్రుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చిరంజీవిరావుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శెట్టి బాబూరావు, మాజీ వైస్ ఎంపిపి పొద్దు అమ్మన్న, అరకు అసెంబ్లీ అధికార ప్రతినిధి లక్ష్మి, నీరజకుమారి, వార్డు సభ్యులు అర్జున్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వం.... జనసైనికులకు భరోసా

### జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం ఫిబ్రవరి 27ప్రభాతవార్త

జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు జనసైనికులకు భవితకు భరోసా అని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. నర్సీపట్నం 8వ వార్డులో సోమవారం జనసేన నాయకులు, కొత్తకోట రామశేఖర్ మార్సిటి రాజా ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన సూర్యచంద్ర మాట్లాడుతూ కార్యకర్తల యోగక్షేమాలు కాంక్షించి జనసేనాని పవన్ కళ్యాణ్ మహాసంకల్పం చేపట్టారన్నారు. దేశవ్యాప్తంగా ఏ రాజకీయ పార్టీ చేయని పని జనసేన పార్టీ ద్వారా చేసి చూపిస్తున్నారన్నారు. పార్టీ బలోపేతానికి ప్రాణాలు పణంగా పెట్టి కృషి చేసే కార్యకర్తలకు ఆకస్మిక మరణం జరిగినా, ఏదైనా ప్రమాదం జరిగినా వారి కుటుంబానికి ఇన్యూరెన్స్ అందించే భరోసా కల్పిస్తుందన్నారు. క్రియాశీలక సభ్యత్వం చేయడం వల్ల పార్టీలో ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. ఈ నెల 28తో ఈ కార్యక్రమం ముగుస్తుందన్నారు. కావున జనసైనికులందరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయించుకోవాలన్నారు. ప్రవీణ్, సూరిభూమి పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికై ఐక్య పోరాటాలు చేయాలి : జేపీసీ చైర్మన్ నాగేశ్వరరావు

అరకులోయ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ ఉపాధ్యాయ లెక్చరర్ల సమస్యలు పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు చేయాలని జేపీసీ చైర్మన్ ఏవి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు కిల్లో ఓనాది అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏవి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ ఉపాధ్యాయులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదన్నారు. చాలీచాలని జీతాలు ఇచ్చి గొడ్డు చాకిరి చేయించుకుంటుందని, సంక్షేమ ప్రభుత్వంగా ప్రచార ఆర్భాటం చేస్తున్నప్పటికీ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో విఫలం చెందారని చెప్పారు. అనేక రకాల సాకులు చెప్పి తీవ్ర పని ఒత్తిడికి గురి చేస్తున్నారని సమాన పనికి సమానవేతనం అమలు చేయమని సుప్రీంకోర్టు ఆదేశించి నప్పటికీ అమలు చేయడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ లెక్చరర్ల సమస్యలు కనీసం ప్రభుత్వం వినడానికి సిద్ధంగా లేదని, ఔట్సోర్సింగ్ నుండి కాంట్రాక్ట్గా మార్చాలని ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ఉన్నత అధికారులకు నివేదిస్తున్న కనీసం పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఏపీ టూరిజంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రమైన సమస్య ఎదుర్కొంటున్నారని వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ ఉపాధ్యాయ లెక్చర్లకు ముఖచిత్ర యాప్ తీసుకొచ్చి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే ముఖచిత్ర యాప్ రద్దు చేయాలని హెచ్ఆర్ఏ టిఏ డిఏతో కూడిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ శెట్టి నాగరాజు గురుకులం ఉపాధ్యాయ లెక్చరర్ల సంఘం జిల్లా కార్యదర్శి గొల్లూరి రాజు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు అప్పలస్వామి వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు వెంకటరమణ ఏపీ టూరిజం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంగరాజు హెల్త్ వాలంటరీ సంఘం అధ్యక్షులు గంగాధర్ భాష వాలంటీర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కుమారి పిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొద్దు బాలదేవ్ సిఐటియు జిల్లా కార్యదర్శి, ఉమామహేశ్వరరావు నాయకులు కొండలరావు రాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి పారిశుద్ధ్య, సెక్యూరిటీ బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి

### ఏఐటీయూసీ జిల్లా కో-కన్వీనర్ అమర్



అరకులోయ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అరకు ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక అరుకు ఏరియా ఆసుపత్రిలో వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కో-కన్వీనర్ అమర్ మాట్లాడుతూ సెక్యూరిటీ, శానిటేషన్ వర్కర్లకు మూడు నెలల నుండి జీతాలు చెల్లించకుండా స్కాట్లాండ్, టీవీటి సంస్థలు నిర్లక్ష్య వైఖరిని కనబరుస్తున్నాయన్నారు. జీవో నెంబర్ 549 ప్రకారం శానిటేషన్ వర్కర్లకు రూ.16వేలు జీతాలు చెల్లించవలసిందిగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా టీవీటీ గ్రూపు మాత్రం కేవలం 10 వేల 700 రూపాయలు మాత్రమే జీతం చెల్లిస్తుందని చెప్పారు. పెద్దఎత్తున శానిటేషన్ వర్కర్ల శ్రమను దోచుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అలానే సెక్యూరిటీ గార్డ్లకు కూడా 8400 మాత్రమే జీతం చెల్లిస్తూ స్కాట్లాండ్ సంస్థ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని చెప్పారు. ఈ క్రమంలో పీఎఫ్ విషయంలో కూడా శానిటేషన్ వర్కర్లకు 18 వందల రూపాయలు పైబడి చెల్లించాల్సి ఉండగా రూ.1175 మాత్రమే చెల్లిస్తూ శానిటేషన్ వర్కర్లని మోసం చేస్తూ దోచుకోవడం జరుగుతుందని అన్నారు. అలానే సెక్యూరిటీ కార్డులు కూడా 8300 గాను స్కాట్లాండ్ సంస్థ 15 వేల మూడు రూపాయలను పిఎఫ్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సెక్యూరిట, శానిటేషన్ సిబ్బందికి చెల్లించవలసిన పిఎఫ్ డబ్బులు కూడా చెల్లించడం లేదని సకాలంలో వాళ్ళకి చెల్లించకపోవడం వలన పెద్దఎత్తున నష్టపోతున్నారని నేటికీ మూడు నెలలు గడుస్తున్నప్పటికీ జీతాలు చెల్లించకుండా నిర్లక్ష్యవైఖరిని చూపిస్తున్నారని విమర్శించారు. స్కాట్లాండ్, టీవిటీ సంస్థలు తక్షణమే బకాయి జీతాలను చెల్లించాలని, సక్రమంగా పీఎఫ్ డబ్బులు కూడా చెల్లించాలని, బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కోకన్వీనర్ అమర్ డిమాండ్ చేశారు. లేనియెడల ఈ రెండు దోపిడీ సంస్థలపై ఏఐటీయూసీ తరఫున పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అవసరమైతే దీర్ఘకాలిక సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్లు ద్రౌపది, కృప, దసుధ, సూర్య, జయంతి, కోటి, అలానే సెక్యూరిటీల నుండి పవన్, మోహన్, ముత్యాలమ్మ, సుంక్రి, ధోన్ను తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు బ్రేకులు..

### ఒక్కరే ఉపాధ్యాయులు 130 మంది విద్యార్థులకు చదువు చెప్పేది ఎలా?

### -విసుగు చెంది ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులు -వెంటనే ఉపాధ్యాయులను నియమించకుంటే రోడ్డెక్కి భారీ ఎత్తున ఆందోళనలు చేస్తామని అధికారులకు హెచ్చరిక -విద్యార్థుల భవిష్యత్తు అధికారులకు పట్టవా అంటూ నిరసన



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం దుప్పులవాడ పంచాయితీ కేంద్రంలో ఎంపీయుపి పాఠశాలలో ఒకటి నుండి ఏడవ తరగతి వరకు విద్యాభ్యాసం జరుగుతోంది. ఆ పాఠశాలలో సుమారు 130 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 130 మంది విద్యార్థులకు ఉపాధ్యాయులు మాత్రం ఒక్కరే. ఆ ఒక్క ఉపాధ్యాయులు కూడా సెలవుపై వెళ్లడంతో మాస్టారు లేని పాఠశాలగా మారిన పరిస్థితిని గమనించి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. గతంలో నలుగురు ఉపాధ్యాయులు ఉండేవారని డిప్యూటేషన్ల పేరుతో ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు తరలించడంతో దిక్కుతోచని స్థితిలో విద్యాబోధన ఉందని అధికారుల నిర్వాకంతో పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని పిల్లల తల్లిదండ్రులు నిరసనకు దిగారు. ఉన్నతాధికారులు స్పందించి ఐదు రోజులలో పాఠశాలకు ఉపాధ్యాయులు నియమించకుంటే పాఠశాల మూసివేసి విద్యార్థులతో రోడ్డెక్కి ఆందోళనలు చేస్తామని అధికారులకు హెచ్చరిక చేస్తూ నిరసన చేపట్టారు. ఈ విషయమై సంబంధిత మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్కు వివరణ కోరగా విషయం తెలుసుకుని పాఠశాలకు వెళ్లడం జరిగిందని మూడు గంటల వరకు విద్యార్థులకు పాఠాలు చెప్పి ఉప్పులవాడ సర్పంచ్ కేలేబు కుమారి తల్లిదండ్రులు, గ్రామస్తుల దగ్గర నుండి దరఖాస్తులు స్వీకరించి ఉన్నత స్థాయి అధికారులకు పంపించడం జరిగిందని, అధికారుల ఆదేశాలతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

## దానంలో కర్ణుడవైనావు దాసరీ

మోతుగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు (మండలం) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (సివిక్స్) జూనియర్ లెక్చరర్గా దాసరి శ్రీనివాసరావు విధి నిర్వహణ కొన సాగిస్తున్నారు. జిల్లా కలెక్టర్ చోరవతో సోమవారం రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తలసేమియా వ్యాధిస్తులైన చిన్నారుల కోసం తను రక్తాన్ని దానంగా ఇచ్చారు. అయితే ఆయన ఇప్పటివరకు 34 సార్లు రక్తదానం చేశారన్నారు. దాంతో తోటి లెక్చరర్ల బృందం శ్రీనువాసరావుకు అభినందనలు తెలిపారు.

## జాతరను విజవంతం చేసిన పోలీసులు

### 10వేల మంది భక్తులు అనుకున్నారు -కాని 25 వేల పైనే వచ్చేశారు



మోతుగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సోమవారం పొల్లూరులో జరిగిన వనదేవత శ్రీ ముత్యాలమ్మతల్లి జాతరను విజయవంతంగా నిర్వహించుటలో పోలీసుల పాత్ర అభినందనీయం అంటూ భక్తులు ప్రశంశల జల్లు కురిపిస్తున్నారు. శభాష్ పోలీస్ మీ సేవలకు మా ప్రణామాలు అంటు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్.పి సతీష్ కుమార్ జాతరపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పరిసరాలన్నీ తనే స్వయంగా వెళ్లి పరిశీలించారు. జాతరకు పదివేల మంది భక్తులు వరకు వస్తారని అంచనాలు వేసుకున్నారు. కాని ముందస్తు ఆలోచన స్ఫూర్తితో ఆయన వ్యూహరచన చేశారో ఏమో ఏఆర్, సివిల్ సీఆర్.పిఎఫ్, మహిళా పోలీసు విభాగం, ఎస్టీఆర్ఎఫ్, వైర్లెస్, ఇంటిలిజెన్స్ మొబైల్ పార్టీలు స్థానిక ఇతర వాలెంటర్లు తదితర విభాగాల నుండి 500 మంది వరకు వివిధ శాఖలకు చెందిన పోలీసులను ఆదివారం ఉదయం నుండే రంగప్రవేశం చేయించారు. పొల్లూరు గ్రామంలో పెర్రి పాయింట్, జలపాతం తదితర చోట్లు మోహరించారు. ఇక సోమవారం ఉదయమే జాతర సమయం కావస్తుండటంతో ఊహలకు అందని అంచనాలకు మించి భక్త జనప్రవాహం రావటం చూసి బందోబస్తు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. సుమారు 25 వేల నుండి 30 వేల వరకు భక్తుల రాక కొనసాగింది. అయినప్పటికీ భక్తుల భద్రత విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కొనసాగకుండా చూడటం ఒక ఎత్తైతే వారికి ఇబ్బంది కలుగకుండా సీలేరు నదిని దాటించుటలో ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాన్ని ఏర్పాటు చేయటం, మరో ప్రక్క ఎలాంటి సంఘ విద్రోహకర సంఘటనలు జరగకుండా చూడటం అమ్మవారి దర్శనం ప్రతీ ఒక్కరికి అయ్యేలా చేయటంలో, జలపాతం వద్ద మంగళస్నానం జరిగిన తరువాత ఒక్కసారే జనసమూహం జలస్నానం కోసం నీటమునిగే సమయంలో తొక్కిసలాట జరగకుండా చూడటం లాఠీలను ఝుళిపించకుండా కట్టుదిట్టమైన బారికేడ్ల భద్రత నడుమ జాతర జరిగేలా వ్యవహరించిన పోలీసుల వ్యవహారశైలి భేష్ అని ఆ సమయంలో అలా జాతరను జరిపించేలా సిబ్బంది అధికారుల నడుచుకున్న తీరు భక్తులు ఎవరికి హాని కలుగకుండా అందించిన కర్తవ్యం ఎస్.పి సతీష్ కుమార్ సూచించిన సూచనలు అభినందనీయమే అని భక్తులు కొనియాడారు. ఏ.ఏస్.పి.విశ్వేశ్వరరెడ్డి సి.ఐ అప్పలనాయుడు ఎస్సైలు వాసంశెట్టి సత్తి బాబు, యాదగిరి, అమ్మవారి గద్దెలను నిలుపు స్థలంలో పట్టువస్త్రాలు అందించారు. గ్రామస్తులు కమిటీ సభ్యులు పోలీసుల వలయం నడిచారు. విచ్చేసిన అందరికి అన్నప్రసాదం త్రాగునీరు అందేలా చూశారు. శభాష్ పోలీసులు మీ సేవలు భేష్ అని భక్తులతో అనిపించుకున్నారు.

## పందెం రాయుళ్లు అరెస్ట్

నక్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలంలోని చీడిక కొత్తూరు వద్ద గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడిపందాల శిబిరంపై పోలీసులు సోమవారం మధ్యాహ్నం దాడి చేశారు. ఎస్సై శిరీష ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్దనున్న కోళ్లను స్వాధీనపరుచుకున్నారు. పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు శిరీష తెలిపారు.

## తండ్రి ఆశయాలు గుండె నిండా నింపుకున్న సీఎం జగన్ : డిప్యూటీ సీఎం

### గృహ సారధులకు ఆదర్శం ముత్యాలనాయుడు, టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

మాడుగుల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల కే.కోటపాడులో సోమవారం సాయంత్రం నియోజకవర్గ గృహ సారథులు, కన్వీనర్ లుతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, ఎంపీ సత్యవతి, మంత్రి గుడివాడ అమరనాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, నియోజకవర్గ పరిశీలకులు ఊరుకూటి అప్పారావు, ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు అనురాధ, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం గృహ సారథులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని, అందుకు తగ్గట్టుగా మీరంతా పని చేసే ముఖ్యమంత్రికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం చూసి ప్రతిపక్షం అభద్రత భావంతో కుమిలిపోతుందనీ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న తారతమ్యం ప్రజలు గమనిస్తున్నారనీ, అభివృద్ధిపై గృహ సారథులు ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలనీ సూచించారు. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్లు, లైబ్రరీ, కనిపిస్తున్న అభివృద్ధికి నిదర్శనమని చెబుతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. సిఎం జగన్, గుడివాడ గురునాథ్ రావు నాకు ఆదర్శమని మంత్రి ముత్యాల నాయుడు చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ అందరిని సమానంగా చూసి పదిమందికి మంచి చేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని చెపుతూ కష్టమైనా, నష్టమైన క్రమశిక్షణనే మా సిస్టమ్ అనే కార్యకర్తలు ఉన్న నియోజకవర్గం మాడుగుల అంటూ కొనియాడారు. ధర్మశ్రీ. అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డా.భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కష్టాన్ని అర్థం చేసుకుని, వ్యవస్థను పునర్నిర్మించిన నేత సీఎం జగన్ అని కొనియాడారు. వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు, కోటపాడు జడ్పిటిసి ఈర్ల అనురాధ మాట్లాడుతూ నాన్న నిజాయతీ, నిబద్ధత నేర్పారు కాబట్టి ఈ స్థాయిలో ఉన్నాన్నారు. మాడుగులలో మారుమూల గ్రామాలలోను మౌళిక సదుపాయాల ఏర్పాటు చేస్తూ అభివృద్ధి బావుటా ఎగుర వేస్తున్నామన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ 98 శాతం ప్రభుత్వ హామీలు నెరవేర్చిన ఘనత వైసిపిది, ముఖ్యమంత్రి జగన్దేనని అన్నారు. ఈ ప్రభుత్వం పేదల పెన్నిదని సంక్షేమానికి మారుపేరని, అభివృద్ధికి మరో పేరుని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని ఇతర అతిధులను ఘనంగా సత్కరించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మార్చి 13 జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్పొరేటర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరి వెంకటకుమారి, రాష్ట్రమంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్బాబు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొన్నారు.

## సైకో వీరంగం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో పట్టపగలు ఓ సైకో హల్చల్ సృష్టించాడు. కారణం లేకుండానే కనపడిన కారు అద్దాలను పగులగొడుతూ వీరంగం సృష్టించాడు. ఆదివారం మధ్యాహ్నం ఓ సైకో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం బయట పార్కింగ్ ప్రదేశంలో ఆగి ఉన్న రెండు అద్దాలను ఉన్నట్టుండి ఇటుక రాళ్లతో పగులగొడుతూ హడావిడీ సృష్టించాడు. దీంతో జీవీఎంసీ సెక్యూరిటీ సిబ్బంది, ప్రజలు కలిసి ఆ సైకోను పట్టుకొని ప్రశ్నించారు. తాను ఎందుకు కారు అద్దాలను పగులగొట్టాడో కారణం చెప్పకుండా మరింతగా అందరిని భయభ్రాంతులకు గురి చేశాడు. దీంతో పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకొన్న త్రీటౌన్ పోలీసులు సైకోను అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు.

## తృటిలో తప్పిన ప్రమాదం .. కుటుంబ సభ్యులు క్షేమం



నక్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారిపై ఒక కుటుంబానికి తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనానికి శ్రీకాకుళం నుంచి మెరుపుల మోహన్కుమార్ కుటుంబసభ్యులతో వెళ్లాడు. తిరిగి శ్రీకాకుళంకు దర్శనం అనంతరం బయలుదేరారు. నక్కపల్లి వీవర్స్ కాలనీ వద్దకు వచ్చే సరికి వారు ప్రయాణిస్తున్న కారు ఒక్కసారిగా బ్రేకు పడటంతో కారు బోల్తా పడింది. ఈ విషయాన్ని గమనించిన కుటుంబసభ్యులు షాక్కు గురయ్యారు. స్థానికులు బోల్తాపడిన కారులో నుంచి వారిని బయటకు తీసి పోలీసులకు సమాచారం అందజేయడంతో ఎస్ఐ శిరీష హైవే పెట్రోలింగ్ సిబ్బంది చేరుకుని గాయపడిన వారిని 50 పడకల ఆసుపత్రికి తరలించారు. ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఎస్ఐ శిరీష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఎన్ఆర్ఇజిఎస్ సూచిక బోర్డుల వ్యవహారంలో పూర్తి ఆధారాలు ఉన్నాయి

### జెడ్పిటిసి పోతురాజు బాలయ్య



చింతపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

చింతపల్లి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సూచిక (నేమ్) బోర్డుల నిధుల విషయంలో అవినీతి జరిగి నట్లు తనవద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని జెడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండలంలో ఎంఆర్ఇజిఎస్ పథకంలో సూచిక బోర్డులకు సంబంధించి గత 2020లో నిధులు మంజూరు కాగా, వాటికి 2020–2021, 2022 ఏడాదిలో ఆ నిధులు బ్యాంకు వద్ద నుంచి విత్ డ్రా చేసినట్టు తన వద్ద సాక్ష్యాధారాలు ఉన్నాయని జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. కాగా 2020 నుండి 2022 వరకు చేపట్టవలసిన ఆ నిర్మాణ పనులు 2023లో ఏ విధంగా ఆ పనులు చేపడతారని ఆయన ప్రశ్నించారు. జిజిఐ బ్యాంకు ఖాతా నుంచి రూ.1,36,16,600 అదేవిధంగా జిపి బ్యాంకు ఖాతా నుంచి రూ.60,88,373 జమ చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. నిజాలను కప్పిపుచ్చుకోవడానికి ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు పత్రిక ప్రకటనలు చేశారని ఆయన అన్నారు. కొన్నిచోట్ల సూచిక నేమ్ బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఆ బోర్డులలో నిధుల వివరాలు ఎందుకు నమోదు చేయలేదని, మరి కొన్ని చోట్ల నిర్మాణం చేపట్టిన నేమ్ బోర్డులు శిథిలావస్థకు చేరాయని, మరికొన్ని చోట్ల పూర్తిగా బోర్డులు ఏర్పాటు చేయలేదని ఆయన మండిపడ్డారు. ఆ నిధులు వర్క్ చేసి విత్ డ్రా ఐడి నెంబర్ నుండి ఎఫ్‌టిఓ నుంచి 2020లో సొమ్ము విడుదల చేసినట్లు సాక్ష్యాధారాలు తన వద్ద ఉన్నాయన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు ఈ నిధులు అవినీతి చేయకపోతే తనతో చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. 1927 సూచిక నేమ్ బోర్డులకు మాత్రమే సుమారు రూ.69,31,675 ఖర్చు చేసినట్లు చూపించారని, రూ.2 కోట్ల కుంభకోణం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. మండలంలోని సుమారు 7000పై చిలుకు సూచిక నేమ్ బోర్డులకు మాత్రమే వర్క్ ఐడీలు చేసి ఎఫ్‌టీఓలు ఇవ్వడం నిజం కాదా...? ఆ నిధులు విత్ డ్రా చేసింది నిజం కాదా...? గత ఏడాది డిసెంబర్ 13న సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి వివరాలు కావాలని దర ఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఆ సమాచారం ఇవ్వలేదని, తన కార్యాలయంలో సమాచారం ఇచ్చి నట్లు ఏపీఓ కొండబాబు చేస్తున్న ప్రకటనలు ఆ వాస్తవమన్నారు. ఇటువంటి అసత్య ప్రకటనలు మాను కొని ప్రజాధనం వృథా కాకుండా పరిపాలించాలని పాలకులకు హితవు పలికారు. ఈ విషయాలపై అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకులను కలిసి లిఖితపూర్వకంగా వివరించి ఫిర్యాదు చేస్తామన్నారు.

## గ్రామ దేవత గర్భగుడి నిర్మాణానికి విరివిగా విరాళాలు

### సహకరిస్తున్న వారికి కృతజ్ఞతలు: ముత్యాలమ్మ ఆలయ పూజారుల వంశస్తుడు వీరేంద్ర కుమార్



చింతపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

చింతపల్లి గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి గర్భగుడి నిర్మాణానికి విరివిగా విరాళాలు ఇచ్చి సహ కరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలు పుకుంటున్నానని గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి పూజారుల వంశస్తుడు సుర్ల వీరేంద్ర కుమార్ అన్నా రు. సోమవారం ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంత ఆరాధ్య దైవం శ్రీ ముత్యాలమ్మ తల్లి అన్నారు. భక్తుల ను కాచి కాపాడే చల్లని ఆ తల్లి గర్భగుడి నిర్మాణానికి విరివిగా విరాళాలు ఇచ్చి సహకరించిన వారందరి కీ ధన్యవాదాలు తెలిపారు. ఇదే క్రమంలో భక్తుల విరాళాలతో 75 శాతం పనులు పూర్తి చేసుకున్న గర్భ గుడి నిర్మాణ పనులు మరో 25 శాతం పనులు మిగిలి ఉన్నాయని, వీటిని కూడా త్వరిత గతిన పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని, మరికొంత మంది భక్తులు విరాళాలు ఇచ్చేందుకు ఆశక్తి కనబరు స్తుండడం వలన పనులు త్వరలోనే పూర్తి చేసే అవకాశలో ఉన్నామని, రాబోవు జాతర నాటికి అమ్మ వారి గర్భగుడి పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు భక్తులందరూ మరింత సహాయాన్ని అం దించి పనుల వేగవంతానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మరి కొంతమంది భక్తు లు విరివిగా విరాళాలు ఇచ్చి సహకరిస్తున్నారని, గ్రామానికి చెందిన నీలిపల్లి చంద్రరావు, రమణమ్మ దంపతులు వారి కుమారుడైన ఈశ్వరరావు, శ్యామల దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి రూ.49 వేల విరాళం అందజేసి తమ ఉదారత చాటుకున్నారని వారితోపాటు పాడి రమేష్ రూ.10,116, ఆటో మొబైల్ నిర్వాహకుడు షేక్ రెహ్మాన్ (శ్రీను), తాతాజీ, కుడకల నాగరాజులు రూ.5,116 చొప్పున విరా ళాలు అందించారని, గర్భగుడి నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ నాగురుబాబు



జి.మాడుగుల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అనుబం ధ విభాగాల జిల్లా అధ్యక్షుల నియామ కంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశా లు మేరకు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షు లుగా షేక్ నాగురుబాబుని నియమిం చిన సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్నాథ్ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.మత్స్య నర్సింగ్ రావుకి ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గౌరవ అల్లూరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకట రావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలువాతో సన్మానించారు. జిల్లా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నాగూర్‌బాబు మాట్లాడారు. జి.మాడుగుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూర్మని మత్స్య కొండం నాయుడు జిమాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు పాల్గొన్నారు.

## వాయిద్య కళాకారులకు ప్రోత్సాహం



చోడవరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

చోడవరం శ్రీ త్యాగరాజ వాయిద్య సంగీత పాఠ శాలకు అఖిల భారత నాయి బ్రాహ్మణ హక్కుల పరి రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులురాలు భవ్య దొండ్ల వాగు పులిదంపు నుండి పేద వాయిద్య కళాకారు లను కలిసి వారిని భవిష్యత్తులో బాగా సంగీత విద్య నేర్చుకోవాలని ప్రోత్సహించారు. భవ్య అమ్మకి సం గీత పాఠశాల చైర్మన్ టీవీ రమణ మాస్టర్, గుడి వాడ సూరిబాబు, గొల్లెంద్ల గోవిందు, ప్రిన్సిపాల్ రాయవరపు నానాజీ, మునగపాక మండలం అధ్య క్షులు కొడమంచిలి జగదీష్, సంఘ సభ్యులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేశారు.

## పోలింగ్ బూత్ భవనం పరిశీలన



గొలుగొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ బూత్ గొలుగొండ యుపి స్కూల్ లో ఏర్పాటు చేసే భవనాన్ని తహశీల్దార్ జి.ఆనందరావు పరిశీలిం చారు. గొలుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసే పోలింగ్ బూత్ నెంబర్ 165ను అన్ని విధాల ఎన్నికలకు సిద్ధం చేసేందుకు పరిశీలించినట్లు తెలి పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండల కేంద్రంలో ఎప్పటిలాగే ప్రభుత్వం గుర్తించిన భవనంలోనే బూత్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఓటర్లకు అనువుగా ఉండే ఈ విధంగా తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం వసతి ఉండేవిధంగా అన్ని సిద్ధం చేస్తున్నామన్నారు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయులతో పోలింగ్ బూత్‌కి ఏర్పాటు చేసే భవనం తమకు స్వాధీనపరచాలని అన్నారు. ఆయన వెంట ఆర్ఐ నాగరాజు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరంపై అవగాహన కార్యక్రమం



పీఎం పాలెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మైనాపిల్ కాలనీలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఆశ కార్యకర్తలకి డా.పి.జగదీశ్వరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశానుసారం లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. జిల్లా విస్తరణ మీడియా అధికారి బి.నాగేశ్వరరావు ఈ చట్టం గురించి తెలియజేస్తూ స్త్రీ, పురుషుల సమానమని కాని ఈ నిష్పత్తి రాష్ట్రంలో 948 ఉండగా విశాఖపట్నం జిల్లాలో 952గా ఉందని, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 972గా ఉందని జనవరి 24న జాతీయ బాలిక దినోత్సవం జరుపుకోవడం జరిగిందని తెలియజేస్తూ బేటీ బచావో బేటీ పఢావో అను నినాదంతో పనిచేయాలని, మార్చి 1నుంచి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ఆశాలు తమ తమ ప్రదేశాల్లో చేపట్టాలని, స్కూల్లో ఉన్న పిల్లలతో లింగ భేదం ఉండకూడదని తెలిపారు. బాలికలు చదువుకోవడం వలన తను ఉన్నత స్థితిలోకి రావడమే కాకుండా కుటుంబాన్ని అంతా అభివృద్ధి పదంలో పయనించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పీసీ, పీఎన్‌డిటి చట్టం యొక్క లక్ష్యం, దాని వలన ఉండే లాభాలు జిల్లాలో జరుగు జిల్లాస్థాయి సమావేశాలు అందరూ తెలుసుకోవాలని తెలిపారు. ప్రైవేటు హాస్పిటల్స్‌లో స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ జరుగకుండా తమవంతు బాధ్యత పాటించాలని కోరారు. ఈ రకమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం వలన కేరళ రాష్ట్రంతో సమానంగా 100 శాతం స్త్రీ పురుష నిష్పత్తి సాధించవచ్చని తెలిపారు. లింగ నిర్ధారణ ఏదైనా ఆసుపత్రి నందైనా అవుతుందని యెడల సంబంధిత అధికారులకు వెంటనే తెలియపరచవలెనని తెలిపారు. ఈ కార్యక్రమం నందు సత్యవతి, కె.ధర్మేంద్ర, వై.సర్వర్తం, లక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్, మణికుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలిపోయిన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని సిపిఐ డిమాండ్



చోడవరం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

చోడవరం నుండి వెంకన్నపాలెం వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్లో రెండు కల్వర్టులు కూలిపోయే సంవత్సరాలు గడుస్తున్నా ఆర్ అండ్ బి అధికారు లు కానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకునే పరిస్థితి లేక రోజు ప్రమాదాలకు గురవుతున్నారనీ సిపిఐ మండి పడింది. కనీసం కల్వర్టులకు ఇరువైపులా ఉన్న రక్షణ గోడలు కూడా పూర్తిగా శిథిలమైపోయి ప్రతినిత్యం వాహన సాధకులు ప్రమా దాలు గురవుతూ కలవర్టులో పడుతున్నా అధికారులకు స్పందన లేకపోవడం దుర్మార్గమైన చర్యనీ వ్యాఖ్యానించారు. సోమవారం కూలిపోయిన కల్వర్టు వద్ద వారు ఆందోళన చేపట్టారు. ప్రమాదానికి గురవుతున్న వారికి అధికారులే బాధ్యత వహించాలని కమ్యూనిస్టు పార్టీ హెచ్చరించించారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి కలవర్ట్ నిర్మించాలని లేనిపక్షంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బికార్యాలయం ముట్టడి చేయవల సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ చోడవరం నియోజవర్గ కేంద్రం అయినప్పటికీ ఆర్ అండ్ బి కార్యాలయం ఎప్పుడు తాళం వేసి ఉండడం చాలా బాధాకరమైన విషయం అని స్థానిక శాసనసభ్యులు చర్యలు చేపట్టి అధికారులను కార్యాలయంలో ఉండేటట్లు చర్యలు చేపట్టాల ని కోరారు. ఈ కార్యక్రమంలో చోడవరం సిపిఐ మండల కార్యదర్శి నేమలహరి బొబ్బిలి శంకర్రావు, దొడ్డి జగదీష్, ఉగ్గి శివ, హనుమంతు సబ్బవరపు గణేశు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



మాడుగుల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో విశాఖపట్నం జిల్లా సుజాత నగర్ వాస్తవ్యులు చర్ల సత్యనారాయణ శర్మ, సత్య కాశీ అన్నపూర్ణ దంపతులచే కోడూరు శివాలయంలో నూతనం గా నిర్మించిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మ ణ్య స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు సోమ వారం నుంచి ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ ప్రతిష్ట కార్యక్ర మంలో భాగంగా సోమవారం దాతలుచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా నూత న విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆ విగ్రహాలకు వీధి వీధిన జలాభి షేకం నిర్వహించారు. అనంతరం 10గం.కు ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అంకురారోహణం, జలా ధివాసం, రక్షా సూత్ర బంధనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం పుష్పాది వాసం, అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర హోమాలు, ఆదివాస హోమాలు, మండప హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పుష్పాలతో స్వయంగా విగ్రహాలకు పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



మాడుగుల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

చోడవరం మండలం అడ్డూరు గ్రామంలో వైసీపీ నాయకుడు వెల్ఫేర్ అసిస్టెంట్‌పై దాడి చేసి కొట్ట డాన్ని చాలా దుశ్చర్యమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని చీడికాడ మండల సచివాలయ ఉద్యోగ స్తులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామాల్లో సచివాల య ఉద్యోగస్తులకు రక్షణగా ఉండవలసిన నాయ కులే ఉద్యోగస్తులపై తిరగబడి దాడి చేస్తే ఎంత వరకు సమంజసమని ఇటువంటివి పునావృతం కాకుండా ఉండాలని దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చీడికాడ మండల సచివాలయ ఉద్యోగస్తులు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వారంతా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో శరగడం శేషు (పశుసంవర్ధక సహాయకుల జిల్లా కార్యవర్గ సభ్యులు) చీడికాడ మండల సచివాలయ ఉద్యోగస్తులు నాయకులు, అప్పన రమణబాబు, సిహెచ్, చిన్నమ్మలు, డి.దేవి, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో పైలా దంపతులు



మాడుగుల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వ హిస్తున్న యువగళం పాదయాత్ర ప్రభంజనం లా దిగ్విజయంగా సాగుతోందని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. సోమవారం పాద యాత్ర 29వ రోజు చంద్రగిరిలో సాగుతున్న పాదయాత్రలో పైలా ప్రసాదరావు, తన సతీ మణి శ్రీదేవితో కలిసి నారా లోకేష్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మె ల్సీ ఎన్నికలుతో పాటు వివిధ అంశాలను చర్చించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షణ కమిటీలో ప్రాధాన్య త కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తనవంతు బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నట్టు చెప్పా రు. ఈ సందర్భంగా నారా లోకేష్‌తో కలిసి టీడీపీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అనిత, పైలా ప్రసాద రావు, శ్రీదేవి పాదయాత్రలో నడిచారు.

## స్థానిక సంస్థలలో ఆకస్మిక ఖాళీలకు త్వరలో ఎన్నికలు

### 4 సర్పంచ్ పదవులకు 66 వార్డు మెంబర్ల ఖాళీలకు ఎన్నికలు డి.ఎల్.పి.ఓ పి.ఎస్.కుమార్ వెల్లడి



పాడేరు, ఫిబ్రవరి27,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం వారి ఆదే శాలు మేరకు అల్లూరి సీతారామ రాజు జిల్లాలో ఖాళీగా ఉన్న నాలుగు సర్పంచ్ పదవుల కు, 66 పంచాయితీ వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వ హించనున్నామని డిఎల్పీఓ పీఎస్ కుమార్ వెల్ల డించారు. ఇందులో గూడెం కొత్తవీధి మండలం సీలేరు పంచాయితీ, హుకుంపేట మండలం శోభ కోట పంచాయితీ, పెదబయలు మండలం కోడా పల్లి పంచాయితీ, రంపచోడవరం మండలం–ఆకూరు పంచాయితీ సర్పంచ్ పదవులకు 66 వార్డు సభ్యుల పదవులకు ఏర్పడిన ఆకస్మిక ఖాళీలకు ఎన్నికల నిర్వహణకు వీలుగా, ఆయా గ్రామ పంచాయితీలలో సోమవారం ఓటర్ల జాబితాలు ప్రచురణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఏడాది జనవరి 5న ప్రచురించిన అసెంబ్లీ ఓటర్ల జాబి తాలు ఆధారంగా, ఆయా గ్రామ పంచాయితీల ఫోటో ఓటర్ల జాబితాలు రూపొందించి ప్రచురించినట్లు పాడేరు డివిజినల్ పంచాయితీ అధికారి పి.ఎస్.కుమార్ తెలిపారు.

## వలలో చిక్కిన భారీ చేప



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని మత్స్యకార గ్రామమైన బంగారమ్మ పాలెం సముద్రతీరంలో వేటకు వెళ్లిన మత్స్యకారు లకు సోమవారం తెల్లవారుఝామున సుమారు 1500 కేజీల బరువైన ముక్కుడు టేకు చేప వలకు చిక్కింది. ఇటువంటి భారీ చేపలు అరుదుగా వలకు చిక్కుతాయని ఈ చేప రెక్కలతో కొడితే మనిషికి తీవ్రగాయాలు అవుతాయని స్థానిక మత్స్యకారులు తెలిపారు. ఈ భారీ టేకు చేపను చూసేందుకు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చారు.

## విద్యా సాంకేతికతను వినియోగించుకోవాలి : జిల్లా విద్యాశాఖ అధికారిణి

భీమునిపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



విద్యా సాంకేతికతను సంపూర్తిగా వినియోగించుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారిణి ఎల్.చంద్రకళ అన్నారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నంలో భీమిలి, పద్మ నాభం, ఆనందపురం మండలాల ఉపాధ్యాయులకు ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌పై జరిగిన శిక్షణలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలలకు ఇంటరాక్టు ఫ్లాట్ ప్యానెల్స్ సరఫరా చేస్తారని ఇంటర్నెట్ కనెక్షన్ కూడా అందించబడుతుందని ఆమె అన్నారు. డైట్ అధ్యాపకులు గొట్టేటి రవి, షేక్ అల్లావుద్దీన్ ఫ్లాట్ ప్యానెల్స్‌పై శిక్షణ ఇస్తూ పాఠశాలల్లో శక్తివంతమైన బోధన అభ్యసన వనరుగా ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్ ఉపయోగపడతాయని వీటిని బ్లాక్ బోర్డ్‌గా వైట్ బోర్డుగా వినియో గించడంతోపాటు పాఠ్యాంశానికి అవసరమైన వీడియోలు దానికి సంబంధించిన సమాచారం అదే బోర్డుపై వెనువెంటనే పొందవచ్చని వీటిని తగువిధంగా పాఠ్య బోధనలో వాడుకోవచ్చని అన్నారు. ఉపాధ్యాయులు వాడుతున్న స్మార్ట్ ఫోన్ను కూడా ఈ ప్యానల్ బోర్డుతో స్క్రీన్ కాస్ట్ చేస్తూ కంటెంట్ లేక పాఠ్యాంశాలు చూపించవచ్చని అన్నారు. రెండు సెషన్‌లలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో 60 మంది ఉపాధ్యాయులతో పాటు సమగ్రశిక్ష ఏసిపి బి.శ్రీనివాసరావు, డైట్ ప్రిన్సిపాల్ యు.మాణిక్యం నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్, ఎంఈఓ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ విజయమే లక్ష్యం

### మండలానికో పరిశీలకులు బాధ్యతలు అప్పగింత -విజయం తథ్యం -మెజారిటీ కోసమే శ్రమిస్తున్నాం : పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి -మండల బాధ్యులు వీరే : పాడేరు సతక బుల్లిబాబు, జి.మాడుగుల సొనారి రత్నకుమారి, చింతపల్లి పోతురాజు బాలయ్య పడాల్, కొయ్యూరు కిముడు శివరత్నం, జీకే వీధి డా.మత్స్యరాస వెంకటలక్ష్మి

పాడేరు, ఫిబ్రవరి27,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పాడేరు శాసనస భ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షు లు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు మండలానికి ఒక పరిశీలకులు చొప్పున బాధ్య తలు అప్పగిస్తూ నిర్ణయం తీసు కున్నారు. అంతేకాకుండా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్ గెలుపుకు నియోజకవర్గంలో ఉన్న పట్టభద్రులంతా ఓట్లు వేసి అత్యధి క మెజార్టీతో గెలుపుకు అందరూ బాధ్యత తీసుకొని గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. సోమవారం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి క్యాంప్ కార్యాల యంలో వైసిపి నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.



ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సుధాకర్ గెలుపుకు నియోజక వర్గంలో పాడేరు జి.మాడుగుల, చింతపల్లి, జి.కె.వీధి.కొయ్యూరు మండలాలకు ఒక్కొక్కరి చొప్పున పరిశీల కులుగా నియమిస్తూ బాధ్యతలను అప్పగించారు. ఇందులో పాడేరు మండలానికి ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, జి.మాడుగుల మండలానికి పాడేరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎం పిపి) సొనారి రత్నకుమారి, మాజీ సోనారి రమణమూర్తి, చింతపల్లి మండలానికి స్థానిక జెడ్పిటిసి పోతు రాజు బాలయ్య పడాల్, జీకే వీధి మండలానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి. మాడుగుల జెడ్పీటీసీ మత్స్యరాస వెంకటలక్ష్మి, కొయ్యూరు మండలానికి స్థానిక జెడ్పిటిసి కిముడు శివ రత్నం, ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజులను నియమిస్తూ ఆ వివరాలను మీడియాకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు విడుదల చేశారు. అనంతరం వైఎస్సార్సీపీ పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపును కోరుతూ రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడు తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు ఆయనను క్యాండిడేట్‌గా ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన రోజే ఖరారు అయిందని ఎమ్మెల్యే అన్నారు. నేడు పార్టీ శ్రేణు లంతా అత్యధిక మెజార్టీ కోసమే శ్రమిస్తున్నారని ఇంకా ప్రతి పట్టభద్రుల వద్దకు వెళ్లి సుధాకర్‌కు ఓటు వేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర ప్రజలకు చేసిన మేలును ప్రజలకు వివరిస్తే చాలని మెజార్టీ అత్యధికంగా వచ్చే అవ కాశాలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన మేలును వివరించి వాటిని ఓట్ల రూపం లో మలుచుకునే ప్రయత్నం చేయాలని వివరించారు. వైసిపి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో ఎన్నడూ ఎవ్వరూ ఊహించని మెడికల్ కళాశాల ఏర్పాటు, అది నిర్మాణం పూర్తయితే ఇక్కడున్నటువంటి గిరిజన బిడ్డలంతా వైద్య విద్యను అభ్యసించి గిరిజనులందరికీ మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉంటుం దని చెప్పారు. ఎవరు అడిగిన అడగకపోయినా రైతుల బాగుండాలని కడు పేదరికంలో ఉన్న గిరిజన రైతులకు ఏదైనా మేలు చేయాలని ఉద్దేశంతో వారు ఎప్పటినుంచో సాగు చేసుకుంటున్న పోడు భూము లకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలను అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ఆ పట్టాలకి ఈరోజు రుణాలు అందించడం గాని, వైఎస్సార్ రైతు భరోసాను ఇవ్వడం గానీ చేసినటువంటి ఘనత జగనన్నదని చెప్పారు. ప్రతి గిరిజనుడి ఇంట సంక్షేమం రూపంలో లబ్ధి చేకూరుస్తున్నటువంటి వ్యక్తి జగనేనని భాగ్యలక్ష్మి అన్నారు. ఇంతకుముందు ఎన్నడూ చేకూరని లబ్ది నేడు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభు త్వంలో గిరిజనులకు చేకూరిందన్నారు. అందుకే ప్రతి గిరిజనులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తారనడంలో సందేహం లేదని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులు చొక్కాకుల వెంకట రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, ఆంధ్రప్రదేశ్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జెడ్పిటిసి డా.మత్స్యరాస వెంకటేష్, జి.కేవీధి జెడ్పిటిసి కిముడి శివరత్నం, పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సూరిబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంబాబు, వైఎస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు గొడ్డేటి మహేష్, ఎంపీపీ సోనారి రత్నకుమారి, కొట్టగుల్లి కొండాజి, నాగేంద్ర, అల్లాడ నాగేష్, బోనంగి రమణ, మండల సర్పంచ్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నదిలో కొట్టుకువచ్చిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని వమ్మవరం గ్రామ వద్ద వరహ నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతిదేహం కొట్టుకు వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం సోమవారం మధ్యాహ్నం వరహానదిలో మృతదేహం కొట్టుకు వస్తుండగా చూసి న కొంతమంది స్థానికులు పోలీ సులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని వివరాలు సేకరించ టానికి ప్రయత్నిస్తున్నామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు.

## విద్యార్థినుల సమస్యలపై ధర్నా





ఎస్.రాయవరం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలోని లింగరాజుపాలెం గ్రామంలోగల జ్యోతిరావు పూలే బాలి కల గురుకుల పాఠశాలలో గల విద్యా ర్థినుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సత్యన్నారాయణ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా చేపట్టారు. సరైన వసతులు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారని, సదుపాయాలు కల్పించకపో వడంతో తమ ఆవేదన తెలియజేసినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి తక్షణమే దార్లపూడి గ్రామంలో గల భవనంలో అన్ని సదుపాయాలు ఉన్నాయి కాబట్టి అక్కడ పాఠశాలను బదిలీ చేసి విద్యార్థినులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ఫెడరేషన్ సభ్యులు విద్యార్థినుల తల్లిదండ్రులు పలువురు పాల్గొన్నారు.

## మండలంలో పూర్తయిన పివిటిజి సర్వే

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వివరాలు అందించనున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో పివిటిజీల సర్వే పూర్తయిందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమవారం పంచాయితీ కార్యదర్శు లతో సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు సేకరించారు. మండలంలో మొత్తం పివిటిజీలు 35శాతంతో 21,847 మంది ఉండగా అం దులో పురుషులు 10709, స్త్రీలు 11138, ఉన్నారని పూర్తి వివరాలు పంచాయితీ కార్య దర్శుల ద్వారా సేకరించి పరిశీలన అనంతరం పాడేరు ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణకు పూర్తి వివరాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలి

భీమునిపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు భీమిలీ జోన్ జీవి ఎంసి 1వ వార్డ్ స్థానిక శ్రీనగర్ కాలనీ 1వ వార్డ్ సీనియర్ నాయకులు అక్క రమాని రామునాయుడు, 1వ వార్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పందిరిటి విజయకుమారు ఆధ్వర్యంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్ని కల్లో భాగంగా విద్యావంతులకు, టీచర్స్‌కు జననేత జగనన్న, అవంతి శ్రీనివాసరావు ఈ మూడున్నర సంవత్సర కాలంగా చేసిన సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం వివరిం చారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సౌమ్యులు, విద్యావంతులైన సీతంరాజు సుధాకర్‌ని మొదటి ప్రాధాన్యత ఓటి వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు జగ్గుపిల్ల ప్రసాద్, సీనియర్ నాయకులు కొప్పుల రమేష్, రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ తమ్మిన రాము, ప్రధాన కార్యదర్శి వెంపాడ వెంకటరమణ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు జీరు సుజాత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిమిలి ప్రసన్న, సీనియర్ నాయకులు కుంచపు శివరామకృష్ణ, కొప్పుల కృష్ణ, దుంప సాయిరెడ్డి, తమ్మిన కూర్మారావు, సచివాలయం కన్వీనర్ లు తమ్మిన నర్సింగ్, సత్య కళ్యాణి, గిడుతూరి పూర్ణ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 28 ఫిబ్రవరి 2023

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్‌లే ప్రధానం




**పార్వతీపురం,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
శాసనమండలి ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ నిబంధనలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మైక్రో అబ్జర్వర్ శిక్షణా తరగతులకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్ ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరిగేలా పరిశీలించాలని తెలిపారు. గంట ముందుగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. మహిళలు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటును పరిశీలించాలన్నారు.రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు, ఇతర సిబ్బంది హాజరు పరిశీలించాలన్నారు. ఏ అబ్జర్వర్ డైరీ లోని నిబంధనలు పాటించాలని, చెక్‌లిస్ట్ ప్రకారం సరిచూసుకోవాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరావు మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు మైక్రో అబ్జర్వర్‌లు కీలకంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ప్రిసైడింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. మార్చి 12 తేదీన ఎన్నికలకు సంబంధించి సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎన్నికలకు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మార్చి 13 తేదీ పోలింగ్‌కు ముందు పారదర్శకతకు ఖాళీ బ్యాలెట్ బాక్స్‌ను ఏజెంట్ సమక్షంలో చూపించి పోలింగ్ ప్రారంభించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే పట్టభద్రులకు 12 రకాల గుర్తింపు కార్డులను ఎన్నికల కమిషన్ అనుమతించిందని, గుర్తింపు కార్డు తప్పనిసరి అని స్పష్టం చేశారు.

# త్రాగునీరు సరఫరాలో సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
త్రాగునీరు సరఫరాలో దుర్వాసనతో కూడిన బురదనీరు సమస్య పరిష్కరించాలని కోరుతూ ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె పట్టణ మహిళలతో కలిసి మున్సిపల్ త్రాగునీరు సరఫరాలో వస్తున్న బురద నీరు దుర్వాసనతో కూడుకున్న నీటివలన ప్రజలకు రోగాలు వస్తాయని భయాందోనలు చెందుతున్నారన్నారు. ఈ సమస్య పరిష్కరించాలని నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్ ఓ రూబెన్ కు వినతిపత్రం ఇచ్చారు. సమస్య పరిష్కారం కాకపోతే పట్టణ మహిళలతో పెద్దఎత్తున నిరశన ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ నాయకులు గెద్ద తులసి,మాన్యం గౌరమ్మ,బంకురు జయలక్ష్మి, సిఐటియు జిల్లా నాయకులు వి.ఇందిరా,గొర్లి వెంకటరమణ,పట్టణ సిఐటియు నాయకులు బంకురు సూరిబాబు,పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు, మహిళలు పాల్గొన్నారు.

# క్వారీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సిఐటియు నాయకులు తమ్మినేని**




**శృంగవరపుకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
మండలంలోని వెంకటరమణపేట పరిధిలో ఉన్న నాలుగు క్వారీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మినేని సూర్యనారాయణ తెలిపారు. సోమవారం ఎస్.కోటలో సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మినేని సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ గత జనవరి నెలతో క్వారీలో పనిచేస్తున్న కార్మికుల పాత వేతనం ఒప్పందం ముగిసిందని నూతన వేతన ఒప్పందం వెంటనే అమలు చేయాలని తెలిపారు. అయితే గతనెలతో పాత వేతన ఒప్పందం ముగిసినప్పటికీ క్వారీ యాజమాన్యం ఇప్పటివరకు నూతన వేతన ఒప్పందం అమలు చేయక పోవడం కార్మిక చట్టాన్ని ఉల్లంఘించడమేనని తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని యాజమాన్యం దృష్టికి తీసుకువెళితే ఏడాది సమయం కావాలని అనడం సరికాదన్నారు. నూతన వేతన సవరణలో ప్రస్తుతం జీతంపై నాలుగు వేలరూపాయలు పెంచాలని వంద రూపాయలు అదనంగా బేటా ఇవ్వాలని తెలిపారు.అలాగే క్వారీలు వద్ద కార్మికులకు మౌళిక సదు పాయాలు కల్పించాలని,విశ్రాంతి గృహలు నిర్మించాలని,ప్రమాదాలు జరిగేటప్పుడు క్వారీలు వద్ద అత్యవసర వాహనాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఉధ్యమాలు మరింత ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం తహాశీల్దార్ శ్రీనువాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్వారీ యూనియన్ నాయకులు భాస్కరరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు క్వారీ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో జొన్నవలస విద్యార్థుల ప్రతిభ

**– క్రీడాకారులను అభినందించిన జెడ్పీటీసీ**



**విజయనగరం రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**
రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో జొన్నవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు ప్రతిభ చాటారు. వీరిని విజయనగరం జెడ్పీటీసీ కెల్ల శ్రీనువాసరావు అభినందించారు. ఈ నెల 17 నుంచి 19 వరకూ విశాఖ జిల్లా భీమిలిలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖోఖో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో విజయనగరం జిల్లా బాలికల ప్రథమ, బాలురు ద్వితీయ స్థానంలో నిలిచారు.వీరిలో జొన్నవలస పాఠశాలకు చెందిన కె.అంజలి, డి.ఉమా, కె.యశ్వంత్, డి.యుగంధర్ ఉన్నారు. వీరిని జెడ్పీటీసీ కెల్ల శ్రీనువాసరావు సోమవారం అభినందించి, క్రీడా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. జెడ్పీటీసీతో పాటు ప్రధానోపాధ్యాయులు ఇటు విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామకృష్ణ, ఉపాధ్యాయులు ప్రతిభ క్రీడాకారులను అభినందించారు.

**నేటి నుండి సామాజిక తనిఖీ**

# పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలి



**వేపాడ,పిబ్రవరి 27 ప్రభాతవార్త :**
వేపాడ మండల పరిధిలో నేటి నుండి చేపట్టనున్న సామాజిక తనిఖీ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు అన్ని రికార్డులతో సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో బి ఎస్ కే పట్నాయక్ కోరారు . సోమవారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఉపాధి, పంచాయతీరాజ్,ఆర్డబ్ల్యూఎస్, విద్యాశాఖ,పంచాయతీ కార్యదర్శులతో మండల స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-2022 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులు, నిధుల వ్యయము తదితర అంశాలపై ఈనెల 28 నుండి మార్చి 10వ తేదీ వరకు సామాజిక తనిఖీ జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి సిబ్బంది మండలానికి చేరుకున్నందున అధికారులంతా వారికి అవసరమైన రికార్డులను సమకూర్చడంతో పాటు అన్ని విధాల సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ ఎస్ఆర్పి చిరంజీవి, ఉపాధి పథకం ఏపీఓ సన్యాసినాయుడు,ఈవోపీఆర్డి సూర్యనారాయణ, పంచాయతీరాజ్,ఆర్డబ్ల్యూఎస్ జేఈలు ఆలీ,దేవి, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు,క్షేత్ర సహాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ అభ్యర్థి గెలుపే లక్ష్యం : సంధ్యారాణి



**సాలూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ టీడీపీ బలపరి చిన అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావుని పట్టభద్రులు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. సోమవారం సంధ్యారాణి నివాసం వద్ద పార్టీ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మి మరోసారి మోసపోవద్దని రానున్నది టిడిపి ప్రభుత్వమేనని విద్యావంతులు విద్యార్థులు, ఉద్యోగస్తులు గుర్తించి ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అంతే కాకుండా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు, ఉద్యోగస్తులకు ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులను గురి చేస్తున్నందున టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీ గెలిపించి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, ఆముదాల పరమేష్ గుల్ల వేణుగోపాలనాయుడు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గెద్ద అన్నవరం, నాలుగు మండలాల నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందనపై సత్వరం స్పందించాలి : ఎస్పీ



**విజయనగరం క్రైం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**
జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వాటిని పరిష్కరించేందుకు చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా ఎస్పీ 24 ఫిర్యాదులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఫిర్యాదుల్లో చాలా వరకు భూమి, కుటుంబ కలహాలకు సంబంధించినవి ఉన్నాయన్నారు. స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, ఏడు రోజుల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను, వెంటనే తనకు నివేదించాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డిసిఆర్బి సిఐ జె.మురళి, ఎస్బి సిఐలు సి.హెచ్.రుద్రశేఖర్, జి.రాంబాబు, ఎస్ఐలు వాసుదేవ్, ప్రభావతి మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లారమ్మ జాతర



**బొండపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన బొండపల్లిలో మంగళవారం రాత్రి ఎల్లారమ్మ జాతర ఘనంగా జరిగింది. జాతరకు సంబంధించి ప్రదాన పూజారి నమ్మి సత్యం సిరిమానును అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు భక్తులు వనంగుడి దగ్గర, అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు చేసి మొక్కలను చెల్లించుకున్నారు. ఈ జాతరను తిలకించేందుకు పలు గ్రామాల భక్తులు తరలి వచ్చారు.

# నేడు కురుపాంలో సిర్లి ఎల్లమ్మ తల్లి జాతర



**కురుపాం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
కురుపాంలో ప్రతిఏటా నిర్వహించే సిర్లి ఎల్లమ్మ తల్లి జాతర మంగళవారం జరుగు తుంది. మత్స్యకారులు కులదేవతగా కొలుస్తూ ఈ జాతరను జరుపుతారు. ఈ జాతరకు సంబంధించి ముందు రోజు పాలజంగిడి గ్రామంలో సోమవారం ప్రతి ఇంటి ఇంటికి తిప్పుతారు. ప్రతి వారు పాలజంగిడికి కొలిచి బియ్యం వేసి మొక్కుకుంటారు. జాతర రోజున గుడిలో ఉన్న సిర్లి ఎల్లమ్మతల్లికి పూజలు నిర్వహిస్తారు. కురుపాం మండల పరిషత్ కార్యాలయం వెనుకు ఉన్న గుడి వద్ద ఒక్క రోజు జాతర నిర్వహిస్తున్నట్లు కురుపాం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తెలిపారు.

# సైన్స్ విజ్ఞాన ప్రదర్శనతో విద్యార్థుల్లో నైపుణ్యం అభివృద్ధి



**బొబ్బిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
విజ్ఞాన ప్రదర్శనతో విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయ వచ్చునని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్.వి.ఎస్.కె.రంగరావు (బేబినాయన) అన్నారు. సోమవారం సైన్స్‌డే సందర్భంగా శ్వేతచలపతి సంస్థాన ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. విద్యార్థులు చేసిన వివిధ ప్రాజెక్టులను చూసి మన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంత ప్రతిభ దాగి ఉందా అన్నరీతిలో ఆయనను ఆలోచనలో పడేశాయి. ఇంగ్లాండుకు చెందిన పాఠశాల న్యూ డైరెక్టర్ ఫ్రీస్కూల్ నిక్కీశామ్యూల్ ఇంగ్లాడులో జరిగిన ప్రదర్శనలకు ఈ ప్రదర్శన ఏ మాత్రం తీసిపోదని అభివర్ణించారు. ఈ ప్రదర్శన ఐదు వేల మంది సందర్శకులు విచ్చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జి, విజ్ఞాన ప్రదర్శనతో మా పాఠశాల విద్యార్థులు సృజనాత్మక బయటకు తీయగలిగామన్నారు.

**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతరకు**

# రెండో రోజు కిక్కిరిసిన భక్తులు




**చీపురుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం రెండవ రోజు సోమవారం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ, అధికారులు, అర్చక బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయనతో పాటు విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైసీపీ నాయకులు వున్నారు.

**ఒక్కరోజు ఆదాయం రూ.3.37 లక్షలు :**
అమ్మవారి జాతర మహోత్సవం లో ఆదివారం ఒక్కరోజు టిక్కెట్లు ద్వారా రూ.3.37 లక్షలు వచ్చింది. ఇందులో వి ఐ పి, విశిష్ట, శీఘ్ర దర్శనం తో పాటు మొక్కుబడి, కేశఖండన ద్వారా వచ్చినదని అధికారులు తెలిపారు. గత ఏడాది వచ్చిన ఆదాయం కంటే రూ.27 వేలు అదనంగా వచ్చినట్టు తెలిపారు. ఇంకా చీరలు, ఆభరణాలు, హుండీ ఆదాయం లెక్కించాల్సి ఉంది.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :**
జాతర మహోత్సవానికి వచ్చే భక్తులను, యాత్రికులను అలరించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా రెండవరోజు సాయంత్రం ఆరు గంటలకు డాన్స్ కార్యక్రమాలు, రోషన్ లాల్ వారిచే ఆర్కెస్ట్రా తో ప్రేక్షకులను అలరించారు.

# వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగులకు అన్యాయం

**– చిరంజీవిరావు లాంటి వ్యక్తులు పెద్దల సభకు వెళ్లాలి**

**– టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు**



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టభద్రులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయితీ స్థాయి టిడిపి కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి నియోజక వర్గ ఇన్‌చార్జ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలోనికి వస్తే ఏటా మెగా డిఎస్‌సిలు నిర్వహిస్తామని, క్యాలెండర్ ఇయర్ ప్రకటిస్తామని వైసిపి నాయకులు ఎన్నికలకు ముందు ప్రగల్బాలు పలికారని బంగార్రాజు ఎద్దేవా చేశారు. ఆ మాటలు పాలకులకు గుర్తు లేదా అని ఆయన ప్రశ్నించారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలుచేశామని, ఈ ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని ఎత్తివేసి నిరుద్యోగుల నెత్తిన టోపీ వేసిందని ఆయన విమర్శించారు. వచ్చే నెలలో జరుగుతున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి, విద్యాధికుడు అయిన వేపాడ చిరంజీవి రావుకు ఒకటో ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.అన్ని గ్రామాలు, మండలాల్లో పట్టభద్రులకు చిరంజీవిరావు వ్యక్తిత్వంపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. చిరంజీవి రావు లాంటి వ్యక్తులు పెద్దల సభకు వెళ్తే నిరుద్యోగులకు, పట్టభద్రులకు మంచి జరుగుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.సభానంతరం నెల్లిమర్ల, 8,9 వార్డుల్లో పర్యటించి పట్టభద్రులను కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి లెంక హైమావతి,రెడ్డి వేణు, పోతల రాజప్పన్న, అధికార ప్రతినిధి కింతాడ కళావతి, కౌన్సిలర్లు రామలక్ష్మి, సత్యనారాయణ, లక్ష్మి, పార్టీ నాయకులు కాళ్ల సత్యవతి, పొడుగు కృష్ణవేణి,రాజశేఖర్, వానపల్లి వీరభద్రరావు పాల్గొన్నారు.

# నిన్న భార్య.. నేడు భర్త చికిత్స పొందుతూ మృతి



**గంట్యాడ, ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త) :**
మండలంలోని కొర్లాం చెరుకు కాటా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన రేగేటి రాము విశాఖ కేజిహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు గంట్యాడ ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఎదురుగా వెళుతున్న లారీని తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తు వెనుక చక్రాల కింద పడి మృతిడి భార్య అక్కడికక్కడే చనిపోగా, రాము రెండు కాళ్లు నుజ్జు గుజ్జు కావడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్ తరలించగా పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం మృతి చెందాడు. కాగా బొండపల్లి మండలం వెదురువాడ పంచాయతీ కొండపేట గ్రామానికి మృతదేహాన్ని పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతుడికి కుమార్తె కుమారుడు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉండే తల్లిదండ్రులు ఒక్కసారిగా చనిపోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది.

**హమాలీ, ఉపాధి హామీ కార్మికులకు**

# ప్రభుత్వం భద్రత కల్పించాలి : సిఐటియు



**పాచిపెంట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
బస్తాల మోసే హమాలీలు, చుట్టా కార్మికులు, తోపుడు బండ్లు కార్మికులకు, హమాలీ కార్మికులకు, ప్రభుత్వం భద్రత కల్పించాలని, జీవిత బీమా ఇన్సూరెన్స్ సౌకర్యంతో గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. మండల కేంద్రమైన పాచిపెంటలో సోమవారము సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వర రావు విలేకరులతో మాట్లాడుతూ శక్తి మేరకు పనిచేస్తూ వృద్ధాప్యంలో బతకలేక వీధిలో పడుతున్నారని అనేకమంది చేనేత కార్మికులు వృత్తులు కోల్పోయే చుట్ట కార్మికులుగా మారిన వారి బ్రతుకుల్లో జీవనస్థితులు మారలేదని ఆయన వాపోయారు. వారి యొక్క ఆదాయం పెరగక పస్తులతో ఇబ్బందులు పడుతున్నారని వీరిని గుర్తించి ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీరందరికీ గుర్తింపు కార్డులు అందించి ఇల్లు లేని పేదలకు ఇల్లు స్థలాలు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. చేతినిండా పని లేక ఇబ్బందులు పడుతున్న ఇటువంటి కార్మికులు పట్ల ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. లేబర్ ఆఫీసర్ అధికారులు వీరు పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి కుటుంబాలకి ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని సర్వేలు చేసి కార్మికులను మెరుగుపరిచేందుకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుట్టల కార్మిక సంఘం నాయకులు పి రామారావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుర్రు రామారావు సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.



# అధ్వాన్నంగా పట్టణ పారిశుద్ధ్యం

**కౌన్సిల్ సమావేశంలో ధ్వజమెత్తిన అధికార పార్టీ కౌన్సిలర్లు**

**సాలూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వైస్ చైర్మన్ జరజాపు దీప్తి అధ్యక్షతన సోమవారం ఉదయం నిర్వహించారు. ముందుగా సమావేశంలో 16వ వార్డు కౌన్సిలర్ రాపాక మాధవరావు మాట్లాడుతూ మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆనారోగ్యంతో ఉన్నప్పుడు వేరొకరికి బాధ్యతలు అప్పజెప్పాలని, పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వాన్న స్థితిలో ఉందని దీనికి కమిషనర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కమీషనర్ శంకర్రావు మాట్లాడుతు శానిటరీ ఇన్‌స్పెక్టర్ వ్యక్తిగత సమస్యలు వల్ల సెలవులో ఉన్నారని చెప్పగా అలా అయితే ఒక్కరి వల్ల పట్టణ ప్రజలు పారిశుద్ధ్య శుభ్రత లేక కంపులో కొట్టుమిట్టాడుతున్నారని కౌన్సిలర్లు మండిపడ్డారు. వెంటనే వైస్ చైర్మన్ దీప్తి మాట్లాడుతూ పట్టణ శానిటేషన్ బాగోలేదని మా దృష్టికి వచ్చిందని అందువల్లపట్టణంలో ఉన్న అన్ని వార్డుల సచివాలయాల శానిటేషన్ విభాగం సిబ్బంది దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
అనంతరం వైస్ చైర్మన్ వంగపాడు.అప్పలనాయుడు స్థానిక పెద్ద మార్కెట్లో షాపులో లీజు 50 ఏళ్ల పూర్తయిందని, దుకాణాలన్ని శిథిలావస్థకు చేరుకున్నాయని అవి వెంటనే తొలగించాలని నోటీసులు ఇచ్చిన ఇంత వరకు అధికారులు పట్టించుకోలేదని ఏదైనా పెద్ద ప్రమాదం జరిగితే బాద్యులు ఎవరిని ప్రశ్నించారు. ఈ విషయమై కోర్టులో పెండింగ్ ఉందని అందుకే చర్యలు తీసుకోవడానికి జాప్యం అవుతుందని కమిషనర్ తెలిపారు. ఇదేవిధంగా కొందరు కౌన్సిలర్లు వారి వార్డుల్లో ఉన్న సమస్యలను సమావేశంలో చర్చించారు.
మున్సిపల్ కౌన్సిలర్లు గొర్లె. వెంకటరమణ ,పప్పల.లక్ష్మణ, మధు, క్రి. సన్యా సమ్మ, హైమావతి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కొసమెరుపు :**
ప్రతిపక్ష టీడీపీ కౌన్సిలర్లు వారి వార్డుల్లో సమస్యలు ఏవి లేనట్టుగా వ్యవహరించిన తీరుపై పలువిమర్శలకు దారితీసింది. సమావేశానికి వచ్చామా చాయ్, బిస్కెట్ తిన్నామా అన్నట్టుగా వారు ఉండడంతో అధికారపక్ష పార్టీ నేతలు పట్టణ సమస్యలపై మాట్లాడడం విడ్డూరం. ఎందుకంటే పట్టణంలో పలు వార్డుల్లో రహదారి డ్రైనేజ్ వాటర్ పైలెట్ వాటర్ స్కీమ్ అభివృద్ధి పనులు బిల్లులు లేక సగంలో ఆగిపోవడంతో ప్రతిపక్ష టీడీపీ కౌన్సిలర్లు అడగాల్సిన ప్రశ్నలు అధికార పార్టీ కౌన్సిలర్లు అడగడంతో స్వపక్షమా, విపక్షమా అనే సందేహం పలు విమర్శలకు దారితీస్తోంది.

### నాణ్యమైన విద్య, ఉపాధిలో

## సెంచూరియన్ విశ్వవిద్యాలయం ముందంజ

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం, ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం ముందంజలో ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. సోమవారం విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన 'గజజ్యోతి' అనే సాంకేతిక, సాంస్కృతిక వేడుకలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేసి వందలాది మంది విద్యార్థులకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తొన్న ఈ విశ్వ విద్యాలయం మన జిల్లాలో ఉండటం మనకు గర్వకారణమన్నారు. మరోపక్క విశ్వ విద్యాలయంలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు నాంధి పలకడం అభినందించదగ్గ విషయమన్నారు. వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు మాట్లాడుతూ అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ పరిశోధన, నూతన ఆవిష్కరణలలో విశ్వవిద్యాలయం ముందంజలో ఉందన్నారు. విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ఇరిక్షా, వాటర్ మేనేజ్మెంట్, త్రీడి టెక్నాలజీతో తయారు చేసిన నమూనాలు, ఆప్టికల్స్, విడి భాగాలు తదితర వాటిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల తిలకించారు. 95 ఏళ్ల వయస్సులో రిటైర్డ్ ప్రొఫెసర్ శాంతమ్మ విద్యను బోధించడం పట్ల ఆమెను అభినందించారు. ఈ వేడుకలలో భాగంగా పులి వేషాలు, తప్పెటగుళ్లు, నంది అవార్డు గ్రహీత తిరుపతినాయుడు పద్యపఠనం, టెక్నో మేనేజ్మెంట్, ఫ్లాష్ మాబ్ తదితర వాటిని పలువురు తిలకించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి ఎస్.రవీంద్ర, ప్రొఫెసర్ కృష్ణమూర్తి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, డాక్టర్ ఎంఎల్ఎన్ ఆచారి, డాక్టర్ సన్నీడియోల్, డాక్టర్ మురళీ, డాక్టర్ పుష్పలత, డాక్టర్ సతీష్, డాక్టర్ దిలీప్ కుమార్, డాక్టర్ అతను, ప్రీత, తదితర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ జాప్యంపై కార్మికులు కన్నెర్ర!



**గరివిడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఫేకర్ అల్లాయిస్ పరిశ్రమలో గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల నిర్వహణ జాప్యంపై కార్మిక లోకం వ్యతిరేకత వ్యక్తం చేస్తోంది. ప్రతీ రెండేళ్లకు ఒకసారి జరగాల్సిన ఎన్నికలు గత ఐదేళ్ళుగా జరగకపోవడంపై కార్మికవర్గం ఆగ్రహం చెందుతోంది. 2017లో ఫేకర్ కర్మాగారంలో గుర్తింపు యూనియన్ ఎన్నికలు జరిగాయి. 2019లో మళ్ళీ జరగాల్సి ఉంది. అయితే ఎన్నికల నిర్వహణలో జాప్యం జరిగింది. కోవిడ్ తగ్గినా ఎన్నికల నిర్వహణపై యాజ మాన్యం ముందుకు రాకపోవడంపై ఫేకర్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజాన రమణ కార్మికశాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. కలెక్టర్, కార్మికశాఖ ఉన్నతాధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సమావేశం నిర్వహించే సూచన్లు చేశారు. అయితే ఉన్నతాధికారుల సూచన్లను యాజమాన్యం బేఖాతరు చేస్తోందని రెండు యూనియన్లు యాజమాన్యంతో కుమ్మక్కై ఎన్నికల జాప్యానికి కారణంగా నిలుస్తున్నాయని రమణ ఆరోపించారు. ఎన్నికలు జరిగితే కొత్త యూనియన్ సమక్షంలో నూతన వేతన ఒప్పందం నిర్వహించుకునే అవకాశం ఉంటుంది. 2017లో పెరిగిన వేతనాలే 2023 వరకు పొందే పరిస్థితి ఉందని లేబర్ యూనియన్ నేత ఆరోపిస్తున్నారు. తక్షణమే కార్మిక శాఖ ఉన్నతాదికారులు, కలెక్టర్ ఫేకర్‌లో గుర్తింపు యూనియన్‌కి ఎన్నికలు నిర్వహించి ఫేకర్‌లో కార్మికులకు కొత్త వేతన ఒప్పందానికి అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు.

## ట్రాఫిక్‌కుతో ప్రజలు ఇక్కట్లు



**రాజాం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** రాజాం మున్సిపాలిటీలో తోపుడు బండ్లు వ్యాపారులు వాళ్ల ఇష్టానుసారంగా ప్రధాన రహదారుల్లో పెట్టడంతో వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యమైన కూడళ్ల వద్ద పోలీసులు ఉన్న సరే, వాళ్లు పని వాళ్ళు చేసుకుని వెళ్ళి పోతున్నారు, తప్ప, ట్రాఫిక్ సమస్య మాత్రం తీరడం లేదని స్థానికులు బహాటంగా అంటున్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించి ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని స్థానికలు కోరుకుంటున్నారు.

## శంబంగి సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు



**బొబ్బిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** మండలంలో నారాయణప్పవలస గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా మరమ్మ తులకు గురైంది. సోమ, మంగళ, బుధ వారాలలో గ్రామదేవత పండగ నిర్వహిస్తు న్నారు. దీంతో ఎమ్మెల్యే సోదరులు స్పందించి సుమారు 4 లక్షల వ్యయంతో గ్రామ పెద్దలు శ్రీనివాస రావు, సూర్యారావులు అభ్యర్థన మేరకు మరమ్మత్తులు చేపట్టారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సొదరులు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఘనంగా ఆజాద్ వర్థంతి వేడుకలు



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య ఉద్యమనేత చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి వేడుకలను ఎస్ కోట డిగ్రీ కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఆజాద్ గొప్ప విప్లవ కారుడని చిన్నవయసులోనే ఆయన ఉద్యమబాటలో నడిచారన్నారు.ఆజాద్ ధైర్య సాహసాలకు మారుపేరని కొనియాడారు. ఈకార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు జి.ఈరన్న, కె.వాసుదేవ రావు, డాక్టర్ రవీంద్రనాథ్, భాస్కర్, శ్రీ లక్ష్మి, వలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ ప్రత్యేక డ్రైవ్‌లో ఆధార్ డాక్యుమెంట్ అప్‌డేట్ చేసుకోవాలి

**వంగర, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** సోమ, మంగళవారాల్లో ఆధార్ ప్రత్యేక డ్రైవ్‌లో ఆధార్ డాక్యుమెంట్ అప్‌డేట్ చేసుకోవాలని ఎంపిడిఓ వి.శ్రీనువాసరావు కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. విజయనగరం జిల్లాలో సోమవారం, నేడు మంగళవారంనాడు 65 సచివాలయ ఆధార్ సెంటర్లలో డాక్యుమెంట్ ఆప్‌డేట్ ఆదార్ డ్రైవ్ నిర్వహిస్తున్న తరుణంలోముందుగా సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది, వాలంటీర్లు ప్రతి ఒక్కరూ డాక్యుమెంట్ అప్‌డేట్ తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించినట్లు ఎంపీడీవో తెలియజేశారు.

## ఘనంగా యల్లారమ్మ జాతర మహోత్సవం

**శృంగవరపుకోట (జామి), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర కల్పవల్లి,ఇలవేల్పు జామి యల్లారమ్మ అమ్మవారి జాతర మహో త్సవం కార్యక్రమాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆదివారం తొలేళ్ళ పండగతో ప్రారంమైన జాతర మహోత్సవ కార్యక్రమాలు మంగళవారంతో ముగుస్తుంది. ఈమేరకు సోమవారం జరిగిన జాతర కార్యక్రమంలో భక్తులతో అమ్మవారి ఆలయం కిక్కిరిసి పోయింది. జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో పలు ప్రాంతాల్లో నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారికి చీరలు, గాజులు, పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయంకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈఓ ప్రసాద్ రావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్.కోట సిఐ సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ వీరబాబు పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాతర మహోత్సవం ప్రశాంతంగా జరిగింది. ఈసందర్భంగా పలు సౌంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. మొత్తం మీద కనులవిందుగా యల్లారమ్మ జాతర మహోత్సవం కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి గెలుపుకు కృషి చేయవలసిన భాధ్యత టీడీపీపార్టీ నాయకులు, కార్యకర్తలుపై ఉందని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.సోమవారం మండలంలోని పోతనాపల్లి గ్రామంలో శ్రీ సాయిరంగ పాలిటెక్నికల్ కళాశాలలో అలాగే సంతగైరమ్మపేట,ధర్మవరం,మామిడిపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈమేరకు గ్రామాల్లో పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ టీడీపీ అధినేత చంద్రబాబు బలపరిచిన విద్యావంతులు,మేధావులు అయిన వేపాడ చిరంజీవి పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీచేస్తున్నారని అందువలన పట్టభద్రులందరూ అతనికి ఓటు వేసి గెలిపించి చట్టసభలకు పంపించాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, ధర్మవరం సర్పంచ్ గాలి సన్యాసి,గ్రామపార్టీ అధ్యక్షులు, భూత్ కన్వీనర్లు,టీడీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**పార్వతీపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఏడు నెలలుగా బకాయి వున్నా వేతనాలు వెంటనే చెల్లించాలని కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి, ఐటిడిఏ, పిఒకి వినతి పత్రం సమర్పిస్తూ వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని యూనియన్ నాయకులు వి.ఇందిర అన్నారు. ఈ సందర్భంగ యూనియన్ నాయకులు మాట్లాడుతూ సాలూరు మండలం మామిడిపల్లి పిహెచ్‌సిలో బాగువలస నుంచి ఎనిమిది మంది హెల్త్ వర్కర్స్‌ని కలిపారని వారికి నెలల తరబడి వేతనాలు పడలేదని అన్నారు. వీరు గిరిజన ప్రాంతాల్లో నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్నారని, వీరికి ఏడు నెలలుగా జీతాలు పడటం లేదని ఆందోళన చెందారు. అలాగే పెదబొండపల్లి పిహెచ్‌సిలో 11 నెలలుగా వేతనాలు పడటం లేదని మామిడిపల్లి పిహెచ్‌సిలో ఒక ఐదుగురికి జాయినింగ్ నుండి ఇప్పటివరకు పూర్తిగా వేతనాలు పడలేదని అన్నారు. వీరిని సిహెచ్ డబ్ల్యు ఆశాలుగా గుర్తించి పదివేల వేతనం ఇవ్వాలని యూనిఫాం, గుర్తింపు కార్డు, ఇన్సూరెన్స్ అవకాసం కల్పించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కు ప్రతినెల వేతనాలు వేయాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.వెంకటరమణ, మేరీ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్నమ్ములు, డి.సుమలత జి.లావణ్య వి.సత్యవతి పి.లక్ష్మి ఏ.భవాని బి.అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమం విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచాలి

**కురుపాం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు సరిపోయే విధంగా మెస్స్ చార్జీలు పెంచా లని గిరిజన విద్యార్థి సంఘము జిల్లా అధ్యక్షులు పల్లా సురేష్ కోరారు. సోమవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ ప్రస్తుతం పెంచిన మెస్ మెనూ చార్జీలు చాలిచాలని ఛార్జీలు పెంచినట్లు ప్రకటించడం దారుణం అని నిత్యావసర ధరలు బాగా పెరగడం వలన సరుకులు కొనుగోలుకు లేని పరిస్థితి ఉంటుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా మెస్ చార్జీలు పెంచిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా మెస్ చార్జీలు పెంచాలని డైట్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ చిరంజీవి గెలుపునకు కృషి చేయాలి : కళా



**రాజాం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశంపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు కళా వెంకట్రావు విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అప్రజాస్వామ్య పాలనకు చరమగీతం పాడేందుకు పట్టభద్రులు, మేధావులు సిద్ధంగా ఉన్నారని తేల్చి చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాన్ని పిలక పట్టుకుని గద్దె దింపితే తప్ప, మరొక దారి లేదని తేల్చి చెప్పారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, చిరంజీవిని గెలిపించి, జగన్ ప్రభుత్వానికి వణుకు పుట్టించాలని పిలుపునిచ్చారు.

## టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ బంగారాజును ఘన సత్కారం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులయిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగారాజును నెల్లిమర్లలో సోమవారం ఘనసత్కారం జరిగింది. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి,జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ తదితరులు గజమాలతో బంగారాజును సత్కరించారు. బంగారాజు నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత పుంజుకుంటుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, ఎస్‌సి సెల్‌రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, జిల్లా మహిళా కార్యదర్శి లెంక హైమావతి, అధికార ప్రతినిధి కింతాడ కళావతి , కాళ్ల సత్యవతి, రాజశేఖర్, రామ లక్ష్మి, లక్ష్మి, కృష్ణవేణి, రెడ్డి వేణు, వీరభద్రరావు,లక్ష్మణరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జామి ఎల్లమ్మ యాత్ర



**వీరఘట్టం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** మండలం కేంద్రంలో జామిఎలమ్మ యాత్ర సోమవారం స్థానిక ప్రముఖ యజ్ఞ కర్త ఎస్‌వీఎల్ఎన్ శర్మయాజీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచి భక్తులు దర్శనం కోసం బారులు తీరారు. వీరఘట్టం మండలంతో పాటు సీతంపేట, వంగర, గరుగుబెల్లి తదితర మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ యాత్ర మహోత్సవాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్థానిక ఎస్సై ఎం.హరికృష్ణ గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని ఆయన కోరారు.

## ఖండ్యాంలో శిఖర కలశ పునఃప్రతిష్ట



**రేగిడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** మండలం ఖండ్యాం గ్రామంలో 400 సంవత్సరములు చరిత్ర గల శ్రీఉమాకాశీ విశ్వేశ్వర పంచాయతన క్షేత్రంలో శిఖర కలస పునఃప్రతిష్ట మహోత్సవములు మార్చి 1వ తేదీ నుంచి 3న వరకు నిర్వహించడం జరుగుతుందని సహస్ర చండి మహాయజ్ఞ బిరుదాంకితులు, శ్రీవిద్యా పూర్ణ దీక్షాపరులు అంపోలు ఉమారుద్ర కోటేశ్వరశర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మార్చి 1వ తారీఖున విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, రక్షా సూత్రధారణ, అఖండ దీపారాధన, గ్రామ ప్రదక్షిణ, జలాదివాసం, మండప ఆరాధనలు, అగ్ని ప్రతిష్ట తదితర కార్యక్రమాలతో పునః ప్రతిష్ట ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రెండో తారీఖున సుప్రభాత సేవ, వేద పారాయణ, క్షీరాధివాసం, ధాన్యాధివాసం, సూర్య నమస్కారములు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మార్చి 3వ తారీఖున పూర్ణాహుతి తదితర కార్యక్రమాలతో ముగించడం జరుగుతుందని తెలిపారు. ఖండ్యాం గ్రామంలో వెలసిన 400 సంవత్సరాల చరిత్ర గల శ్రీ ఉమాకాశీ విశ్వేశ్వర పంచాయతన క్షేత్రంలో శిఖర కలశ పునఃప్రతిష్ట మహోత్సవములలో భక్తులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు.

## అమృత్‌ను అభినందించిన డిప్యూటీ స్పీకర్



**చీపురుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** అమెజాన్ సంస్థలో ఉద్యోగం సాధించిన దివ్యాంగుడు ఎస్ అమృత్ ను అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కోలగోట్ల వీర భద్రస్వామి అభినందించారు. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా సోమవారం ఆయన అమ్మవారిని దర్శించుకుని అనంతరం స్థానిక కస్పావీదిలో నివాసం వుంటున్న అమృత్‌ను అభినందించారు. అమృత్ అందరికీ స్ఫూర్తిగా నిలిచాడని, అతని ఉన్నతికి సహకరించిన తల్లి దండ్రులు ఎస్‌విజి శ్రీనివాసరావు, దీపలను అభినందించారు. స్పీకర్‌తో పాటు విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కూడా వున్నారు.

## జరజాపుపేటలో ఘనంగా ఎల్లమ్మతల్లి సిరుల పండుగ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో వెలసిన ఎల్లమ్మతల్లి సిరుల పండుగ సోమవారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి వందలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పెద్దలు నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు,రమణమ్మ దంపతులతో పాటు కౌన్సిలర్లు నల్లి కృష్ణవేణి, శ్రీను దంపతులు, తుమ్ము భారతి, మహేష్,అవనాపు సత్యనారాయణ, రమణమ్మ దంపతులు,కింతాడ కళావతి,పాండ్రంకి సత్యనారాయణ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటి ప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. సోమవారం మద్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## రామనారాయణాన్ని సందర్శించిన శంకర విజయేంద్ర సరస్వతి



**విజయనగరం, ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త) :** ప్రముఖ భారతీయ పర్యాటక కేంద్రాన్ని కంచికామకోటి పీఠాధిపతి సోమవారం ఉదయం శంకర విజయేంద్రసరస్వతి సందర్శించారు. వేదపాఠశాల విద్యార్థుల వేదపఠనం, కోలాటాల మధ్య స్వామివారికి ఘనంగా స్వాగతం పలికారు. నాగరత్నమ్మ, నారాయణం నాగేశ్వరరావు, మురళి, నారాయణం శ్రీనివాసరావు నీరజవల్లి దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. వేంకటేశ్వర వేదవిజ్ఞాన పీఠం ప్రధాన ఆచార్యులు కృష్ణప్రసాద్, సంపత్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో శంకర విజయేంద్రస్వామి అందరినీ ఆశీర్వదించి తీర్థప్రసాదాన్ని అందచేసారు.


## పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచాలి



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త) :** పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన పథక కార్మికులకు మెస్ ఛార్జీలు పెంచాలని కోరుతూ సోమవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ గణపతిరావుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథక నిర్వాహకుల సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.స్రవంతి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీలుగా నడుపుతున్న వీరికి ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా సరైన న్యాయం జరగలేదన్నారు. గత సంవత్సరం జూలై నెల నుండి మూడుసార్లు రాష్ట్ర ప్రభుత్వం మెనూ మార్చడం వల్ల కార్మికులపై విపరీతమైన భారం పడుతుందన్నారు. ఇటీవల కాలంలో రాజకీయ ఒత్తిళ్లకు గురి చేస్తూ తొలగింపులు ప్రక్రియకు పాల్పడడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాగిజావ ప్రవేశపెట్టడం సరైనదేగాని, దానికి అనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచాలన్నారు. కనీస వేతనం 10 వేల రూపాయలు ఇవ్వాలని, సబ్సిడీ కింద గ్యాస్ ప్రభుత్వమే ఏజెన్సీలకు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు, భోజన పథకం అధ్యక్షులు ఎం.మురళీధరరావు, పెంకి లక్ష్మి, కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎల్లారమ్మ జాతర






**గంట్యాడ, ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త) :** గంట్యాడలో ఎల్లారమ్మ జాతర వైభవంగా జరిగింది. సాయంత్రం సిరిమాను శతకం పుట్ట నుంచి అమ్మవారి గుడి వరకు మూడుసార్లు తిరిగింది. వేలాదిమంది యాత్రికులు దర్శించుకున్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కె.కిరణ్‌కుమార్ నాయుడు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## నేడే కేశలిలో వసంతాలమ్మ జాతర

**పాచిపెంట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** పాచిపెంట మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కేసలి గ్రామంలో మంగళవారం జరగనున్న వసంతాలమ్మ జాతరకు మండలంలో గల భక్తులు మహిళలు హాజరయ్యే అమ్మవారు ఆశీస్సులు తీసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కమిటీ సభ్యులు గ్రామస్తులు కోరుతున్నారు. ప్రతి ఆట ఈ జాతర ప్రతి ఆట మహాశివరాత్రి మధ్యలో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. జాతరలో అనేక సంస్కృతి కార్యక్రమంలో నిర్వహించినట్లు తెలిపారు.

## నేడు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

### పల్లవి విద్యా మందిర్ కరస్పాండెంట్ శేఖర్



**విజయనగరం టౌన్ (ప్రభాత వార్త) :** జాతీయ సైన్స్ డే సందర్భంగా ఈ నెల 28న పల్లవి విద్యామందిర్ పాఠశాలలో విద్యార్థుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశామని పాఠశాల కరస్పాండెంట్ ఎస్.శేఖర్, ప్రిన్సిపాల్ డి.వెంకటలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటకు జిల్లా విద్యా శాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి, డిప్యూటీ డీఈవో వాసుదేవరావు చేతుల మీదుగా ఈ ఎక్స్‌పో ప్రారంభించడం జరుగుతుందన్నారు. సోమవారం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన 140 ప్రాజెక్ట్‌లు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. వీటితో పాటు స్పెషల్ ఈవెంట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడం కోసం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సమీక్షా సమావేశం నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త




మార్చి 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి సోమవారం విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వ యకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన 17 వార్డులు కార్పొరేటర్లు ఇంచార్జిలు సచివాలయం కన్వీనర్లు వారి వారి వార్డుల్లో ప్రతి ఒక్క ఓటరు దగ్గరకు వెళ్లి మన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపునకు కృషిచేయాలని ఈ సందర్భగా కోరారు. వార్డుల్లో వివిధ రకాల అభివృద్ధి పనుల సంబంధించి



సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని వాటిని సంబందిత అధికారుల దృష్టికి తసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మార్చి 1వ తేదీన పెన్షన్ లబ్దిదారులకు ఆయా అవార్డుల్లో ఉన్న సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేయాలని ఈ సందర్భంగా కె కె రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూట మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర అల్లు శంకర్‌రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, బర్కత్ ఆలి కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, చల్లా రజిని, కె వి ఎన్ శశికళ, ఉష్రశ్రీ, కె కామేశ్వరి, వార్డు అధ్యక్షులు పైడి రమన, షేక్ జుబేర్ సీనియర్ నాయకులు కిరణ్‌రాజు, దేముడు మాస్టర్ బోడేటి కిరణ్, సునీల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ వనితా విశాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

### మగువా.. మగువా.. పేరుతో మహిళా దినోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



వాసవి క్లబ్ వనిత విశాఖ ఆధ్వర్యంలో మగువా.. మగువా పేరుతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాసవి జిల్లా గవర్నర్, 32వ వార్డు కార్పొరేటర్ డా.కందుల నాగరాజు ఆయన సతీమణి కె.నళినిదేవి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో నాగరాజు మాట్లాడుతూ నేటి మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, ఇంటికైన, సమాజానికైన, రాష్ట్రానికైనా, దేశానికైన మహిళలకు అత్యున్నత స్థానం కల్పించాలని కోరారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన గౌరవ ప్రధమైన మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఇంటువంటి కార్యక్రమాలు చేయటంలో వాసవి క్లబ్ వనిత విశాఖకే చెందుతుందని కొనియాడారు. సర్వీస్ ప్రాజెక్ట్‌గా సన్‌ఫ్లవర్ పిల్లలకు డోనేషన్స్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌కు ఫ్యాన్స్, లైట్స్, వృద్ధులకు వాసవి ఆలంబన పేరుతో ఫెన్షన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పేద కుటుంబాలకు తమవంతు సహాయం అందజేస్తుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇంటీఎల్ ఎడ్మిన్ వైస్ ప్రెసిడెంట్ అడ్డగాళ్ళ శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ సునీతాదేవి, ప్రాజెక్ట్ చైర్‌పర్సన్ బి ఉమామహేశ్వరి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.లక్ష్మీగుప్త, ప్రెసిడెంట్ బి సూర్యకుమారి, సెక్రటరీ ఎం.సుధ ట్రెజరర్ పి.శశికళ, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రాధిక, పాస్ట్ ప్రెసిడెంట్స్ క్లబ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## 19న జర్నలిస్టుల ఉగాది సంబరాలు

### -కవి సమ్మేళనం ప్రచాంగ శ్రవణం నిర్వహణ
### -వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో...

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్‌లు సంయుక్తంగా ఈనెల 19న ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అర్బన్ అధ్యక్షులు పి నారాయణలు తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఏపీ ఎన్జీవో భవన్లో అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యవర్గం తీసుకున్న నిర్ణయాలను శ్రీనుబాబు నారాయణలు పాత్రికేయలకు వెల్లడించారు. ఆంధ్ర యూనివర్సిటీ అసెంబ్లీ హాల్‌లో ఈ ఏడాది ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ రోజు ఉదయం అల్పాహారంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కవిసమ్మేళనం, పంచాంగ శ్రవణం పండిత సత్కారం నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా హాజరైన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు కోసం ప్రత్యేక లక్కీడిప్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అనేక కార్యక్రమలు నిర్వహిస్తామన్నారు. కనుక ఈ ఉగాది సంబరాల్లో జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ పి ఎస్ ప్రసాద్ రంగధామం, కోశాధికారి బి సీతారామమూర్తి, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఎం వి రాజశేఖర్, శేషు, గరికిన ఈశ్వరరావు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## అమెజాన్‌లో అలెక్స యొక్ ఐదవ వార్షికోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

భారత దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఎకో డివైజస్‌ను కొనుగోలు చేస్తున్నట్లుగా భారతదేశంలో అమెజాన్ అలెక్సా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమెజాన్ వెల్లడించింది. వినియోగదారులు ఇంగ్లీష్, హిందీ, ఇంగ్లీష్ భాషలలో తమ అభ్యర్ధనలను సంగీతం కథలు జోకులు, న్యూస్ సమాచారం వంటకాలు అలారం, రిమైడర్స్ స్మార్ట్‌హోమ్ కంట్రోల్ బిల్ చెల్లింపులు మరెన్నో వాటికి అభ్యర్ధనలు చేస్తున్నారు. ఎకోస్మార్ట్ స్పీకర్లపై 2022 లో అలెక్స ద్వారా అమెజాన్ షాపింగ్ యాప్ ఫైర్ టీవీ ఇతర బ్రాండ్లలో అలెక్స ఆధారిత ఉపకరణాలు ద్వారా 2021తో పోలిస్తే అభ్యర్ధనలు 37శాతం పెరిగాయి తద్వారా దేశవ్యాప్తంగా ప్రతి ఇంటిలోనూ ఇది మార్మోగుతుంది. అత్యధిక నూతన వినియోగదారులు తమ అలెక్స్ ప్రయాణాన్ని అమెజాన్ షాపింగ్ యాప్ ప్రారంభిస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

## ఎమ్మెల్సీగా కొణతాల వెంకటశ్రీనివాస్‌ను గెలిపించుకుందాం

### రిటైర్డ్ జిల్లా జడ్జి బొడ్డేటి రామారావు

జగదాంబ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



వెనుకబడిన ఉత్తరాంధ్రపైనా, ఇక్కడి పట్టభద్రుల సమస్యలపై పూర్తి అవగాహన కల్గిన ఉత్తరాంధ్ర అభివృదిధ సాధన వేదిక కన్వీనర్ కొణతాల వెంకటశ్రీనివాస్ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతను ఇచ్చి గెలిపించాలని రిటైర్డ జిల్లా జడ్జి,సమహాకమిటిచైర్మన్ బొడ్డేటి రామారావు విజ్ఞప్తిచేసారు. ఎపి వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో బిసి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యావేత్తగా, విద్యాదాతగా, వెనుకబడిన కులాల అభివృద్ధికి పాటుపడుతున్న కొణతాల శ్రీనివాస్‌కు తమ వర్గం తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రతిపాదన చేశామన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీకూడా మద్దతు తెలియచేసిందన్నారు. ఇటువంటి వ్యక్తిని చట్ట సభల్లోకి పంపితే యువతకు, వెనుకబడిన ఉత్తరాంధ్రకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు.కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్న ఉత్తరాంధ్ర ప్రాంతం ఇంకా వెనుబడే ఉందన్నారు. ఇక్కడ యువత ప్రజలు వలసలు వెళ్లి కూలీలుగా బతుతుతున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. ఉత్తరాంధ్రకు రావాల్సిన నిధులు,పరిశ్రమలు,ప్యాకేజీలు, యువతకు ఉద్యోగ అవకాశాలపై తనను గెలిపిస్తే చట్టసభల్లో పోరాడుతానని తెలిపారు. పట్టభద్రులు తనను బలపరచి తొలి ప్రాధాన్యత ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు కోటా రమేష్, ఉమామహేశ్వరరావు,సిహెచ్ వెంకటేశ్వరరావు,కొణతాల రాధ, అప్పలనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన సుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మార్చి 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్‌లను సోమవారం విశాఖ జిల్లా వైఎస్ఆర కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల కోఆర్గినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరివెంకటకుమారి రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధ్, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, ఉత్తరాంధ్ర పట్టభ ద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జిల్లా పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా అనంతుని పెళ్లిరాట మహోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



పద్మనాభంలోని అనంత పద్మనాభ స్వామి పెళ్లిరాట మహోత్సవం ఘనంగాస్వామి పెళ్లిరాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు మార్చి రెండవ తేదీ నుంచి నిర్వహించనున్న అనంత పద్మనాభుని కళ్యాణోత్సవాల్లో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో ఆదివారం పెళ్లి రాట కార్యక్రమాన్ని నిర్వహించి కళ్యాణోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఆలయంలోని అనంతపద్మనాభుని ఉత్సవ విగ్రహాలకు విశేష పూజలు చేసిన అనంతరం పూర్ణ కలశంతో ఆలయ ప్రదక్షిణ చేశారు వేద పండితులు విస్వేక్షణ పూజ పుణ్యాహవాసనం గణపతి పూజ తదితర కార్యక్రమాలు చేశారు. మహిళలచే సంప్రదాయబద్ధంగా రోళ్ళల్లో పుసుపు కొమ్ములు వేసి మహిళలు పాటు పాడుతూ రోకలితో పసుపు దంచారు. అనంతరం పెళ్లి రాటను వేసి కళ్యాణోత్సవ పనులను శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కంటుబోతు రాంబాబు, ఆలయ ఈవో నానాజీ బాబు, ఏపీ బీజేపీ మెడికల్ విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్, పద్మనాభం సర్పంచ్ టీపాప పద్దు దంపతులు ఎంపీటీసీ కే లక్ష్మి ఎర్రి నాయుడు దంపతులు ఆలయ కమిటీ సభ్యులు పోనీ సన్యాసినాయుడు టి పైడిరాజు, జి పద్మనాభ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్పందన దరఖాస్తులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి

### జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి

అనకాపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



స్పందన కార్యక్రమంలో వచ్చిన దరకాస్తులకు స్పస్టమైనసమాధానం ఇవ్వాలని జాయింట్‌కలెక్టర్ కల్పనాకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాకలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆమె ప్రజల నుండిదరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ వారి దరఖాస్తుదారుల సమస్యల పరిష్కారం అయ్యే అవకాశం ఉంనదీ లేనిది వారికి స్పస్టంగా తెలియచేయాలన్నారు. కవేళ తిరస్కరించినట్టయితే అందుకు గల కారనాన్ని తెలియచేయాలన్నారు. లేనట్లయితే దరఖాస్తులు పునరావృతం అవుతాయని చెప్పారు. జిల్లారెవెన్యూ అధికారి పి.వెంకటరమణ కూడా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఆయన దివ్యాంగుల వద్దకు స్వయంగా వెళ్ళి అర్జీలు స్వీకరించారు.

## ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపి న్యాయం చేయాలి : జిల్లా ఎస్పీ

అనకాపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిబ్రవరి 27న జిల్లాఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి 'స్పందన' కార్యక్రమంలో విన్నవించే ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చూని న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. స్పందనకువచ్చిన ఫిర్యాదుల్లో ముఖ్యంగా ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి. సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి చట్టపరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 32 ఫిర్యాదులు అందాయి.

## ఆర్థో మెడికల్ క్యాంపునకు విశేష స్పందన

ఆరిలోవ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(విమ్స్)లో సోమవారం సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ టి. భవాని ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించిన మెగా ఆర్థో మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఈ క్యాంపును విమ్స్ డైరెక్టర్ డా॥ కె. రాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. సుమారు 187 మంది ఈ క్యాంపులో హాజరు కాగా 140 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు అనంతరం అవసరమైన రోగులకు ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మాధురఫీను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఒలు డా॥ హారికృష్ణ, డా॥ శ్యామ్, డా॥ కృష్ణకార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

ఆరిలోవ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



ఆరిలోవ మయూరి నగర్‌లో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. శాంతిభద్రత ఎస్ఐ సూర్యనారాయణ తెలిపిన వివరాలు మేరకు ఆరిలోవ టీఐసీ పాయింట్ మయూరినగర్‌లో మువ్వల అలేఖ్య(29) అనే మహిళ వైట్ పెటల్స్ ప్లేస్కూల్ నడుపతూ ఉండేది. తన భర్తయిన మువ్వల నరేష్ ఎఆర్ హెడ్ కాన్స్టేబుల్‌గా ఉద్యోగం చేస్తుంటారు. వీరికి ఇద్దరు పిల్లలు కుతూరు, కొడుకు ఉన్నారు. గత కొన్నాళ్ళుగా భార్యభర్తలు మద్య తగదాలు కారణంగా వేరేగా బతుకుతున్నారు. ప్లే స్కూల్ నడుతూ జీవనం సాగిస్తున్న అలేఖ్య కుటుంబ కలహాలు కారణంగా మనస్తాపం చెంది ఆదివారం రాత్రి తన ఇంట్లో ఎవరులేని సమయంలో చీరతో ఫ్యాన్స్‌కు ఉరివేసుకున్నట్లు మృతురాలు తల్లి భవాణి ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమెదు చేసిన ఆరిలోవ పోలీసులు మృతదేహానికి పోస్టు మార్టిరి నిమిత్తం కె.జి.హెచ్‌కు తరలించారు. ఎస్ఐ సూర్యనారాయణ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తిక్కవానిపాలెంలో వివేకానంద సంస్థ పేదలకు దుప్పట్లు పంపిణీ

జగదాంబ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తిక్కవాని పాలెం గ్రామంలో పేద ప్రజలకు దుప్పట్లు, పంపిణీ చేశారు. దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో గ్రామ పూజారి తిక్కడ సత్యనారాయణ, గ్రామ పెద్దలు సూరాడ సత్తయ్య, సూరాడ చంద్రయ్య సూరాడ పోలయ్య, దూడ సామినాయుడు,చేపల అప్పలరాజు, సూరాడ రాజబాబు, తాతారావు, దూడ బంగారి, దూడదేవుడు, చేపల భూలోక పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి సేవలు అందిస్తున్న గ్రామ పూజారిని గ్రామ పెద్దల్ని వివేకానంద సంస్థసభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు మాట్లాడుతూ నగరంలోని సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు, గ్రామాల్లోనిపేద ప్రజలకు కూడా సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ సేవా కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సత్తిబాబు, అప్పలకండ, దూడరాజు, నల్లరాజు, భాను, సంస్థ మహిళా సభ్యులు నాగమణి, సుజాత, రత్న, కనకమహాలక్ష్మి, ఉమాదేవి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జాన్‌వెస్లీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి క్రైస్తవులకు సంబంధించిన పలు విషయాలపై ముఖ్యమంత్రితో ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బోల్లవరపు జాన్‌వెస్లీ చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ క్రైస్తవ నాయకులందరూ ముఖ్యమంత్రికి క్రైస్తవుల సమస్యలు గూర్చి వివరించడం జరిగింది. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులకు సంబంధించిన అన్ని విషయాలను సానుకూలంగా పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది. ముఖ్యంగా చర్చి నిర్మాణ విషయంలోనూ ఏ విధమైన ఇబ్బందులు లేని విధంగా సచివాలయాలకు ఈ బాధ్యతలను అప్పగించేలా చూస్తానని చెప్పడం జరిగింది. బరియల్ గ్రౌండ్స్‌కు సంబంధించి త్వరలోనే పరిష్కరించే దిశగా నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. చట్ట సభల్లో క్రైస్తవులకు ప్రాతినిధ్యం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా చర్చి సభ్యులు సాల్వేషన్ ఆర్మీ హోసన్నా మినిస్ట్రీస్ బైబిల్ మిషన్ ఏపీ పాస్టర్ ఫెడరేషన్ సంబంధించిన బిషప్పులు నాయకులు పాల్గొనడం జరిగింది.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 50 ఫిర్యాదులు

### స్వయంగా ఫిర్యాదులను పరిశీలించిన సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)




విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ స్పందనకు కార్యక్రమాన్ని నిర్వహించారు. డి.సి.పి (క్రైమ్) జి.నాగన్న,



ఏ.డి.సి.పి (అడ్మిన్) ఎంఆర్‌కే రాజు ఏడిసిపి గంగాధరంలతో కలిసి నగర పోలీసు అధికారులు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పందన క్యారక్రమానికి 50 మంది ఫిర్యాదుదారులు వచ్చి ఫిర్యాలదులను అందజేశారు. సిపి శ్రీకాంత్ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాదారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబందించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## మార్చి 1 నుంచి శ్రీచైతన్య మహాప్రభువు జయంతోత్సవాలు

జగదాంబ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మార్చి 1వ తేదీ నుంచి 7 వరకు జిల్లాపరిషత్ సమీపంలో గల శ్రీకృష్ణ చైతన్య మఠ్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు పీఠాధిపతి త్రిదండిస్వామి భక్తి సాధవ్ కేశవ్ మహారాజ్ తెలిపారు. సోమవారం శ్రీకృష్ణ చైతన్యమఠలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1వ తేదీన శ్రీచైతన్య మహాప్రభువు జయంతోత్సవాలు, ఘృత యజ్ఞం, అన్నయజ్ఞం, సంకీర్తన యజ్ఞం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహిస్తామన్నారు. 1వ తదీన కలశ స్థాపన, 2న మహాసంకల్పము, అంకురార్పణ, విష్వక్సేన , 3న శ్రీసీతారామ వార్లకు నవ కలశ స్నపనం, అర్చన, చంద్రస్వామి 4న నృసింహద్వాదశి సందర్భంగా నారసింహ సహిత సుదర్శన ఇష్టి, 5న చతు:స్థానార్చన, పూర్ణాహుతి, 6న శ్రీకృష్ణమఠంలో ఉన్న మూల విరాట్ శ్రీరాధాగోవిందస్వామికి ద్వాదశ కలశ స్నపనం అర్చన జరిపిస్తామన్నారు.7వ తేదీన శ్రీదేవి,భూదేవి సహిత శ్రీశ్రీనివాస కళ్యాణం, శ్రీచైతన్య మహాప్రభు జన్మదిన వేడుకలు కడురమణీయంగా నిర్వహిస్తామని తెలిపారు. విశాఖపట్నం ప్రజలు భక్తిత్వాన్ని చాటిచెప్తూ వారి జీవితాలను సౌభాగ్యవంతంగా విలసిల్లేటట్లు చేయడానికి సంకల్పిస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొని అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.విచ్చేసిన వారికి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం

జగదాంబ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

నగరానికిచెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్, టివి టూరిజం, డిజిటల్‌వీడియోస్ సంస్థల ఆధ్వ్యంలో స్థానిక అడ్మిన్ ఆఫీస్‌లో సోమవారం ప్రపంచ స్వచ్ఛంద సేవా సంస్థల దినోత్సవం సందర్భంగా ఫౌండర్ అధ్యక్షుడు, ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డా.మణిభూషణ్ చేతుల మీదుగా సంస్థ ట్రెజర్ నీరజ సమక్షంలో ప్రపంచ పర్యాటకుల ద్వారా ఎంతో ఆదరణ పొందిన విశాఖట్రావెల్ గైడ్ బుక్‌లో ఫ్రీయాడ్స్‌లిస్ట్ సేవ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫైండర్ మణి భూషణ్ మాట్లాడుతూ నా స్వీయరచనలో విడుదలై ససుమారు 50 వేల కాపీలు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులకు విశాఖ అందాలు పరిచయం చేసిన గైడ్‌బుక్‌ను తిరిగి సరికొత్త సమాచారంతో రంగురంగుల ఆకర్షణతో ఈ ఉగాదికి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. విశాఖలో ఉన్న వ్యక్తిగత, వాణిజ్య, పర్యాటక, వ్యాపార, రాష్ట్ర ప్రభుత్వ సమాచారం పొందుపరుస్తున్నామని, వీటికోసం ఉచిత ప్రకటనలు ఆహ్వానిస్తున్నామన్నారు. ఉచితంగా వ్యాపార ప్రకటన ఇవ్వాలనుకుంటే సెల్:9848418582లో సంప్రదించాలని కోరారు.

## ప్లాటినమ్ ఇవారా నూతన సేకరణ విడుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రానున్న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అతి సున్నితమైన శ్రేణి ప్లాటినం ఆభరణాలను ప్లాటినం ఇవారా అందిస్తుంది. ఇవి మీ వ్యక్తిగత శైలి ప్రచటనను మరింత ఉన్నతంగా సంక్లిష్టమైన సొగసైన డిజైన్లతో మరింత ఉన్నతంగా మారుస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ప్లాటినం యొక్క 95శాతం స్వచ్ఛతతో తీర్చిదిద్దబడిన ఈ కలెక్షన్‌లోని ప్రతి ఆభరణమూ ఒ ప్రత్యేక భావాన్ని వ్యక్తీకరించడం మాత్రమే కాదు నేటి ఆధునిక ప్రగతి శీల మహిళలను సైతం నిర్వచిస్తుందన్నారు. నెక్లెస్‌లు, రిస్ట్‌వేర్, కలిగిన వెరైటీలు, ఉంగరాలు ఉంటాయని అత్యంత ప్రత్యేకంగా ఉండే ఈ ఆభరణాలు పవర్‌ఫుల్ కోతలను అందించగలవని ఆరాలో క్లాసిక్ బ్రాండ్ లుక్కు గ్లామర్‌ను జోడించగలవని ఇండోవెస్టర్న్ కాక్‌టైల్ వస్త్రాలతో జతకలిసినప్పుడు అద్భుతమైన మ్యాజిక్‌ను సృష్టించగలవని అందరూ వినియోగించుకోవాలని కోరారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-1-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌వివిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీమతి తోట సాయి లక్ష్మి అమృత మరియు శ్రీ ఇంద్రానీల్ కమ** వారిని నోటీసులో ఉదహరించబడిన తేది. 30.11.2022 నాటికి చెల్లించవలసిన బకాయి (ప్రిన్సిపల్+వడ్డీ) అకౌంట్ నెం. 463600NC00000732 క్రింద రూ. 39,49,200/- మరియు 463600NC00000954 క్రింద రూ. 7,66,070/- **మొత్తం రూ. 47,15,270/- (అక్షరాల నలభై ఏడు లక్షల పదిహేను వేల రెండు వందల డబ్బై రూపాయలు)** + తేది. 01.12.2022 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది / నోటీసు అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **06.12.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది** (తేది. 30.11.2022న నిరర్థక ఖాతాగా పరిగణించబడింది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **22-02-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి తేది. 30.11.2022 నాటికి చెల్లించవలసిన బకాయి **మొత్తం రూ. 47,15,270/- (అక్షరాల నలభై ఏడు లక్షల పదిహేను వేల రెండు వందల డబ్బై రూపాయలు మాత్రమే)** + తేది. 01.12.2022 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**తనఖాపెట్టిన ఆస్తి వివరములు:**

విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు జిల్లా, పెదవాల్తేరు గ్రామం, ఎమ్‌విపి కాలనీ, సెక్టార్-XII, ఎస్.నెం. 11, ఎమ్‌ఐజి ప్లాట్ నెం. 48/12, డోర్ నెం. 1-116-3/2, మొత్తం 289 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 38 చ॥గ॥ వాటాతో "శ్రీ బాలాజీ రెసిడెన్సీ", 1వ అంతస్తులో 975 చ॥అ॥ ప్లింత్ ఏరియా గల **రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. FF-1 శ్రీమతి తోట సాయి లక్ష్మి అమృత** పేరు గలదు. **ఆస్తికి (అపార్ట్‌మెంట్) హద్దులు:** తూర్పు: ఖాళీ స్థలం, దక్షిణం: ఎమ్.వి.పాలెం యొక్క ఎమ్‌ఐజి ప్లాట్ నెం. 49/12, పడమర: 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 47/12. **రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు హద్దులు:** తూర్పు: మెట్లు, వరండా మరియు లిఫ్ట్, దక్షిణం: బహిరంగ ప్రదేశం, పడమర: రోడ్డు వైపుగా బహిరంగ ప్రదేశం, ఉత్తరం: బహిరంగ ప్రదేశం.

తేది: 22-02-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## సీతం ఎన్‌సీసీ విద్యార్థి అన్న నేహా థామస్‌కి రక్షణ శాఖ సెక్రెటరీ కమాండేషన్ కార్డ్ పురస్కారం



మాధవధార, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సీతం కళాశాల ఎన్‌సిసి సీనియర్ అండర్ ఆఫీసర్, 3వ బి.టెక్ విద్యార్థిని కుమారి అన్నా నేహా థామస్‌ను గ్రూప్ హెడ్‌క్వార్టర్ విశాఖపట్నం రక్షణ శాఖ సెక్రెటరీ కమ్మండేషన్ కార్డ్ పురస్కారంతో సత్కరించారు. ఆమె డిజి ఎన్‌సిసి, ఢిల్లీ నుండి కమాండేషన్ కార్డ్ సాధించారు. ఆమెను ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ సీఎండీఈ శ్రీఅరవింద్ నగర్ అభినందించి పురస్కారం అందజేశారు. పిన్, ప్రశంసా పత్రాన్ని అందించినందుకు గ్రూప్ కమాండర్ ఆమెను సత్కరించారు. ఆమె తల్లిదండ్రులు, సీతమ్ కళాశాల సంచాలకులు డాక్టర్ అభినందించారు. కార్యక్రమంలో 2(ఎ) గర్ల్స్ బిఎన్, ఎన్‌సీసీ విజయనగరం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎకె.నౌతియాల్, ఏఓ మేజర్ శివాలి, సీతం ఇంజినీరింగ్ కాలేజ్ డైరెక్ట్ డాక్టర్ ఎం.శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామ్మూర్తి, కెప్టెన్ ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, ఆమె తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోర్టు ఆసుపత్రి ప్రైవేటుపరం ఆపాలి

### కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించిన పోర్టు పింఛనార్థులు



మాధవధార, ఫిబ్రవరి 27 ప్రభాతార్త

గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తక్షణమే ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ మాజీ ట్రస్టి సిహెచ్ మసేను హెచ్చరించారు. హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమం అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతు పింఛనార్థులు చాలీచాలని పింఛన్లతో ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందక పింఛనార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, అదేవిధంగా అతి పెద్ద పరిసరమైన విశాఖ పోర్టు ట్రస్ట్‌ను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని పింఛనార్థులంతా ఒక తాటిపై కొచ్చి ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అదేవిధంగా పోర్టు ఆసుపత్రిని ప్రైవేటుకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తుందని అన్నారు. పింఛనార్థులకు నాసిరకమైన మందులను ఇవ్వడమే కాకుండా వైద్యం సరిగా అందడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వమే హాస్పిటలను మెయింటెన్ చేయాలని కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ప్రకాష్ రావు. కోశాధికారి అన్నపు నారాయణ రావు, కే స్వతంత్ర కుమార్, బి లక్ష్మణరావు, రామారావు, రాజు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా మన్యం కొండ జాతర



మోతుగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మల్కనగిరిలో కొలువై ఉన్న గిరిజన వన దేవత ముత్యాలమ్మ తల్లి జాతరలో ఆమెతో పాటు ఆమె సోదరులు కన్నమరాజు బాలరాజు పోతు రాజు కూడా ప్రత్యేక పూజలు అందుకుంటారు. శ్రీకృష్ణుడు ఇచ్చిన మాటకు కట్టుబడి భక్తులు లక్షబలి పూజలను రెండు సంవత్సరాలకు ఒక సారి జరుపుకుంటారు. ఇందులో భాగంగా అమ్మవారు ఘటం ధ్వజరూపంలో ఉన్న ఆమె సోదరులతో కలిసి ఉదయం మోతుగూడెం పంచాయితీ పరిధిలోని పొల్లూరు నది దాటి మేళ తాళాలతో థింసా నృత్యాలతో పొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారు గద్దెల వద్దకు చేరుకుంది. అనంతరం ఎఎస్పి కేవి.మహేశ్వర రెడ్డి, ఎపిజెన్‌కో ఎస్ఇ వెంకటేశ్వరరావు, డిఇ భీమవరపు బాలకృష్ణ, సివిల్ ఇ.ఇ బాబూరావు, ఎస్ఎఇ వీరవల్లి ప్రసాద్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు సబ్ ఇన్‌స్పెక్టర్ వాసంశెట్టి సత్తిబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అర్చకులు కుమారస్వామి శర్మతో ప్రత్యేక పూజలు జరిపారు. తరువాత ఊరేగింపుగా పొల్లూరు జలపాతం వద్దకు అమ్మవారిని తీసుకుని వెళ్లి అక్కడ గుహలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మంగళ స్నానం చేయించారు. పాత ధ్వజాలను నిర్వీర్యం చేశారు. కొత్త ధ్వజాలతో తిరిగి ఊరేగింపుగా సాయంత్రం సీలేరు నది దాటి ఒడిషాకు బయలు దేరింది. ఈ యాత్రలో సుమారు ఇరవై వేలమంది భక్తులు పాల్గొన్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ సూరజ్ గనోరే, ఎస్పి సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎఎస్పి మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతాపరమైన ఏర్పాట్లు చేశారు. ఈ భద్రతా ఏర్పాట్లులో సివిల్, సిఆర్పిఎఫ్, మహిళా పోలీసులు ఎస్‌డిఆర్ఎఫ్ ఫైర్ రెవెన్యూ పంచాయితీ ఎపిజెన్‌కో, అటవీశాఖ అధికా రులు పాల్గొన్నారు. డి.ఎం.అండ్ హెచ్ఓ పుల్లయ్య ఆధ్వర్యంలో భక్తులకు వైద్యసేవలు కూడా అందిం చారు. అనంతరం ఈ జాతరకు వచ్చిన వేలాది మంది భక్తులకు జాతర కమిటీ నాలుగు వేల మందికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు. హెల్పీహ్యాండ్స్ ఆధ్వర్యంలో మజ్జిగ భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకేటి సీతా ఉపసర్పంచ్ మీనా సుజాత ఎం.పి.టిసి. వేగి నాగేశ్వరరావు కమిటీ సభ్యులు మల్లిఖార్జున్ వరప్రసాద్ సూరినీడు నాయుడు కామేశ్వరరావు మడ్డు శివరామకృష్ణ పేపకాయల శ్రీను త్రిమూర్తులు చింతా వికాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలి



యలమంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యలమంచిలి పట్టణ టిడిపి ఆధ్వర్యంలో సోమవారం ఎల్ఐసి ఉద్యోగులను, ఏజెంట్లు, గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులను డిగ్రీ చదువుకున్న యువతీ యువకులను అందరినీ కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన డాక్టర్ వేపాడ చిరంజీవిరావుని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి ఆర్ఎస్ నాగేశ్వరావు పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ సెక్రెటరీ ఆడారి రమణబాబు టౌన్ ఐటిడిపి పెయ్యల రామకృష్ణ క్లస్టర్ ఇన్‌చార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు సాగర్ హుస్సేన్ భీశెట్టి చిన్నారావు ఏ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు మద్దతు ఇవ్వండి.. సీతమ్మరాజు సుధాకర్‌ని గెలిపించండి



జి.మాడుగుల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సంక్షేమ సారధి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలవాలని, ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతం సుధాకర్‌ని గెలిపించాలని పాడేరు శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కోరారు. జి.మాడుగుల మండలం సింగర్భ పంచాయితీ పరిధిలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను సోమవారం సాయంత్రం పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కలిసి ఓటర్లను కలసి ఓట్లను అభ్యర్థించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఎంత అవసరమన్న విషయాన్ని ఓటర్లకు వివరించారు. మేనిఫెస్టోలో ఏమైతే హామీలు ఇచ్చారో వాటిని 98.4% అమలు చేసిన జగన్మోహన్ రెడ్డికి మనమంతా మద్దతుగా నిలుద్దామని పిలుపునిచ్చారు. సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ఈ ఎన్నికలు చాలా కీలకమని సుధాకర్‌ని గెలిపించుకునే బాధ్యత మనదేనని ఆమె చెప్పారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, జగన్ మోహన్ రెడ్డి పాలనకు మనమంతా మద్దతుగా నిలిచిన వాళ్లమవుతామని భాగ్యలక్ష్మి ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా గడపగడపలోనూ సంక్షేమ పథకాల అందించినటువంటి ఘనత జగన్మోహన్ రెడ్డిని అటువంటి వ్యక్తికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జి.మాడుగుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒకటవ వార్డులో టిడిపి ఎన్నికల ప్రచారం

భీమునిపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న వేపాడ చిరంజీవిరావు తరపున జీవీఎంసీ ఒకటో వార్డులో 7వ క్లస్టర్ ఇన్‌చార్జ్, విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. స్థానికంగా ఉన్న వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల ఉపాధ్యాయులను కలిసి విద్యావంతులైన చిరంజీవి రావుని ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించుకు న్నట్లయితే ఉపాధ్యాయుల సమస్యల సాధనకు, హక్కుల పరిరక్షణకు పెద్దల సభలో మీ తరుపున వినిపిం చడానికి సరైన వ్యక్తి అని తెలియజేస్తూ వారి ఓటును చిరంజీవి రావుకి వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు తమ్మిన సూరిబాబు, వానపల్లి సత్య, చిలక నర్సింగరావు, పార్టీ నాయకులు మద్దుల దేవుళ్ళు, బడిగంటి నీలకంఠం, జగన్నాథ గణేష్, పిట్ట వెంక ట్రావు, గరే సదానంద, చోడిపిల్లి సాయికుమార్, జోగ సన్యాసిరావు, చేట్ల రమణ, మద్దిల సుబ్బారావు, తాటిపూడి అప్పలరాజు, దండి వెంకటేష్, బంక ప్రసాద్, మణి, పందిరి నాని, మాజీ సర్పంచ్ చిట్టిబాబు, వుట్టి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్లకు స్థలాలు అప్పగించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

రిలయన్స్, ఎయిర్‌టెల్ సెల్ టవర్లకు స్థలాలు వెంటనే అప్పగించాలని సబ్‌కలెక్టర్లు, తహశీల్దార్లను జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం చింతూరు ఐటిడిఎ నుండి జిల్లాలోని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలక్టర్లు, తహశీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టర్ మాట్లాడుతూ ఆయా సంస్థలకు అప్పగించాల్సిన స్థలాలకు సంబంధించి ప్రతిపాదనలు వెంటనే పంపించి మంజూరు చేయాలని ఆదేశించారు. సెల్ టవర్ల స్థలాలను వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని త్వరితగతిన అందజేయాలని, లేకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఎయిర్‌టెల్ ప్రతిపాదనలు రేపు సాయంత్రానికి చేరాలని లేకుంటే సంబంధిత తహశీల్దార్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పివిటిజి ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో 18,074 మందిని నమోదు చేయాల్సి ఉండగా ఆరు వేల లోపు మాత్రమే నమోదు చేయడం పట్ల అసహనం వ్యక్తపరిచిన కలక్టర్ మార్చ్ 15వ తేదీలోగా నమోదులు పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి మొదటి దశ శిక్షణా కార్యక్రమం జిల్లాలో రేపు మంగళవారం నిర్వహిస్తున్నందున శిక్షణకు ఎంపిక చేసిన అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. రీసర్వే, మ్యుటేషన్లను వేగవంతం చేయాలని, తద్వారా అర్హులందరూ వివిధ పథకాల క్రింద లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మ్యూటేషన్లకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసిన 15 రోజుల్లో గ్రామ సభలు నిర్వహించి మ్యూటేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రీ సర్వే సక్రమంగా జరగాలన్నారు. డి.పట్టా భూములకు అనేక విజ్ఞప్తులు వస్తున్నాయని వాటిని పరిష్కరించి డి.పట్టా భూములు కేటాయించాలని సూచించారు. జిల్లాలోని ఐదుగురు నోడల్ అధికారులు ప్రతి రోజు సమీక్షిస్తూ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకూ 20 శాతం కూడా కవర్ కాలేదని ప్రజలను ఎన్నిసార్లు తిప్పించుకుంటారని అసహనం వ్యక్తపరిచారు. సంయుక్త కలెక్టర్ చొరవ తీసుకుని అందరికీ సర్క్యులర్ జారీ చేయాలనీ ఆదేశించారు. స్పందనలో అందిన దరఖాస్తులను నాణ్యవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. రైస్ కార్డులు, ఫించన్లపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మండలాల నుండి జేసి జే.శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు రోణంకి గోపాలకృష్ణ, సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్లు వి.అభిషేక్, శుభం బన్సాల్, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం



భీమునిపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

చిట్టివలస పుట్‌బాల్ గ్రౌండ్‌లో బోర శ్రీనివాసరెడ్డి మహా శివరాత్రి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో భీమిలి వాలీ ప్లేయర్స్ మూడవ స్థానంలో నిలిచారు. వీరికి రూ.4వేల ప్రైజ్‌ను ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేయాలని భావించి తగరపువలసకు చెందిన ప్రముఖ అథ్లెటిక్ ప్లేయర్ మామిడి వెంకటరావుకి తన మెడిసిన్‌కు ఉపయోగపడతాయిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర శ్రీనివాసరెడ్డి, భీమిలి వాలీ క్లబ్ ప్లేయర్స్, వెంపాడ శ్రీనివాసరెడ్డి (వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు) పాల్గొన్నారు.

## విలువలు, నిబద్ధతతో కూడిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు

### -టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

పట్టభద్రుల సమస్యలపట్ల, ఉత్తరాంధ్ర ప్రాంతం పట్ల పూర్తిస్థాయి అవగాహన ఉండి, ఎంతోమంది విద్యార్థులకు తన విద్యాభోదనతో విలువలతో కూడిన విద్యను అందించి అందరి మనసులో స్థానం పొందిన వ్యక్తి వేపాడ చిరంజీవి రావు (ఎకానమి చిరంజీవి రావు) అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బలపర్చిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు విజయాన్ని కోరుతూ భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న స్థానిక పట్టభద్రులను కలుసుకొని మొదటి ప్రాధాన్యత ఓటు(1) వేసి చిరంజీవి రావుని గెలిపించాలని గంటా నూకరాజు కోరారు. సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ సభ్యులను, మరి కొంతమంది పట్టభద్రులను కలసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల తరపున, నిరుద్యోగుల తరపున వారి సమస్యలను దిగువసభలో ప్రశ్నించే చాతుర్యం ఉన్న వ్యక్తి వేపాడ చిరంజీవిరావు అని అన్నారు. గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయునిగా సేవలు మొదలు పెట్టి, స్కూల్ అసిస్టెంట్‌గా, జూనియర్ కళాశాల లెక్చరర్‌గా, డిగ్రీ కళాశాల లెక్చరర్‌గా విశిష్టమైన సేవలు అందిస్తూ కొన్ని వేలమంది విద్యార్థులకు ఆదర్శ ప్రాయుడైన వ్యక్తి అని కొనియాడారు. యూట్యూబ్ ఛానెల్ ద్వారా తనకు ఇష్టమైన ఎకనామిక్స్ సబ్జెక్ట్‌లో అధునాతనమైన అంశాలతో తరగతులను చెబుతూ, ఇంటిపేరుని ఎకానమిగా మార్చుకొని ప్రతీ విద్యార్థి గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న వ్యక్తి చిరంజీవిరావు అని అన్నారు. అర్ధశాస్త్రంలో పుస్తకం రచించి లక్షా ఏభైవేలకు పైగా కాపీలను ప్రచురించిన విద్యావేత్త అని అన్నారు. ఎంతోమందికి వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందుటకు ఆదర్శవంతుడుగా ఎకానమి మాస్టర్ నిలిచారని అన్నారు. ఇలాంటి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి దిగువసభలో అడుగుపెడితే ఉత్తరాంధ్ర వాయిస్‌ని వినిపించే ధీరుడు అవుతారని అన్నారు. పట్టభద్రులు అందరూ ఏకతాటి మీదకు వచ్చి మంచివ్యక్తి, మంచి మనసున్న వ్యక్తి, నిశ్వార్థపరుడు అయిన వేపాడ చిరంజీవి రావుని గెలిపించాలని గంటా నూకరాజు కోరారు.

## స్పందనలో 11 ఆర్జీలు



భీమునిపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

భీమిలి జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 11 అర్జీలు వచ్చినట్లు కమీషనర్ బి.రాము తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం-05, ఇంజనీరింగ్ విభాగానికి-01, యూసీడి విభాగానికి-01, రెవెన్యూ విభాగానికి-03, ప్రజారోగ్యం విభాగం-01 ఆర్జీలు వచ్చాయని, తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని తెలిపారు.

## మా ఇంటి నిర్మాణాలను ప్రభుత్వమే చేపట్టాలి

పద్మనాభం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయితీ ఏనుగులపాలెం గ్రామానికి చెందిన మహిళలైన జి.నాగమణి జి.కుమారి కే.కనకదుర్గలు సోమవారం స్పందన కార్యక్రమంలో మా ఇల్లు నిర్మాణాలను ప్రభుత్వమే చేపట్టాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళ్తే ఏనుగుల పాలెం గ్రామానికి చెందిన నిరుపేద మహిళలైనా మేము ఏనుగులపాలెం గ్రామంలో మెట్టమీద ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీలో పట్టాలు పొంది ఉన్నామని కడు బీదరికంలో ఉండుటచే మాకు కేటాయించిన స్థలాలలో ఇంటి నిర్మాణాలను చేపట్టలేకపోయా మని మాలో ఇద్దరు మహిళలకు భర్తలు చనిపోవుటచే ఆదాయం లేక తినడానికి ఇబ్బందిగా ఉందని అటువంటి పరిస్థితుల్లో ఏ విధంగా ఇంటి నిర్మాణాలను చేపట్టగలమని చేపట్టకపోతే పట్టాలు రద్దు చేస్తామని అధికారులు ఒత్తిడి ఎక్కువగా ఉందని దిక్కుతోచక కలెక్టర్ ఫిర్యాదు చేశామని తెలియపరి చారు. మా భర్తలు చనిపోవుటచే వచ్చే వితంతు పింఛనుతో కుటుంబాన్ని నెట్టుకు వస్తున్నామని మమ్మ ల్ని ఆదుకునే వారు ఎవరూ లేరని మా ఇంటి నిర్మాణాలను ప్రభుత్వమే చేపట్టాలని అది ముఖ్యమంత్రి కలని ముఖ్యమంత్రిని కూడా వేడుకుంటున్నామని దీనిపై అధికారులు దృష్టి పెట్టి ప్రభుత్వం ఇంటి నిర్మాణాలు చేపట్టాలని అధికారులు వేడుకున్నామని తెలియపరిచారు.

## ఇసుక అక్రమ తవ్వకాలపై కలెక్టరుకు ఫిర్యాదు



పద్మనాభం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి పంచాయితీలో అక్రమ ఇసుక తవ్వకాలపై పాండ్రంగి పంచాయితీ వార్డు సభ్యుడైన మహంతి అప్పల రమణ కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో గ్రామంలో ఎడ్లబళ్లతో, టాక్టర్లతో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తీసుకుపోవట వలన గ్రామ సరిహద్దుకు ఉన్న దేవాలయాలు స్మశాన వాటికలు కనిపించకుండా పోతున్నాయని ఈ పరిణామం వలన ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారని ఈ అక్రమ ఇసుక తవ్వకం వలన రోజువారీ టన్నుల్లో ఇసుకను దొంగలించడమే కాకుండా గ్రామ సరిహద్దులను చెరిపేస్తున్నారని స్థానిక అధికార పార్టీ నాయకుల అండతో ఈ ఇసుకను గ్రామాల్లో ఉన్న కల్లాల దగ్గర కుప్పలు కుప్పలుగా పోసి రాత్రివేళ లారీలతో ఎత్తుకుపోయి లక్షల్లో సంపాదిస్తున్నారని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని గ్రామ సచివాలయ సిబ్బంది కూడా చూసి చూడనట్టు ఊరుకుంటుందని పద్మనాభ మండల కార్యాల యం ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పద్మనాభం పోలీస్ స్టేషనుకు తెలియపరచినా పట్టించు కోవడంలేదని కలెక్టరుకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక తరలికుండా అరికట్టి చేయాలని అధికారులను కోరారు.

## ఘనంగా ఎల్లమ్మ జాతర



ఆనందపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలో పొడుగుపాలెం గ్రామంలో రెండు రోజులుపాటూ జరిగిన ఎల్లమ్మతల్లి జాతర అంగరంగ వైభవంగా గ్రామస్తుల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ఉన్న ఏడు గ్రామాల ప్రజలు తండోపదండలుగా వచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో మొక్కలు చెల్లించుకున్నారు. పండుగలో ఎటువంటి అవాంఛనీయుల సంఘటనలు జరగకుండా ఎస్ఐ నరసింహమూర్తి ఎస్సై శ్యాంసుందర్ తమ బృందంతో ప్రజలకు రక్షణ కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చందకలక్ష్మి, సూరిబాబు, నాయకులు చందక అప్పలస్వామి షినగం రామారావు, బంటుపల్లి మని శంకర్ నాయుడు, నాయకులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించారు.

## అభివృద్ధి పనుల పరిశీలన



భీమునిపట్నం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

విశాఖపట్నం నుంచి వచ్చే భీమిలి బీచ్ రోడ్డు జరుగుతున్న అభివృద్ధి, భీమిలి బీచ్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరిశీలించడం జరిగింది.

## కోరాడ పంచాయితీ గెద్దపేట గ్రామంలో వైద్య శిబిరం



పద్మనాభం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కోరాడ పంచాయితీ గెద్దపేట గ్రామంలో సోమవారం ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కుష్టి వ్యాధిగ్రస్తులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి విచ్చే సిన వ్యాధిగ్రస్తులకు లెపర్సీ సొసైటీ సంస్థ ఫిజియో థెరపిస్ట్ ఏ.అఖిల ఎంసిఆర్ చెప్పులు పంపిణీ చేశారు. బిఈడిటి ఆర్ఇఎస్‌సిఎం ఈ సంస్థ ప్రతినిధి డీఈవో వి.గురునాథరెడ్డి మాట్లాడుతూ ఫైలేరియా లెపర్సీ వల్ల ఏర్పడే అంగవైకల్యంకు తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యాధి ప్రారంభ దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తగు సూచనలు సలహాలను గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ కోండ్రోతు శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ట్రైబల్ యూత్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రాం



అరకులోయ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల జాతీయ సేవాపథకం యూనిట్ 1,2 వాలంటీర్లు ఫిబ్రవరి 15 నుంచి 21 వరకు హర్యాణాలో జరిగిన 14వ ట్రైబల్ యూత్ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రాంకు హాజరై అక్కడ జరిగిన సాంప్రదాయ వస్త్ర ప్రదర్శనలో తృతీయ స్థానం సంపాదించారని కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కె.భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్ రామకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వలన విద్యార్థులలో మరింత జ్ఞానం వృద్ధి చెందుతుందని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసి వివిధ గిరిజన సాంప్రదాయాలపై అవగాహన పొందే అవకాశం రావడం వాలంటీర్ల అదృష్టం అన్నారు. కళాశాల ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, జి.సుజాత, విఆర్ఐ ప్రసాద్, ఎన్.నాగేశ్వరరావు, ఎం.అనితకుమారి, బి.గురయ్య పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందాం :ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రులు నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థిగా బరిలో దిగిన సీతంరాజు సుధాకర్ను గెలిపించుకునే బాధ్యత మనందరిపైన ఉందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, పాయకరావుపేట నియోజకవర్గం శాసన సభ్యులు గొల్ల బాబురావు పార్టీ శ్రేణులకు పట్టభద్రులకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టభద్రులతో ఎస్.రాయవరం మండలంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బాబురావు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలిపించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూక నాయుడు, మామిడి చంటి, శ్రీపతిరాజు, నాగరాజు తదితరులు ఉన్నారు.

## సీఎం జగన్ హయాంలో ఉపాధ్యాయులకు అన్యాయం

### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. సామాన్య ప్రజలు జగనన్ను నమ్మి మోస పోయారంటే ఒక అర్థం ఉంది కానీ చదువు చెప్పే ఉపాధ్యాయులు మోసపోయారని బాధేసిందన్నారు. ఉపాధ్యాయులను వైన్ షాపుల వద్ద కాపలా పట్టిన ఘనత జగన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల ముందు జగన్ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోగా సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. పీఎఫ్ సొమ్ము ఇతర పనులకు వినియోగించే పరిస్థితి ఉందన్నారు. శాడిస్టు ముఖ్యమంత్రి తప్పుడు నిర్ణయాల వల్లే రాష్ట్రానికి ఈ దుస్థితి వచ్చిందన్నారు కావున ఉపాధ్యాయులందరూ మార్చి 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి చిరంజీవిరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## పాము కాటుకు చిన్నారి మృతి

యలమంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పట్టణంలోని రైల్వే గేట్ వద్ద వినాయకుడు గుడి సమీపంలో చిన్నారి పాముకాటుకు గురైంది. దీనిని గ్రహించిన వెంటనే ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్య అధికారులు తెలిపారు.



గవర్నర్ కోట నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన మత్స్యకార జాతీయ నాయకురాలు కర్రి పద్మశ్రీని కలిసి సత్కరించిన రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ సోడుపల్లి శ్రీను ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)





టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రలో భాగంగా చంద్రగిరి వద్ద లోకేష్‌ను రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత కలిశారు. ఆయనతో పాటు పాదయాత్రలో పాల్గొన్న దృశ్యం (నక్కపల్లి ప్రభాతవార్త)

# తాటాకు బుట్టల్లో వెంకన్న లడ్డూలు

>>విజయరామ్ చర్చించారు. ఈ బుట్టల ధరలు ఏమేరకు ఉం టాయనేది నిర్ణయించలేకపోయినా ఈ తాటాకు బుట్టల్లో భక్తులు సులభంగా లడ్డూప్రసాదాలను తీసుకెళ్లే వీలుకలుగుతుంది. దాదాపు మూడునాలుగు దశాబ్ధాల క్రిందట దేశంలోని పలు రాష్ట్రాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో తయారుచేసే బెల్లంను, తాటిబెల్లం ముద్దలను ఇలా తాటాకుబుట్టల్లో ఉంచేవారు. నేటికీ తమిళనాడు రాష్ట్రం, సరిహద్దు ప్రాంతాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో బెల్లం ముద్దల నిల్వ, పూలమాలలు, పుష్పాలకు పరిమితంగానే తాటాకుబుట్టలు విని యోగంలో ఉన్నాయి. ఈ బుట్టల్లో లడ్డూలు కూడా విరిగిపోకుండా తగిన భద్రత ఉంటుంది. ఎంతదూరం తీసుకెళ్లినా లడ్డూప్రసాదం నాణ్యత, రుచి మారదు. అయితే ఇప్పటికిప్పుడు పలు రాష్ట్రాల్లోని చేతివృత్తుల వాళ్ల గాక ఆంధ్రప్రదేశ్, తెలంగాణా,తమిళనాడు రాష్ట్రాల్లో తాటాకు బుట్టలు అవసరమైన మేరకు సరఫరా చేయగలుగుతారా! అనే సంశయం కలుగుతోంది. రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు సరాసరి రోజుకు 30వేల తాటాకు బుట్టలు అవసరమవుతాయి. అంతేగాక ఈ తాటాకు బుట్టలు ఎక్కడెక్కడ నుంచి తెప్పించాలనే ప్రశ్నలు వ్యక్తమవు తున్నాయి.తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు పూర్తిస్థాయిలో కఠిన చర్యలు తీసుకుని ప్లాస్టిక్ వినియోగం నిషేధంలో టిటిడియేగాక భక్తులు కూడా సఫలీకృతులయ్యారు. మంచినీళ్ల సీసాలు కూడా ప్లాస్టిక్‌వి వినియోగించడం పూర్తిగా నిషేధించారు. ఆ స్థానంలో గాజుసీసాల నీళ్లను భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ధర కొంత ఎక్కువే అయినా భక్తులు తప్పదన్నట్లు గాజుసీసా నీటిపై ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో లడ్డూప్రసాదాలకు ప్రకృతి సిద్ధంగా తాటాకు బుట్టలు విని యోగించాలని టిటిడి నిర్ణయించడం ఆశయం మంచిదే అయినా అవసరమైన మేరకు,శాశ్వతంగా వీటి సరఫరా జరు గుతుందా? సఫలీకృతులవుతారా!అనే సందేహాలు మాత్రం అటు టిటిడి వర్గాల్లో ఇటు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి. వీటి ధర కూడా 5,10,20లడ్డూలు పట్టే బుట్టలకు 20రూపాయల లోపు ఉంటేనే భక్తుల నుంచి ఆదరణ ఉంటుంది. లేకుంటే జనపనారతో (జూట్)తయారైన సంచులు తిరుమల లడ్డూ వితరణశాలలో అందుబాటులో ఉన్నా ,ధర ఎక్కువ కావడంతో సామాన్యభక్తుల నుంచి పెద్దగా ఈ సంచులకు ఆసక్తిచూపడం లేదు.

**గ్రీన్‌మంత్ర కవర్లు, జ్యూట్‌సంచులకు తగ్గిన ఆదరణ!:** తిరుమలలో పర్యావరణ పరిరక్షణతోబాటు ప్లాస్టిక్ వినియోగం నిషేధిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకున్న నిర్ణయంపై మూడు సంవత్సరాల క్రిందట భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా అమలులో సఫలీకృతులయ్యారు. ప్లాస్టిక్ సంచుల నిషేధంలో లడ్డూలకు టిటిడి వినియోగించిన కవర్లను పూర్తిస్థాయిలో ఆపేశారు. అంతేగాక ఆ స్థానంలో కాగితపు సంచులను 5,10 లడ్డూలు పట్టేలా అందుబాటులో తీసుకువచ్చారు. ఈ సంచులు లడ్డూలు బరువు ఎక్కువ కావడంతో చిరిగిపోయి లడ్డూలను తీసుకెళ్లేందుకు భక్తులకు కష్టంగా మారింది. దీంతో వీటి సరఫరాను నిలిపివేసిన టిటిడి జనపనారతో తయారైన కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని జ్యూట్ సంచులను లడ్డూ వితరణశాలలో భక్తులకు విక్రయించారు. వీటి ధరలు అమాంతం 5లడ్డూలసంచి 25 రూపాయలు,10లడ్డూల సంచి 30రూపాయలు, 15లడ్డూలు పట్టే సంచి 35 రూపాయలు, 25 లడ్డూలు పట్టే సంచి ఏకంగా 55రూపాయలు ధర ఉన్నాయి. దీంతో సామాన్యభక్తులు కవర్లపైనే ఆధారపడ్డారు. ఆ తరువాత రెండేళ్లుగా తిరుమలకు భక్తులు ప్లాస్టిక్ కవర్లు తీసుకురావడం కూడా నిషేధించడంతో డిఆర్‌డిఓ ఆధ్వర్యంలో పర్యావరణహితంగా శ్రీవారి లడ్డూప్రసాదాల కవర్లు విక్రయాలు జరుగుతున్నాయి. ఈ కవర్లు ధర 3, 6,10రూపాయల వరకు ఉండటంతో ఈ కవర్లలో లడ్డూలు ఉంచినా నెయ్యి కవరుకు అతుకుపోతోంది. ఈ సంచుల వినియోగంపై భక్తులు పెద్దగా సుముఖత చూపడం లేదు. ఈకవర్లనుభూమిలో వేసినా తులసిమొక్క పుట్టుకొస్తుందని ప్రచారం కూడా చేశారు. అయినా భక్తులు మాత్రం ఈ కవర్ల వినియోగానికి ఆదరణ చూప లేదు. ఇప్పుడు తాటాకుబుట్టలు లడ్డూలకు వినియోగించాలని టిటిడి వినూత్నంగా ఆలోచన మంచిదేఅయినా అవసరమైన మేరకు ఎక్కడ నుంచి సరఫరా చేసుకుంటారనేది అనుమానమే.మరీ ఈ ఆలోచనఎంతవరకు సఫలీకృతమవుతుందనేదికూడా రానున్నరోజుల్లో గమనించాల్సిందే.

# ప్రతిభకు పట్టం కట్టండి : జిల్లా అధ్యక్షులు నాగజగదీష్



అనకాపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఆ నాలుగు సంవత్సరాల పాలనలో జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ యువకులను విద్యావంతులను కాంట్రాక్టు ఉద్యోగులను ముమ్మాటికి నట్టేట ముంచేసాడు.ప్రతిభకు పట్టం కట్టి ప్రతిభావంతుడు అయిన వేపాడ చిరంజీవిరావు శాసనమండలికి పంపడం ద్వారా అతను మన తరుపున గొంతు విప్పి మన తరుపున పోరాడడానికి అవకాశం ఉందని జిల్లా అధ్యక్షులు జగదీష్ అన్నారు. ఈ సమాజం చాలా ఇబ్బందదులను ఎదుర్కొంటుందని దానికి గల కారణం అశాంతిని రగిలించే చెడ్డ వ్యక్తుఉ కాదు మంచి వ్యక్తుల మౌనం అన్న నెపోలియన్ మాటలు ఈనాటి నవా వ్యంధ్రప్రదేశ్‌లోని జగన్‌రెడ్డి పాలనలో పరిస్థితులకు సరిగ్గా సరిపోతున్నాయని ఈ విపత్కర పరిస్థితని అధిగమించడం ఒక తెలుగుదేశంపార్టీకే సాధ్యమని, ప్రతిభా వంతులు, విద్యార్థులు,యువజనులు, ఉపాధ్యాయుల, విశ్రాంతి ఉద్యోగులు ప్రస్తుత పనిచేస్తున్న ఉద్యోగులు మేధావి వర్గం అందరూ ఆలోచించి మేధస్సుకు ప్రతిభకు పట్టం కట్టండని జగదీష్ యువతరానికి పిలుపునిచ్చారు. సోమవారం తెలుగుదేశంపార్టీ శాసనమండలి ఉత్తరాంధ్ర అభ్యర్ధి వేపాడ చిరంజీవిరావు విజయాన్ని కోరుతూ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, అనకాపల్లి జిల్లాతెలుగుదేశంపార్టీ అనుబంధ సంస్థల కన్వీనర్లు, ముఖ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపన్యసించారు.భోజన విరామసమయంలో గాంధీనగర జీవిఎంసిహైస్కూల్, సంయుక్త జూనియర్‌కళాశాల అధ్యాపకులనుకలిసి తెలుగుదేశంపార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును మీ విలువైన ఓటును వేయాల్సిందిగా జగదీష్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంద్రేగుల సత్యనారాయణ, బుద్ద కాశీవిశ్వనాధ్‌సూరే సతీష్‌బొడ్డేడ మురళీ, వేదుల సూర్యప్రభ, కోట్ని రామకృష్ణదొడ్డి జగదీష్, మళ్ళ గణేష్‌సాలాపు నాయుడు, విల్లూరి రమణబాబు, మళ్ళ శివన్నారాయణ, దూలం ప్రసాద్, మారిశెట్టి శంకర్రావు,కుప్పిలి జగన్మోహన్ బోడివెంకట్రావు, దాడి వీరవెంకటఅప్పారావు, చదరం శివ పెంటకోట వరప్రసాద్, బుద్ద భువనేశ్వరరావు, సమ్మిట్ రామకృష్ణ, గుర్రాల వాసు విల్లూరి రమణబాబు, కర్రీ మల్లీశ్వరావు, జామిరాజు, పోలిమేర నాయుడు, షేక్ ఖాదర్ భరణికాన శ్రీనివాసరావు, బుద్ద విశ్వనాథం, మళ్ళ అచ్చయ్య, పీలా శ్యామ్, పోలిమేర నాయుడు, గొర్లెనూకరాజు, పెంటకోటశివరాం, బొడ్డేడ నూకరాజు, కాంద్రేగుల సత్యనారాయణ, రీసు అప్పలాచారి, బుద్ద కాశీ విశ్వనాధ్ పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర నిరుద్యోగ, యువత సమస్యలు పరిష్కారం అవ్వాలంటే టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

## -జగన్‌రెడ్డి ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు - పరిశీలకులు దాట్ల సుబ్బరాజు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



అనకాపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలోని నిరుద్యోగుల, యువత సమస్యలు పరిష్కారం కావాలంటే టిడిపి బలపరిచిన అభ్యర్థి డా.వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని పరిశీలకులు దాట్ల సుబ్బరాజు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలతోనే వైకాపా ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని అన్నారు. ఈ రోజు అనకాపల్లి పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణఅధ్యక్షతన జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షా సమావేశంలో ముఖ్య అతిధిగా ముమ్మిడివరం మాజీ శాసనసభ్యులు, అనకపాల్లి ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు దాట్లసుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యావంతులు, టిడిపి అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు మాస్టారును మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలనికోరారు. 2024 ఎన్నికల్లో గెలవడానికి ఎమ్మెల్సీ ఎన్నికలే సమీ ఫైనల్స్ అని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. ఈ కార్య క్రమంలో అనకాపల్లినియోజకవర్గ తెలుగదేశంపార్టీ నాయకులు కోట్ని బాలాజీ, మాదంశెట్టి నీలబాబు, కాయల మురళీ, బిఎస్ఎంకె జోగినాయుడు, కొణతాల శ్రీనివాసరావు, పోలారాపు త్రినాథ్, సబ్బవరపు గణప్త్, ఆల్ల రామచంద్రరావు, సంకార్లపద్మలతా, కొణతాల రత్నకుమారి, దనాల విష్ణుచౌదరి, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు,సిద్ధిరెడ్డిసూర్యనారాయణ, ఎంఎస్ఎన్ తలారి,కాశీనాయుడు, కర్రీబాబీ, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు, తెలుగుయువత సభ్యులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# కష్టాలను మయమరిపించేవి హాస్యం, సంగీతం

## జూనియర్ రాజుబాబుకు ఘనసత్కారం



జగదాంబ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఎంటిఆర్ సినీ సాంగ్స్ సంగీత సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు ఎం.త్రినాధరావు నేతృత్వంలో నిర్వహించిన హాస్యచిత్రాల సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం నవ్వులు కురిపించాయి. పలు చిత్రాల్లోని హాస్య సన్నివేశాలతో కూడిన హాస్య పాటలను ఘంటసాల, ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం తదితర గాయనీ, గాయకులు ఆలపించిన పాటలను సంస్థ గాయనీ, గాయకులు మధురంగా ఆలపించి సంగీత ప్రియులను కడుపుబ్బ నవ్వుకునేలా మధురంగా పాటలను ఆలపించారు. ఈ సందర్భంగా జూనియర్ రాజుబాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అతిధులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ హాస్యంలో ఆరోగ్యం చేకూరుతుందని, అంతేకాకుండా సంగీతం మానసిక ఆనందంతోపాటు ఆరోగ్యాన్ని పెంచుతుందన్నారు. అంతేకాకుండా కష్టాలను ఆక్షణంలో మయమరిపించే శక్తి హాస్యానికి,సంగీతానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్‌నిర్మాణ్‌సంస్థ ఎండి విజయ్‌కుమార్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్,కళాసంఘాల గౌరవాధ్యక్షులు కొణతాలరాజు, ఘంటసాలస్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేసన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నాతిరుమలరావు,సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, రుద్రరాజు,గాయకులు ఎం.త్రినాధరావు మహమ్మద్‌ఖాన్,కామెడీ క్రియేటర్ కోరుకొండరంగారావు, అధిక సంఖ్యలో సంగీతప్రియులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవల్లో దేశంలోనే ఏపీ టాప్

5వపేజీ తరువాయి

విప్లవాత్మక సంస్కరణలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ం వైద్య సేవల్లో దేశంలోనే అగ్రగామిగా ఉందని అన్నారు.

**పారిశ్రామిక వృద్ధి రేటులో దేశంలోనే ఏపీ టాప్:**

2021-22 లో దేశంలోనే అత్యధికంగా 12.78శాతం పారిశ్రామిక వృద్ధి కేటుతో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన నిలిచిందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సులభతర వాణిజ్య రా ్యంకుల్లో వరుసగా మూడేళ్లుగా ఏపీ దేశంలోనే మొదటి ర్యాంకు సాధిస్తు చరిత్ర సృష్టించిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 974కిలోమీటర్ల సుదీర్ఘతీర ప్రాంతంతో మలేషియా సింగపూర్ వంటి తూర్పు దేశాలకు ముఖద్వారంగా ఉందని ప్రస్తుతం ఉన్న 6 పోర్టులకు అదనంగా మరో 4పోర్ ్టలు నిర్మాణం జరుగుతోందని అన్నారు. అలాగే పారిశ్రామిక కారిగార్ల ఏర్పాటు అందుబాటులో 46555 ఎకరాల భూమితో పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ ఎంతో అనుకూలంగా ఉందని అన్నారు.

**పీఎం కిషాన్ పథకంతో రైతులకు లబ్ధి:**

పీఎం కిషాన్ పథకం కింద ప్రధాని నరే ంద్రమోదీ 16800కోట్లు విడుదల చేసి వ్యవసాయ రంగానికి చేయూత అందించారని విజయసాయిరెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా 8కోట్ల మంది రైతులు ఆర్థిక సహకారాన్ని అందుకున్నారని అన్నారు. ఒక్కో రైతు ఖాతాలో రూ.2వేల జమ అయ్యాయని అలాగే ఈ పథకం కింద అర్హత గల రైతులు సంవత్సరానికి రూ. 6వేల లబ్ధి పొందతున్నట్లు తెలిపారు. ప్రధాని నరేం ద్ర మోదీ మానస పుత్రిక అయిన పీఎం కిషాన్ పథకం ఎంతో అభినందనీయమని అన్నారు.

**ప్లాస్టిక్ నిషేధంలో ఏపీ ఆదర్శం :**

ప్లాస్టిక్ సంచులు వాడకాన్ని నిషేధించి క్లాత్ బ్యాగులను వినియోగించాలని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు చేసిన విజ్ఞప్తి ని అభినందిస్తున్నానని విజయసాయిరెడ్డి అన్నారు సింగల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగులు ప్లాస్టిక్ ఫ్లెక్సీల వాడకాన్ని నిషేధిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యవరణ నష్ట నివారణ చర్యల్లో దేశంఓనే ముందుందని అన్నారు. అయితే వీటిపై ఆధారపడ్డ వ్యాపారులకు ప్రత్యామా ్నయాలు ఆదాయ మార్గాలు కల్పించి వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని ఆయన కోరారు.

# ఆత్మహత్యకు యత్నించిన ఇద్దరిని రక్షించిన విశాఖ పోలీసులు

5వపేజీ తరువాయి

కనిపెట్టి కౌన్సిలింగ్ ఇప్పించి తల్లిదండ్రులకు అప్పగించారు.

**లోన్ యాప్ బారిన పడి...**

నగరానికి చెందిన ఓ వ్యక్తిని లోన్ యాప్ ద్వారా రుణం తీసుకొన్నాడు. అయితే అన్ మొత్తం కంటే అధిక మొత్తం వసూలు చేసి, మరింత నగదు చెల్లించాలని అతడి ఫోటోలు మార్ఫింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు పంపడంతో మనస్థాపానికి గురైయ్యాడు. దీంతో బాధితుడు ఆత్మహత్యకు సిద్ధమై సోషల్ మీడియా ద్వారా సదరు విషయాన్నీ తెలియజేస్తూ పోస్ట్ పెట్టాడు. సమాచారం తెలుసుకొన్న పోలీసులు వ్యక్తిని కనిపెట్టి సమస్యకు పరిష్కారం చూపిస్తామని కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం బాధితుడు సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుతో ఇవ్వగా మోసపూరిత యాప్‌పై కేసు నమోదు చేశారు. సకాలంలో స్పందించి ఇద్దరి ప్రాణాలు కాపాడిన పోలీసు సిబ్బందికీ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ అభినందించారు,

# వైసీపీ విజయానికి కార్యకర్తలు కంకణబద్ధులు కావాలి

5వపేజీ తరువాయి

సోమవారం ఏర్పాటు చేసిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 13వ తేదీన జరగనున్న ఎమె ్మల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి విజయానికి అలాగే 2024లో జరగనున్న సార్వతిక ఎన్నికలలో వైసీపీ గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాలుగా సంక్షేమ పథకాలను అన్ని వర్గాల వారికి అందజేస్తున్నారని చెప్పారు. అర్హత ఉండి పథకాలు అందని వారిని గుర్తించి వారికి కూడా లబ్ధి అందేలా చేస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి అందేలా చేస్తామని సుబ్బారెడ్డి చెప్పారు. రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగన్మోహన్‌రెడ్డి పై ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అవి అసత్యాలని ప్రజలకు తెలియజేయావలసిన బాధ్యత పార్టీ శ్రేణులకు కన్వీనర్లుకు గృహసారదులకు ఉందని ఆయన చెప్పారు. సంక్షేమ పథకాలు గురించి కన్వనర్లు, గృహసారధులు ఇంటింటికి వెళ్లి వివరించాలని ఆయన కోరారు. వైసీపీ తిరిగి అధికారంలోకి రాకపోతే పథకాలనీ ్న నిలిచిపోతామని ఆయన అన్నారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని దీనివలన ఉత్తరాంధ్ర విశేష అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉటుందని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ గెలిపించి, 2024 ఎన్నికల్లో వైసీపీదే విజయమన్న సంకేతాలు ప్రజలకు అందించాలని సుబ్బారెడ్డి సూచించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గడచిన నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి పార్టీ కన్వీనర్లు గృహ సారధులు ఇంటికి వెళ్లి వివరించాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనకాపల్లి నియోజకవర్గంలో 4,711 ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌రే అనకాపల్లి నియోజకవర్గంలో నుంచి అత్యధిక ఓట్లు లభించే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. మార్చి 18వ తేదీ నుంచి సచివాలయ కన్వీనర్లుకు గృహ సారధులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ ఎన్నికలను ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అందువల్ల పార్టీ శ్రేణులు సుధాకర్ విజయానికి కష్టపడి పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవాలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు మంత్రి అమర్నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ భీశెట్టి వెంకటసత్యవతి మాట్లాడుతూ ప్రజల బాగోగులను తెలుసుకునే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో నిరుదో ్యగ సమస్యను పరిష్కరించేందుకు అనేక పరిశ్రమలను తీసుకువస్తారని తెలిపారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ పార్టీలో జెండా మోసే వారికి న్యాయం జరగాలని కోరారు. పార్టీ సీనియర్ నాయకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలన్నీ లబ్ది దారులకు నేరుగా అందజేస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. దీనివలన జగన్మోహన్‌రెడ్డి 25సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉంటారని ఆయన అన్నారు. సచివాలయం సిబ్బంది పరిఘనలోని తీసుకోవాలని ఆయన కోరారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకొని జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా అందిస్తామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ తమకు పదవులు రాలేదని పార్టీ శ్రేణులు సుధాకర్ మాట్లాడుతూ తమకు పదవులు రాలేదనిపార్టీ శ్రేణులు నిరావ చెందకూడదని విజ్ఞప్తి చేశారు. అందరికీ ఎప్పుడో ఒకప ్పడు అవకాశాలు వస్తాయని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగే ఓటింగ్ విషయంలో ఓటర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే పార్టీ 30ఏళ్ల పాటు అధికారంలో ఉంటుందని ఆయన చెప్పారు. పార్టీ సీనియర్ నాయకుడు జైవీర్ విద్యార్థుల సమస్యల గురించి ప్రస్తావించారు. ఈకార్యక్రమానికి అనకాపల్లి వైఎస్ఆర్సిపీ పట్టణ అధ్యక్షులు జానికిరామరాజు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో వైస్సీర్సీపీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు కార్పొరేటర్లు జాజుల ప్రసన్న లక్ష్మీ, లక్ష్మీ సౌజన్య మందపాటి సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ పలక యశోధ రవి, కసంకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్యనాయుడు, జడ్పి వైస్ చైర్‌పర్సన్ పలక యశోధ రవి, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, జడ్పీటీసీ కోఆప్షన్ మెంబెర్ జోసెఫ్, మళ్ల బుల్లిబాబు, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## ఎన్నికలపై వచ్చు ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి : ఎన్నికల పరిశీలకులు సిద్ధార్థ జైన్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల పరిశీలకులు సిద్ధార్థ జైన్ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, సీపీ సీహెచ్ శ్రీకాంత్‌తో కలిసి ఆరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ ఎన్నికల కంటే చాలా భిన్నమైనవని, బ్యాలెట్ పద్దతిలో జరుగు ఈ ఎన్నికలకు పూర్తి సన్నద్ధతతో ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థుల జాబితా ఖరారు అయినందున ఇకపై పోలింగ్ ఏర్పాట్ల పనులు పూర్తి స్థాయిలో ఎటువంటి సమస్యలు లేకుండా చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనలు అభ్యర్థులు అందరూ పాటించేటట్లు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటర్లు అందరూ ఓటు వేసేందుకు మంచి వాతావరణం కల్పించాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి వచ్చు ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అభ్యర్థుల ప్రచారం కొరకు పొందు అనుమతుల సేవలు అన్ని ఒక్క చోటే ఏర్పాటు చేసి సత్వరమే మంజూరు చేయాలని ఆదేశించారు. ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లి కార్జున మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికకు అభ్యర్థులు ఖరారు అయినందున పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఓటర్లకు ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాస్‌మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోసూరి శ్రీనుకు సత్కారం

## విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షునిగా కోసూరి

నక్కపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



నక్కపల్లి విశ్వబ్రాహ్మణ సంఘానికి అధ్యక్షులుగా నక్కపల్లి పట్టణానికి చెందిన కోసూరి శ్రీనివాసరావు (సెల్ శ్రీను)ను సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా దవరసింగి అచ్చన్న, శివార్చన సత్యనారాయణ, మండల శాఖ అధ్యక్షులు మొల్లేటి రాజు, కొమ్మోజు వెంకటరావు, కోమ్మోజు శ్రీనువాసరావు, మొల్లేటి చిన్న, కార్యదర్శి లంక సురేష్, బోగి పాటి త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఘనంగా శ్రీనును సత్కరించారు. శ్రీను పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి కావటంతో మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ నాయకులు కె.వి.సత్య నారాయణ, అడ్డూరిలోవరాజు, మీసాల బాబులు, పెదిరెడ్డి రమేష్, నడిగట్ల రమణ, అల్లాడ సన్యాసిరావు, బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావులు ఉన్నారు.

# ప్రీతి ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మెడికో కళాశాల విద్యార్థిని ప్రీతి మరణం అత్యంత బాధకరం అని, ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రీతి చనిపోవడం మనసును తీవ్రంగా కలిసివేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రీతి హత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, ఫిర్యాదు చేయగానే ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ దారుణ చోటు చేసుకుందన్నారు.

# సమాచార కమిషనర్లను వెంటనే నియమించాలి

## తెలంగాణ గవర్నర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖాళీగా వున్న సమాచార కమిషనర్ల స్థానాలలో కొత్త వారిని వెంటనే నియమించాలని గవర్నర్ తమిళిసైని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సోమవారం లేఖ రాశారు. ఈ నెల 24వ తేదీన రాష్ట్ర సమాచార కమిషనర్లు అందరు తమ పదవీకాలం పూర్తి చేసుకున్నారని ఆయన తెలిపారు. దీనిపై మూడు నెలల కిందటే సమాచార కమిషనర్లు ప్రభుత్వానికి లేఖ రాశారని, తమ గడువు ముగిసేలోగా కొత్త వారిని నియమించాలని వారు కోరారని పద్మనాభ రెడ్డి తెలిపారు. అయితే ఈ విషయంలో సర్కారు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకుండా పోయిందని ఆయన తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సమాచార శాఖ కమిషనర్‌తో పాటు కమిషనర్ల నియామకం జరిగి వుండాల్సి వుందని, కానీ ఈ విషయంలో సర్కారు సవ్యంగా వ్యవహరించలేదని ఆయన విమర్శించారు. దీనిపై తమ సంస్థ కూడా సర్కారుకు అనేకమార్లు లేఖలు రాసిన పట్టించుకోలేదని ఆయన వెల్ల డించారు. చివరకు కోర్టు ఆదేశాల మేరకు 2017లో రాష్ట్రంలో సమాచార కమిషన్‌ను ఏర్పాటు చేసిన సర్కారు ముఖ్య సమాచార కమిషనర్‌గా ఒక అధికారిని నియమిం చగా 2020లో ఆయన పదవీ విరమణ చేశారని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి తెలిపారు. అప్పటి నుంచి ఈ కీలక పదవీ ఖాళీగా వుందని, ప్రస్తుతం సమాచా ర కమిషనర్లు కూడా పదవీ విరమణ చేయడంతో అన్ని పోస్టులు ఖాళీ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ విషయంలో సర్కారు కొన్ని నెలల ముందుగానే సన్నాహాలు చేయాల్సి వున్నా సరిగ్గా వ్యవహరించలేదని ఆయన పేర్కొన్నారు. సమాచార కమిషన్‌లోని అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేసేలా సర్కారుకు సూచించాలని ఆయన గవర్నర్ తమిళిసైని కోరారు.

# సంగారెడ్డిలో యువకుడి దారుణ హత్య

## కాళ్లు, చేతులు కట్టేసి రిజర్వాయర్‌లో పడేసిన గుర్తుతెలియని వ్యక్తులు



చాకలి మధు (ఫైల్)

**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఓ యువకుడిని దారుణంగా హత్యచేసి కాళ్లు, చేతులు కట్టివేసి రిజర్వాయర్‌లో పడవేసిన సంఘటన ములుగు మండల పరిధిలో సోమవారం వెలుగు చూసింది. ఈ సంఘటనకు సంబంధించి ములుగు ఎస్ఐ రంగకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన చాకలి మధు(26) ఐదు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లాడని కుటుంబసభ్యులు తెలిపారు. కాగా సోమవారం మధు మృతదేహం కొండపోచమ్మ రిజర్వాయర్‌గా తేలడంతో గమనించిన కొందరు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మధు మృతదేహం మెడకు, కాళ్లకు, చేతులకు వైరుతో రాయికట్టి రిజర్వాయర్‌లో పడవేసినట్లు గుర్తించారు. రిజర్వాయర్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం కావడంతో ఈ వార్త సోషల్ మీడియాలో వచ్చింది. మృతదేహం చేతిపై ఉన్న టాటూను గుర్తించిన కుటుంబసభ్యులు ఇక్కడికి చేరుకొని వారి కుమారునిగా నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా సంఘటన విషయం తెలుసుకున్న గజ్వేల్ ఎసిపి రమేష్, గజ్వేల్ రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి రిజర్వాయర్ వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.

# సిఎంకు లోకేష్ రివర్స్ ఆఫర్

**చంద్రగిరి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** సిఎం జగన్‌కు రివర్స్ ఆఫర్ ఇస్తున్నట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, తొండవాడ వద్ద సోమవారం టిడిపి ఆధ్వర్యంలో యువగళం పాదయాత్ర బహిరంగ సభ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రను ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తు న్నట్లు ఆరోపించారు. జగన్ తన ఎన్నికల హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసినట్లయితే నా మైక్ ఇచ్చేస్తానంటూ ఇదే నా రివర్స్ ఆఫర్ అన్నారు. యువగళానికి యువత నుండి విశేష స్పన రావడంతో అనేక అడ్డంకులు స ృష్టిస్తున్న జగన్ వెయ్యి మంది పోలీసులు, 20 ఎస్ఐలు, 10 సిఐలు, 6 మంది డిఎస్పీలు, ఒక వజ్ర వాహనం, మూడు డ్రోన్‌లు, ఇంటలిజెన్స్ అధి కారులను నిఘా పెట్టారన్నారు. అయితే యువతకు నువ్విస్తానన్న 2.30 లక్షలు ఉద్యోగాలు, ఏడాదికి 6500 పోలీసు పోస్టుల భర్తీ, మెగా డిఎస్సీతో ఉపాధ్యాయు పోస్టుల భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ మహిళలకు 45 ఏళ్ళకే ఇస్తానన్న పింఛన్, ఇంట్లో ఎంత మంది పిల్లలు వున్నా అందరికీ అమ్మఒడి, పోలీసులకు పెండింగ్‌లోవున్న టిఏ, మెడికల్ బిల్స్ ఇస్తే నా మైక్ ఇచ్చేస్తానంటూ ఛాలెంజ్ చేశారు. ఒక దశలో జనం స్పందన చూసి చిరునవ్వుతో మీసం మెలివేయడంతో సభ హోరెత్తింది. దళితుల ఓట్లతో గెలిచిన వైసిపి ప్రభుత్వం దళితులను హత్య చేసి డోర్ డెలీవరీ చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. రాష్ట్రానికి అతిపెద్ద సైకో అయిన జగన్ జిల్లాకో సైకోను తయారు చేశారంటూ దుయ్యబట్టారు. చిత్తూరు జిల్లా సైకో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన నియోజకవర్గంలో మద్యంపై ప్రశ్నించిన దళితుడిని రాత్రికి రాత్రే మట్టుబెట్టారంటూ ఆరోపించారు. జగన్ ప్రమాణ స్వీకారం ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రంగా అభివర్ణించిన ఆయన కుచ్చులూరులో 51 మంది, విశాఖ ఎల్జీ పాలీమర్‌లో 10 మంది, రాజంపేట వద్ద అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 62 మంది అశువులుబాశారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కడప స్టీల్ ప్లాంట్‌కు రెండు సార్లు భూమి పూజ చేసిన జగన్ 20 వేల ఉద్యోగాలను కేవలం 6 వేలకు కుదించారన్నారు. అమరరాజా కంపెనీ తెలంగాణకు తరలిపోవ డంతో మన యువత దాదాపు 20 వేల ఉద్యో గాలు కోల్పోయినట్లు తెలిపారు. చంద్రబాబు పాలనలో పెట్రో డీజిల్, నిత్యవసర వస్తువులు, గ్యాస్ ధరలను వివరించిన ఆయన ప్రస్తుతం ఆకాన్నంటుతున్న ధరలతో జగన్ జనం రక్తాన్ని జలగలా పీల్చేస్తున్నాడంటూ ఎండగట్టారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాక్షిగా వివేకా హత్యలో తమ కుటుంబ ప్రమేయం లేదన్నారు. అయితే వెంకన్న సాక్షిగా తన ప్రమే యం లేదని జగన్ చెప్పగలడా అంటూ నిలదీ శారు. చంద్రగిరి ఎంఎల్ఏ నాలుగు పదవులు వున్నప్పటికీ పరిశ్రమల ఊసే లేదనీ, రోడ్లు దుమ్ముురేపుతున్నాయనీ, ఇక సాగునీరు, త్రాగు నీటికి శాశ్వత ప్రాతిపధిక లేదన్నారు. అయితే చెవిరెడ్డి అనుచరులు నాగభూషణం, మహేష్ రెడ్డి అశోక్ రెడ్డి వంద కోట్లకు పైగా ఎర్రచందనం దోచుకున్నట్లు ఆరోపించారు. ఎంఎల్ఏ తమ్ముడు రఘు భూ ఆక్రమణలతో సెటిల్‌మెంట్‌లు, పర్సంటేజ్‌లు అడుగుతు న్నట్లు విమర్శించారు.

మండలంలో దాదాపు 120 కోట్ల విలువైన 60 ఎకరాలు కబ్జా చేసినట్లు ఆరోపించారు. నిత్యం రామచంద్రాపురం, చంద్రగిరి మండలాలలో 300 టిప్పర్లతో యధేచ్ఛగా మట్టి ఇసుక దోచు కుని అక్రమార్జన చేస్తున్నట్లు ఆరోపించారు. చంద్రగిరిలో ఎన్నడూ లేని విధంగా 10వ తరగతి పిల్లలను గంజాయి డీలర్లు మార్చారంటూ ధ్వజమెత్తారు. ఆఖరికి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో సైతం గంజాయి పట్టుబడటం అధికార పార్టీ అక్రమార్జనకు పరాకాష్ట అన్నారు. టిటిడి బోర్డు సభ్యత్వాలను అమ్ముకున్న ఘనుడు జగన్ అంటూ ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడుల్లోని శ్రీవారి ఆస్తులను అమ్మకాలకు యత్నించినట్లు ఆరోపించారు. జబర్దస్తీ ఆంటీ, కరుణాకర్ రెడ్డి, నారాయణ స్వామి తమ పిఆర్‌ఓలతో తిరుమలలో శ్రీవారి టికెట్లు అమ్ముకుంటూ పేదలకు స్వామి వారిని దూరం చేశారన్నారు. చంద్రగిరి ఎంఎల్‌ఏగా పులివర్తి నానిని భారీ మెజారి ఆంటీతో గెలిపించాలని కోరారు.

చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి నాది బాధ్యత అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, ప్రభుత్వ ఉద్యోగులకు అందాల్సిన పెండింగ్ బిల్లులు, ఇతర అలవెన్స్‌లు అందిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను 14 ఏళ్ళ పాటు పరిపాలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అందించిన గడ్డ చంద్రగిరి అన్నారు. విజయనగర సామ్రాజ్య గడ్డ చంద్రగిరి బహిరంగ సభలో ప్రసంగించడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని, మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొండూ ప్రవీణ్ రాయల్, నాయకులు కుమార్ రాజా రెడ్డి, సక్కుర్ ధనంజయ రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంతా గర్వపడేలా చేశావ్ చరణ్: నాగబాబు

రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ఇంటర్నేషనల్ రేంజ్‌లో క్రేజ్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే పలు అంతర్జాతీయ పురస్కారాలను ఈచిత్రం అందుకుంది.. ఇటీవల హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డులను కూడ సొంతం చేసుకున్న సంగతి విదితమే.. ఈచిత్రంతో ఇంటర్నేషనల్ రేంజ్‌కు చేరిన రామ్‌చరణ్‌ను పలువురు ప్రముఖులు, సినీ ప్రముఖులు అభినందించారు.. ఈమేరకు సంతోషం వ్యక్తం చేస్తూ మెసేజ్‌లు పోస్ట్‌చేస్తున్నారు.



తాజాగా ప్రముఖ నటుడు, నిర్మాత, చరణ్ బాబాయి అయిన నాగబాబు స్పందించారు.. రామ్‌చరణ్ ఎదుగుదలపై సంతోషం వ్యక్తం చేశారు. నా ప్రియమైన చరణ్‌బాబు మన కుటుంబ వారసత్వాన్ని అంతర్జాతీయ తీరాలకు నడిపించటం ద్వారా గుర్తింపు తెచ్చుకుని, మా అందరినీ మీరు గర్వపడేలా చేశావ్..లవ్:యూ అంటూ నాగబాబు పేర్కొన్నారు. నాగబాబు చేసిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది

# జీవితాంతం గుర్తుంచుకునేలా ట్రిప్


నటనలో ఓవైపు శిఖరాలు దాటు తూనే అభిమానులకు వీలైనంత ప్రేమను అందిస్తున్నారు హీరో విజయ్ దేవరకొండ..ఏటా దేవర సాంటాగా మారి తన అభిమానులకు సంతోషాన్ని పంచే విజయ్ ఈఏడాది 100 మందికి జీవితాంతం గుర్తుంచు కునే జ్ఞాపకాలు అందిం చారు. తన స్నేహితులతో చిన్నపుడు ట్రిప్‌కు వెళ్లిన స్మృతులను గుర్తుచేసుకుంటూ తన దగ్గర సరైన సంపాదన లేనపుడు ఆ ట్రిప్‌కి తన స్నేహితులు తనని తీసుకెళ్లటం ఎంత సంతోషాన్నిచ్చిందో తెలిపారు..



అలాంటి సంతోషాన్ని పంచాలనే ఎంపిక చేసిన 100 మంది సామాన్యులను తన సొంత ఖర్చుతో మనాలి ట్రిప్‌కి తీసుకెళ్లమటే కాకుండా తన తల్లిదం డ్రులతోపాటు వెళ్లివారితోసమయం గడిపారు. తాజాగా ఆ ట్రిప్‌కు సంబంధించిన గ్లింప్స్‌ను విజయ్ తన హ్యాండిల్‌లో పోస్ట్ చేయగా, అందులో ట్రిప్‌లో భాగమైనానందం, విజయ్ మీద తన ప్రేమ, కృతజ్ఞత, తమ జీవితంలో ఈ ట్రిప్ ఎంత ముఖ్యమో తెలియజేశారు. చివర్లో అందరూ ఎమోషనల్ అయి విజయ్‌ను హగ్‌చేసుకోవటం ఆ 100 మంది ఒకరికొకరు ఎమోషనల్‌గా దగ్గరవ్వటం కన్పించింది.

# 'మైఖేల్'కు అనూహ్య స్పందన

యంగ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ హీరోగా దివ్యాన్షా కౌశిక్ హీరోయిన్‌గా నటించిన చిత్ర ం మైఖేల్. ఈచిత్రానికి రంజిత్ జయకోడి దర్శకత్వం వహించారు.. సందీప్ నుంచి ఎన్నో అంచనాల మధ్య వచ్చిన పాన్‌ఇండియా సినిమా ఇది. ఈచిత్రం ఇపుడు ఓటిటిలోకి వచ్చేసింది.. తెలుగు స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ 'ఆహా'లో రిలీజ్ అయిన ఈచిత్రం ఇపుడు మాసివ్ రెస్పాన్స్‌ను



దక్కించుకుంటోంది.. ఈనెల 24న స్ట్రీమింగ్‌కు వచ్చిన ఈసినిమా ఇపుడు 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను నమోదుచేసి ఓటిటిలో తన సత్తా చాటుకుంటోంది.. ఈచిత్రంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, గౌతమ్ మీనన్ కీలకపాత్రల్లో నటించారు. ఇందులో వరుణ్‌సందేశ్ విలన్‌గా కన్పించారు.

# 'సార్' తెలుగులో సెన్సేషన్ క్రియేట్

తమిళ స్టార్ హీరో ధనుష్ హీరోగా రూపొందిన తాజా చిత్రం సార్.. వెంకీ అట్లూరి ఈచిత్రాన్ని తెరకెక్కించారు. తమిళంలో 'వాది'గా రిలీజ్ అయ్యింది. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్‌హిట్ దిశగా దూసుకుపోతోంది. అంతేకాదు తెలుగులో ఈసినిమా సెన్సే షనల్ రన్‌ను నమోదుచేస్తున్నట్టు



ట్రేడ్‌వర్గాల సమాచారం. తెలుగులో ఈసినిమా ఈ ఏడాది వచ్చిన సినిమాలను క్రాస్ చేసిందని తెలిసింది.. అయితే తమిళరంగంలో ఈఏడాది బిగ్ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రానికి జీవి ప్రకాష్ సంగీతం అందించారు. ఈచిత్రంలో ధనుష్‌కు జోడీగా సంయుక్తామీనన్ నటించింది. ప్రముఖ నటులు సముద్రఖని,తనికెళ్ల భరణి కీలకపాత్రల్లో నటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి.

# ఓటీటీలోకి వచ్చేసింది.

టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ మరో కీలక పాత్రలో నటించిన బ్లాక్‌బస్టర్‌మూవీ 'వాల్తేరు వీరయ్య'.. కొల్లి బాబీ ఈచిత్రాన్ని తెరకెక్కించారు. సంక్రాంతి కానుకగా విడుదలై టాలీవుడ్‌లో మొదటి బ్లాస్టింగ్ హిట్‌గా నిలిచింది.. మెగాస్టార్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్స్, లాభాలు ఇచ్చిన సినిమాగా ఇది నిలిచింది. 50 రోజుల



దిశగా ఈచిత్రం దూసుకెళ్తోంది.. ఈ గ్యాప్‌లో ఓటిటి రిలీజ్ డేట్‌ను కూడ ఫిక్స్ చేశా రు.ఈ చిత్రం స్ట్రీమింగ్ యాప్ నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చింది. కాగా సోమవారం నుంచి అదిరేటి ట్రీట్ ఇవ్వటం ప్రారంభించింది.. దేవిశ్రీ ప్రసాద్ ఈచిత్రానికి సంగీతం అం దించారు. శ్రుతిహాసన్ , కేథరిన్ థ్రెస్సా హీరోయిన్లుగా నటించారు. మైత్రీమూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.



## నెవర్ బిఫోర్.. ఎవర్ ఆఫ్టర్!

కర్ణాటక సుందరాంగి రష్మిక మందన్న కన్నడ మూవీతో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది కానీ .ఆమెకు పూర్తిస్థాయిస్టార్ హీరోయిన్ హోదాను తెచ్చి ఇచ్చింది తెలుగు పరిశ్రమే .. తెలుగులో వరుసగా సూపర్‌హిట్లు అందుకున్న ఈ వయ్యారి వెంటనే బాలీవుడ్ కు పయన మైంది.. బాలీవుడ్ లోనూ వరుస ప్రాజెక్టులు అందిపుచ్చు కుం టోంది..ఇదిలా ఉంటే తాజాగా జీ సినిమా అవార్డులు -2023 ఈవెంట్‌లో ఈ అమ్మడు తళుక్కుమని మెరిసింది.. ఈ ఈవెంట్‌లో ఒక ఆఫ్ షోల్డర్‌లెస్ మినీడ్రెస్‌తో ఒక రాణి గెటప్‌లో రెడ్ కార్పెట్‌పై వాక్ చేసింది.. ఆమె డ్రెస్సు దెబ్బకి నెటిజన్లతో పాటు ఈవెంట్ హాజరైన అందరూ ఒక్కసారిగా ఆశ్చర్య పోయారు. రషిమక గతంలో ఫ్యాషన్‌డ్రెస్‌లు ధరించినప్పటికీ ఇపుడు 'నెవర్ బిఫోర్ ఎవర్ ఆఫ్టర్ ' అన్న రీతిలో ఉందని అంటున్నారు.. బ్లాక్ కలర్ డ్రెస్‌లో కన్పిస్తూ ఈ భామ సొగసును వడ్డించింది.. ఇకఅభిమానులైతే ఆమె లుక్‌కు ఫిదా అవుతున్నారు. అసలే వేసవికాలంలో .. అందులో ఎండలు ముదిరి ఉక్కబోస్తుంటే.. ఈ ఈవెంట్‌కు వచ్చిన ఈ భామ మరింత వేడి పెంచేస్తోందనే కామెంట్లు విన్పిస్తున్నాయి

# 'ఆర్‌ఆర్‌ఆర్' రీరిలీజ్ ట్రైలర్



యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోలుగా నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్. రాజమౌళి తెరకెక్కించిన తీరుతో ఈచిత్రం ఇంటరే ్నషనల్‌స్థాయిలో పలు ప్రతిష్టాత్మక అవార్డులను దక్కించుకున్న సంగతి తెలిసిందే.. గత ఏడాది మార్చి 24న ఈచిత్రం విడుదలై ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సంచలన విజయం సాధించింది.. ఈమూవీ దాదాపు రూ. 1200 కోట్ల పైచిలుకు కలెక్షన్లను దక్కి ంచు కుంది.. కాగా ఈమూవీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.. ఈమేరకు మేకర్స్ అన్నిఏర్పాట్లు సిద్ధం చేశారు. మార్చి 3న దాదాపుగా 200పైగా థియేటర్లలో ఈమూవీ రీరిలీజ్‌కానుంది.. రీ రిలీజ్‌ట్రైలర్‌ను సోమవారం సాయంత్రం మేకర్స్ విడుదలచేశారు.

# 'కబ్జా' టీంకు పవర్‌స్టార్ విషెస్

కన్నడ నుంచి వస్తున్న సినిమాలు ప్రస్తుతం పాన్‌ఇండియా స్థాయిలో ఒకింత అదరగొడుతున్నాయి. కేజీఎఫ్, కాంతారా, తర్వాత ఇపుడు పాన్‌ఇండియా స్థాయిలో మంచి అంచనాలు సెట్ చేసుకున్న మరో చిత్రం కబ్జా సిద్ధంగా ఉంది.. మరి స్టార్ అండ్ వెర్సటైల్ హీరో ఉపేంద్ర మెయిన్ లీడ్‌లో కిచ్చా సుదీప్ కూడ మరోకీలకపాత్రలో దర్శకుడు ఆర్.చంద్రు ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. కన్నడ నుంచి నెక్స్ట్ వచ్చి సెన్సే షన్‌ను రేపిన సినిమాగా



ఇది నిలిచింది. తాజాగా కర్ణాటకలో సినిమా నుంచి మరోసాంగ్‌ను లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో దర్శకుడు ఓ సర్‌ప్రైజింగ్‌ను అభిమానులతపంచుకున్నారు. ఈసినిమా కోసం మొత్తం యూనిట్‌కు పవర్‌స్టార్‌పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారని అందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రికి మెగాస్టార్, 'కింగ్' సత్కారం

టాలీవుడ్ సీనియర్ నటులు మెగాస్టార్ చిరంజీవి,. 'కింగ్' నాగార్జున ఆసక్తికరమైన సినిమాలు చేస్తూ తాజాగా ఆసక్తికరమైన ఫొటోతోపంచుకున్నారు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను చిరంజీవి, నాగార్జున కలిశారు. ఈసందర ్భంగా కేంద్రమంత్రిని శాలువా కప్పి సత్కరించారు.



ఇండియన్ మూవీస్‌తోపాటు ఇతర అంశాలపై నా సోదరుడు నాగార్జునతోకలిసి మాట్లాడటం ఆనందంగా ఉందని చిరంజీవి పేర్కొన్నారు. ఈ సందర్భానికి సంబంధించిన ఫొటోలు కొన్ని వైరల్ అవుతున్నాయి.

# ఇళయరాజాను కలిసిన 'కస్టడీ' టీం

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీకాంబినేషన్‌లోరూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం కస్టడీ... శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ప్రతి ష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది. రపస్తుతం యూనిట్ పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. కాగా, లెజెండరీ కంపోజర్ ఇళయరాజా రాజా లైవ్ ఇన్ కాన్సర్ట్ కోసం హైదరాబాద్ వచ్చారు. కస్టడీ యూనిట్ ఆయన్ని కలుసుకుని అభినందించింది..



నాగచైతన్య ఫొటోలను షేర్ చేస్తూ బాయ్ మూమెంట్‌ను పంచుకున్నారు.. మాస్ట్రోఇళయరాజా సర్‌ని కలవటం గొప్ప సంతోషాన్నిచ్చింది. ఆయన పాటలు వింటూ జీవితంలోచాలా ప్రయాణాలు చేశాను. ఇపుడు రాజాసర్ కస్టరీ చిత్రం కోసం కంపోజ్ చేయటం చాలా ఆనందంగా ఉందని అని అన్నారు. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. అరవింద్‌స్వామి విలన్‌పాత్రలోనటిస్తున్నారు. ప్రియమణి పవర్‌ఫుల్‌పాత్రలో కని ్పంచనున్నారు. శరత్‌కుమార్, సంపత్‌రాజ్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్, ప్రేమి విశ్వనాథ్ తదితరులు నటిస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటి.. అత్యుత్తమ నిర్మాణవిలువలు , సాంకేతిక ప్రమాణాలతో ఈసినిమా రూపొందుతోంది.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. అబ్బూరి రవి డైలాగులు అందిస్తు న్నారు.ఈచిత్రం మే12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుందని మేకర్స్ తెలిపారు.

# ఎదురాయే గురువైన దైవం..



టాలీవుడ్‌లో టాలెంటెడ్ డైరెక్టర్లలో హరీశ్ శంకర్ కూడ ఉన్నారు. సినిమాల విషయంపక్కన పెడితే సోషల్‌మీడియాలో ఆయన చాలా యాక్టివ్‌గా ఉంటారనే సంగతి తెలి సిందే..తాజాగా ఆయన సరికొత్త పోస్ట్‌ను షేర్ చేశారు. సంగీత దిగ్గజం, ఇళయ రాజాతోఉన్నఫొటో అది.. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కూడ ఈ ఫొటోలో కన్పిస్తున్నారు. 'ఎదురాయే గురువైన దైవం.. ఎదలాయే మంజీర నాదం' అంటూ ఈ ఫొటోకి క్యాప్షన్ పెట్టారు. అంతేకాదు ఈ అవకాశం కల్పించిన రాక్‌స్టార్ దేవిశ్రీకి థాంక్స్ తెలిపారు. 'వే వేల కృతజ్ఞతలు, జన్మంతా గుర్తుండిపోయే జ్ఞాపకాన్ని ఇచ్చారు..అంటూ పేర్కొన్నారు. దేవిశ్రీ, హరీశ్ శంకర్ కాంబోలు పలు సినిమాలు వచ్చాయి. కాగా హరీశ్ శంకర్ తదుపరి మూవీ పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌తో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చేస్తున్నారు. ఈచిత్రానికి దేవిశ్రీ సంగీతం అందిస్తున్నారు.

# రిలీజ్ డేట్ వాయిదా

స్వాతిముత్యం సినిమాతో డీసెంట్ డెబ్యూ అందు కున్న యంగ్ హీరో బెల్లంకొండ గణేష్.. నటుడిగా మంచి మార్కులు అందుకు న్నారు. ఇక నెక్ట్స్ హీరోగా ఆయన చేసిన తాజా చిత్రం' నేను స్టూడెంట్ సార్'.. దర్శకుడు రాఖీ ఉప్పలపాటి తెరకెక్కించారు.. ఈసినిమా మంచి థ్రిల్లర్‌గా తెరకెక్కగా ఆ మధ్య వచ్చిన టీజర్‌తో సాలిడ్ రెస్పాన్స్ అందుకుంది.. దీంతో మేకర్స్ మార్చి10న ఈచిత్రాన్ని విడుదలచేయాలని భావించారు. కానీ ఇపుడు మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ను వాయిదా వేసినట్టు కన్ఫర్మ్‌చేశారు. కొత్త తేదీని ఇంకా అనౌనన్స్ చేయలేదు.. కానీ సినిమాను వేసవి శెలవుల కానుకగా రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నట్టు పేర్కొన్నారు.. అయితే త్వరలో తాజా రిలీజ్ డేట్‌పై క్లారిటీ రానుంది.. ఈ చిత్రంలో అవంతిక హీరోయిన్‌గానటిస్తోంది. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.





## బుద్దా స్కూల్‌లో ఘనంగా సైన్స్‌డే

గార, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండలంలోని కె.మత్స్యలేశం (పోర్టు కళింగపట్నం), బుద్దా స్కూల్‌లో జాతీయ సైన్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.వి.రామన్, అబ్దుల్‌కలాం చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు పాల్గొని ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టిన బుద్దా స్కూల్ యాజమాన్యాన్ని అభినందిస్తున్నాని అన్నారు. అలాగే ప్రతీ విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలితా ఎర్రన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## వమరవెల్లి ఎల్లమ్మ జాతర ప్రారంభం

గార, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

త్రీ ఏటా జరిగే వమరవెల్లి ఎల్లమ్మ జాతర సోమవారం ప్రారంభం అయ్యింది. సోమవారం రాత్రి గజ వాహనంపై అమ్మవారి తిరువీధి, మంగళవారం ఉదయం అమ్మవారి దర్శనం జరుగుతుందని సర్పంచ్ సుగ్గు లక్ష్మిభాయి తెలిపారు. గ్రామపెద్ద సుగ్గు మధురెడ్డి ఆధ్వర్యంలో యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. గార ఎస్సై పి.మధుసూదనరావు పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

## ఎమ్మెల్సీ గెలుపుకు కృషి చేయాలి



మందస, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మందస మండలంలో పలాస మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల స్థాయి విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో శివాజీ మాట్లాడుతూ రానున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు గెలుపునకు ప్రతి కార్యకర్త, నాయకులు పని చేయాలని వచ్చే 13 రోజులు అవిశ్రాంతంగా పని చేసి ప్రతి ఓటర్‌ను కలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రచురించి ఆవిష్కరించిన జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి

మందస, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలంలో కొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి మద్రిపాటి లక్ష్మణరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదరరావు ఆధ్వర్యంలో అన్ని రికార్డులను పరిశీలించారు. 52 మంది విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా ఉపాధ్యాయులు అవగాహన సదస్సులను పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థితో వ్యక్తిగతంగా మాట్లాడి విద్యాభ్యాసన ఎలా ఉందని అడిగారు. ఉపాధ్యాయులు పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసిన ఎఇఒ విద్యార్థుల వర్క్‌బుక్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు లాస్య ఎంపిక

కంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మకరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.లాస్య ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు వజీర్ పేర్కొన్నారు. డిసెంబర్ నెలలో శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జరిగిన జిల్లాస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలో ప్రతిభ కనబర్చినందుకు 27-2-23 నుంచి 1-3-23 వరకు చిత్తూరు జిల్లా నగరిలో జరుగుతున్న సీనియర్ కబడ్డీ పోటీలకు ఈ విద్యార్థిని ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థినికి తర్ఫీదు ఇచ్చిన సీనియర్ కబడ్డీ ఆటగాడు టి.హరీష్‌కు వ్యాయామ ఉపాధ్యాయుడు వజీర్‌కు విద్యార్థిని లాస్యకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు అభినందనలు తెలిపారు.



## గిరిజనులకు న్యాయం చేయాలి

కంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

కంచిలి మండలంలో గల గిరిజనులకు న్యాయం చేయాలని సీపిఐ నాయకులు మండలంలో గిరిజనులతో భారీ ర్యాలీ చేపట్టారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ సిపిఐ పార్టీ ఇన్‌చార్జ్ సాలిన నారాయణస్వామి ఆధ్వర్యంలో కంచిలి మెయిన్‌రోడ్డు నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు గిరిజనులతో ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దార్ హైమావతికి వినతిపత్రం అందజేశారు. నువాగడ పంచాయతీ నువాగడ, కుమ్మరినౌగాం పంచాయతీలో సుంకిలి, సింగుపురం, కొనక, బాలిగాం, బురిపడ, రంగోయి, భువనపురం, ఆయా గ్రామాల్లో గల గిరిజనులు 40 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్నారని అధికారులు కంచిలి మండలంలో అన్ని చోట్ల సర్వే చేసినప్పటికి ఆయా గ్రామాల్లో భూసర్వే చేయలేదని వెంటనే భూసర్వే చేసి గిరిజనులకు పట్టాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో దామోదరం, జాజిమొగ్గల తరిణి, కాశి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిని గెలిపించండి

కంచిలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. సోమవారం కంచిలి మండలం బూరగాం, గోకర్ణపురం గ్రామాల్లో గ్రాడ్యుయేషన్ వాళ్ల ఇళ్లకు వెళ్లి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవిని గెలిపించి చట్ట సభల్లో కూర్చోబెట్టాలని కోరారు. కార్యక్రమంలో మాదిన రామారావు, బుడ్డెపుకామేష్‌రెడ్డి, వాసాల రమేష్, పైల సూర్యనారాయణరెడ్డి, రవికుమార్, బూరగాం సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మతల్లి జాతర ప్రారంభం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మర్రిపాడు గ్రామంలో వెలసిన ఎల్లమ్మతల్లి జాతర మూడు రోజులు పండుగకు ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని గ్రామ సర్పంచ్ ప్రతినిధి అట్టాడ రాంప్రసాద్ తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చేటువంటి అమ్మలగన్న అమ్మ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలకు ప్రతి సంవత్సరం సుదూర ప్రాంతాల నుంచి ఒడిశా, తెలంగాణ, చత్తీస్‌ఘడ్, ఆంధ్ర రాష్ట్రంలో నలుమూలల నుంచి ఈ జాతరలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొంటారని ఆయన తెలిపారు. సోమవారం వేకువజాము నుంచి ఆలయంలో పసుపు ముర్రాట, కుంకుమ సమర్పించి, దేవరను ఇలవేల్పు పుట్ట దగ్గర ఉంచి ఆ పూసిన పసుపును భక్తులకు మహాప్రసాదంగా అందజేస్తారని తెలిపారు. అమ్మవారి జాతరకు దర్శనంకు వచ్చిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నౌపడ పోలీసులు ఆధ్వర్యంలో అన్ని కట్టుదిట్టంగా భద్రత ఏర్పాట్లును ముందుగానే నిర్వహించారు. భక్తులకు దర్శన క్యూలైన్లు జాతరలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌కు అనుకూలంగా ముందుగానే పోలీసులు అనుమతులు అందించారు. ఈ మూడు రోజుల్లో బుధవారం నాడు జాతరకు పెద్దమొత్తంలో భక్తులు రద్దీ ఎక్కువగా జరుగుతుందని, దీని దృష్ట్యా పోలీస్ బందోబస్తు ముమ్మరంగా ఏర్పాటు చేయడం జరిగిందని నౌపడ ఎస్సై తెలిపారు. అలాగే గ్రామంలో జాతరకు సంబంధించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఈ మూడు రోజులు ఉంటాయని, ఈ జాతర మహోత్సవ సందర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నూతన ఫాస్టర్స్ ఫెలోషిప్ ఏకగ్రీవ ఎంపిక

ఆమదాలవలస, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఆమదాలవలస మున్సిపాలిటీ మరియు మండల నూతన ఫాస్టర్స్ ఫెలోషిప్ ఏకగ్రీవ ఎంపిక సోమవారం ఉదయం 10 గంటలకు ఆమదాలవలస మున్సిపాలిటీ వెంకటేశ్వరరావు కాలనీలో ఉన్న క్రీస్తు సంఘం బ్రదర్ ఎస్.ప్రసాద్ గారి సంఘంలో ఫాస్టర్లు సుమారు 25 మంది వరకు పాల్గొన్నారు. మండల ఫాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్‌గా జి.కృపావరం, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.షద్రక్, సెక్రటరీగా ఆర్.శ్యామ్, సెక్రటరీగా ఎస్.ప్రసాద్, ట్రెజరరీగా పి.స్టీవెన్, జాయింట్ ట్రెజరర్‌గా సీమోను మరియు గౌరవ అధ్యక్షులుగా ఆర్.ఆనందరావు, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా జి.యెషియా, గౌరవ సలహాదారులుగా రెవరెండ్ రవీంద్రబాబు, ప్రేమ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ బాడీలో పవిత్రకుమార్, జోసఫ్ దేవిడ్, యోహెజ్కేల్ రాజు, చంద్రశేఖర్, ఫిలిప్, ఆర్.దుర్గాప్రసాద్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆమదాలవలస నియోజకవర్గం అధ్యక్షులు జార్జ్ ముల్లర్ మరియు సిజెఎసి జిల్లా అధ్యక్షులు రాడా విజయకుమార్ సమక్షంలో ఈ ఎంపిక జరిగింది.

## పరిచయ సమావేశంలో పాల్గొన్న కురుడు కార్యకర్తలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండల కేంద్రం టెక్కలిలో సోమవారం జరిగిన తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ సమావేశంలో కురుడు పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ వేపాడ చిరంజీవిరావును సమావేశంలో పరిచయం చేశారు. పట్టభద్రుల ఓటర్లు తన ప్రాధాన్యత ఓటును 1గా వేసి టీడీపీ బలపర్చిన అభ్యర్థిని అత్యదిక మెజార్టీతో గెలిపించుకోవాలని పలువురు టీడీపీ నాయకులు కోరారు. ఈ సమావేశంలో టెక్కలి శాసనసభ్యుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్ష వహించగా ముఖ్యఅతిథులుగా శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్, ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాళం అశోక్, పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీషలతో పాటు కురుడుపంచాయతీకి చెందిన నాళ్ల ఆదినారాయణ (చిన్ని) బోర నాగభూషణరావు, గంగుసుదర్శనరావు, వాన భాస్కరరావు, బోర అప్పారావు, జి.నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పంచాయతీ ఈఓకు తీవ్ర గాయాలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళి ఈఓ రఘుపాత్రుని యోగేశ్వరరావుకు ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాల పాలయ్యాడు. సెలవు దినం అయినప్పటికి పనులు ముగించుకుని తాను నివాసం ఉంటున్న టెక్కలి వెళ్తున్న సమయంలో కిష్టుపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ప్రమాదానికి గురయ్యాడు. స్థానికుల సమాచారంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నాడు. తన కుటుంబ సభ్యులతోపాటు సర్పంచ్ కాళ్ల సంజీవరావు తదితరులు ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మండలం జాతీయ రహదారిపైన సుబ్బారావుపేట గ్రామం సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. సుబ్బారావుపేట విఆర్వో బి.వెంకటరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుడు ఆదివారం రాత్రి సుబ్బారావుపేట దగ్గర రోడ్డు దాటుతుండగా అదే గ్రామానికి చెందిన కింజరాపు సురేష్ తన ద్విచక్ర వాహనంతో ఢీకొనడంతో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## కళాశాల ప్రాంగణ ఎంపికలో సంస్కారభారతి డిగ్రీ విద్యార్థినిలు

సోంపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

సోంపేట పట్టణంలో గల స్థానిక సంస్కారభారతి డిగ్రీ కళాశాల విద్యార్థినిలు డి.దివ్యవాణి, టి.శృతి విప్రోకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీరామ్మూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ సోంపేట మండలం సోంపేట గ్రామానికి చెందిన దివ్యవాణి, కర్తలిపాలెం గ్రామానికి చెందిన టి.శృతి సాధారణ మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చి విద్యాభ్యాసంలో చురుగ్గా ఉంటూ సామాన్యులు కలలు గనే ఐటి కొలువులు సాధించడం పట్ల చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తపరిచారు. విప్రో సంస్థకు ఎంపికైన దివ్యవాణి, శృతిలను కళాశాల యాజమాన్యం సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ నిమ్మన దాసు, చైర్మన్ వై.దేవరాజు, డైరెక్టర్ శ్రీనుబాబు, ఎఓ పాపారావు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కవిబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## వివాహేతర సంబంధం మోజులో భర్తను హత్య చేయించిన భార్య


రణస్థలం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



వివాహేతర మోజులో మానవ సంబంధాలు మంటగలిసిపోతున్నాయి. క్షణిక సుఖం కోసం చాలా మంది అడ్డదారి తొక్కుతున్నారు. తమ జీవితాలనే కాకుండ వారి పిల్లల జీవితాలు, కట్టుకున్నోళ్ల జీవితాలను నాశనం చేస్తున్నారు. ఓ వివాహిత తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే భర్తనే హత్య చేసిన ఘటన సోమవారం మండలంలోని పైడిభీమవరం పంచాయతీ పరిధిలో గల వరిశాం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. వివాహేతర సంబంధం నేపథ్యంలో ప్రియులతో కలిసి పన్నాగం పన్ని భర్తను హత్య చేసింది. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పైడిభీమవరం పంచాయతీ పరిధిలో గల వరిశాం గ్రామానికి చెందిన జీరు బాలకృష్ణ (35) అనే వ్యక్తి సోమవారం అదే గ్రామ సమీపంలో అనుమానస్పదంగా మృతి చెందాడు. మృత దేహాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో జెఆర్‌పురం ఎస్‌ఐ రాజేష్ హుటాహుటీన సంఘన స్థలానికి చేరుకున్నారు. శ్రీకాకుళం డిఎస్‌పి మహేంద్ర, జెఆర్‌పురం సిఐ ఆదాం సంఘటన స్థలానికి చేరుకొని డాగ్ స్కేడ్‌తో క్లూస్‌ని సేకరించారు. తొలిత అనుమానస్పధ మృతిగా అనుకున్న మృతిని ఒంటిపై గాయాలు ఉండటంతో ఇదే హత్యేనన్న అనుమానాలు గ్రామస్తుల నుంచి వ్యక్తం కాగా ఆకోణంలో పోలీసులు ధర్యాప్తు చేస్తున్న కొద్ది సమయానికే బాలకృష్ణను తామే హత్య చేసినట్లు కె వెంకటరమణ, మృతిని భార్య సునీత, కె దుర్గాప్రసాద్, ఆర్ రాము ఒప్పుకోవడంతో పోలీసులు, గ్రామస్తులు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రియుల మోజులో పడి సునీత తన భర్త బాలకృష్ణను హత్య చేయించినట్లు అందుకు వివాహేతర సంబందమే కారణంగా నిందుతులనపోలీసులు అదుపులోకి తీసుకొని వారిపై కేస్తు నమోదు చేశారు. మృతునికి ఇద్దరు పిల్లలున్నార

## రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా పలువురికి గాయాలు

కొత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఓ ద్విచక్ర వాహనదారుడు అతివేగంగా నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ ఆటోని ఢీకొట్టిన ప్రమాదంలో పలువురు గాయాలపాలైన ఘటన సోమవారం మధ్యాహ్నం మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై మురపాక గోవింద తెలిపిన వివరాలు ప్రకారం కొత్తూరు మండలంలోని బత్తిలి అలికాం ప్రధాన రహదారి మార్గంలోని గూనభద్ర బ్రిడ్జి వద్ద మహసింగి ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన కింజరాపు గోవిందరావు తన సొంత ఆటోతో పాడలి నుంచి కొత్తూరు వైపు పత్తి బస్తాలు లోడ్ చేసుకుని తన కుటుంబ సభ్యులతో వస్తుండగా ఎపి 30 ఎఎఫ్ 7039 నెంబరు గల ద్విచక్ర వాహన దారుడు సవర డేల్రాగ్రి (కారిగూడ) అతివేగంగా, నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా హార్న్ కొట్టకుండా గూనభద్ర బ్రిడ్జ్ కచ్చా రోడ్డుపై నుంచి వచ్చి ఆటోను ఎడమ వైపు ముందు భాగాన్ని బలంగా గుద్దించగా ఆటో బోల్తా పడినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు నివిర్తి మోహనరావుకు కుడిచెవి పైభాగం, ఎడమ చేయి పైభాగంలో రక్తగాయాలతో పాటు ఛాతిపైన అవుకు దెబ్బలు తగిలినట్లు తెలిపారు. ఈయనతో పాటుమరో ప్రయాణీకురాలైన కింజరాపు రవణమ్మకు కుడికున్ను కింద భాగం వాపు గాయం అలాగే అవుకు దెబ్బలు తగిలినట్లు తెలిపారు. వీరితో పాటు ద్విచక్ర వాహనదారునికి కుడికన్ను కింది భాగం, కుడి చేయిపైన, రగుడు గాయాలయ్యాయని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న వానికి కుడి తొడ భాగం వాపురాగా ఆటో డ్రైవర్ కింజరాపు గోవిందరావుకు ఎడమ చేయి వేళ్లకు వాపు గాయాలైనట్లు ఎస్సై తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడున్న వారు వేరే ఆటోలో కొత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే విషయాన్ని తెలుసుకున్న కొత్తూరు ఎస్సై గోవింద హుటాహుటిన తన సిబ్బందితో ఘనటా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పలువురికి అడిగి తెలుసుకున్నారు. ఈ ఆటో ప్రమాదంలో గాయపడిన వారికి ఆసుపత్రి సిబ్బంది వైద్యసేవలు అందించి నివిర్తి మోహనరావు కింజరాపు రవణమ్మలకు మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు. జరిగిన ప్రమాదంపై కింజరాపు గోవిందరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తూరు ఎస్సై మురపాక గోవిందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక విలేకర్లకు వెల్లడించారు.

## ఒండ్రుజోల మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన పాతపట్నం నేత 'సిరిపురం'

కొత్తూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త




పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం ఒండ్రుజోల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంధవరపు అప్పన్న గత నెల రోజుల నుంచి రెండు కాళ్లు చిప్పలు అరిగిపోయి అనారోగ్యంతో బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం నేత రానున్న 2024 ఎన్నికల్లో పోటీ చేసే నేత ప్రముఖ పారిశ్రామిక విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు సోమవారం తన అనుచరులలో కొంత మందితో కలిసి వచ్చి మాజీ సర్పంచ్ గంధవరపు అప్పన్నను పరామర్శించారు. ఈ సందర్భంగా సిరిపురం మాజీ సర్పంచ్ అప్పన్న ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అలాగే సిరిపురం తేజేశ్వరరావు పలువురు డాక్టర్లతో చరవాణి ద్వారా సమస్యను గురించి అడిగి తెలుసుకుని మాజీ సర్పంచ్ అప్పన్న కుటుంబ సభ్యులకు సలహాలు సూచనలివ్వడం విశేషం. కాళ్ల నొప్పి సమస్య నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఒండ్రుజోల మాజీ సర్పంచ్ గంధవరపు అప్పన్నను పరామర్శించిన సిరిపురం తేజేశ్వరరావు వెంట సిరిపురం మిత్రబృందం సభ్యులు సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, దారపు గోవిందరావు, పైల భాస్కరరావులతో పాటు మాజీ ఎంపీటీసీ నిమ్మగడ్డ కృష్ణమూర్తి, ఒండ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, గ్రామస్తులు బడ్డి అప్పలనాయుడు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో నర్తురామారావు గెలుపునకు కృషి చేద్దాం

పాతపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావును సమిష్టి కృషితో అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు విచ్చేసిన కారణంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కర్తకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీతివంతమైన మన ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కానుకగా అందజేద్దామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రామారావు మాట్లాడుతూ పార్టీలో నేటి వరకు నిజాయితీగా పని చేశానని అందుకు జగనన్న గుర్తించి ఈ అవకాశం ఇచ్చారని అందుకు జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా పాతపట్నం శ్రీనీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థితో కవిటి ఎంపిపి కడియాల ప్రకాష్, అఖిల భారత యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంజరాపు కసవయ్య, పాతపట్నం నియోజకవర్గ యాదవ సంఘ అధ్యక్షుడు డొక్కర పురుషోత్తం, పాతపట్నం పిఎసిఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామసుందరరావు, పాతపట్నం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపిపి దొరసావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, చేనేత సహకార సంఘం వైసీపీ విభాగ జిల్లా అధ్యక్షుడు మంచు చంద్రయ్య, వాణిజ్య విభాగ రాష్ట్ర డైరెక్టర్ ఎరుకోల వెంకటరమణ, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు సరికపల్లి ప్రసాదరావు, హిరమండలం మండల అధ్యక్షుడు మీసాల రామకృష్ణ, మెళియాపుట్టి ఎంపిపి ఉదయ్, పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు మాస్టర్, హిరమండలం మండలం పిఎసిఎస్ చైర్మన్ గోగుల ప్రసాదరావుతో పాటు పాతపట్నం నియోజకవర్గం నుంచి వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఎంజీఆర్ పలువురికి పరామర్శ

పాతపట్నం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

పాతపట్నం మండలం తామర గ్రామానికి చెందిన మాజీ జర్నలిస్ట్ కూర్మాపు రామారావు తండ్రి కూర్మాపు సింహాచలం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పాతపట్నం మాజీ సర్పంచ్ లింగాల జనార్ధనరావు తమ్ముడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎంజీఆర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు నియోజకవర్గ టీడీపీ నేతలు, ఎంజీఆర్ శ్రేణులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

**పాతపట్నం మండల కేంద్రంలో అమ్మతల్లి పట్నం ఇందిరమ్మ నగర్ నందు సోమవారం నాడు ఎల్లమ్మ పుట్ట వద్ద భక్తులు పసుపు కుంకుమలతోపూజ జరుపుకున్నారు. పుట్ట వద్ద వేపాకు, ముర్రాటలతో ధూపదీప నైవేద్యాలతో, ఎల్లమ్మ అష్టోత్తర పసుపు కుంకుమ పూజలు జరిపారు.**



శ్రీకాకుళం వార్త
25 Glorious years



## క్షేత్రస్థాయి పనులు పరిశీలన

మెళియాపుట్టి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం చాపర మరియు మెళియాపుట్టి గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను సోమవారం నాడు ఎపిఓ తెంబూరు రవికుమార్ తనిఖీ చేవారు. ఆయన ఉపాధి వేతనదారులతో మాట్లాడుతూ ప్రతిరోజూ కొలతల ప్రకారం దినసరి వేతనం రోజుకు 250 రూపాయలు వచ్చే విధంగా రెండుపూటల పని చేయాలని సూచనలు చేశారు. అలాగే పని ప్రదేశంలో నీడ, మంచినీటి వసతులను కల్పించాలని అన్నారు. ఎండలు తీవ్రతగా ఉన్నందు వలన ప్రతి ఒక్కరూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు సాయంత్రం మూడు గంటల నుంచి 6 వరకు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా చిరంజీవిరావును గెలిపించాలి

బూర్జ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. మండలంలోని కొల్లివలసలో సోమవారం ఆయన కార్యకర్తలతో ఎంఎల్‌సి ఎన్నికల కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థి చిరంజీవిరావు విద్యావంతుడని అలాంటి వారిని గెలిపించడం కోసం తమ వంతు కృషి చేయాలని సమావేశంలో నాయకులకు సూచించారు. రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న జగన్ ప్రభుత్వంపై పట్టభద్రులంతా ఏకమై తిరుగుబావుటా ఎగురవేసే విధంగా ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని అందుకు మేమంతా అండగా ఉంటామని అలాగే కూన రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన జగనసుర రక్త చరిత్ర పుస్తకం ఆవిష్కరించి సొంత బాబాయిని వారే పొట్టన పెట్టుకుని నారా వారి కుటుంబం నిందలు వేశారని కాలం అన్నింటికీ సమాధానం చెబుతుందని అదే సిబిఐ కూడా చెబుతుందని అన్నారు. ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారని మరలా వారి చేతికి అధికారం ఇస్తే సామాన్యులను సైతం బ్రతకనివ్వరని ఎద్దేవా చేశారు. ఇలాంటి రౌడీ పాలనను రాష్ట్రంలో లేకుండా చేసే విధంగా శ్రీకాకుళం వేదికగా పట్టభద్రులంతా వైసీపీ ప్రభుత్వంపై తమ ఓటుతో బుద్ధి చెప్పాలని శ్రీకాకుళం తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు రవికుమార్ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈసమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## గృహసారథుల శిక్షణా కార్యక్రమం

సారవకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



సారవకోట మండలం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గృహసారథులతో శిక్షణ కార్యక్రమం అంగూరు గ్రామ కళ్యాణ మండపంలో ఆదివారం ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం సంక్షేమంపై అమలు చేస్తున్న పథకాలు ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఒక వలంటీర్‌పరిధిలో ఇద్దరు గృహసారథులు, ఒక సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్లు చొప్పున సిఎం జగన్మోహ్‌రెడ్డి ఆదేశాలతో క్షేత్రస్థాయిలో స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముందు మండలం పార్టీ అధ్యక్షులుగా యువ నాయకులు వరుదు వంశీకృష్ణను నియమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు జి.వెంకటరావు, డిసిసిబి చైర్మన్ కె.రాజేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కె.దేవేంద్ర, ఎఎంసి వైస్‌చైర్మన్ నక్క తులసీదాస్, వైస్ ఎంపిపిలు జి.రామారావు, వై.అసిరయ్య, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, పల్లి కృష్ణారావు మిగతా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కన్వీనర్లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ కలయిక

సారవకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ కలయిక నిర్వహించి అప్పటి గురువలును సన్మానించారు. అనంతరం ప్రస్తుతం చేస్తున్న, స్థిరపడిన వృత్తులు గురించి తెలియజేసుకున్నారు. అప్పటి తీపి, చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కుటుంబ సమేతంగా హాజరై విందు ఏర్పాటు చేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ముస్లీం మైనార్టీల సంక్షేమానికి కృషి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ముస్లీం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని కృష్ణా జిల్లా వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు అయుబ్ ఖాన్ అన్నారు. స్థానిక క్రౌన్ సాధికాన హాలులో జరిగిన ముస్లీం మైనార్టీ సమావేశంలో మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లీంలకు 4శాతం రిజర్వేషన్ కల్పించడంతో ముస్లీంల అక్షరాస్యత 36 శాతానికి పెరిగిందని అన్నారు. వక్ఫ్‌బోర్డ్ ఆస్తికి యజమాని అల్లానే అని అన్నారు. దేవుని ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ముస్లీం యువతకు ఉపాధి కల్పించేందుకు అధ్యయన కమిటీలో సభ్యునిగా పని చేశానని అన్నారు. అనంతరం ఆయుబ్‌ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జోహార్‌ఖాన్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సుల్తానా, మాజీ కోఆప్షన్ సభ్యులు అమీర్‌ఆలీ, హెచ్‌ఎం అబ్దుల్లా, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జలయాత్ర

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్థానిక డబ్బూరివీధిలో నిర్మించిన దక్షిణ కాళిమాత ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా జలయాత్ర పెద్దఎత్తున నిర్వహించారు. వీధుల నుంచి మహిళలు పెద్దఎత్తున కలశాలతో బయలుదేరి బాహుదానది నుంచి పవిత్ర జలాలతో జలాధివాసం, తిరువీధి నిర్వహించారు. అనంతరం విశేష పూజలు జరిగాయి. ఈ జలయాత్రలో డబ్బూరివీధి, పాతబజారు జంక్షన్, కొండివీధి, పప్పలవీధి, ఉప్పలవీధి ప్రజలు పాల్గొన్నారు. 24 గంటల హారేరామ సంకీర్తన కార్యక్రమం జరిగింది.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా రత్తకన్న ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో వేడుకలు నిర్వహించారు. ప్లిక్కర్స్ కార్డును ఉపయోగించి వర్చువల్ ఆన్‌లైన్ క్విజ్ నిర్వహించారు. మోనిటర్‌పై ప్రశ్నలు డిస్‌ప్లే చేస్తూ కార్డు రైజ్ చేసిన వారు మొబైల్‌తో స్కాన్ చేస్తే ఆటోమేటిక్‌గా సమాధానం వచ్చే విధంగా వినూత్న రీతిలో క్విజ్ రూపొందించారు. 28న సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్‌పాడి, సుశాంత్‌కుమార్ జెన్నా, రామకృష్ణ, సంతోష్‌కుమార్, దుర్యోధన, శివకుమార్, త్రిపాఠి, తదితరులు పాల్గొన్నారు. కొళిగాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నరేంద్రనాధ్ పట్నాయక్, రాణి బెహరా, దేవరాజు, భరతకుమారి, శేషగిరిరావు, తదితరులు సైన్స్‌డే వేడుకల్లో భాగంగా విద్యార్థులు పట్టిక రూపొందించారు.

## పోటాపోటీగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. వైఎస్సార్ పార్టీ బలపర్చిన సీతంరాజు సుధాకర్‌కు 1వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ బూర్జపాడులో ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీలు దువ్వ వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, బుడ్డ కళ్యాణ్, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈదుపురం, మండపల్లిపంచాయతీల్లో తెలుగుదేశంపార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని సాడి సహదేవరెడ్డి, బోర ప్రసాద్, లోపింటి పద్మనాభం, యువరాజు, ఈశ్వరరావు, కాళ్ల గోపి, ఢిల్లీ, కృష్ణ, నరేంద్ర, భాస్కర్, శంకర్, తదితరులు ప్రచారం నిర్వహించారు.

28-2Pg10:Layout 1 2/28/23 12:16 AM Page 1





# ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ మ్యాచ్‌కు బుమ్రా డౌటే!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ తొలిరెండు టెస్టుల్లో విజయం సాధించిన భారత్ మూడో టెస్టువైపు దృష్టిపెట్టింది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరడం దాదాపుగా ఖాయమయింది. మిగిలిన రెండు టెస్టుల్లో ఒక్కటి గెలిచినా ఎలాంటి తేడాలేకుండా డబ్ల్యుటిసి ఫైనల్‌కు వెళుతుంది. చివరి రెండుటెస్టులు డ్రాగా ముగించినా ఫైనల్‌కు చేరుతుంది. జూన్ ఏడో తేదీ ఓవల్‌వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్‌ప్రారంభం అవుతుంది. కీలకమైన ఈపోరులోనూ స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా బరిలోకి వచ్చే ఛాన్స్‌లేదు. ఐపిఎల్‌నాటికి బుమ్రా ఫిట్‌నెస్ సాధిస్తాడని భావించగా సాధ్యంకాదనిపిస్తోంది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌వరకూ బుమ్రా కోలుకోవడం కష్టమే. ఇది టీమిండియాతోపాటు ముంబయి ఇండియన్స్‌కు కచ్చితంగా బ్యాడ్‌న్యూస్ అనే చెప్పాలి. గాయం కారణంగా బుమ్రా 2022 సెప్టెంబరునుంచి భారత జట్టుకు దూరం అయ్యాడు. ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌లో ఆడినప్పటికీ గత ఏడాదిజరిగిన టి20 ప్రపంచకప్‌నాటికి ఫిట్‌నెస్ సాధించలేకపోయాడు. భారతప్రధాన బౌలింగ్‌ఆప్షన్ అయిన బుమ్రా డబ్ల్యుటిసి ఫైనల్‌కు దూరం కావడం ఆందోళన కలిగించే అంశమే. బుమ్రాను నేషనల్‌క్రికెట్ అకాడమీ జాగ్రత్తగా పర్యవేక్షిస్తోంది. ఆతడి విషయంలో తొందర వద్దని భావిస్తోంది. వెస్టిండీస్‌ర్యటన లేదా ఆసియాకప్‌నాటికి ఆతడు జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఏడాదిచివరిలోజరిగే వన్డేవరల్డ్‌కప్‌నాటికి బుమ్రా ఫిట్‌నెస్‌సాధించాలని టీమ్‌మేనేజ్‌మెంట్‌కోరుతోంది.

# ఐసిసి టీమ్‌ప్రభావిత క్రికెటర్లలో రిచాఘోష్

**దుబాయి:** ఐసిసి మహిళా టి20 ప్రపంచకప్ 2023 ఈవెంట్‌కు సంబంధించి అంతర్జాతీయ యక్రికెట్ మండలి మోస్ట్ వాల్యూబుల్‌టీమ్ ఆఫ్‌ది టోర్నమెంట్‌ను ప్రకటించింది. ఈ జట్టులో భారత్‌నుంచి ఒకే ఒక్క బ్యాటర్‌కు చోటుదక్కింది. అండర్19 ప్రపంచకప్ గెలిచిన జట్టులోసభ్యురాలైన వికెట్‌కీపర్ రిచాఘోష్ ఐసిసి జట్టులో స్థానం సంపాదించింది. ఈమెగా టోర్నాలో రిచా 130కిపైగా స్ట్రైక్‌రేటుతో 136 పరుగులుచేసింది.

పాకిస్థాన్‌పై 31నాటౌట్, వెస్టిండీస్‌పై 44 నాటౌట్, ఇంగ్లండ్‌పై 47 నాటౌట్ సూపర్‌ఇన్నింగ్స్‌తో చెలరేగింది. ఐదు క్యాచ్‌లు, రెండు స్టంపింగ్స్‌లోరిచాఘోష్ భాగస్వామిగా నిలిచింది. మోస్ట్ వాల్యూబుల్ టీమ్ ఆఫ్‌ది టోర్నమెంట్ జట్టుకు ఇంగ్లండ్‌క్రికెటర్ నాట్‌సీవర్‌బ్రంట్ కెప్టెన్‌గా ఎన్నికయింది.

ఇక జట్టులో అత్యధికంగా విజేత ఆస్ట్రేలియాకు చెందిన నలుగురు ప్లేయర్లు స్థానం సంపాదించారు. బ్యాటింగ్ ఆర్డర్‌ప్రకారం తజ్మీన్ బిట్స్ సౌతాఫ్రికా 186 పరుగులు, ఆస్ట్రేలియా వికెట్‌కీపర్ ఆలిసా హేలీ 189 పరుగులు, దక్షిణాఫ్రికా లారా వాల్వర్ట్ 230 పరుగులు, నాట్‌సీవర్‌బ్రంట్ ఇంగ్లండ్‌కెప్టెన్ 216, ఆష్లే గర్డ్‌నర్ ఆసీస్‌జట్టునుంచి 110పరుగులతోను, ఇండియా నుంచి రిచాఘోష్ 136 పరుగులతోను ఎంపికయ్యారు.

ఇక ఇంగ్లండ్‌జట్టులో సోఫి ఎక్లిస్టోన్ 11 వికెట్లు, కరిష్మ రామ్‌హారక్ వెస్టిండీస్‌నుంచి ఐదు వికెట్లు, షబ్నిమ్ ఇస్మాయిల్ దక్షిణాఫ్రికా జట్టునుంచి ఎనిమిది వికెట్లు ఆస్ట్రేలియాజట్టులోని డార్సీబ్రౌన్ ఏడు వికెట్లు, అదేజట్టులో మేగన్‌షట్ పది వికెట్లు, ఐర్లాండ్‌జట్టులోని ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 109పరుగులు తీయడంతో వారిని ఐసిసి జట్టులోకి ఎంపికచేసారు. ఇక భారత మహిళాక్రికెట్‌కు తొలి ఐసిసి ట్రోఫీ అందించిన అండర్19 కెప్టెన్ ఓపెనర్ షఫాలీ వర్మ సీనియర్‌టీమ్ వరల్డ్‌కప్‌లో ఆకట్టుకోలేకపోయింది. స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్‌కౌర్‌లు సైతం అంచనాలమేర రాణించలేకపోయారు. ఇక ఈ ఈ వెంట్‌లో హర్మన్‌సేన సెమీస్‌లో ఆసీస్‌చేతిలో ఓడి ఇంటిబాట పట్టిన సంగతి తెలిసిందే.



## సెంచరీతో కివీస్‌ను ఆదుకున్న కేన్‌విలియమ్సన్



**వెల్లింగ్టన్:** ఇంగ్లండ్‌తోజరుగుతున్నరెండోటెస్టులో న్యూజిలాండ్ స్టార్‌క్రికెటర్ కేన్ విలియమ్సన్ సెంచరీ సాధించాడు. ఫాలో ఆన్ ఆడుతూ కివీస్ పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో విలియమ్సన్ అసాధారణ ప్రతిభనుచూపించాడు. 282 బంతుల్లో 132 పరుగులు చేసాడు. ఓపెనర్లు టామ్ లాథమ్ 83, కాన్వే 61 పరుగులతో తొలివికెట్‌కు 149 పరుగులుజోడించారు. కానీ 167 పరుగులకే కివీస్‌మూడు వికెట్లునష్టపోయి కష్టాల్లోపడింది. హెన్రీ నికొలస్‌తోకలిసి నాలుగో వికెట్‌కు 55 పరుగులజోడించిన కేన్ డారెల్‌మిచెల్‌తో 54 పరుగులుచేసి ఐదోవికెట్టుకు 75 పరుగులు తెచ్చాడు. ఆ తర్వాత టామ్ బ్లండెల్ 90పరుగులుచేసి ఆరో వికెట్‌కు 158 పరుగులు జోడించాక ఇంగ్లండ్ యువసంచలన హ్యేరీబ్రూక్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. బ్రూక్‌కు ఇదే తొలివికెట్‌కావడం విశేషం. దీనితోన్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 483 పరుగులరచేసింది. 2021 ఆరంభంనుంచి కేన్‌విలియమ్సన్‌కు టెస్టుల్లో ఇది రెండో శతకం కావడం విశేషం. గతఏడాది చిరవిలో కేన్‌పాకిస్థాన్‌పై డబుల్‌సెంచరీ నమోదుచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో 226 పరుగుల ఆధిక్యంతో ఉన్న ఇంగ్లండ్ నాలుగోరోజు ఆటముగిసే సమయానికి ఒక వికెట్‌నష్టానికి 48 పరుగులుచేసింది. చివరిరోజు ఇంగ్లీష్‌జట్టు విజయానికి 210 పరుగులు అవసరం కాగా కివీస్ విజయానికి తొమ్మిది వికెట్లదూరంలో ఉంది.

## చాహల్ ధనశ్రీ బంధంపై మళ్లీ పుకార్ల షికారు



**న్యూఢిల్లీ:** టీమిండియా స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ సతీమణి యూట్యూబర్ ధనశ్రీవర్మకు సోషల్‌మీడియాలో ఉన్న క్రేజ్‌గురించి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత వృత్తిగత అప్‌డేట్లను అభిమానులతో పంచుకుంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ధనశ్రీకి 50 లక్షల ఫాలోవర్లు ఉన్నారు. దీనితో ఆమె పోస్టులకు లక్షల్లో లైకులు రావడంసహా ఇదే స్థాయిలో కొన్నిసార్లుట్రోలింగ్ బారిన పడుతున్నది. గతంలో టీమిండియా స్టార్ ఎస్కెవై దేవిషాశెట్టి దంపతులతోపాటు మరోక్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌తో ఆమెదిగిన ఫోటోలు పలు అనుమానాలను పెంచింది. అప్పటికే తన ఇన్‌స్టా ఖాతాలో దనశ్రీ భర్త ఇంటిపేరును తొలగించడం ఆపై ఇలా ఇతరక్రికెటర్‌తోకలిసి కనిపించడంతో విడాకుల వార్తలు వినిపించాయి. తాజాగా టీమిండియా క్రికెటర్ శార్దూల్‌ఠాకూర్ సంగీత్‌లోపాల్గొన్న ధనశ్రీ షేర్‌చేసిన ఫోటోలు మరోసారి నెట్టింట చర్చకు దారితీసాయి. పెళ్లికొడుకు శార్దూల్‌తోకలిసి టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ రితికా సజ్జే దంపతులు ధనశ్రీ, శ్రేయస్ అయ్యర్‌తోఫోటోలు దిగారు. వీటిని ఇన్‌స్టాలో పంచుకున్న ధనశ్రీ ఫైవ్ ఎక్స్‌పవర్‌టు ఫైర్ ఎమోజీని జతచేసింది. ఛాహల్‌కూడా వస్తే బాగండేది అంటూ నెటిజన్లు ధనశ్రీ వ్యవహారశైలిపై సందేహాలు వెల్లువెత్తిస్తూ పోస్టులు పెంచారు.

## భారీ కసరత్తులతో మూడోటెస్టుకు ఆసీస్ జట్టు సిద్ధం



**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో వరుస పరాజయాలతోచతికిలపడిన ఆసీస్ మరో కీలకపోరుకు సిద్ధం అవుతోంది. ఇండోర్ వేదికగా బుధవారంనుంచి ప్రారంభం అవుతున్న మూడో టెస్టులు భారత్‌తో తలపడనుంది. ఇప్పటికే ఇండోర్‌చేరి ప్రాక్టీస్ మొదలుపెట్టిన ఆసీస్ విజయమే లక్ష్యంగా సిద్ధం అవుతోంది. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్ టేబుల్‌తోపాటు టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం పదిలంగా ఉండాలంటే ఆసీస్ ఈమ్యాచ్ గెలిచి తీరాలి. ఈ క్రమంలో ఆసీస్ తన బలహీనతలపై ఫోకస్‌పెట్టింది. సోమవారం రోలర్లు,రేకు డబ్లాసాయంతో వినూత్నంగా ఫీల్డింగ్‌ప్రాక్టీస్‌చేసింది. క్యాచ్‌డ్రాప్స్‌లో తొలిరెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన ఆసీస్ ఆబలహీనతలు అధిగమించే కసరత్తులుచేస్తోంది. ఇప్పటివే డేవిడ్ వార్నర్, జోష్ హేజిల్‌వుడ్, కెప్టెన్ పాట్‌కమిన్స్ జట్టుకు దూరం కాగా మిచెల్‌స్టార్క్, కామెరూన్‌గ్రీన్‌లు గాయాలనుంచి కోలుకుని జట్టులోకి వచ్చారు. ఇక ఆసీస్ తుది జట్టులో ఉస్మాన్ ఖవాజా, ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్, కామెరూన్‌గ్రీన్, పీటర్‌హ్యాండ్‌స్కోంబ్, అలెక్స్ క్యారీ, మిచెల్‌స్టార్క్, నాథన్ లయన్, టాడ్‌మర్ఫీ మాత్యూ కుహ్నెమన్/లాన్స్ మొర్రీస్‌లుంటారని అంచనా.

## పిఎస్‌ఎల్‌లో బాబర్‌ను వణికించిన షాహీన్‌ఆఫ్రిది



**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లోపాక్‌ప్రధానపేసర్ షాహీన్ ఆఫ్రిది అదరగొట్టేప్రదర్శన చేసాడు. లాహోర్ ఖాలందర్స్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న షాహీన్ పెషావర్ జాల్మీతో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్లుతో చెలరేగాడు. దీనితో లాహోర్‌జట్టు 40 పరుగుల తేడాతో బాబర్‌ఆజమ్ టీమ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన లాహోర్‌జట్టు ఫకర్‌జమాన్ 45 బంతుల్లో 96 పరుగులుచేసాడు. అబ్దుల్లా షఫీక్ 41 బంతుల్లో 75, సామ్ బిల్లింగ్స్ 23 బంతుల్లో 47 నాటౌట్‌గా రాణించారు. 20 ఓవర్లలో మూడువికెట్లనష్టానికి 241 పరుగులుచేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పెషావర్‌ను షాహిన్ ఆఫ్రిదీ ఆరంభంలోనే వణికించాడు. షాహీన్ సంధించిన ఇన్నిగింగ్స్ తొలి బంతికి మహ్మద్ హ్యారీస్ బ్యాట్ విరిగి రెండు ముక్కలైంది. చరెండోబంతికే హ్యారిస్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. స్టంప్స్ ఎగిరిపడ్డాయి. తన తర్వాత ఓవర్‌లో పెషావర్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌ను సైతం షాహీన్ బౌల్డ్‌చేసాడు. దీనితో ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడైన బాబర్‌పై ఆధిపత్యం చెలాయించాడు. బౌలర్‌గా షాహీన్ ముగ్గురు బ్యాటర్లను బౌల్డ్‌చేసాడు. 28పరుగులకే వికెట్లు కోల్పోయినా మిడిలార్డర్‌బ్యాటర్లు సాయిమ్ ఆయూబ్ 34 బంతుల్లో 51, టామ్ కోహ్లార్ క్యాడ్‌మోర్ 23 బంతుల్లో 55 పరుగులతోరాణించారు. దీనితో పెషావర్‌జట్టు 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 200 పరుగులుచేసింది. విజయానికి 41 పరుగులదూరంలోనిలిచింది. మోకాలి సర్జరీతో దూరంగా ఉన్న షాహీన్ టి20 ప్రపంచకప్ ఆడటంకోసం నేరుగా ఇంగ్లండ్‌నుంచి ఆస్ట్రేలియా బయలుదేరి వెళ్లాడు. టి20 ఫైనల్‌లో బౌలింగ్‌చేసునండగా గాయం తిరగదోడింది. బౌలింగ్‌నుంచి తప్పుకున్నాడు. తర్వాత రెండునెలలపాటు ఆటకు దూరం అయిన షాహీన్ పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో సత్తా చాటిచెప్పాడు.

# వంట నూనె ధరలు పైపైకి

**ముంబై, ఫిబ్రవరి 27:** సామాన్యులకు బిగ్ షాక్ తగిలింది. మరోసారి వంటనూనె ధరలు పెరిగాయి. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం సమయంలో వంటనూనె ధరలు చుక్కలు చూపించగా, ఇటీవలే కాస్త శాంతించాయి. దీంతో సామాన్యులు కాస్త ఊరిపి పీల్చుకునేలోపే మరోసారి ధరల పెరుగుదల వారిని ఇబ్బందుల్లోకి నెట్టేస్తుంది.



వేరుశెనగ నూనె ధర నెల వ్యవధిలోనే లీటరుకు రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగింది. పామాయిల్ లీటరుకు రూ.3 నుంచి రూ.5 వరకు పెరిగింది. విదేశాల్లో వేరుశెనగకు డిమాండ్ పెరగడమే ధరల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. మరోవైపు సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు రూ.135 చేరువలో ఉంది. దేశీయంగా నూనె గింజల పంటల ఉత్పత్తి తగ్గడం, విదేశాల్లో వేరుశెనగ నూనెకు అధిక డిమాండ్ పెరగడం వంటి కారణాల వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. దేశవ్యాప్తంగా ఈ యేడాది 104 లక్షల టన్నుల వేరుశెనగ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా, 100 లక్షల టన్నులే వస్తుందని ఈ నెల 14న విడుదలైన రెండో ముందస్తు అంచనాల్లో వెల్లడైంది. దేశంలో 9 రకాల నూనెగింజల పంటలు కలిపి 423 లక్షల టన్నులను లక్ష్యంగా నిర్ణయించగా, రెండో ముందస్తుగా అంచనాల ప్రకారం 400 లక్షల టన్నుల మేర వస్తుందని గుర్తించారు. దేశంలో వేరుశెనగ సాగు, ఉత్పత్తిలో గుజరాత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. మొత్తం ఉత్పత్తిలో 45శాతం పంట ఆ రాష్ట్రంలోనే పండిస్తున్నారు. తర్వాత రాజస్థాన్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. గుజారాత్‌లోని గోండల్ ప్రాంతంలో వందకుపైగా నూనెతయారీ పరిశ్రమలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆయిల్‌ఫెడ్ కూడా అక్కడి నుంచే నూనెను దిగుమతి చేసుకుని విజయ బ్రాండ్ పేరుతో విక్రయిస్తోంది. అయితే ఈ యేడాది గుజరాత్‌లో వేరుశెనగ పంట ఉత్పత్తి తగ్గినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో క్వింటాల్‌కు రూ.7,400 నుంచి రూ.8,400లుగా ధర పలుకుతోంది. పొద్దుతిరుగుడు నూనె లీటరు ధర రూ.135 వద్ద ఉంది. దిగుమతులు తగ్గిపోవడం, ఎగుమతులపై ఇండోనేషియా ఆంక్షలు విధించడం కారణంగా దేశీయంగా వంట నూనెల ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## అందరి కంటే అంబానీకే ఎక్కువ నష్టం !

**ముంబై, ఫిబ్రవరి 27:** కొత్త యేడాది ప్రారంభమైనప్పటి నుంచి దేశీయ పారిశ్రామికవేత్తలు తమ సంపదను భారీగా కోల్పోతూనే ఉన్నారు. జనవరి చివరిలో గౌతమ్ అదానీ సామ్రాజ్యంపై సంచలన నివేదిక రావడంతో కుప్పకూలడం ప్రారంభమైంది. దీంతో గౌతమ్ అదానీ వేల రాధాకిషన్ దమానీ కూడా భారీగా నష్టాన్ని చవిచూశారు. ప్రముఖ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్‌గా ఉన్న రాధాకిషన్ దమానీ నికర విలువ కూడా ఈ యేడాది ఇప్పటివరకు రూ.22,143 కోట్లను కోల్పోయారు. ఈ కారణంగా ఆయన టాప్ వెల్త్ లూజర్ల జాబితాలో నిలిచారు. దీంతో 2023లో అత్యధిక సంపదను కోల్పోయిన భారతీయ బిలియనీర్ల జాబితాలో రాధాకిషన్ దమానీ పేరు మూడోస్థానంలో ఉంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్

కోట్ల సంపదను కోల్పోయారు. ఆసియా నుంచి కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన అదానీ సంపద ఆవిరి కాగా, ఆయన తర్వాత అత్యధికంగా నికర ఆస్తుల విలువ క్షీణించిన రెండవభారతీయుడిగా ముఖేష్ అంబానీ నిలిచారు. ప్రపంచంలోని ధనవంతులందరితో పోలిస్తే 2003లో అదానీ-అంబానీలు అత్యధిక సంపదను కోల్పోయారు. అయితే ఈ జాబితాలో మూడో భారతీయుడి పేరు కూడాచేరింది. దేశీయ రిటైల్ చైన్ దిగ్గజం డీ-మార్ట్ వ్యవస్థాపకుడు



ఇండెక్స్ ప్రకారం రాధాకిషన్ దమానీ భారీ మొత్తాన్ని కోల్పోయిన తర్వాత 16.7 బిలియన్ డాలర్ల సంపదను కలిగి ఉన్నారు. దీంతో కుబేరుల జాబితాలో ఆయన 97వ స్థానంలో నిలిచారు. కొత్త యేడాది దమానీ తన నికర విలువలో దాదాపు 14శాతాన్ని కోల్పోయారు. ముంబై, బెస్ట్ బిలియనీర్ రాధాకిషన్ దమానీకి దేశవ్యాప్తంగా మొత్తం 238 ప్రదేశాల్లో డీమార్ట్ చైన్ కింద రిటైల్ స్టోర్లను కలిగి ఉన్నారు. 2023లో రిలయన్స్ చైర్మన్, ఆసియాలో అత్యంత సంపన్నుడైన ముఖేష్ అంబానీ సంపద నష్టంలో రెండవ స్థానంలో ఉన్నారు. రెండు నెలల్లోపే 5.38 బిలియన్ డాలర్లు నష్టం వాటిల్లింది. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం అంబానీ 81.7 బిలియన్ డాలర్ల నికర సంపదతో టాప్-10 బిలియనీర్ల జాబితాలో 10వ స్థానంలో కొనసాగుతున్నారు.

# డాక్టర్ రెడ్డీస్ చేతికి 'మేనే' ఫార్మా

**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** దేశీయ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఆస్ట్రేలియాకు చెందిన 'మేనే' ఫార్మా గ్రూప్ అమెరికా జెనరిక్ ప్రిస్క్రిప్షన్ ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియోను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా కంపెనీ 15 మిలియన్ డాలర్ల ఆకస్మిక చెల్లింపులు, 90 మిలియన్ డాలర్ల మేర నగదు చెల్లింపులు చేయనుంది. మేనే ఫార్మా అమెరికా జెనరిక్స్ ప్రిస్క్రిప్షన్ ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియోలో సుమారు 85 జెనరిక్ ఉత్పత్తులు ఉన్నాయి. ఇందులో 45 వాణిజ్య ఉత్పత్తులు కాగా, మిగిలిన 40 ఆమోదించబడిన నాన్-మార్కెటెడ్ ఉత్పత్తులు. కంపెనీ ఉత్పత్తులలో మహిళల ఆరోగ్యంపై దృష్టిసారించే ఔషధాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమోదం పొందిన ఈ ఉత్పత్తుల్లో హార్మోనల్ వెజినల్ రింగ్, బర్త్ కంట్రోల్ పిల్, కార్డియో ప్రొడక్ట్ వంటి అధిక విలువలు కలిగిన ఉత్పత్తులు ఉన్నాయి. వీటితో పాటు ఫెంటోరా, నటాజియా, ప్రోలెన్సా వంటి కీలక ఔషధాలు కూడా ఉన్నాయి. డాక్టర్ రెడ్డీస్ చేతికి మేనే ఫార్మా దక్కడంతో రోగులకు తక్కువ ధరలకే మందులను అందించడానికి, అంతేకాకుండా అవసరమైన మందులు వేగవంతంగా అందించడానికి సహాయపడుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎరెజ్ ఇజ్రాయెలీ మాట్లాడుతూ బలమైన బ్యాలెన్స్ షీట్ బేస్ వ్యాపారాన్ని బలోపేతం చేయడానికి, దీర్ఘకాలిక వృద్ధి ప్రాముఖ్యత కలిగిన ఉత్పత్తులను పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు.




# ట్విట్టర్ ఉద్యోగులకు మళ్లీ ఝలక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 27:** ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ తన సంస్థ ఉద్యోగులకు మరోసారి ఝలక్ ఇచ్చింది. ఇప్పటికే భారీగా ఉద్యోగులను తొలగించిన సంస్థ తాజాగా సుమారు 200 మందికి లేఆఫ్స్ ప్రకటించింది. ఇది ట్విట్టర్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 10శాతం. ఈ సారి ప్రొడక్ట్ మేనేజర్లు, డేటా సైంటిస్టులు, మెషీన్ లెర్నింగ్‌పై పనిచేసే ఇంజినీర్లను ఉద్యోగాల నుంచి తొలగించినట్లు తెలుస్తోంది. ఉద్యోగం నుంచి తమను తొలగించినట్లు ఇ-మెయిల్స్ వచ్చాయని కొందరు తెలి పారు. ఇంటర్నల్ సిస్టమ్‌లోని లాగిన్ కాలేక పోయామని, దీంతో తమను తొలగించారనే విషయాన్ని అర్థం చేసుకున్నామని మరికొందరు ఉద్యోగులు తెలిపారు.



తాజా లేఆఫ్స్ లో కొన్ని డజన్ల మందిని తొలగించినట్లు తెలుస్తోంది. ఈ లేఆఫ్స్‌పై స్పందించాలన్న బ్లూంబర్గ్ కామెంట్‌కు ట్విట్టర్ స్పందించలేదు. తాజా లేఆఫ్‌లో కంపెనీ ఎగ్జిక్యూటివ్ హోదాలో పని చేస్తున్న ఎస్తర్ క్రాఫోర్డ్ కూడా ఉన్నారు. ఆయన సబ్‌స్క్రిప్షన్ సర్వీస్ బ్లూటిక్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. మరోవైపు ట్విట్టర్ యాజమాన్యం తీసుకుంటున్న చర్యలతో ఆ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తీవ్ర అభద్రతాభావానికి గురవుతున్నారు. కాగా గతేడాది టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ ట్విట్టర్‌ను టేకోవర్ చేసిన వెంటనే ఉన్నతాధికారులపై వేటు వేసి పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే.

## ఐపిఒకు టాటా మహీంద్రా కంపెనీలు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లో ఐపిఒల సందడి కనిపించి చాలా కాలం గడిచింది. 2023 ప్రారంభం నుంచి ఆర్థిక వ్యవస్థలోని ప్రతికూల పరిస్థితుల వల్ల స్టాక్ మార్కెట్లు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. ఈ క్రమంలో చాలా కంపెనీలు తమ ఐపిఒలను తాత్కాలికంగా వాయిదా వేసుకుంటున్నాయి. తాజాగా జాయలూక్కాస్, ఫ్యాబ్ ఇండియా తమ ఐపిఒలను రద్దు చేసుకున్నాయి. ఇలాంటి మార్కెట్ ప్రతికూలతల్లోనూ ఆటో కాంపోనెంట్ మేకర్ తన ఐపిఒతో మార్కెట్‌లోకి అడుగుపెడుతోంది. మార్చి 1న ఈ ఐపిఒ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులోకి రానుంది. మార్చి 3 వరకు తెరచి ఉండనుంది. అయితే యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ ఫిబ్రవరి 28న తెరవబడుతుంది. దీని కోసం కంపెనీ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.560-590గా నిర్ణయించింది. స్టాక్ మార్కెట్ నిపుణుల ప్రకారం గ్రే మార్కెట్లో ఐపిఒ ధర రూ.60 ప్రీమియంతో అందుబాటులో ఉంది.




అంటే ఇష్యూ ధరకు ఇది అదనపు లాభంగా చెప్పుకోవాలి. ఎవరైనా ఇన్వెస్టర్లు కంపెనీలో షేర్లను కొనుగోలు చేయాలంటే కనీసం 25 షేర్లు ఉంటే లాట్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కంపెనీ షేర్లు మార్చి 14న స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ చేయవచ్చని తెలుస్తోంది. డివిజి టార్క్‌ట్రాన్స్‌ఫర్ సిస్టమ్స్‌లో ఒమన్ ఇండియాకు 21.71 శాతం వాటా ఉండగా, ఎన్‌ఆర్‌జెఎన్‌కి 8.71 శాతం వాటా ఉంది.

# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. దీనికి మెటల్, ఐటి, ఆటో రంగాల షేర్లలో అమ్మకాలు తోడై సూచీలు నీరసించాయి. ఐరోపా మార్కెట్లు, యూఎస్ ఫ్యూచర్స్ సానుకూలంగా ఉన్నప్పటికీ మన సూచీలు మాత్రం నష్టాల్లోనే ముగిసాయి. చివరికిసెన్సెక్స్ 175.58 పాయింట్లు క్షీణించి 59,288.35 పాయింట్ల వద్ద నిలిచింది. అదే విధంగా నిఫ్టీ కూడా 73.10 పాయింట్లు క్షీణించి 17,392.70 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఎన్‌టిపిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్‌పెయింట్స్ వంటిషేర్లు లాభాల్లో ముగిసాయి. టాటాస్టీల్, ఇన్ఫోసిస్,టిసిఎస్, టాటామోటార్స్, ఎంఅండ్ఎం, హెచ్‌సిఎల్, ఎల్అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, విప్రో, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ నిధులు వెనక్కి

**ముంబై, ఫిబ్రవరి 27:** భారత ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారులు క్రమంగా నిధులను వెనక్కి తీసుకెళ్తున్నారు. ఈ నెలలో ఇప్పటి వరకు విదేశీ ఇన్వెస్టర్లు మన మార్కెట్ల నుంచి రూ.2,313 కోట్ల వరకు నిధులను ఉపసంహరించుకున్నారు. అయితే ఈ యేడాది జనవరి నెలలో జరిగిన రూ.28,852 కోట్లతో పోలిస్తే ఈ నెల అమ్మకాలు తగ్గినప్పటికీ, ప్రతికూల పరిస్థితుల ప్రభావం ఇంకా ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అమెరికాలో పెరుగుతున్న కీలక వడ్డీ రేట్ల కారణంగా భారత్‌తో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు నిధులను వెనక్కి తీసుకెళ్తున్నారని మార్కెట్ నిపుణులు వెల్లడించారు. గత నెలలో జరిగిన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) అమ్మకాలు గత ఏడు నెలల్లోనే అత్యధికమని ఆయన తెలిపారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ఈ నెల 1-24వ తేదీల మధ్య ఎఫ్‌పిఐలు భారత ఈక్విటీల నుంచి రూ.2,313 కోట్లను ఉపసంహరించుకున్నారు. భారత స్టాక్ మార్కెట్లు ప్రీమియం ట్రేడింగ్‌ని కలిగి ఉన్నాయని, ఆ కారణంగానే లాభాల స్వీకరణ అవకాశాన్ని కల్పిస్తున్నాయని కూడా నిపుణులు తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.